వ్యవస్థాపకులు

కీ॥ శే॥ వి.వి. రాఘవయ్యగారికి

స్మృత్యంజలి



1928—1971

కాలం ఎరుగెత్తడం లేదు నిజానికి
కరిగి పోతోంది
కాకపోతే
మిమ్మల్ని మీ ఆశయాల్ని మరువము మేము
మీ క్రమశిక్షణా కార దీక్ష సహృదయితా
మాకు ఆదర్శాలుగా నిలబడి
మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నాయి

'జ్యోతి'

స్థాపకుడు
వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్-
లీలావతి రాఘవయ్య

సంపుటి 23 | మార్చి-86 | సంచిక 1

కథలు

సీరియల్స్

ఫీచర్స్

ఈ నెల నవలానుబంధంలో

ఈ నెల ముఖచిత్రం . రాధిక

జ్యోతి పి. బి. నెం. 1824. హైదరాబాదు-20. ఫోన్-61180

Edited & Published by V Leelavathy Raghaviah, at 1 8 519/11, Chikkdadpally Hyd 20 & Printed by P Ramakrishna at Raghava Printers, 1 8 4/1/1 Chikkdadpalli Hyderabad 20

జనవరి 20 విడుదలైనది!

మల్లాది వెంకట కృష్ణమూర్తి

సావిరహే

- మీరు ప్రేమించే అమ్మాయి లేదా అబ్బాయి చేతిని మీరు కాసేపు పట్టుకోవాలనుకుంటున్నారు వాళ్ళు పట్టుకోకపోతే ఎలా పట్టించడం?
- క్షణానికి కొన్ని వందల వాహనాలు నడిచే హైదరాబాద్‌లోని అతి బిజీ రోడ్ అబిడ్స్‌లో నేలమీద ఓ నిముషంసేపు పడుకుంటానని పందెంకాసారు ఎలా ఈ పందెంలో గెలవడం?
- ఇడ్లీ ప్లేట్ మీద నేప్‌కిన్ మూసి, ఆ నేప్‌కిన్‌ని తెరవకుండా ఇడ్లీలని ఎలా తినడం?
- ప్రియాంక తన ప్రియుడైన 'సందీప్'ని వివాహం చేసుకుంటానంటే ఏభైలక్షల రూపాయలని పోగొట్టుకుంటుంది ఎందుకు?
- టీనేజ్ యువతీ యువకుల కోసం మీ అభిమాన రచయిత "మల్లాది వెంకట కృష్ణమూర్తి" రాసిన ఈ సరదా టీనేజ్ నవల మీకు వినోదాన్నిస్తుంది

వెల రూ 25/- నేడే అడ్వాన్సుతోపాటు ఆర్డరు పంపండి!

శ్రీమహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్

మ్యూజియం రోడ్, విజయవాడ 2 Ph 63322

ఉత్తరాలు

...శ్రీ యమ్వీయల్

'జ్యోతి' వెలుగులో ద్రా(క్షా)గుడు మాటలు ఆడుతూనే హఠాత్తుగా పక్కకి తప్పుకుంటారని 'యమ్వీయల్' గురించి ఏనాడూ అనుకోలేదు! ఆయన అకాల మరణం–అభిమానులకి–ఆధునిక తెలుగు సాహిత్యానికి తీరనిలోటు. నిజానికి తెలుగు పేరడీ సామ్రాజ్యానికి నాడు శ్రీ జరుక్‌శాస్త్రి–ఈనాడు శ్రీ యమ్వీయల్ మకుటం "వృస్న" మహారాజులు.

మిత్రుడు శ్రీ యమ్వీయల్ పంచిన స్నేహమాధురులు మా మాటలకందనివి, ఆయన స్మృతికి మా శ్రద్ధాంజలి.

వి.వి. సుబ్బారావు
గుంటూరు

ఫిబ్రవరి సంచికలో మన్నెం శారద గారి సీరియల్ 'నెవర్‌మీట్ ద స్ట్రేంజర్'లో మొదటి వాక్యము చాలాతప్పు, 'కాకినాడ పోర్టులో గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎక్కాక గాని శివప్రసాద్ మనసు స్థిరపడలేదు.'

కాకినాడ పోర్టుకి వెళ్ళేది ఒక్క సర్కార్ ఎక్స్‌ప్రెస్ మాత్రమే అని గుర్తుంచుకోవాలి. సీరియల్ వ్రాసేటప్పుడు పూర్తి వివరములు తెలుసుకొని వ్రాయటం మంచిది. కనుక మీరైనా చెక్‌చేసి సీరియల్ ప్రింటుచేస్తే బావుంటుంది. సీరియల్‌ను ఆంధ్రదేశంలో లక్షలాదిపాఠకులుచదువుతారని గుర్తుంచుకోవాలి. ఒక సీనియర్ రచయిత్రి ఇలా తెలియకుండా వ్రాయటం మంచిదికాదు.

జి.వి.ఎ. ప్రసాద్
గుంటూరు

నాకు పత్రికలు చదివే అలవాటు లేదు. మొన్న జనవరి 15వ తారీఖు హైదరాబాదుకు పనిమీద వెళ్ళి బోరుకొట్టకుండా యుండేందుకు జ్యోతి మాస పత్రిక కొన్నాను. కథలు బాగానే యున్నాయి. అన్ని శీర్షికలు వెరీ ఇంటరెస్టింగ్‌గా యున్నాయి. పాఠకుల ఉత్తరాలుచదివాను. అందరూపొగుడుతూ వ్రాశారు. కాబట్టి నేను విమర్శను వ్రాద్దామని జ్యోతి మొత్తం తిరగేశాను కాని విమర్శలు వ్రాయడానికి తావు ఇవ్వకుండా ప్రచురిస్తున్నారు.

యండి. రహ్మతుల్లాఖాన్
(సన్ని) జగిత్యాల

ఫిబ్రవరి '86'నాటి "జ్యోతి" ముఖచిత్రం, శ్రీదేవి, ముగ్ధమనోహరంగా ఉంది. ఇదే సంచికతో 86 రాశిఫలాలు అనుబంధం ప్రచురించి మాకెంతో సంతోషాన్ని కలుగచేశారు. "ఫిల్మోత్సవ్"కి కూడా ప్రత్యేక అనుబంధం వేస్తామని ప్రకటించడంద్వారా "జ్యోతి"కి పాఠకుల పట్లగల శ్రద్ధ నిరూపితమైంది. ఈసారి యర్రంశెట్టిగారి "పోలీసుబిల్లులో" హ్యూమర్ కొరవడింది.

మధురాంతకంగారితో ప్రత్యేక ఇంటర్వ్యూ చాలా ఆసక్తి దాయకంగా

గాయత్రీ ప్రొడక్షన్స్
& ఎంటర్ ప్రైజెస్ (ప్రై) లిమిటెడ్

సమర్పణ

గాయత్రి ఫిల్మ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సంస్థ అధిపతి,
ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రొడ్యూసర్స్
సెక్టార్ కౌన్సిల్ సెక్రటరీ

శ్రీ యం.యస్.యన్.మూర్తి

ఉగాది కానుక

ఏజన్సీ వివరాలకు:- ఫోన్: 32775

డైరెక్టర్ - సర్క్యులేషన్
'జిగి బిగి'
8-3-897/1, నాగార్జున నగర్ కాలనీ
హైదరాబాద్ - 500 873.

సాగింది. పోతే "జ్యోతి"లో కార్టూన్లు స్థాయి మరింతగా పెరగాలి. "కంప్యూటర్ పిసంగ్" సరదాగా నడుస్తోంది.

విజాపురపు వెంకటరావు
చిక్కడపల్లి

ఆరుద్ర గళ్ళనుడికట్టు-ఆరుద్రగారు జ్యోతికోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శీర్షికే మీరు మరోసారి శ్రీశ్రీ ప్రవేశికయా ఆరుద్ర గళ్ళనుడికట్టూ జాగ్రత్తగా పరిశీలించగలరు. పోతే "కరువు" పదం నిఘంటువుల్లో లేకపోవచ్చు కానీ వాడుకలో అలాగే ఉంటున్నది.
ఆరుద్రగారి నుడికట్టు విజేతలకు జ్యోతి శ్రీ ఆరుద్ర విరచితమైన "సాలభంజిక" నాటికల సంపుటి బహూకరిస్తున్నాం.

—ఎడిటర్.

యండమూరి "రాక్షసుడు" జ్యోతికి 'జ్యోతి' లాంటిది. ఇంతమంచి సీరియల్ అందిస్తున్నందుకు వీరేన్‌కు, ఎడిటర్ గారికి ధన్యవాదములు.

చిక్కనూరి రాజేశ్వర్
పోన్కల్

సంక్రాంతిని ఎంతో అందంగా తీర్చిదిద్ది మాకందించినందుకు మీకు మా కృతజ్ఞతలు. కథలన్ని ఆసక్తి దాయకంగా ఉన్నాయి. కార్టూన్స్ బాగున్నాయి.

వి. రాము
గుంటూరు

సంక్రాంతి ప్రత్యేక "జ్యోతి" చాలా బావుంది. రాజారాంగారితో ఇంటర్వ్యూ చాలా బావుంది. మనోస్వేచ్ఛ, ప్రతిజ్ఞ కథలు సూపర్బ్ "రాక్షసుడు" రాబందుల రెక్కల చప్పుడు సీరియల్స్, జ్యోతిప అనుబంధం చాలా బావున్నాయి. మొత్తానికి సంక్రాంతి ప్రత్యేకరా కడిగిన ముత్యంలా రమ్యంగా ఉంది.

సోమయాజుల సోదరులు
విజయనగరం

శ్రీదేవి ముఖచిత్రముతో వెలువడిన "జ్యోతి" చాలా బావుంది, రాక్షసుడు సీరియల్ ఉత్కంఠంతో చదివింప జేస్తున్నది. జానకీరాముడు ప్రెసిడెంట్ కావటం చాలా ఆశ్చర్యము కలిగించింది ఇంతమంచి సీరియల్‌ను అందజేస్తున్న రచయిత 'యండమూరి'గారికి మా కృతజ్ఞతలు.

పెన్నా నాగేశ్వరరావు
యడ్లపల్లి

యర్రంశెట్టిశాయిగారి "రాబందుల రెక్కలచప్పుడు" అద్భుతముగావున్నది ప్రజాస్వామ్యంకోసం పోరాడిన మహాత్మా గాంధీ చేతిలోనే మొట్టమొదట "ప్రజాస్వామ్యం" ఖూని అయిందని తెలిసి ఆశ్చర్యపోయాను. అయితే గాంధీగారి హయాంలో నిజంగ జరిగిన కథనో లేక రచయిత కథకోసం ఆ మహానాయకుల పేర్లను ఉపయోగిస్తున్నాడో సవినయముగా తెలియజేయగలరు.

ఎస్.హెచ్.ఎన్. సాగర్
పెన్నా నాగేశ్వరరావు
తెనాలి

'యండమూరి' 'రాక్షసుడు' సస్పెన్స్‌తో సుపర్బ్‌గా సాగుతూ వచ్చే సంచికకోసం ఉత్కంఠతతో ఎదురు చూసేలా చేస్తోంది. ఇలాంటి సీరియల్ ప్రచురిస్తున్నందుకు జ్యోతికి అభినందనలు. హ్యూమరాలజీ పత్రికకు ఒక హైలైట్ శీర్షిక. బాపుగారికి అభివాదాలు. ఇకపోతే ముఖచిత్రాల విషయంలో చాలా జాగ్రత్త వహించి పాఠకుల్ని హత్తుకుపోయేలా వుండే చిత్రాల్ని ప్రచురించగలరని మనవి. కొత్త కొత్త ప్రయోగాలతో, కొత్త శీర్షికలతో పత్రికలన్నింటిలో ఆణిముత్యంలా వెలగాలని కాంక్షిస్తూ

వేదాంతం సురేష్‌బాబు
న్యూమాజిరి, మహారాష్ట్ర

ఈ నెల జ్యోతి సర్వత్రా నూతనమయమే. కార్టూన్స్ ఎన్నడూ లేనంత అద్భుతంగా ఉన్నాయి. మధురాంతకం రాజారాంగారితో ఇంటర్వ్యూ ఆసక్తిగా ఉంది. వారి రచనలమీద రిసెర్చి చేసిన శిష్యుడిమీద ఈర్ష్య అన్పించింది. నేను కూడ "కామర్స్" బదులు "తెలుగు" సబ్జెక్టు తీసుకొని శ్రీశ్రీ రచనల మీద రిసెర్చి చేస్తే ఎంత బాగుండునో అన్పించింది. నూతన సంవత్సరములో మాకు కానుకగా యిచ్చిన "1986లో మీ రాశిఫలాలు" బోనస్‌బుక్ సం॥ పొడవునా అపురూపంగా దాచుకోవాలని అన్పిస్తోంది. పేజి పొడవునా జ్యోతిని నూతనమయంగా తీర్చిదిద్దుతున్న మీకు మేమేమి ఇవ్వగలము?

కె. కిరణ్‌కుమార్ చౌదరి,
హైదరాబాద్.

తెలుగుమాటలు ఆవేశాలు...


అతనొక నడిచే గ్రంథాలయం.
అతను మనిషి రూపంలో ఉన్న ఎన్‌సైక్లోపిడియా...
ఒకరోజు నూజివీడులో.
ఒకరోజు విజయవాడలో..
ఒకరోజు విశాఖ బీచ్‌లో...
మరోరోజు మద్రాసు మహానగరంలో...
మరింకోరోజు హైద్రాబాద్ నడివాడ్డులో...
అతనెక్కడికి వెళ్ళినా స్నేహితులు, సన్నిహితులు.
ఎవరండీ అతను?
ఏతల్లి కన్నబిడ్డడు?
ఏ గురువుకి ప్రియశిష్యుడు?
ఏ చిర్నవ్వుకి చిన్నారి తమ్ముడు?
ఏ ఆనందానికి అన్నగారు?
ఒక్క గొప్ప నవలన్నా రాయలేదు.
ఒక్క గొప్ప కవితా సంకలనమైనా ప్రచురించలేదు.
పట్టుమని పది సన్మానాలైనా చేయించుకోలేదు.
అయినా ఎంతమంది అభిమానులు?
అయిపోయింది- అంతా అయిపోయింది.
నలభై ఏళ్ళకే నూరు వసంతాలు నిండిపోయాయి.
'ప్రిన్స్ ఛార్మింగ్ డార్లింగ్ ఆఫ్ ది మిలియన్స్'
వెళ్ళిపోయాడు.
శ్రీనాథుడినుండి శ్రీశ్రీవరకు—
బాల్జాక్ నుంచి బాలగంగాధర తిలక్ వరకు-
ఏదైనా అడగండి-



ప్రతి ప్రయోగం అతని నాలుక చివర—
ప్రతిపదం అతని మునివేళ్ళ చివర...
అతని సర్కిల్ ఎంత పెద్దది?
. ఒకరా? ఇద్దరా? ఎందరెందరో?
ఎంతమందిచేత కంటతడి పెట్టించావ్ మిత్రమా?
ఎమ్వీయల్-
మన-వాడు-లేడా!
నమ్మబుద్ధికావడంలేదు.
చిర్నవ్వుకి అగ్ని అంటుకుంటుందా?
హాస్యకావ్యానికి విషాదపు ముగింపా?
నమ్మబుద్ధి కావడంలేదు-
తెలుగు పాఠకుల మనస్సుల్లో సదా మెదలే.
తన అభిమానుల హృదయాల్లో సదా కదలే
ఎమ్వీయల్లూ నీకు జోహార్లు!!



ఆరుద్ర గళ్ళనుడికట్టు 22



పూరించినవారు: ____________________

____

____

అడ్డము:

1 రాతలో ఫుల్‌స్టాప్, ఆకాశంలో నక్షత్రం. 2 లోద్రఖార్యానా; గృహలక్ష్మి కార్యాలయం, సింహం గుడిసె? 7 క్రమం చేయపోతే కాలుష్న కట్టె. 9. ఫిబ్రవరి 30వ తేదీ, ఒప్పా? 10 మన్ను పెద్ద 12 సినిమాప్రకటనలలో

▲


పేపపత్ర నదీనటులకు వాడే సమాసం. 14. చుంబన సల్లాపములు, సెన్సార్లు కట్ చేసేవి 15. దర్బారులో పొడుగుగా ఉండే విదేశీ మధుశాల.

నిలువు:

1. పలయ పరిమాణములు; ఎలాగో ఒకలాగ లంకపట్టుకొను 3. భపసము 4. నయమైన జబ్బు. 5, (శ్రీశ్రీ చెప్పినట్టు) నిరంతరోపాఖ్యానంలో బూతు 6. పెద్దకడుపుగలవాని చిన్నకథ. 8. ఘనమైన స్వాములు ఒక్కరే అయినా ఆరుగురన్నట్టు వినబడుతుంది 11. తంట మధ్యవాలి. పెళ్ళాన్నో, బృహస్పతి భార్యనోచేర్చితే కొడతారట. 13. సగము, వ్యాయామము. కత్తితోగాని కర్రతోగాని చేయవచ్చు.

ఆరుద్ర గళ్ళనుడికట్టు 21 విజేతలు.

***1.* వి. బి. రామదాసు, విజయనగరం *2* బి నరహరి, తెనాలి *3* ఎస్ భాస్కరరావు, ఒంగోలు *4* యు సూర్య నారాయణమూర్తి, మద్రాసు.**



నిబంధనలు

1. ప్రతినెలా పూరించిన గళ్ళనుడికట్టు మా కార్యాలయానికి 20వ తేదీకి చేరాలి.
2. సంచికలో గడినే వాడాలి. విడికాయితాలపై గస్పగీసి పంపరాదు
3. గళ్ళనుడిపై మీ చిరునామా రాయడం మరపకండి
4. నుడికట్టు పంపే కవరుపై "ఆరుద్ర గళ్ళనుడికట్టు" అని విడిగా రాయాలి.


చార్మినార్ నీడలో 'షో'


జనవరి ఒకటి 1986. ఉదయం ఎనిమిది గంటలు

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం హైదరాబాద్.

చారిత్రాత్మకమైన చార్మినార్.

రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్ కె. ప్రభాకరరెడ్డి. మాజీ డి.జి.పి. ఎం.వి. నారాయణరావు రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల శాఖామంత్రి ఎస్. రామచంద్రారెడ్డి. వేలాది జంటనగరాల ప్రజలు. వీరందరి సమక్షంలో ప్రపంచ ప్రఖ్యాతమైన అత్యంత క్లిష్టమైన మిడ్ ఎయిర్ స్ట్రెయిట్ జాకెట్ ఎస్కేప్ ప్రదర్శించాను





ప్రముఖ యువ మెజీషియన్.

"షాడో"

ఈ ఫీట్‌ను ఇంతవరకూ ప్రపంచంలో ఒకే ఒకసారి 80 ఏళ్ళ క్రితం 'హౌడినీ ది లెజండరీ' చేశారు.

ఇది భారతదేశానికి ప్రపంచ ప్రఖ్యాతి నార్జించగల ప్రదర్శన.

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు కాదగిన అద్భుతం.

మెజీషియన్ షాడో గతంలో (1985 జనవరి 1 వ తేదీన) మరో అద్భు విన్యాసం చేశారు. తిరుపతి ఘాట్ రోడ్‌లో కళ్ళకు గంతలు కట్టుకొని మోటార్ బైక్ నడిపిన ఘనత ప్రపంచంలో షాడో ఒక్కడిదే!

భారతదేశాన్ని ప్రపంచ మేజిక్ మేప్‌లోనికి అద్భుతంగా తీసుకెళ్తున్న షాడో అభినందనీయుడు.





యండమూరి వీరేంద్రనాథ్

మనిషి జీవితపు మెటాఫిజికల్ ఎమ్టీనెస్ గురించి చాలా మంది "డిప్రెషన్"గా భావిస్తూవుంటారు. రెంటికీ చాలా తేడా వుంది అని కొద్ది మంది మాత్రమే గ్రహిస్తారు.

అతడిని ఆవరించింది శూన్యతకాదు. ఒక కోరిక నెరవేర బోతున్న సంతృప్తి-అది తల్లిగురించి. మరో కోరిక నెరవేరుతుందో లేదోఅన్న సందిగ్ధత. అది దేశంగురించి. ఈ రెండిటికీ అతీతమైనది సుమతిగురించి ఆహ్లాదకరమైన భావన.

ఆ రాత్రి అతడికి నిద్రపట్టలేదు.

ఆ పాకలోనే పడుకునివున్నాడు అతను.

ఎక్కడివాడు తను? ఎక్కడో చెత్తకుండీలోపుట్టి-అడవిలో పెరిగి, అనుకోని చేతుల్లో ఒక కోటీశ్వరుడికి పరిచయమై-పట్టు బాలీసులమీద రివాల్వర్ పక్కలో పెట్టుకుని పడుకుని-ఇప్పుడు ఇక్కడ పాకలో తేలాడు. ఒక వృత్తం పూర్తయింది. ఇక ఈ వృత్తంలోకి తల్లి ఆప్యాయతనీ ప్రియతమ అనురాగాన్ని తెచ్చి నింపాలి. దాంతో సంపూర్ణత్వం వస్తుంది. వృత్తానికీ, జీవితానికీ...


రాత్రి పదకొండయింది.


సుమతి ఏంచేస్తూ వుండివుంటుందిప్పుడు?

తనలాగే కనురెప్పలు మూయకుండా పైకప్పుకేసి చూస్తూ ఆలోచిస్తూ వుండివుంటుందా! నిద్రలేమితో బరువెక్కి సంతృప్తిని ఆపాదించుకున్న రెప్పల వత్తిడికి ప్రేమపాట జోకొట్టగా మనసు మధురోహల్తో నిద్రపోతుందా?

అతడి ఆలోచనల్ని చెదరుస్తూ దూరంగా ఎద్దులబండి మువ్వల చప్పుడు వినిపించింది. అతడు చీకట్లోకి చూశాడు. క్రమంగా బండి దగ్గరయింది.

అందులోంచి సింహం. వాసేచిగాడు.





"మధ్యలో కారు పాడయింది అందుకే బండిలో వచ్చాం" అన్నాడు సింహం.

"ఏమిటి విశేషాలు?"

"నువ్వింతకాలంగా ఎలావుంటున్నావు?"

మరేం చెయ్యమంటావ్?"

సింహం వాళ్ళూ ఒకరిమొహాలొకరు చూసుకున్నారు

"ఈ రోజు తారీఖు తెలుసా?"

"తెలుసు"

"తెలుసు! పన్నెండవటానికి పదినిమిషాలు వుంది

శ్రోతలిద్దరూ స్తబ్ధులై అతడి జవాబుని జీర్ణించుకోలేక తెల్లమొహం వేసారు అతడు పేలవంగా నవ్వేడు. మొదలుపెట్టిన తరువాత అది రెండోదో-మూడోదో...

"నాకు భయంగావుంది సింహం. ఇన్నేళ్ళ తరువాత ఈ రోజు తల్లిని కలుసుకోబోతున్నానంటే మనసంతా ఉద్వేగంతో నిండిపోతోంది. ఈ క్షణం ఎంత తొందరగా వస్తుందాఅని ఇన్నాళ్ళు ఎంతగా ఎదురుచూసానో, ఆ క్షణం అంత దగ్గిరవుతూవుంటే-దాన్ని ఆహ్వానించలేకపోతున్నాను. ఎలావుంటుంది. నాతల్లి? ఎలావుంటుంది మా మొదటి కలయిక?...మీకు ఇదంతా నా పిచ్చితనంగా కనపడు తుందికదూ...అక్కర్లేదు సింహం. మనస్తత్వ శాస్త్రంలో ఎన్నైనా రోగాలుండొచ్చు కానీ తల్లి ప్రేమకోసం తపనపడే స్థితిని పిచ్చిలో భాగంగా ఏ శాస్త్రకారుడూ వ్రాయ లేదు. నా భయం నీకర్థమవుతుందా సింహం..."

సింహం మాట్లాడకుండా అతడి భుజంమీద చేయి వేసాడు. ముగ్గురూ వచ్చి బండిలో కూర్చున్నారు. బండి కదిలింది.

"ఒకసారి సుమతి ఆశ్రమానికి వెళ్దామా? వద్దు ఇంత రాత్రిపూట

ఆమెని నిద్రలేపటం ఎందుకు? నా తల్లి కోసం ఎదురుచూడవలసిన అవసరం ఆమెకి ఏముంది.

డెలీరియమ్‌లో పుస్తుట్టు మాట్లాడుతున్నాడు అతను. వాణి అతడివైపు సాను భూతితో చూస్తోంది. ఈ మనిషేనా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందే థీసిస్ని రచించింది? ఈ మనిషేనా నగరపు రెండు గ్రూపుల్ని చిటికెనవేలు మీద ఆడించింది... అమ్మా-మాతా-నువ్వు ఏ భారతివో గానీ-నీ కోసం ఇంత తపించే కొడుకున్నందుకు మాత్రం ధన్యురాలివి.

"నీకు తెలుసా సింహం? ఆ రోజు నరసింహం నాకు చెప్పాడు- నన్ను తన నుంచి వేరుచేసిన తరువాత ఆతల్లి ఆక్రోశాన్ని ఆపటం ఎవరితరమూ కాలేదట. చాలా సంవత్సరాల వరకూ నా ఆచూకీ ఏమైనా తెలుస్తుందేమోనని అతడి దగ్గిరకి వచ్చేదట! అలాగే కొనసాగితే ఆమెకి పిచ్చి పడుతుందని ఆ రోజుల్లో అతడు భయ పడేవాడట!!: అలాంటి తల్లి నా కోసం ఇంకా బ్రతికి వుండటం నా అదృష్టం కదూ-"


వాణి అతడివైపు సానుభూతితో చూస్తూంది. జి. కె. ఎలాటివాడో ఆమెకి తెలుసు. ఏ విధమైన షరతులూ పెట్టకుండా జి. కే అతడి తల్లిని అప్పగిస్తాడా ఆమెకి నమ్మకం కుదరటం లేదు. జి. కే. అడిగే చివరి కోరిక ఏమై వుంటుంది?...

బండి బ్రిడ్జి మీదనుంచి వెళుతూంది. ఒక చంద్రకిరణం నీళ్ళమీదపడి విక్షేపిస్తూంది. క్రిందనీళ్ళు స్వచ్ఛంగా ప్రవహిస్తున్నాయి. పైన ఆకాశం నిర్మలంగా వుంది. అతడింకా మాట్లాడుతూనే వున్నాడు.

సరిగా ఆసమయానికి దూరం నుంచి చర్చి గంటలు మ్రోగినయ్.

పన్నెండయినట్టు...

దాంతో అతడి కాంట్రాక్టు గడువుపూర్తయింది. (ఇంకా వుంది)




ముచ్చుకోమనోమాభావులు

'హార్డ్‌లాన్'అనే అరుపుతో పాటు "టంగ్ టంగ్" మనే శబ్దం చెవులకు సోకగానే విసుగ్గా గేరు మార్చి బ్రేక్‌మీద కాలు వేశాడు డ్రైవర్. కండక్టరకు థ్యాంక్స్‌చెప్పి ఎయిర్‌బాగ్‌తో బస్ దిగాడు ఆనంద్. ఆ వూరు తనకు కొత్త కావడంతో బస్సు తిరిగి బయలుదేరే వరకూ ఆగి చుట్టూ చూశాడు. రోడ్డుకు ఒక వైపు కాలువ, రెండో వైపు కొబ్బరి చెట్లూ, ఎంతో ఆహ్లాదకరంగా ఉంది అక్కడి వాతావరణం.

ఓ వారగా ఉన్న కిళ్ళీకొట్టు దగ్గరకు నడిచాడు. జేబులోనించి చిన్న కాగితం ముక్క తీసి ఓసారి చదువుకొని, "భూషణ రావుగారి ఇల్లెక్కడండీ?" అని అడిగాడు. బస్సు దిగిన వ్యక్తి కాసేపు అటూఇటూ చూస్తూ నిలబడటం, తర్వాత తన దగ్గరకు రావడం- అంతవరకూ ఆసక్తిగా గమనించిన కిళ్ళీ కొట్టు యజమాని, "అదిగో బాబూ ఆకనబడుతున్న కరెంటు స్తంభం పక్కనున్న రోడ్డులోకి చివరంటా వెళ్ళండి. ఆ వీధి చివర ఉన్న డాబా ఆయనదే" అన్నాడు.

థాంక్స్ చెప్పబోయి ఆడ్‌గా ఉంటుందనుకున్నాడేమో "ఓసోడా కొట్టండి"



అని, త్రాగిన తరువాత అతను చూపించిన దిక్కుగా బయలు దేరాడు ఆనంద్.

నడుస్తున్నాడన్న మాటేగానీ అతని మనసు ఏదో తెలియని ఉద్వేగంతో నిండి పోయింది. అతను వూరికిరావడానికి గల కారణం అతని మనసులో పదే పదే మెదులుతూ ఉండటమే అతని ప్రస్తుత మానసికోల్లాసానికి కారణం. రెండునెలల క్రితం అతను వ్రాసిన ఒకానొక కథ ప్రచురింపబడిన సుమారు ఓ నెల రోజుల తర్వాత అతనికో ఉత్తరం అందింది. ఆ ఉత్తరం వ్రాసింది దివ్య అనే ఆవిడ.



అంతవరకూ సుమారు రెండొందల కథలు వ్రాసిన అనుభవం అతనికి ఉన్నా, ఒక పాఠకురాలినుండి రచనల విషయమై అతనికి వచ్చిన మొదటి ఉత్తరం అది.

కె.వి.వి.సత్యనారాయణరాజు

ఏ విషయంలోనైనా మొదటి అనుభవం సంచలనం కలిగిస్తుందనే విషయం అందరికీ వర్తించదేమో గానీ, ఆనంద్‌కు వర్తిస్తుంది- అతని మనసు సున్నితం కావడంవలన.

కథలు వ్రాసే తొలిరోజుల్లో అవి ఎప్పుడు అచ్చవుతాయా? అని నిరంతరమూ మధన పడేవాడు. కథలు అచ్చు కావడం ఒకసారి ప్రారంభమయ్యాక తన కథలను అచ్చులో చూసుకోవాలనే కోరిక క్రమేణా బలహీనపడి చివరికి కథలు ప్రచురింప బడటమనే విషయం ఓ యాంత్రికమైన చర్యగా అనిపించ సాగింది. అతనికి మొదట్లో తన రచనల మీద పాఠకుల అభిప్రాయాలు శ్రద్ధగా చదివేవాడు. పాఠకుల ఉత్తరాల్లో నిజాయితీ కనిపించేది అతడికి.

కానీ క్రమంగా ఆ ఉత్తరాలు కూడా 'ఓ ఫార్స్' అనే నిర్ధారణ కొచ్చాడు-తనకు బాగా నచ్చిన కథల మీద ఏ ప్రశంసా లేకపోవడమూ, తను చిత్తుగా ఉన్నాయని నమ్మిన కథలకు అనుకోని ప్రశంసలు రావడమూ గమనించాం. పాఠకుల్లో- ఉత్తరాలు పడటం కోసం కథలలోని గొప్పతనాన్ని పొగిడి వ్రాసేవాళ్ళూ, నిజంగా స్పందించి వ్రాసేవాళ్ళూ, తమ వ్యక్తిగత జీవితాన్నే ఫలానాకథ వేలెత్తి చూపించిందనే ఉక్రోషంతో వ్రాసేవాళ్ళు ఇలా రకరకాల తెగలు ఉంటాయనే విషయం గ్రహింపుకొచ్చాక ఆ విషయాన్ని పట్టించుకోవడంకూడా పూర్తిగా మానేశాడు ఆనంద్, అతనికాపట్టింపు పోయిన చాలాకాలానికి అతను వ్రాసిన ఓ కథను విమర్శిస్తూ ఆతనికో ఉత్తరం వచ్చింది.

కేరాఫ్ ఎడిటరుకు వ్రాయబడిన ఆఉత్తరం అతనికి పంపించబడినది. అందులోని సారాంశం గుర్తు తెచ్చుకోబోయేముందు తను వ్రాసిన కథను గుర్తు తెచ్చుకున్నాడతను.

ఇరవైఏళ్ళ అందమైన అమ్మాయి. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వేరే దారిలేక యాభైయేళ్ళ వృద్ధుణ్ణి పెళ్ళి చేసుకుంటుంది. తద్వారా అతనిలో పెళ్ళి గాకముందు తాను ప్రేమించిన యువకుడికి జీవిత భాగస్వామి కాలేకపోయినందుకు నిరంతరమూ చింతిస్తూ ఉంటుంది. అటువంటి సమయంలో అనుకోకుండా ఆమె ప్రేమించిన యువకుడు తారసపడటం, తరువాత ఆ అమ్మాయి తన ప్రేమికుణ్ణి ప్రేమించినా అతను తిరస్కరించటం వరకూ వ్రాసి, ఆమె అలా భర్తచాటున ప్రియుడి పొందును ఆశించటం ఆమె పరిస్థితి దృష్ట్యా తప్పుకాదనీ, కేవలం ఆర్థిక మాంద్యం వల్లనే ఆమె ముసలివాడిని చేసుకోవలసి వచ్చిందనీ, అవకాశం వచ్చినా తిరస్కరించిన ఆమె ప్రేమికుడిలాంటి వాళ్ళే సమాజానికి నిజంగా అవసరమనీ తెలియజేస్తూ ఆ కథనూ వరకట్నానికి లింక్ పెట్టి ఆ కథ చదివిన వాళ్ళకు అది వరకట్నాన్ని దుయ్యబట్టేకథగా అనిపించేలా కన్‌క్లూడింగ్ రిమార్క్స్ వ్రాశాడు ఆనంద్.

ఆకథ చదివి ఉత్తేజితురాలై దివ్య అనే ఆమె ఉత్తరం వ్రాసింది ఆనంద్‌కు దాని సారాంశం- ఆనంద్‌కు ఎంత మాత్రమూ స్త్రీ నైజంమీద సరైన అవగాహనలేదనీ, దాని కుదాహరణ, అతను


పాల బిస్కట్లు—
నవ్వుతూ, తుళ్ళుతూ పెరిగే పాపాయిలకు నేస్తం!
BRITANNIA
Milk Bikis
రుచికరమైన,
పుష్టికరమైన బిస్కట్లు
బ్రిటానియ

వ్రాసిన ఆకథేననీ, ఆనంద్‌లాంటి వాళ్ళు ఇటువంటి కథకుల్ని దుయ్యబట్టే అవకాశం, సాహిత్యమంటే ఏవిటో తెలియని వాళ్ళకు కూడా కలిగిందనీ, ఇంకా ఈ విషయంలో నేరుగా చర్చించదలచుకుంటే తనను కలుసుకోమని వ్రాస్తూ, తన అడ్రస్ ఇచ్చింది ఆమె. ఆరు పేజీల ఉత్తరం చదవగానే, తక్షణం ఆమెను కలుసుకొని ఆమె మనసులో ఉన్న అభిప్రాయాలను తెలుసుకోవాలను కోవడమే కాకుండా, ఆమె అలా ఎందుకు వ్రాయవలసివచ్చిందో కూడా తెలుసుకోవాలనుకున్నాడు ఆనంద్. తత్ఫలితంగా ఉత్తరం వ్రాశాడు ఆమెకు-ఆమెను కలుసుకోవడానికి తను సిద్ధంగా ఉన్నాననీ, ఆమె అభీష్టం ప్రకారం, ఆమె సూచించిన రోజు తను అక్కడికి రాగలననీ.

వెంటనే సమాధానం వచ్చింది ఆమె దగ్గర్నుంచి- మీరెప్పుడొచ్చినా నాకభ్యంతరం లేదనీ, మీరాకకోసం ఈ క్షణం నుంచీ ఎదురుచూస్తూ ఉంటాననీ. దాన్నిటి ఫలితమే సోంపల్లి అనబడే ఊరికి అతని ప్రయాణం.

ఊహాల్లోనుంచి తేరుకొని కిళ్ళీకొట్టు వ్యక్తి ఇచ్చిన గైడ్‌లైన్స్ ఫాలో అవుతూ ఆవీధివెంబడి నడకసాగించిన అతన్ని కొత్తగా వేసినసున్నంతో కాంతులీనుతూ ఆకర్షించింది పెంకుటిళ్ళ మధ్యనున్న ఆడాబా. ఇంటిముందున్న గేటుగడియ వేయబోతూ ఆలోచించాడు ఆనంద్. ఇది బొత్తిగా పల్లెటూరు. తనకు ఉత్తరం వ్రాసిన దివ్యను తనెప్పుడూ చూసిఉండలేదు. ఈ ఇంట్లో ఆమెస్థానం ఏమిటో? ఈ విషయాలన్నీ ఆలోచించలేదు తను ఇంతవరకూ. ఆమె తనను కలుసుకోమని వ్రాయడమే తడవుగా బయలుదేరి వచ్చాడుగానీ, తను ఇలారావడం వలన ఓస్త్రీగా ఎన్ని ఇబ్బందులు పడవలసి వస్తుందో తను తిరిగి వెళ్ళిపోయాక అనుకున్నాడు. అంతలోనే... ఇవన్నీ తనకంటే బాగా ఆమె ఆలోచించుకొని మరీ వ్రాసుంటుందని తనని తానే సరిపెట్టుకున్నాడు. ఆమెకులేని భయం తనకెందుకు?

గడియ తప్పించి లోపలికి అడుగు పెట్టి అటూ ఇటూ చూశాడు. నిర్మాను



ష్యంగా ఉండక్కడ. గేట్‌కు, ఇంటికీ మధ్యనున్న ఖాళీలో దారికిరువైపులా పూలమొక్కలు వికసించి ఉన్నాయి రంగురంగుల పువ్వుల్తో. ఇంటి ముందు తాటాకుల పందిరివేసి ఉంది. ఆ పందిరి క్రింద రెండు వాలుకుర్చీలూ, వారగా ఓఐల్లా ఉన్నాయి. ప్రహరీకి వారగా చెరోమూలా వేపచెట్లున్నాయి. అతని పరిశీలనా పూర్తయ్యేలోగా 'ఎవరుకావాలండి' అనేమాట వినిపించి ఆవైపు దృష్టిసారించిన అతని కాళ్ళకు ఓ మెరుపుతీగ కనబడింది.

మెరుపుతీగ వయసు ఇరవై అయిదుకు అటో, ఇటో ఉండవచ్చు. ఆమె వేసిన ధరించిన డిజైన్‌లేని పెద్దంచు ముదురు రంగుచీరా ఆమెకు తెచ్చిపెట్టు కొన్న పెద్దరికాన్ని ఆపాదించడంలో కొంత వరకూ సహకరించాయి.

"నా పేరు ఆనంద్..." అంటూ అర్థోక్తిగా ఆగిపోయిన అతన్నిచూసి ఆమె నుదుటిమీద ప్రశ్నార్థకంగా ఏర్పడిన ముడుతలు విడిపోయి ఆమె మొహం, ప్రసన్నంగా మారింది.

పెదాలు విడీవిడనట్టుగా దరహాస్యాన్ని చిలికించి, 'రండి' అన్నదామె. తన పేరు వినగానే మరేమీ వివరాలు అడక్కుండా ఇంట్లోకి ఆహ్వానించిన ఆమెను చూసి ఆమేదివ్య అయి ఉంటుందనుకున్నాడు ఆనంద్.

అతిధిమర్యాదలయ్యాక, అతని చేతికి చక్కపొడి భరిణె అందిస్తు అన్నదామె, "మీరొచ్చిన విషయం గురించి మాట్లాడు కొందామా?" తలూపాడు ఆనంద్.

అతనికెదురుగా ఉన్న సోఫాలో కూర్చుని ఆనంద్ వైపుచూస్తూ అన్నది, "మీరు వ్రాసిన భర్తదాటుభార్య" కథ ద్వారా మీరు చెప్పిందాంట్లో చెడే తప్పు మంచేం కనిపించలేదు నాకు"

పందేనికి ముందు కోడి పుంజుల్ని ఒకసారి దగ్గరకు తీసుకువచ్చి ఒకదాని కొకదాన్ని తగిలించి మళ్ళీ దూరంగా తీసికెళ్లినట్టనిపించింది అతనికి. ఇంకా వివరంగా చెప్పండీ అర్జంటుగా చూశాడు ఆనంద్. తిరిగి కొనసాగించింది ఆమె, 'మీకథకు వరకట్నమనే ముసుగు మీరు తగిలించినా అది చాలా పలచగా, పారదర్శకంగా ఉండటం వలన మీకథలోని బూతు ఇట్టే కనిపించిపోతుంది. మీకథ ప్రకారం పరిస్థితుల దృష్ట్యా ఒక స్త్రీ వయసుమళ్ళిన వాడిని చేసుకోవలసి వచ్చినా అందుకు వెనుకాడకుండా పెళ్ళి తంతు ముగించుకొని తరువాత నచ్చిన వాడితో యధేచ్ఛగా గడిపినా ఫరవాలేదు అంతే కదూ?"

అడ్డంగా తలూపి అన్నాడు ఆనంద్. "అలా అనుకోవడం మీ ఆలోచనా సరళియొక్కస్థితిని చెపుతోంది. విషయాన్ని పాజిటివ్‌గా తీసుకోవాలంటే అవతలి వ్యక్తి కోపంనుంచి ఆలోచించాలి. నా ఉద్దేశ్యం ఇష్టంలేని పెళ్ళి చేసుకొన్న స్త్రీ నచ్చినవాడితో ఇదవట వలన తప్పులేదని చెప్పటంకాదు. అక్కడ మీరు బ్రాడ్‌గా ఆలోచించాలి. నా కథలో హీరోయిన్ ముసలివాడితో పెళ్ళికి ఒప్పుకోవడానికి కారణం నేను తెలియజేసినట్టుగా ఆమె ఆర్థికదుస్థితి ఆమె తండ్రి డబ్బుంటే కూతురికి అసంబంధం చేవాడా? అలాగే డబ్బులేక పోవడమ

▲

ంసహాయత ఎన్నో అసహజ విషయాంకు దారితీస్తోంది. ఈడూ జోడూలేని పెళ్ళికూడా వాటిల్లో ఒకటి. అసలు వరట్నమనే ప్రసక్తే లేకపోతే, మిగిలిన విషయాల్లో ఎలా ఉన్నా కనీసం జీవితానికి ముఖ్యమైన వివాహం విషయంలో ఈ అసంతృప్తి ఉండదుకదా? ఇహ వరట్నమనే ముసుగుకప్పి నేను బూతును ప్రోత్సహించేలా వ్రాసానన్నారు. నేను వ్రాసిన కథనుమీరు పరిశీలించిన కోణం వేరుకనుక మీకలా అనిపించి ఉండవచ్చు. నేను చెప్పింది అర్థంచేసుకొని మరోలైన్‌లో ఆలోచించండి. అసలు విషయం మీకు అవగతమవుతుంది."

ఆనంద్ చెప్పినమాటలువిని అన్నది ఆమె, "కాకిపిల్లకాకికి ముద్దుకదా! మీ భావాలు మీకు నచ్చటంలో ఆశ్చర్యం లేదు. కాని నన్నుకూడా మీలా ఆలోచించి, మీ హృదయాన్ని అర్థం చేసుకోమన్నారే, అదేకాస్త ఇబ్బంది కరమైన విషయం. ఏసీ హా, మీ వైపు నుంచి ఆలోచించకపోవటం నా పొరపాటేకావచ్చు. సో... మీరు చెప్పే విషయాన్ని ఒప్పుకుంటున్నాను. మీ కాశ్చర్యంగా ఉంది కదూ ఇంతత్వరగా నేనుమీదారిలోకి రావడం! దానికి కారణముంది. మిమ్మల్ని నేనిలావచ్చి వ్యక్తిగతంగా కలుసుకోమన్నడానికిగలకారణం వూహించగలరా?"

వూహించలేనట్టుగా తలూపి అన్నాడు ఆనంద్, "నిజానికి నాకథమీద మీవ్యాఖ్యానం ఇంకావివరంగా విందామనేకోరిక కంటే ఆకథ చదివాకా ఒకపాఠకురాలిగా నన్ను వ్యక్తిగతంగా కలుసుకోమనటం వెనుక ఉన్న మీఉద్దేశ్య మేమిటో తెలుసుకోవాలనె తపనేనన్నిలా రప్పించింది.

"అఫ్‌కోర్స్ మీకోరిక సహజమైనదే! మీ అనుమానం తీర్చేముందు నాదో ప్రశ్న ఆకథలో వ్రాసినట్టుగా మీరు ప్రేమించిన అమ్మాయికి మరోవ్యక్తితో వివాహమై, ఆతరువాత పరిస్థితులదృష్ట్యా ఆ అమ్మాయి మిమ్మల్ని ఆహ్వానించిందనుకోండి. మీరేంచేసి ఉండేవారు?" ఆసక్తితో సోఫాలో ముందుకువంగి అన్న



దామె.

అటువంటి ప్రశ్నను ఎదుర్కోవడానికి సిద్ధమయ్యే వచ్చాడేమో, వెంటనే అన్నాడు ఆనంద్. 'నా జీవితంలోనే అలాగే జరిగిఉంటే ఆ అమ్మాయినీ, భర్తనూ ఒప్పించి, విడాకుల తతంగం ముగిసాక నేనా అమ్మాయిని వివాహం చేసుకొంటాను- అని నేనంటే మీకు తృప్తిగా ఉంటుందేమో?"

"నవ్వి అన్నది ఆమె," తృప్తి కలగవలసింది నాకు కాదు మాఆయనకు నాకు ఇరవై అయిదు. నా వయసులోని అంకెల్ని అటూ ఇటూ మారిస్తే ఎంత సంఖ్య వస్తుందో అదిమా ఆయన వయసు. ఆయనకు పత్రిక అంటే ప్రాణం కావడం వలన మీరు వ్రాసిన కథ ఆయన చదవటం జరిగింది. ఆయన సగటు మగవాడు కనుక ఆకథను ఆయనకు అన్వయించుకోవటం మొదలు పెట్టాడు. అప్పట్నించి మాటల యుద్ధం ప్రారంభమయింది మామధ్య. దానికి పరిష్కారం ఏమిటో నాకు తట్టలేదు. ఆలోచించగా ఈ పద్ధతి స్ఫురించింది మిమ్మల్ని ఏదో రకంగా ఇక్కడికి రప్పించి మీరలా ఎందుకు వ్రాయవలసి వచ్చిందో, సకారణంగా మీనోటితోనే ఆయనకు వివరిస్తే ఆయన తృప్తిపడి, మేం ఇద్దరం ఎప్పటిలాగే ఉండే అవకాశం కలగొచ్చు అందుకే ఇప్పుడు మీరో అబద్ధం చెప్పాలి. నిజానికి అలాజరిగే ఆస్కారం ఎంత మాత్రమూ లేదనీ. మీరలా ఒప్పుకోవడం వలన ఆయన మీకుగడ్డి పెట్టొచ్చు- ఇటువంటి తప్పదు రాతలురాయొద్దని. మీరే మాత్రమూ ఆవేశపడి పోకుండా ఆ గడ్డి తిని, ఇటువంటి రాతలు ఇక ముందు వ్రాయనని ఆయన ముందు ఒప్పుకొని వెళ్ళిపోవాలి ఏ మంటారు?"


ఆయోమయంగా చూశాడు ఆనంద్. తను వ్రాసిన ప్రతి కథకూ ఇలా పాఠకుల్ని కలుసుకొని అవన్నీ తన స్వానుభవాలే తప్పవాటిలో వాస్తవంలేదని ఒప్పుకొని వాళ్ళచేత తిట్లుతినడం కంటే కథలు వ్రాయడం మానేస్తే బాగుంటుందేమో అనుకోవడమే కాకుండా ఇందులోతనకర్థంకాని మెలికేదో ఉందని కూడా అనిపించిందతనికి. అతని హంలోని భావాలు గమనిస్తు తిరిగి అన్నది దివ్య, "మీరలా చేయటంవలన నాకుకలిగే లాభమేమిటో చెప్పాను కానీ పాపం అంత దూరం నుంచివచ్చినందుకు మీకు ఏదో లాభం ఉండాలి కదా! కథల్లో ఎన్ని ఆదార్శాలు వ్రాసినా ఆవిషయానికొచ్చే సరికి మీరూ మామూలు మనుషులే కదా! సో.... ఒక వయసు మళ్ళినవాడి భార్య మీలాంటి యువకుడికి ఏం కానుక ఇవ్వగలదో అదే నేనూ ఇస్తాను సరేనా?"

మెలిక విడిపోయి నట్టనిపించింది అతనికి. ఆమెకళ్ళని కాంక్షగా చూస్తూ అన్నాడు," థాంక్ యూ మీ ప్రాంక్నెస్ నాకునచ్చింది. మీమాట మీదనిలబడితే మీఆయన చేతతిట్లు తినడానికి నాకేమీ అభ్యంతరంలేదు."

అంతవరకూ దరహాసాన్ని చిలికిస్తూ వొాయలు ఒలకబోసిన దివ్య మొహంలో మార్పు వచ్చింది. ఆమెఏదో అనబో

యేంతలో ఒక యువకుడు వాళ్ళున్న గదిలోకి వచ్చాడు. వచ్చీ రావడంతోనే ఆనంద్ చేతికి చేయిఅందిస్తూ," నాపే రెందుకులెండి, మీరింతవరకూ మాట్లా డిన దివ్య నాభార్య" అన్నాడు.

ఆయువకుడి అనుకోని ఆగమనానికి ఆశ్చర్యపోతూ అప్రయత్నంగా చేయి చాపిన ఆనంద్ అతని మాటలకు అదిరి పడ్డాడు. ఆయువకుడు చనువుగా ఆనంద్ భుజంమీద చేయి వేసి తడుతూ." టేకిట్. ఈజీమిష్టర్ ఆనంద్! మా ఇద్దరికీ కథలు చదవడం బాగా అలవాటు. కొన్ని కథల్లో చదివిన అవాస్తవిక సంఘటనలూ, పాత్రలస్వ భావాలూ జాగ్రత్తగా పరిశీలించాక మాకో అనుమానం వచ్చింది. కథల్లో ఆదర్శాలు గుప్పించి వ్రాసేవ్యక్తులు నిజజీవితంలో ఎలా ప్రవర్తిస్తారోనని. దివ్య వాదన ప్రకారం- రచనలు చేసే వాళ్ళు ఎంతో గొప్ప వాళ్ళు. ఒక విషయం ఆచరణ యోగ్యమైతే తప్ప వ్రాయడానికి సాహసించరు. రచనలు చేసేవాళ్ళలో నిజాయితీ ఉంటుందని ఐమీన్... పాఠకుల స్థాయికం ఎక్కువే ఉంటుందని ఆమె నమ్మక నాది ఆమెకు విరుద్ధమైన భావన. రచన చేయటంద్వారా తమ మనసులోని భా లను పేపర్ మీద పెట్టి టెన్ష తగ్గించుకోవడానికే వ్రాస్తారని నేనం -దానికి వ్యతిరేకంగా వాదించి దివ్య. మాఇద్దరి అనుమానమూ దెట్లా? అందుకేమీ కథను విమర్శిస్తూమీ ఉత్తరం వ్రాసింది. మిమ్మల్ని పిలి అసలు కారణం మీకథ గురించి చర్చి చడానికాదనీ, అవకాశం వ వదులు కోనివాళ్ళు మామూలు మ షుల్లోనే కాకుండా, నీతులు చెప్పేరచ తల్లోనూ ఉంటారో లేదో తెలుసుకోవ కోసమేననే సరికి అర్థమయ్యే టుంది. సారీ ఫర్‌ది డిసప్పాయిం మెంట్. ఈ విషయమై మిమ్మల్ని ఇబ్బంది పెట్టికుంటే మన్నిస్తారు కదూ అన్నాడు. దించిన తలపైకి ఎత్త పోయాకు ఆనంద్. పాపం ఏమనడా వీలులేని పరిస్థితి అతనిది మరి!



కేతు విశ్వనాథరెడ్డి

సమాజ శాస్త్రాలకు చెందిన వాళ్ళం క్లయింటేల్ అనే మాటను తరచు వాడుతున్నాం. క్లయింటేల్ అనే మాటకు తెలుగులో ఖాతాదారులు అని అనవచ్చునేమో. ఫలానా ఫలానా వృత్తికీ, వ్యాపారానికీ కళలకూ, విద్యకూ. విశ్వవిద్యాలయాలకూ, గ్రంథాలయాలకూ, కట్టకడపటికి విప్లవానికి కూడానీ ఖాతాదారులు ఎవరు అనేది మనం ముందుగా ఆలోచించుకోవాలి అని అంటూ ఉంటారు సమాజ శాస్త్రాల బుద్ధిజీవులు. నేను వృత్తిరీత్యా ఆకోవలోని వాణ్ణే.

‘హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ పరిధుల్లోని గ్రంథాలయాల ఖాతాదారులు: ఒక సామాజిక విశ్లేషణ’ అనే అంశం మీద ఆమధ్య ఒక రిసర్చిపేపరు రాయవలసి వచ్చింది. మద్రాసులో జరిగిన ఒక కాన్ఫరెన్సులో చదవవలసి వచ్చింది. ఆరోజుల్లోనే నాకు సురేఖా, మోహన్ పరిచయ మయ్యారు. నిజానికి రిసర్చి పేపరు రాయాలనే జిజ్ఞాసకు పరోక్ష ప్రేరణ సురేఖది. ప్రత్యక్ష సహాయం లభించింది మోహన్ నుంచి. కాన్ఫరెన్సులో రిసర్చి పేపరును గ్రంథాలయ విజ్ఞానులంతా తెగ మెచ్చుకున్నారు. ఈరంగంలో కృషి మరింత జరగాలన్నారు. నాప్రతిష్ఠకూడా పెరిగిపోయింది. కాని నాపరిశోధక ఉత్సాహం ఎందుకో దెబ్బతినిందనే చెప్పాలి. సురేఖా, మోహన్ ఏ రకం ఖాతాదారులో నేనిప్పటికీ తేల్చుకోలేకుండా ఉన్నాను. కథ విని, మీరైనా చెప్పండి.

సురేఖ మా పక్కింటి పెద్ద కంట్రాక్టరుగారి చిన్నకూతురు. కంట్రాక్టరుగారు బంజారా హిల్సులో పెద్ద ఇల్లు కట్టుకుంటున్నారు, శ్రీనగర్ కాలనీలో తాత్కాలిక విడిది. మా పొరుగున చేరి ఆరు నెలలైంది. ఆయన కుటుంబం చేరీ చేరగానే వాళ్ళతో మాకేదో బీరకాయపీచు బంధుత్వాన్ని మా ఆవిడ కనిపెట్టి మురిసి పోయింది. నన్ను మురిపించాలని తంటాలు పడింది. సమాజంలో మనకు భద్రత లేదనటానికి కుల బంధుత్వాలకంటే నిదర్శనాలు లేవని నానమ్మకం. పోనీండి నేను ఆరకం బంధుత్వాలకు మురిసి పోలేను. మురిసి పోలేనని మా ఆవిడతో చెప్పినా లాభం లేదు, కాబట్టి ఆమెతో పేచీపెట్టు కోలేదు.

ఎవరు వీరు?

నేను అచ్చంగా ముచ్చట పడింది, సురేఖను చూసి. బి.కాం పూర్తి చేసుకుని పెళ్ళికోసం ఎదురు చూస్తున్న సురేఖను చూసి. పెళ్ళికోసం ఎదురు చూస్తున్నా, ఆపిల్ల జ్ఞానదాహం చూసి- పుస్తకాల్ని తెగ చదవడం చూసి, మా యూనివర్సిటీ లైబ్రరీలో అట్లా చదివే డజను మంది విద్యార్థులనూ, అరడజను టీచర్లనూ ఇరవై ఏళ్ళుగా నేను చూడలేదు. ఏపుస్తకాలు చదివితేనేం? ఏ పరీక్షలకోసమూ కాక పోతే నేం? ఏపరిశోధన కోసమూ చదవకపోతే నేం? నాదగ్గరున్న తెలుగు నవలల్నీ, కథా సంకలనాలనూ, కొన్ని చేస్ న్యూవేవ్ ఇంగ్లీషు నవలల్నీ రోజు కొకటి చొప్పున చదివి జాగ్రత్తగా తిరిగి ఇచ్చింది. అట్టలు చించకుండా ఇచ్చింది. పుస్తకాల్లోని నచ్చిన కాగితాల్ని చించి దాచుకోకుండా తిరిగి ఇచ్చింది. సురేఖ వాటిని నిజంగానే చదివింది. చదివిందనటానికి గుర్తుగా ఏ ఆదివారమో నాతో చర్చకు దిగేది. ప్రేమ, పెళ్ళి సమస్యలున్న నవలమీద అయితే సురేఖ ఆచర్చ ఇంకా బాగాచేసేది- ఉత్సాహంతో, తన సమస్యనే చర్చిస్తున్నామన్నంత ఇదిగాచెర్చించేది.

అట్లా ఒక ఆదివారం ఆమధ్యనే సినిమాగా వచ్చిన ఒక తెలుగు నవలను గురించి చర్చించు కుంటున్నాం, నేనూ, సురేఖ. అప్పుడొచ్చాడు మోహన్, చేతిలో ఒకటి రెండు పుస్తకాలు పట్టుకొని. మోహన్‌ను సురేఖకు పరిచయం చేశాను- లోచన ప్రింటర్స్‌లో ఒక ప్రూఫ్‌రీడరనీ, ఎం.ఎ చదువుకున్నాడనీ, కథలు రాస్తాడనీ. ఒక రచయితతో తొలిసారి ముఖ పరిచయమేమో సురేఖ చాలా ఆనందపడింది. కాన్వెంట్ ఇంగ్లీషు మర్యాద భాషలో ఆ ఆనందాన్ని వెల్లడించిందికూడా. మోహన్ నవ్వి ఊరుకున్నాడు. సురేఖను గురించి మోహన్‌కు గొప్పగా పరిచయం చేశాను. సురేఖ మూలంగా ఒక రిసర్చి పేపరు రాయాలనే నిర్ణయానికి వచ్చినట్లు కూడా చెప్పాను. ఫిక్షన్ క్లయింట్ సురేఖ అన్నాను గర్వంగా. అప్పుడన్నాడు మోహన్:

"అట్లా అయితే నాకథలు చదివి అభిప్రాయం చెప్పమనండి. నాకథల క్లయింటేల్ గురించి నాకు అభిప్రాయాలు ఏర్పడతాయి. అవి నారచనా సంస్కారం పెంచుకోవటానిక్కి తోడ్పడవచ్చు"

"మీకథలు ఒకటి రెండు చదివినట్లు గుర్తు" అంది సురేఖ గుర్తు చేసుకోటానికి ప్రయత్నిస్తూ.

"ఇప్పుడు చదవండి ఈపటి ఒక్కమారుగా" అంటూ మోహన్ తాను తెచ్చిన తన కథల సంకలనాల్లో ఒకటి నాకూ, మరొకటి సురేఖకూ కాంప్లిమెంటరీ కాపీలుగా ఇచ్చాడు.

"ఇన్నాళ్ళూ నాతో అనలేదే పుస్తకం బయటికి వస్తున్నట్లు" అని మోహన్‌తో నిష్ఠూరంగా అన్నాను.

"మొదటి అభినందన ప్రతి మీదేగా!" అని నవ్వేడు మోహన్.

"అయితే నేను శ్రీ. సురేఖ చుక్క అన్నమాట" అన్నాను.

"అదేమిటి అంది?" సురేఖ.

"అది పల్లెటూరి బడుల సంగతి లెండి. స్కూలుకు మొదట వచ్చిన విద్యార్థో విద్యార్థినో శ్రీ. తర్వాత వచ్చిన రెండో స్టూడెంట్ చుక్క. మీరు చిన్నప్పటినుంచి హైదరాబాదులోనే పెరిగినట్లుంది" అన్నాడు మోహన్.

సురేఖ సమాధానంగా నవ్వింది. సినిమాగా వచ్చిన నవలమీదికి మళ్ళీ చర్చను మళ్ళించింది. మోహన్ అభిప్రాయ మడిగింది.

"ఆనవల మిమ్మల్ని అంతగా ఆకర్షిం

చటానికి కారణం ముందు చెప్పండి" అన్నాడు మోహన్.

సురేఖ తికమక పడింది.

"సరేలెండి. మరెప్పుడైనా తీరిగ్గా చర్చిద్దాం. మళ్ళీ ఆదివారం వస్తాను లెండి" అంటూ మోహన్ లేచాడు. నేను న్యూస్ పేపరు సంగతి ప్రస్తావిస్తూ అతనికి అందుబాటులో ఉన్న లైబ్రరీలనుంచి నాకు కావలసిన సమాచారాన్ని సేకరించి ఇవ్వమని అడిగాను. "ఏ పద్ధతుల్లో సేకరించాలో చెప్పండి తప్పకుండా పట్టుకొస్తాను. అన్నాడు." "రేపు సాయంత్రం యూనివర్సిటీ లైబ్రరీకి వస్తావు కదా అప్పుడు చెబుతాను" అన్నాను.

మోహన్ వెళ్ళిపోయాక సురేఖ "ఈ వారే మోహన్‌గారి కథల్ని చదువుతాను" అంది.

మరో ఆదివారం.... మరో ఆదివారం ... మరో ఆదివారం. రెండు మూడు నెలలుగడిచాయి. సురేఖ.మోహన్ మాఇంట్లో కలిసినప్పుడల్లా ఏదో ఒక చర్చకు దిగుతున్నారు. మోహన్ కథలమీద సురేఖ ఒక్క మాట అన్నట్లు జ్ఞాపకంలేదు. మోహన్ తన కథల సంగతి సురేఖతో ప్రస్తావించలేదు. అవి పల్లెటూరి రైతుల కథలు. ఆజీవితం తెలియక సురేఖ చర్చించటం మానుకుందేమో అనుకున్నాను. మోహన్ కోసం సురేఖ ఆదివారం ఎదురు చూస్తూ ఉందని మాత్రం గ్రహించాను. సురేఖ మాట్లాడుతున్నపుడు మోహన్ ఆరాధన నిండిన కళ్ళతో గమనించటం చూశాను. శాస్త్రాహృదయసౌకుమార్యమున్న యువతీ యువకులు ఎక్కువగా కళ్ళతో మాట్లాడు కుంటారని నా పిచ్చినమ్మకం వాళ్ళిద్దరిదీ నిస్సందేహంగా ప్రేమే, వాళ్ళిద్దరూ దంపతులైతే బావుంటుందని కూడా అనుకున్నాను. అప్పుడెప్పుడో ఒకరోజు మాఆవిడ సురేఖ పెళ్ళి సమస్యను నాతో ప్రస్తావించినట్లుగుర్తు.

"మూడు లక్షలు ఇవ్వటానికి పూనుకున్నా. మొగుడు దొరక్కపోవటమేమిటి?" అని నాతో మా ఆవిడ అంది. మాకు ఆడపిల్లలు లేకపోవడం వల్లకావచ్చు, నాకా సమస్యలు పెద్దగా తెలీక పోవడం వల్లకావచ్చు "ఎవరికి ఏం తెగులు?" అన్నాడు. మా ఆవిడ ఏదో సమాజ పురాణాలూ కులగాథలూ ధరవరలూ వినిపించింది. బంజారాహిల్సులో పదిహేనులక్షలతో కట్టుకుంటూన్న కంట్రాక్టరు సమస్యలు విన్పించింది. నాకు చిరాకేసి "ఏ ఇంజనీరో, డాక్టరో ఐ.ఏ.ఎస్సో కావాలనుకుంటే తప్ప, సురేఖ లాంటి మంచి పిల్లకు మొగుడు దొరక్కపోడు" అని అన్నాడు. మా భార్యాభర్తల సవాందం జ్ఞాపకంవచ్చినప్పుడల్లా అన్పించేది, మోహన్ విషయం కంట్రాక్టరు గారితో చెబుదామా అని. మా ఆవిడతో అంటే "నయం కులగోత్రాలు డబ్బు దస్కం పంట్టించుకో కుండా కట్టబెట్టాలనిఅనుకోడానికి కంట్రాక్టరు గారు మీలాంటి వాళ్ళు కాదు" అంది. నోరు మూసుకున్నాను.

ఆరోజు మోహన్ వచ్చి రాగానే సురేఖ అడిగింది:

"మీరెప్పుడూ ఒక్క ప్రేమకథైనా రాయలేదా?" అని.

ఎదురుచూడని ప్రశ్నేమో మోహన్ కాసేపు ఇబ్బంది పడినట్లుంది. నెమ్మదిగా అన్నాడు: "ఇంతవరకు రాయలేదు. ఇంతవరకు నేనురాసిందే ఇరవై కథలు. రాయకూడదనేది నా మతంకాదు. ప్రేమ విషయంలో గొప్ప సంస్కారమున్న జంటలు నా అనుభవంలోకి వస్తే తప్పక రాస్తాను"

"గొప్ప సంస్కార మంటే?" సురేఖ సవాలు విసిరింది.

"అంటే ఒకరి అభిప్రాయాల్ని ఒకరు మన్నించగల సంస్కారం. ఒకరిలో పొల్పి ఒకరు సరిదిద్దగల సంస్కారం. కులాలకూ, మతాలకూ. కలతలకూ రాజకీయాలకూ సంబంధించిన ఇప్పటి సంస్కారాన్ని అధి గమంచటానికి ప్రయత్నించగల సంస్కారం"

సురేఖ కళ్ళుచేసుకొని విని మరొక్క ఇబ్బంది కరమైన ప్రశ్న వేసింది.

"ఈ సంస్కారానికి డబ్బుతో అవసం లేదా?" అని.

"తప్పకుండా అవసరముంది. చాలా చాలా డబ్బుతో అవసరం లేదు."

మోహన్ సమాధానంలోని 'చాలా చాలా' అనేమాటలు నన్ను ఆశ్చర్యంలో ముంచాయి. సురేఖ మరి మాట్లాడలేదు-ఏ మనుకుందో గానీ. వాతావరణంలోని సీరియస్ నెస్‌ను తొలగించటానికి నేను నవ్వుతూ అన్నాను మోహన్‌తో

"నీలాంటి వాళ్ళు రాసేవి సుత్తికథలని మా ఆవిడ. మా పెద్దబ్బాయిలాంటి వాళ్ళు అంటూంటే విన్నాను. కాస్త మంచి కథ రాయవయ్యా"

"అన్యాయం. మోహన్ గారివి, సుత్తి కథలు కావు, కానీ ప్రేమకథరాస్తే ఆయన ఎట్లా రాస్తారో చూద్దామని" అంది సురేఖ.

"సురేఖ కోసమైనా రాయి" అన్నాను నేను ఉడికిద్దామని. మోహన్ కథల మీద ఇన్నాళ్ళకు ఒక్క మాట మాట్లాడింది సురేఖ.

"సమయం వస్తే తప్పకుండా రాస్తాను" అన్నాడు.

ఇది జరిగాక రెండు మూడు ఆదివారాలేమో మోహన్ మాఇంటికి వచ్చాడు. తర్వాత నెలరోజులు అజాపజాలేదు. సురేఖ మాఇంటికి అపుడపుడూ వస్తూనే ఉంది కానీ, ఇంతకు ముందు ఉత్సాహంలేదు. నా అనుమానం వాళ్ళిద్దరి మధ్యా ఏదో జరిగిందని. మోహన్ పనిచేసే ప్రెస్సులో నాపుస్తకం ఒకటి అచ్చు వేశాను కాబట్టి నాకు వాళ్ళు తెలుసు. వాళ్ళకు ఫోనుచేశాను. ఆప్రెస్సులో ఉద్యోగం మానుకొని మరేదో వార పత్రికలో చేరాడని వాళ్ళు చెప్పారు. ఇదిజరిగిన వారం రోజుల్లో పోస్టులో నా పేర ఒక మాసపత్రిక వచ్చింది. ఒక కార్డు కూడా. "కథ చదివి సురేఖ గారిని చదవమనండి. ఆమెరుణం తీర్చుకున్నాను నేను పెళ్ళిచేసుకున్నాను. వివరాలు సమక్షంలో" అని నాలుగేవాక్యాలు ఆ కార్డులో.

పెళ్ళిని ఇంత మామూలుగా, చాలా సొంత విషయంగా తీసుకున్న యువకుణ్ణి నేనింత వరకు చూళ్ళేదు. ఆ విషయం ముందు నాతో చెప్పనందుకు కొంత బాధ పడ్డాను కూడా. పత్రికలోని అతని కథ "ప్రేమ కంపోజింగు" చదివాను. ప్రూఫు రీడరుగా ఉంటున్న ఒక యువకుడు, కంపోజిటరుగా ఉన్న ఒక అమ్మాయి జీవితాన్ని చూసి, భావాలను వినీ, ఆ మ్మాయిని పెళ్లి చేసుకోవడం కథ. వాస్తవ సమస్యల్ని కథలోని వాళ్ళిద్దరూ అట్లా చర్చించుకోవడం చూసి దిమ్మదిరిగి పోయాను. అద్భుతంగా రాశాడు. అంతకంటే చెప్పడం నాకు చాత

స్క్ యాలెక్ డొగ్లాస్‌హోమ్ తన సహచరులతో మాట్లాడుతున్నాడు.

"ఒకవారం పార్లమెంటుపేపర్లో-అందరూ నన్ను తెగవిమర్శించేశారు అప్పుడు ఆ విమర్శను ఎలా ఎదుర్కొన్నాననుకొన్నారు. నా శరీరంలో ప్రవహిస్తున్న స్కాటిష్‌రక్తం నన్ను ఆదుకుంది. పార్లమెంటులోను, న్యూస్ పేపర్లోనూ నాగురించి వస్తున్న పబ్లిసిటీ అంతా ఫ్రీగా లభిస్తోందని గుర్తు చేసింది అంతే!"

ాదు. సురేఖను కథ చదవమన్నాడు కదా
ని పిలిచి పత్రిక ఇచ్చాను. అతని పెళ్ళి
షయం చెబుదామా అనిపించింది. ఈతరం
యువతీ యువకులు మాతరం కంటే
మరింత లోతైన వాళ్ళు. తమకు ఏం
కావాలో వాటిని ఎట్లా సంపాదించుకోవాలో
స్పష్టంగా తెలుసునో తెలియదోకానీ మరిన్ని
షయాలు ఆలోచించగలిగిన వాళ్ళు. ఎం
దుకు లెమ్మని చెప్పలేదు.

మరుసటి రోజు పత్రికను సురేఖ తిరిగి
ఇస్తున్నపుడు మాత్రం అడిగాను:


"నువ్వడిగితేనే ప్రేమ కథ రాశాడు.
చూడు. కథ! ఎట్లా ఉంది" అని.


ఒకే ఒక్కమాట: "ప్రూఫ్‌రీడర్లూ
కంపోజిటర్ల ప్రేమలోనే గొప్ప సంస్కా
రం ఉంటుందని అనుకున్నాడేమో."

మళ్ళీ మాట్లాడడానికి అవకాశం ఇవ్వ
కుండా సురేఖ ఆమాట అని వెళ్ళిపోయింది.
సురేఖ మాటలో వ్యంగ్యముందో, కసి
ఉందో, తిరస్కారముందో, గర్వభంగ
ముందో నాకంతు పట్టలేదు. నారిసర్కి
పేపరు, మద్రాసు ప్రయాణం గొడవల్లో
నేనే మీ పట్టించుకోలేక పోయాను. మద్రాసు
నుంచి వస్తూనే నాకు తెలిసిన విషయాలు
రెండు: సురేఖ పెళ్ళి నిశ్చయమైంది.
వరుడు ఇంజనీరు.

కట్నం అయిదు లక్షలు. మోహన్
భార్యా సమేతంగా మా ఇంటికి వచ్చి వెళ్ళా
డట. మోహన్ భార్య కంపోజిటరు అయి
తేనేం ముచ్చటగా ఉందండి ఆజంట అని
మా ఆవిడ అప్పటి కప్పటి అభిమాన
వ్యాఖ్య. ఇంకో కొస మెరుపు మాట అంది
మా ఆవిడ. "సురేఖ మోహన్ ప్రేమను
తిరస్కరించిందట. సురేఖ చెప్పింది
నాతో."

ఇప్పుడు చెప్పండి సురేఖ, మోహన్
ఏ రకం క్లైయింటేల్- అదే ఏ రకం
ఖాతాదారులు జీవితంలో? ప్రేమలో? ●





పట్టు వస్త్రాలలో కమనీయ కవిత-
మరపురాని అసంపూర్ణ కావ్యచరిత
రామప్ప
అనాదిగా కళాసృష్టికర్త పుట్టుకతో పులికి
పుచ్చుకున్న కోరికలు, కళాపిపాస, భావ ప్రకటన,
ఆత్మవిశ్వాసము, నిండుదనము, లక్ష్యాలు,
సౌందర్యావిష్కరణకు దోహదం చేస్తున్నై.
ప్రజావళి జీవనాడిలా స్పందిస్తూ, సౌందర్య
భావనోద్రేకాలను, చూపుల అంతర్లీన
ఔన్నత్యాలను, అన్వయిస్తూ యవ్వనాన్ని
లయబద్ధం చేస్తున్నట్లు అనిపిస్తాయి.
ఐహిక సోయగాలను సృజనాత్మక
ప్రతిబింబాలను, అంతర్గత ప్రతిభలను కలబోసి
నేసిన మహోన్నత కళాకారుడు రంగులను,
బంగారపు పొంగులను మలచి, కలనేసి
అత్యంత సంతృప్తితో మనకందించిన
నాటిలోని సౌందర్యాలకి
ప్రియదర్శిని వెంకటగిరి చీర.
ఆప్కో
చేనేతలు


బాంబినో ఒక అద్భుతమైన
వెర్మిసెల్లిని. పరిశుభ్రమైన పద్ధతిలో
అధునాతన ఇటాలియన్
యంత్రములతో తయారు
చేయబడినది. మిక్కిలి ప్రోటీన్లు
కలిగి యుండి కొవ్వు పదార్థము
లేకుండుటయే బాంబినో విశిష్టత
వండినప్పుడు కాని, తరువాత కాని,
ముద్దగా కాక పోవుటయే బాంబినో
ప్రత్యేకత. నిమిషములలో బాంబినోతో
ఎన్నో రకములైన నోరూరించే
వంటకాలు, ఫలహారాలు తయారు
చేయవచ్చును. ఇంకా బాంబినోతో
ఎంతో పొదుపు కూడా. నేడే వాడి
చూడండి. మీకే తెలుస్తుంది.
బాంబినో కట్‌లెట్ :
5 కప్పుల బాంబినోను ఉడకబెట్టి తీ
ఆరబెట్టి ఉంచండి. కీమాను కూడా
ఉడకబెట్టి ప్రక్కన పెట్టండి. ఆరు
లవంగాలు, ఏలక్కాయ, వెల్లిగడ్డల
5 పాయలు, అల్లం ముక్కలు దం
ముద్ద చేయాలి. కళాయిలో నూనె
మరగించి, కీమాను, బాంబినోను
మసాల ముద్దను ఈ కళాయిలో వేసి
గరిటతో కలపాలి. తరువాత దీనిని
దించి గ్రుడ్డు పచ్చసొన, మొక్కజొన
పిండి కలిపి మూడు కట్‌లెట్‌లు
చేయండి. తర్వాత దీనిని తెల్లసొన
ముంచి రొట్టె ముక్కలు రుద్దిబాగా
వేయించండి.
రుచిలో కమ్మదనం
ఖర్చులో పొదుపుతనం
అదే బాంబినో గొప్పతనం
బాంబినో వంటల విధానం తెలిపే
పుస్తకం కొరకు వ్రాయండి.
జన జీవన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్
1వ ఫ్లోర్, బషీర్‌బాగ్ ప్యాలెస్, హైద్రాబాద్.
IS:1485
ISI
బాంబినో
వెర్మిసెల్లిని
తీపైనా ఖారా అయిన బాంబినోతో రుచే రుచి !
VERMICELLINI

'ఆర్థిక స్వాతంత్ర్యానికి' అత్యుత్తమ మార్గం జాతీయ పొదుపు సంస్థలో ఏజెంట్‌గా చేరడం.



ఉద్యోగం కోసం పడిగాపులుకాస్తూ మీ విలువైన కాలాన్ని వృథా చేసే బదులు మీరు జాతీయ పొదుపు సంస్థలో ఏజెంట్‌గా ఎందుకు చేరకూడదు ? అది మీరు ఎదురుచూస్తున్న ఉద్యోగం కన్నా ఎన్నో రెట్లు మేలైనది. అది కాకుండా మీకు మీరే బాస్. మీరు జమ చేయించే మొత్తాలపై 3% కమీషన్ లభిస్తుంది. మహిళలకు 5% కమీషన్ వచ్చే ప్రత్యేక పథకం కూడా ఉన్నది.

అవును ! నిరాశతో ఉద్యోగావకాశాలకై వెదికే (విద్యావంతులయినా, కాకపోయినా) మీ కందరికి బంగారు బాట చూపిస్తుంది జాతీయ పొదుపు సంస్థ.

జాతీయ పొదుపు సంస్థలో ఏజెంటుగా చేరి మీరు జమ చేయించే డిపాజిట్లపై 3% కమీషను పొందండి. ప్రజలకు నచ్చచెప్పి పొదుపు చేయడం వల్ల కలిగే లాభాలను వివరించగలిగే శక్తి, వాక్చాతుర్యం మీకుంటే చాలు. మహిళలకు 5% కమీషన్ వచ్చే ప్రత్యేక పథకం కూడా ఉన్నది.

మరింత వివరాలకు మీ దగ్గరలోని పోస్టాఫీసులోగాని లేదా కలెక్టరేట్‌లోని తహశిల్దారునుగాని, భారత ప్రభుత్వ జిల్లా పొదుపు కార్యాలయంలోగాని, రీజనల్ డిప్యూటీ డైరక్టర్ (స్మాల్ సేవింగ్స్)ను గాని సంప్రదించండి.

కమీషనర్, స్మాల్ సేవింగ్స్,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము,
హిమాయత్ నగర్,
హైదరాబాదు - 500 029

జాతీయ పొదుపు సంస్థ

మీ భద్రతే మా లక్ష్యం.

హ్యూమరాలజీ-38

పార్వతీదేవి తలుపు కొట్టింది, గాని అయిదు నిమిషా లయినా ఎవరూ తలుపు తీయలేదు.

ఈసారి రంగారెడ్డి గట్టిగా తలుపులు బాదటం మొదలు పెట్టేసరికి పక్కింటి వాళ్ళు లైటు స్విచ్ వేసుకుని కిటికీలోనుంచి చూసారు.

"ఎవరూ?" ఒకతను అడిగాడు.

"మేము వెంకట్రామయ్యగారికోసం వచ్చాం-" చెప్పాడు రంగారెడ్డి.

"అలాగా! తలుపుకొడుతోంటె ఒకవేళ పోలీసరేమోఅని భయపడ్డాం! వెంకట్రామయ్యగారు తెలారుజామున నాలుగ్గంటలకు గానీ తిరిగిరారు-" అన్నారు వాళ్ళు.

"ఎక్కడికెళ్ళారు?"

"ఎక్కడికేమిటి? కృష్ణాబారేజ్ అవతలవేపుకి! ఇవాళ శనివారం కదా" మాకేమీ అర్థంకాలేదు.

"శనివారానికీ కృష్ణాబారేజ్‌కి ఏమిటిసంబంధం." అడిగింది పార్వతీదేవి.

వాళ్ళు మావంక అనుమానంగా చూశారు "మీదీఊరుకాదా?"

"కాదండీ! హైద్రాబాద్‌నుంచి వచ్చాము-"

"అదదీ సంగతి అందుకే మీకు తెలీలేదు! ఇవాళ బహిష్కరించబడ్డవారిని కలుసుకునే రోజయ్యా!"

"మాకు మరీ అగమ్యం అయింది.

"బహిష్కారమేమిటి?"

వాళ్ళు విసుక్కున్నారు. "అదేనయ్యా పోలీసులతో తగూపెట్టుకున్న వారందరినీ పోలీస్‌లు సిటీనుంచి బహిష్కరిస్తున్నారు కదా! వాళ్ళంతా మరి సిటీ వదిలి తాడేపల్లివెళ్ళి కాపురం ఉంటారు. ప్రతి శనివారం రాత్రి అటు-వాళ్ళూ, ఇటువాళ్ళ బంధువులూ వెళ్ళి విజయవాడ సరిహద్దుల్లో వాళ్ళను కలుసుకుని రెండు మూడు గంటలు వాళ్ళతోగడిపి తిరిగి వస్తూంటారు-"

మాకు పరిస్థితి అర్థమయింది.

యర్రంశెట్టి శాయి

"మరి వెంకట్రామయ్యగారెందుకు వెళ్ళినట్లక్కడికి?"

"ఎందుకేమిటి? వాళ్ళ పెద్దబ్బాయిని వారంకిందటే సిటీనుంచి బహిష్కరించారు కదా!"

"ఎందుకని?"

"పోలీసువాళ్ళు అమ్మే లాటరీ టికెట్లు కొనడానికి ఒప్పుకోలేదట! అందుకని బహిష్కరించారు—" అనేసి కిటికీ తలుపులు మూసేసుకున్నారువాళ్ళు.

పోలీస్ ఐరిత వస్తోంది పారిపోండి (2)

అనంతరం ఆ అరుగుమీదే కాసేపు కూర్చున్నాం.

"బహిష్కృతులయి వచ్చినాం ఈడకి!" అన్నాడు యాదగిరి.

"అవును! ఇదంతా మీపాడు సినిమావల్లే జరిగింది" అంది పార్వతీదేవి యాదగిరివంక కోపంగా చూస్తూ. పిల్లలు అరుగుమీదే నిద్రలోకి జారిపోయారు.

మూడవుతోందగా ఆటోలోనుంచి దిగారు వెంకట్రామయ్యగారూ, ఆయన సతీమణీ, వాళ్ళ రెండో అబ్బాయీ.

మమ్మల్ని చూసి ఆశ్చర్యపోయారాయన.

"ఏమిటింత రాత్రివేళ ఇలావచ్చారు?" అన్నారుభయంగా.

సంగతంతా చెప్పాము ఆయనకు.

"విజయవాడ పోలీసులచేతిలో పడకుండానే ఉండాలి! పడ్డారంటే. ఖాళీయే- ముఖ్యంగా ఆ తాగుబోతు సర్కిల్ ఒకాయన ఉన్నాడు. అతను రాత్రంతా తాగి. వీరవిహారంచేసి కనబడ్డవారందరినీ లాకప్‌లో పడేస్తుంటాడు..."

"అంతా అతనిష్టమేనా?" అడిగాడు రంగారెడ్డి.

"పోలీస్‌బిల్ పవర్స్ అలా ఏడ్చినయ్. ఎవరేం చేయగలం?"

అందరం ఇంట్లోకివెళ్ళి మాట్లాడుతూ కూర్చున్నాము. పదినిమిషాలయినా గడవకముందే గట్టిగా పోలీస్ విజల్స్, ఆ తరువాత పోలీస్‌వాన్, జీప్‌వచ్చి వెంకట్రామయ్య గారింటిముందు ఆగినయ్. మరుక్షణంలో మా తలుపులు గట్టిగా బాదసాగారు బయటనుంచి.

వెంకట్రామయ్య వెళ్ళి తలుపు తెరచాడు.

ఎదురుగ్గా అంతకుముందు మమ్మల్ని ఆటకాయించిన కానిస్టేబుల్సే నిలబడి ఉన్నారు. మమ్మల్నందరినీ చూడగానే వాళ్ళ మొఖాలు సంతోషంతో విప్పారినయి.

"నేను చెప్పలే వాళ్ళే వీళ్ళయిఉంటారని!" అన్నాడొకతను.

"పదండి! బయట వాన్‌లో సర్కిల్‌గారున్నారు-"

"నాతో ఏంపని?"

"అదే ఆయన్నడగండి!"

ఆయన వెనుకే నేనూ రంగారెడ్డికూడా వెళ్ళాం.

"ఎవర్రానువ్వు?" అదేగొంతు

"వెంకట్రామయ్యనండీ-"

"తెలుషోయ్-వెంకట్రామయ్యవని తెలుసు! ఎవర్నువ్వు?"

"మాదీ పోలీస్ డిపార్ట్‌మెంటేనండీ! అయిదేళ్ళయింది రిటైర్ అయి."

"తెలుషోయ్ పోలీస్ డిపార్ట్‌మెంటనీ-ఎవరు?"

"ఎవరంటే ఇంకేం చెప్పనండీ?"

"అర్ధరాత్రి మీ ఇంట్లో మీటింగ్ ఎవరిపర్మిషన్ తీసుకుని పెట్టావ్?"

"ఇది మీటింగ్ కాదండీ! బంధువులొచ్చారు!"


"అయినా మీటింగేఅదీ! పర్మిషన్ చూపించు-"

"బంధువులతో మాట్లాడ్డానికి పర్మిషనెందుకండీ-"

"నీకు పోలీస్ బిల్‌గురించి తెలీదు? ఎవరు గుమికూడినా, గుమికూడినచోట ఏ సబ్జెక్టు మాట్లాడాలన్నా పోలీసులే పర్మిషనివ్వాలి! నీ ఇష్టంవచ్చిన సబ్జెక్టు మాట్లాడకూడదు-"

"మేము కేవలం మా క్షేమసమాచారాలగురించి మాట్లాడుతున్నామండీ-"

"దానిక్కూడా పర్మిషనుండాలి-ఏయ్ త్రినాట్‌ఫోర్-"



"యస్సార్-"

"వీళ్ళందరూ లోపలం ఏంమాట్లాడుతుండగా విన్నావ్?"

"తాగుబోతు అయిన పోలీస్ అధికారివల్ల ప్రజలంతా నానా ఇబ్బందులూ పడుతున్నారని మాట్లాడుకుంటున్నారండి-"

"వేషెయ్ లోపల వీడిని-"

"దిసీజ్ టూమచ్-మేము...."

అతని మాటలు వినిపించుకోకుండా అతనిని వాన్‌లో వేసేశారు. అదిచూసి పార్వతీదేవికి మండిపోయింది.

"పోలీస్ డిపార్ట్‌మెంట్‌వాళ్ళనికూడా చూడకుండా అరెస్ట్‌చేస్తారా-మీకేమయినా సిగ్గుందా?" అందామె కోపంగా.

"అదెవడు?" అడిగాడు సర్కిల్.

"వాడుకాదూసార్! ఆమె! లేడీస్-"

"నీయమ్మ! ఈ లేడీష్ తెగబరి తెగించిపోయారే ఇవాళ-వేషేయండి లోపల వాడితోపాటు"

పార్వతీదేవి వాన్ ఎక్కించబోయేసరికి నేనువెళ్ళి అడ్డుపడ్డాను.

"సార్! ఆమెను వదిలేయండి! తెలీకపొరపాటు మాట్లాడింది-"

"తెలీక మాట్లాడిందా?"

"అవునండీ!"

టార్చ్‌లైట్ పార్వతీదేవి మొఖం మీద పడింది.

"అర్రేయమ్మ- ఇది షిల్పుస్మిత కదూ?" అన్నాడతను ఆశ్చర్యంగా.

మేము ఉలిక్కిపడ్డాము.

"అబ్బేకాదండీ! మా కాలనీలోనే ఉంటుందామె-" గాబరాగా అన్నాను.

"షోషోష్! నాకు తేడా తెలీదేమిషి? ఇది షిల్పుస్మితే!- ఫయ్యిస్మితా ఆ షని మాలో డాన్స్ షేషావ్ షూడు- అది ఒక్కసారి షేయవే- వదిలేష్తానెన్ను-"

మాకేం మాట్లాడాలో అర్థంకాలేదు-

"అయ్యో వీడి మొఖం మండిపోనూ- నన్ను సిల్కుస్మిత అంటాడేమిటి" కోపంగాఅంది పార్వతీదేవి.

"డాన్స్ షేస్తావా-లేదా- 'త్రీ' అనే లోపల షేయకపోతే లాకప్‌లోకెళ్ళి పోతావ్-"

"ఈమె షిల్కుస్మిత కాదుసార్-" అన్నాడు యాదగిరి. సర్కిల్‌కి కోపం ముంచుకొచ్చింది.

"వీడిని లోపలవేయండి-"

పోలీసులు యాదగిరినికూడా వాన్‌లోకి తోసేశారు.

"ఏయ్ షిల్క్‌స్మితా- 'త్రీ' అనే లోపల డాన్స్ షేస్తావా వదిలేస్తా! లేపోతే జీప్‌లో వేషేస్తా!"

"నేను సిల్క్‌స్మితనా- నీ కళ్ళుపోయినయ్యా? మా కాలనీలో అందరూ నేను విజయశాంతి లాగున్నానని అంటూంటే నీకు సిల్క్‌స్మితలా కనబడు తున్నానా!"

"వన్-" అన్నాడు సర్కిల్.

"మాకు భయం వేసింది- వాడు పార్వతీదేవినికూడా జీప్‌లో వేసుకెళ్ళి పోతాడేమోనని

"టూ-" అన్నాడతను.

"చూడండి! ఆడాళ్ళతో అలా ప్రవర్తించటం ... " సర్దిచెప్పబోయాడు రంగారెడ్డి.

"త్రీ-" గట్టిగా అరిచేశాడతను.

"పోనీ ఓసారి ఏదొక డాన్స్ చేసేస్తే పోతుందిగదా?" అన్నాడు రంగారెడ్డి నెమ్మదిగా. మా గొడవంతా విని ఆ చుట్టుపక్కల ఇళ్ళవాళ్ళందరూ నిద్రలేచి కిటికీల్లోనుంచి చూడటం ప్రారంభించారు.

"ఒలేయ్-దీన్ని జీప్‌లో వేషేయండి-" అరచాడతను- వాళ్ళు పార్వతీ దేవి దగ్గర కొచ్చేసరికి ఆమె గట్టిగా కేకలు వేయటం ప్రారంభించింది. దాంతో నలుగురయిదుగురు స్టూడెంట్స్ పరుగుతో వచ్చారక్కడికి. స్టూడెంట్స్‌ని చూసి ధైర్యం తెచ్చుకుని మరికొంత మంది ఇళ్ళవాళ్ళు బయటి కొచ్చారు.

పార్వతిదేవిని బలవంతంగా జీప్ ఎక్కించగానే, జీప్‌లు రెండూవెళ్ళిపోయాయ్.

రంగారెడ్డి విషయమంతా చెప్పేసరికి అందరికీ పౌరుషం పొడుచుకొచ్చింది.

"ఇలా ఊరుకుంటే లాభంలేదు! ఇవాళ ఆమెను షిల్క్‌స్మిత అని డాన్స్ చేయమన్నాడు-రేపు మన ఆడాళ్ళను జయమాలిని డాన్స్ చేయమంటాడు-" చేయక పోతే జీప్‌లో వేసుకుపోతాడు-" అన్నాడొకతను.

"ముందు మనందరం డిప్యూటీ కలెక్టర్ గారింటికి వెళ్ళి రిపోర్ట్ చేద్దాం!"

అన్నాడు స్టూడెంట్ లీడర్ రాజేశ్వర్రావ్- అరగంటసేపు నడిచాక అందరం డిప్యూటీ కలెక్టర్ గారింటికి చేరుకున్నాం. ఇల్లంతా లైట్లు వెలుగుతున్నాయ్ అప్పటికే.

మేము గేటు దగ్గర కెళ్ళే సరికే ఆయన భార్య ఆత్రుతగా బయటకు పరుగుతో వచ్చింది.

"ఏమయింది? ఆయనను వదిలేశారా?" అడిగిందామె.

మేము తెల్లబోయాము.

"ఎవరినండీ?"

"ఆయనే—డిప్యూటీ కలెక్టర్‌గారిని!"

మాకేమీ అర్థం కావటంలేదు ఆమె మాటలు.

"డిప్యూటీ కలెక్టర్ గారితో మాట్లాడ్డానికి వచ్చామండీ మేము-" అన్నాడు రంగారెడ్డి

"అంటే-ఆయనను వదిలేశారా?"

"వదిలేయట మేమిటండీ-మాకేమీ అర్థం కావటంలేదు!"

ఆమె చిరాకు పడింది.

"మీ రెవరసలు?"

మేము హైద్రాబాద్‌నుంచి వచ్చామండీ! సిటీలోకి రాగానే మా వాళ్ళను

పోలీసులు అక్రమంగా అరెస్టుచేసి తీసుకుపోయారు. ఈ విషయం డిప్యూటీ కలెక్టర్ గారికి రిపోర్టు చేద్దామని ఇక్కడి కొచ్చాము-"

ఆమె రెండు చేతులతో తల పట్టుకుంది.

"ఏడిచినట్లుంది! రాత్రి డిప్యూటీ కలెక్టర్‌గారే కాంప్‌నుంచి తిరిగి వస్తూంటే- ఆయనో రౌడీ లాగున్నాడని అనుమానించి జీప్ డ్రైవర్‌తోసహా అందరినీ అరెస్టు చేసి లాకప్‌లో పడేశారు. ఆయన డిపార్టుమెంట్‌వాళ్ళు ఎంతమంది వెళ్ళి బ్రతిమాలినా ఆయనను వదలటంలేదు-"

మాకు మతిపోయింది.

"పోనీ కలెక్టర్ గారికి ఫోన్ చేయక పోయారా?" అన్నానేన్నేను.

"ఆ పనెప్పుడో చేశాం, ఇంకెక్కడయినా తను జోక్యం కలుగ జేసుకుంటారట గానీ విజయవాడ పోలీస్‌లతోమాత్రం పేచీకి దిగటం తన ప్రిన్సిపుల్స్‌కి వ్యతిరేక మని అన్నారాయన"

"ఇలాకాదు-వెంటనే ముఖ్యమంత్రికి టెల్గ్రాం ఇద్దాం!" అన్నాడు రాజేశ్వర్రావ్.

అందరం టెలిగ్రాఫ్ ఆఫీస్‌కెళ్ళాం. అప్పటికే ఆ ఇద్దరు కానిస్టేబుళ్ళూ అక్కడ నిలబడి ఉన్నారు.

మీదగ్గర్నుంచి టెలిగ్రాం తీసుకోముసార్-"

"ఎందుకని?"

"ఇప్పుడే టెలిగ్రామ్స్ తీసుకోవటం స్టాప్ చేయమని పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచీ ఆర్డర్స్ వచ్చాయ్-"

"అదేమిటి? మిమ్మల్ని ఆజ్ఞాపించటానికి వాళ్ళెవరు?"

"పోలీస్ బిల్ ప్రకారం వాళ్ళకి మా డిపార్టుమెంటుమీద పూర్తి అధికారం [illegible]"

[illegible]య్యా-ఇలాంటి తెలివితక్కువ బిల్ తయారుచేసింధి?" అరచానేనును [illegible]ంగా

మన ముఖ్యమంత్రీ. హోమ్‌మంత్రిగారూ కలసి చేసిన పనండీ ఇది-"

"వాళ్ళెవరూ విజయవాడ వచ్చి ఏంజరుగుతుందో చూడరా!"

"వాళ్ళది చాలా జాలిగుండె అండీ! ప్రజలిలా కష్టాలు పడుతూంటే చూడ లేరు. అందుకే ఇక్కడికి రావటం మానేశారు...."

"ఓ పనిచేద్దాం!" అన్నాడు రాజేశ్వర్రావ్ "మా డాక్టరుగారింట్లో ఫోన్‌ఉంది అక్కడికెళ్ళి ఐ జి పి. ముఖ్యమంత్రిగారికీ. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు ఫోన్ చేద్దాం!"

"అయితే ఆలస్యం ఎందుకు? త్వరగాపదండి?" అందరం డాక్టరుగారింటికి బయల్దేరాం! అప్పటికే తెల్లారిపోవటం మూలాన మా అందరినీ చూచి మరికొంత

ఎల్లప్పుడూ ఆంప్రోనే!



Sista's/AIL/362/85B

ఆంప్రో గ్లూకోజ్ బిస్కట్లు

ఆంప్రో తో మీకు నాణ్యత ఖాయం

మంది జనం పోగయారు. డాక్టర్‌గారు సంగతంతావిని మండిపడ్డాడు.

"వెంటనే ట్రంక్‌కాల్ చేయండి! లైటెనింగ్‌కాల్ చేయండి! డైరక్ట్ డయలింగ్ కొట్టండి?" అన్నాడు.

రంగారెడ్డి హడావుడిగా రింగ్ చేశాడు, "హలో-"

"హలో హలో హలో-" అంది అవతలి గొంతు.

"ముఖ్యమంత్రిగారితో అర్జంటుగా మాట్లాడాలి-"

"ముఖ్య మంత్రిగార్తో మాట్లాడాలా? మాట్లాడండి-"

రంగారెడ్డి ఆశ్చర్యంగా ఫోన్ నాకిచ్చాడు "ఇట్లామాట్లాడ్తున్నారేమిటో చూడు-"

నేను ఫోన్ అందుకున్నాను.

"హలో ఎవరు మాట్లాడుతున్నారు?" అడిగానునేను.

"ఎవరేమిట్రా? నేనే ముఖ్యమంత్రిని-"

"ముఖ్యమంత్రిగారా?"


"మేము హైద్రాబాద్‌నుండి విజయవాడ పనిమీద వచ్చామండీ! ఇక్కడ ఓ తాగుబోతు పోలీస్ అధికారి మమ్మల్ని అరెస్ట్‌చేసి మా ఆడాళ్ళను ఎత్తుకుపోయాడు-"

"అవున్రా! ఎత్తుకపోతారు! నివ్వెవడ్రా అడగటానికి! నిన్నుకూడా లోపల వేసేస్తాం! నోర్మూసుకుని ఫోన్ పెట్టెయ్-"

నాకు అర్థమయింది.

"అవతల ఉన్నది మనని ఎటాక్ చేసిన సర్కిల్ ఇనిస్పెక్టరే- మనం మాట్లాడుతోంది ముఖ్యమంత్రిగారితో కాదు-"

"అదేమిటి హైద్రాబాద్‌కి ఫోన్‌చేస్తే సర్కిల్ ఇనిస్పెక్టర్ ఎలా వచ్చాడు ఫోన్లోకి?"





అందరం ఆశ్చర్య పోయాం.

"మైగాడ్! మర్చిపోయాను! మన విజయవాడ ఫోన్లన్నీ పోలీస్ డిపార్ట్ మెంట్ టాపింగ్ చేస్తోంది! ఎక్కడికి రింగ్ చేసినా ముందు పోలీస్ ఆఫీసుకే వెళ్తుంది-"

"అందుకు టెలిఫోన్ డిపార్ట్ మెంట్ ఎలా ఒప్పుకుంది?"

"పోలీస్ బిల్ ప్రకారం పోలీసుల కధికారం ఉంది...."

అందరం నిశ్శబ్దము పోయాము.

"ముందు పోలీస్ స్టేషన్ కెళ్దాం పదండి- అవతల ఆ తాగుబోతు మన రాజేశ్వరి వాళ్ళను ఏం చేస్తున్నాడో ఏమో-" అంది సుభద్ర ఆదుర్దాగా.

"అవును- అక్కడికే వెళ్దాం పదండి-" అన్నాడు రాజేశ్వర్రావ్. అందరం నడిచే బయల్దేరాము, అప్పటికే తెల్లారిపోవటం చేత రోడ్డుమీద జనం తిరగటం మొదలయింది.

పోలీస్ స్టేషన్ బయట ఒక వాన్, జీప్ ఆగి ఉన్నాయ్. వాటిని చూడగానే మా అందరికీ కోపం ముంచుకొచ్చింది.

"పోలీస్ దౌర్జన్యం నశించాలి!"

చెరబట్టిన స్త్రీలను వదిలేయాలి- అంటూ అరవసాగాము.

ఈ లోగా ఇద్దరు కానిస్టేబుల్స్ తుపాకులు తీసుకుని మా దగ్గర కొచ్చారు.

"ఇక్కడినుంచి అందరూ త్వరగా వెళ్ళిపోండి— రెండునిమిషాల క్రితమే ఈ ఏరియా అంతా ఎమర్జెన్సీ ప్రకటించారు మా కమీషనర్ గారు-" అన్నాడొకతను.

మాకేమీ అర్థం కాలేదు- "ఎమర్జెన్సీ డిక్లేర్ చేయటమేమిటి?"

"ఎమర్జెన్సీ అంటే తెలీదా? నీయమ్మ- ఇలాంటోళ్ళు కూడా ఉన్నారన్నమాట దేశంలో!- ఎమర్జెన్సీ అంటే మాకు ఎదురు తిరిగిన వారందరినీ జైల్లో వేసేయటం-

"అంటే, మేము ఇక్కడినుంచి వెళ్ళకపోతే మమ్మల్ని కూడా జైల్లో వేస్తారా?"
అడిగాడు యాదగిరి.

"బావగొట్టి మరీ వేస్తాం!- అయినా ఎందుకొచ్చిన గొడవ మీకిది? ఇంకా ఒకటి రెండు గంటలు ఓపిక పట్టండి! మా సర్కిల్‌కి 'నిషా' దిగిపోగానే అందరినీ వదిలేస్తాడు-అయన తాగిఉన్నప్పుడే ఇలా విరుచుకుపడతాడుగానీ నిజానికి చాలామర్యాదస్తుడు. మా డిపార్టుమెంట్‌లో ఆయనకు ఎంతో మంచి పేరుంది-"

"అయన నిషా దిగేవరకూ మేము ఓపికపట్టాలా? అంటే మా బ్రతుకులన్నీ మీ 'నిషా' మీద ఆధారపడి ఉన్నాయన్నమాట-" ఆవేశంగా అరచాడు రాజేశ్వర్రావ్.

"అరిచావంటే నిన్నూ లోపల వేసేస్తా" అన్నాడు కానిస్టేబుల్.

"మనం జడ్జిగారింటికి వెళ్ళి రిపోర్టు చేద్దాం! వీళ్ళ అంతేమిటో తేల్చేద్దాం" అన్నాడు రాజేశ్వర్రావ్. "అవును-జడ్జిగారు కల్పించుకుంటే గానీ వీళ్ళతిక్క వదలదు" అంది సుభద్ర. అందరం అక్కడినుంచి జడ్జిగారింటికి వెళ్ళాము.

అప్పటికే ఆయనింటి దగ్గర కొన్ని వందలమంది 'క్యూ'లో నిలబడి ఉన్నారు. కొద్దిసేపటి తర్వాత జడ్జిగారు బయటి కొచ్చారు.

"చూడండిబాబూ! మీరంతా పోలీస్‌బిల్ బాధితులన్న విషయం నాకు తెలుసు, కానీ ఇందులో నేను చేయగలిగిందేమీలేదు."

"అదేమిటిసార్-మీరే కాదంటే ఇంక మా లాంటివాళ్ళ కెవరుదిక్కు?".
అడిగాను.

"మేము మాత్రం ఏం చేస్తాం నాయినా? మన క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ అట్లాఉంది.

సెక్షన్ 197లో రెండవ క్లాజ్ ప్రకారం పోలీసులు ఏం చేసినా మేము కల్పించు కోకూడదు. కల్పించు కోవాలంటే ముందు ప్రభుత్వం అనుమతించాలి.
"అంచేత ఇక వెళ్ళిరండి నాయనా"

మాకేం చేయాలో తోచలేదు. "పోలీస్ కమిషనర్ దగ్గర కెళ్దాం" అన్నాడు రాజేశ్వర్రావ్.


అందరం పోలీస్ కమీషనర్ ఇంటికి చేరుకున్నాం.

"కమీషనర్‌గారు ఇంటిదగ్గర ఎవ్వరినీ చూడరు ఆఫీస్‌కి వెళ్ళండి!" అన్నాడు కాపలాఉన్న కానిస్టేబుల్.

"వీల్లేదు-మేమిక్కడే చూడాలి!" అన్నాడు రాజేశ్వరరావ్.

అప్పటికప్పుడే యాదగిరి నినాదాలు ప్రారంభించేశాడు. అయిదు నిమిషాల సేపు అందరం గొంతుచించుకుంటూ అరిచాక కమిషనర్‌గారు బయటి కొచ్చారు.

"ఏం కావాలిమీకు? అన్నాడు కోపంగా.



జరిగిందంతా చెప్పాము.

"ఆ సర్కిల్ మాంచి సమర్థతవున్న ఆఫీసర్! మీ మాట నేను నమ్మను- వెళ్ళండి-" అనేసి జీపులో ఎక్కడికో వెళ్ళిపోయాడు.

అందరికీ పిచ్చ మండిపోయింది.

"పదండి— పోలీస్‌స్టేషన్‌కెళ్ళి అక్కడే చూద్దాం!" అన్నాడు రాజేశ్వర్రావ్.

పోలీస్‌స్టేషన్ చేరుకునేసరికి ఆ తాగుబోతు సర్కిల్ అప్పుడే బయటికొస్తూ కనిపించాడు.

"వీళ్ళంతా ఎవరు?" అడిగాడతను కానిస్టేబుల్ని.

"రాత్రి వీళ్ళ తాలూకూ కొంతమందిని అరెస్టు చేసారుసార్ మీరు-"

"చేశానా! మరి వీళ్ళనెందుకు వదిలాను? వీళ్ళనుకూడా లోపలవేసేయండి-" అనేసి జీప్‌లో వెళ్ళిపోయాడు.

కానిస్టేబుల్ మావేపు జాలిగా చూశాడు.

"లోపల అస్సలు స్థలం లేదులే! మిమ్మల్ని అరెస్టుచేయం! అన్నాడు.

"ఆ సర్కిల్‌కి నిషా దిగితే చాలా మంచివాడన్నావుకదా! మరి వాళ్ళనింకా వదల్లేదేం?" అతన్నడిగాన్నేను.

"ఇవాళ ఎందుచేతో 'నిషా' దిగలేదు- బహుశా నాటుసరుకు కొట్టుంటాడు- నాటు సరుకు కొడితే రాత్రివరకూ 'నిషా' దిగదు."

"అంటే పోనీ ఇవాళ రాత్రికి వదిలేస్తారా? అడిగాము అతన్ని.

"రాత్రికి మళ్ళీ మందుకొట్టడం మొదలయిపోతుందికదా! కొత్త 'నిషా' వచ్చేస్తుంది-"

"అయితే మాకింక ఏదిక్కూ లేదన్నమాట! అంతేనా?"

"ఎందుకు లేదు? ఇంకాసేపట్లో మా ఇనిస్పెక్టర్‌గారొస్తారు. ఆయన చాలా

మర్యాదస్తుడు! మంచివాడు! సంగతిచెప్తే వెంటనే వదిలేస్తాడు!"

"అంటే ఆయన మందుకొట్టడా?"

"భలేవారే! ఏందుకొట్టడు? అసలెప్పుడూ మందుమీదే ఉంటాడు. మందు మీద ఉన్నంతసేపూ ఎంతో మంచివాడు. మందుప్రభావం తగ్గిపోయిందంటేమాత్రం ఆయనంత రాక్షసుడు ఇంకోడుండడు-"

"అయితే మరిప్పుడు ఇంతతెల్లారిపోయిందికదా! ఆయనమందు ప్రభావం తగ్గిపోయి ఉంటుందికదా?" అనుమానంగా అడిగాము.

"ఆయనపద్ధతి వేరులెండి" ఉదయం ఆరింటినుంచీ తాగటం ప్రారంభిస్తాడు- రాత్రి పదింటికి తాగటం ఆపేస్తాడు. కనుక మీకేమీభయం అక్కరలేదు-"

మరోగంటసేపు గడిచాక ఇనిస్పెక్టర్ వచ్చాడు. వెంటనే అందరం ఆయన దగ్గరకెళ్ళాం.

"మేమేం చేశాం?" అన్నాడు యాదగిరి కోపంగా.

"వీడిని లాఠీలతో చావగొట్టండి-" అంటూ యాదగిరిని పక్క గదిలోకి నెట్టాడు.

లాఠీదెబ్బకు యాదగిరి గట్టిగా అరచే సరికి మేమందరం నిశ్శబ్దంగా లాకప్‌లో వెళ్ళి నిలబడ్డాము. "కాసేపుండండి-మిమ్మల్నినేను వదిలేస్తాను" అన్నాడు కానిస్టేబుల్ మా దగ్గరకొచ్చి రహస్యంగా. గంటసేపటి తర్వాత లాకప్ తెరచి మా అందరినీ బయటకు తీసుకెళ్ళాడు ఆ కానిస్టేబుల్ "అందరినీ వదిలేషేయండి- వీళ్ళెవ్వరిమీద ఎఫ్. ఐ. ఆర్. లేదు- అందరినీ వదిలేషేయండి-" అంటూ గట్టిగా అరుస్తున్నాడు ఇన్‌స్పెక్టర్.

మేమంతా బయటికొచ్చాం నిశ్శబ్దంగా.

ఆ కానిస్టేబుల్ మా వెనుకే వచ్చాడు.

"సార్! మీ మీద జాలిపడి మా ఇన్‌స్పెకర్‌గారికి నా డబ్బుతో మందు కొట్టించాను.అప్పుడుగానీ ఆయన స్పృహలోకి రాలేదు. స్పృహలో రాగానే మీ అందరినీ వదిలేశాడు-చూశారా-మరి! అంచేత ఆ బాటిల్ డబ్బు నాకిచ్చేస్తే-" అతని చేతిలో వందరూపాయలూపెట్టి అందరం బస్టాండ్ చేరుకున్నాం.

"హైద్రాబాద్ వెళ్ళేవరకూ ఎవ్వరూ ఏమీ మాట్లాడవద్దు" అన్నాడు శాయి రామ్ భయంగా.

కొంతమంది తాగుబోతులూ, లంచగొండులూ, అయిన సిబ్బంది పోలీస్ డిపార్ట్‌మెంట్‌ని ఇవాళ్టి ఈ దుస్థితికి దిగజార్చారని నా అభిప్రాయం. అలాటి వాళ్ళనుంచి ఆ డిపార్ట్‌మెంట్‌ని ప్రక్షాళనం చేయకుండానే వారికి మరికొన్ని అధికారాలివ్వటం పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి మరింత రాక్షసత్వాన్ని ప్రసాదించడమే.

—రచయిత



ఐటెక్స్
శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు
ఐటెక్స్ కాటుక అందాలు చిందేటి
యువతుల కళ్లను దోషములేమీ చేరనీయక
చల్లగా కాపాడుతుంది_
EYETEX
ఐటెక్స్ 48 సంవత్సరములుగ మీ నమ్మకానికి
పాత్రమైన ఉన్నతమైన విశ్వాసం
అరవింద్ లాబరేటరీస్
మద్రాసు 600 033

పాండోరాస్ బాక్స్

ఏ. వి. రావుగారి పేరు వింటే దొంగలకూ, రౌడీలకూ, హంతకులకూ సింహ స్వప్నం. నేరస్థులను పట్టుకోవటంలో ఆయన ప్రదర్శించే దాక చక్యం, నేర్పు అనితర సాధ్యం. క్రైంబ్రాంచికే ఆయన ఒక ఎస్సెట్ అంటారందరూ. ఆయన ఖ్యాతి ఢిల్లీ దాకా మోగింది దేశంలో —కొరుకుడు పడని ఏ కేసయినా ఆయన్ని పిలిచి-పరిశోధించే బాధ్యతలు అప్పగిస్తుంటారు. ఆయన తన యావచ్ఛక్తినీ వినియోగించి- అటువంటి కేసుల్ని- మూలంతో సహా పెళ్ళగించి వేస్తుంటారు.

అటు వంటి ఏ. వి రావుగారు- ప్రస్తుత, ఒక డి. ఐ. జీ హోదాకు ప్రమోట్ చేయబడ్డారు. అలా జరిగిన నెలకే భారత ప్రభుత్వం వారు ఆయన్ని విదేశాలకు పంపే ఏర్పాటు చేసింది.

కారణం—

దేశంలో టెర్రరిజం పెచ్చరిల్లి పోతోంది. రోజుకో మూల-ఏదో దౌర్జన్యాలూ, అరాచకాలూ, హత్యలూ ఈ ముఠాలు -ఏదో ఒక సాంఘికాశయం కోసం గాక, అధికారం, డబ్బు, మొదలైన వాటికోసం-అనామకుడి నుంచి అమాత్య శేఖరుల దాకా-హతం చెయ్యడం-హాబీ చేసుకున్నాయి.

అటువంటి మురాలను ఏరివేయాలి-సమూలంగా.

అందుకు ఏ. వి రావు లాంటి మెరికలు అవసరం ఈ టెర్రరిస్టులకు -విదేశాల్నుంచి కూడా సహాయం అందుతుందని ఒక పుకారో—నిజమో-ఉండటం చేత ప్రభుత్వం అదికూడా పరిగణనలోకి తీసుకుని అందుకు—అనుమాన మున్న ఆయా దేశాల్లో-తగు మాత్రం పరిశోధన, పరిశీలన అవసరం అని భావించింది.

ఆ ప్రయత్నంలో భాగంగానే-దేశమంతా గాలించి, ఏ. వి. రావుగారు, అటువంటి మరో ఇద్దర్ని ఎంపిక చేసి ట్రెయినింగ్ పేరుతో స్కాట్లాండ్, న్యూయార్క్ మొదలైన చోట్లకి పంపుతోంది.

న్యూయార్క్ ఏర్ పోర్టులో- ఏ. వి. రావు గారు మరో ఇద్దరూ దిగ్గానే, మిస్టర్ ఈస్ట్ వుడ్—తన ప్రభుత్వం తరఫున తను పనిచేసే పోలీసు శాఖ తరపునా-వీళ్ళని రిసీవ్ చేసుకొన్నారు. అతిధి సత్కారాలన్నీ అయ్యాయి.

భారత దేశంలో, ఏ. వి రావుగారెంత సుప్రసిద్ధులో అక్కడ మిస్టర్ ఈస్ట్వుడ్ అంతే!



పసుపులేటి మల్లికార్జునరావు

మూడ్రోజుల పాటు- మిస్టర్ ఈస్ట్ వుడ్ తమ దేశంలో నేరస్థుల టెర్రరిస్టులతో సహా-నిజాన్ని రాబట్టేందుకు అవలంబించే పద్ధతుల్ని గల కాసెట్లను చూపించారు. మరికొన్నింటిని ప్రత్యక్షంగా కూడా-చూపించారు.

నాలుగో రోజు-

ఒక చిన్న చీకటి కొట్టులాంటి గదిలో- ఒక వ్యక్తిని కుర్చీలో కూర్చోబెట్టి-కదలకుండా రక రకాల అధునాతన ఎలెక్ట్రానిక్స్ పరికరాలు అమర్చి- స్పృహలోలేని పరిస్థితిలో చూపించారు-

"పీడ్రో డేవిడ్ సన్ అంటారు. ఇది వరకు స్మగ్లింగ్ మాఫియాల్లో పనిచేసేవాడు. ఇప్పుడు టెర్రరిస్టుల్తో కాలసేడు మా దేశం ఖలిస్తాన్ వాదులకి, వీడికీ సంబంధం వుందని తెలిసింది"....

క్షణం సేపు ఆగేడు.

చెప్పమన్నట్లు చూసేడు ఏ. వి రావుగారు.

"కాని-వీడెంత క్రూరుడో- అంత మొండి. ఎలెక్ట్రానిక్ డిటెక్టర్స్, గాస్ ఛేంబర్స్, డార్క్-రూమ్స్,- ఇంకా అటు వంటి వెంతో భయంకర మైన థర్డ్ డిగ్రీ మెథడ్స్ వుపయోగించాం కాని- ఒక్క మాటయినా....

ఏ. వి రావు గారు నవ్వారు. అతనికి భారద్దేశ పోలీసుల మనత గుర్తొచ్చింది. వాళ్ళ ముందు పోలిస్తే వీళ్ళ ప్రయత్నాలు చాలా వున్నతమైనవి....

అతని ఆలోచన పసికట్టినట్లు "మీదేశంలో పద్ధతులు కూడా అనుసరిందాం" అన్నాడు.

ఏ. వి. రావ్ ఉలికి-పడారు.

"పేపర్లలో చదివి...." మిస్టర్ ఈస్ట్ వుడ్ పూరించేడు.

"అయినా వీడు నోరు విప్పడే! అందుకే ఒకటి రెండ్రోజులు ఆగి మరో కొత్త పద్ధతి ఏదయినా అవలంబించాలి. అందుకే స్పృహ పోగొట్టి, ఇలా వుంచాం"

ఏ వి రావుగారు పెదవి విరిచారు. ఆ మాట "ఏదయినా కొత్త పద్ధతి అవలంభించడం" అన్నది నచ్చలేదు. అమెరికా లాంటి దేశంలో-ఒక నేరస్థుడితో నిజం చెప్పించడానికి "కొత్త పద్ధతి అవలంబించడం" అన్న పదప్రయోగం సరిగా లేదన్పించింది.

మిస్టర్ ఈస్ట్వుడ్కి- రావుగారి వుద్దేశ్యం బోధ పడ్డేదు. అప్పటికే భోజనాల వేళ అవడంతో అంతా అక్కడ్నించి కదలేదు.

o o o o o o

ఏ. వి రావు గారి పరాకు చూసి, మిస్టర్ ఈస్ట్వుడ్ గారు అడిగాడు, "వాట్ మిస్టర్ రావ్?" అని

అదే....

చెప్పండి....

"కొత్త పద్ధతి అవలబించడం అన్నమాట...

ఈస్ట్వుడ్ పక్కున నవ్వేడు. ఒక నిముషం —నవ్వి ఇట్సాల్రైట్, పోనివ్వండి తర్వాత మాట్లాడదాం. నౌ ఇటీజ్ టైమ్ ఫర్ రిలాక్సింగ్ అన్నాడు అమెరికన్ యాసలో.

అయినా ఏవి రావ్గారు రిలాక్స్ అవడంలేదు ఆయన బుర్ర ఆలోచిస్తూనే వుంది.

మిస్టర్ ఈస్ట్ వుడ్ అన్న రెండ్రోజులూ గడిచాయి. ఆ ఉద యం ఏ.వి.రావ్గారు ఆయనకు గుర్తు చేశారు. "వాట్ ఎబౌట్ దట్ డేవిడ్ సన్? అని.

మిస్టర్ ఈస్ట్వుడ్ తలవూపి "అది మా వాళ్ళు చూసు కుంటారు" అని.

మరో రెండ్రోజులు గడిచాయి. ఏ.విరావ్ గారు వెళ్ళిపోవలసి నది ఆ రోజే. ఆయన ఈ వారంలోనూ రకరకాల నేర పరిశోధనా పద్ధతులు చూసేరు. ఆకళింపు చేసుకున్నారు. అవన్నీ చూస్తున్నా ఆయనకో మూల ఆ డేవిడ్ సన్ గాడే గుర్తొస్తున్నాడు. గద్ద మొహంతో, రాగి రంగు జుట్టుతో, జీన్స్ వేసుకుని- మొసలి చర్మం లాంటి వొంటితో చాలా క్రూరంగా కన్పించేడు

ఆయనకి మరో మాట కూడా చెవుల్లో గింగురు మంటోంది-

"మీ దేశం ఖలిస్తాన్ కేసులకి వీడికి సంబంధం" వుందని మిస్టర్ ఈస్ట్ వుడ్ అన్నమాట. సి. ఐ. ఎ కి ఎక్స్ అఫీషియో డైరెక్టర్, ప్రెసిడెంట్ సీక్రెట్ సర్వీస్ మెంబరయిన మిస్టర్ ఈస్ట్ వుడ్ ఆ మాట అనడం-నిరాధారం కాదు. ఆషామాషీగా అనడు. ఒకవేళ ఆయన అన్నట్టు వాడు ఖలిస్తాన్ అయి-వాడి చేత నిజం చెప్పించ గలిగితే-ఇక తనకు కలగబోయే గౌరవాభిమానాలు.... చెప్పతరం గానివి.

ఏర్ పోర్టకి వచ్చారు. ప్లేన్ బయల్దేరడానికి ఇంకో పావు గంట టైమ్ వుంది. కస్టమ్స్ వాళ్ళ ఫార్మాలటీస్ అన్నీ ఐపో

యేయి. మిస్టర్ ఈస్ట్‌వుడ్, ఏవిరావుగారు, పరస్పరం ఇషాగోష్టిలో పడ్డారు. ధన్యవాదాలు చెప్పుకుంటున్నారు. మిగతా ఇద్దరూ మధ్య మధ్య కల్పించుకుని, మళ్ళీ వాళ్ళ ధోరణిలో పడిపోతున్నారు.

ఏవిరావు గారికి మళ్ళీ దేవిడ్ సన్ గుర్తొచ్చాడు. "సర్, ఆ దేవిడ్ సన్ ఏమయినా, చెప్పాడా!"

మిస్టర్ ఈస్ట్ వుడ్ నిట్టూర్చాడు. "లేదు మిస్టర్ రావ్! వాడు చావడానికైనా సిద్ధపడుతున్నాడుగాని చెప్పడం లేదు. ఒక్క-మాటకూడా-లేదు!"

"మరి మీ కొత్త పద్ధతి....

"మిస్టర్ ఈస్ట్ వుడ్" ఈ ప్రపంచంలో ఏ పద్ధతీ వాడ్ని నిజం కక్కించ లేనట్లుంది అన్నాడు కొంచెం నిరాశగా.

క్లోజ్డ్ టి.వి సర్క్యూట్‌లో ప్లేన్ ప్రయాణీకుల్ని అర్థిస్తూ అనౌన్సర్ ఏదో చెబుతోంది.... యధాలాపంగా ఏవిరావ్‌గారు అటు చూసేరు. ఆయన మనస్సులో ఏదో కొట్టు మిట్టాట -ఆయన ఆ అనౌన్స్‌మెంటును పట్టించుకోవడం లేదు. ఏదో ఆలోచన.... ఆలోచన...

చప్పున ఆయన మిస్టర్ ఈస్ట్‌వుడ్ చేయి పట్టుకుని "సర్, అడుగుతున్నందుకు మరోలా భావించకండి. మీరు నాకొక్క అవకాశం ఇవ్వగలరా?" అన్నాడు.

మిస్టర్ ఈస్ట్ వుడ్‌నే పక్కనున్న ఇద్దరికీ అతనే మంటున్నాడో అర్థం కాలేదు. మిస్టర్ ఈస్ట్‌వుడ్ అన్నాడు- "ఏమిటి మీరు అనేది? నాకు అర్థం కాలేదు. క్షమించండి"

"అదే- ఆ దేవిడ్ సన్‌ని మాట్లాడించడం.... మిస్టర్ ఈస్ట్ వుడ్ భృకుటి ముడి పడింది.

ప్లీజ్! నన్ను ట్రై చెయ్యనివ్వండి."

"ఎలా?"

"మీ ప్రెసిడెంట్‌తో మాట్లాడి ఎలాగయినా మీరా ఏర్పాటు చేయించండి."

మిస్టర్ ఈస్ట్ వుడ్ నమ్మలేనట్లు చూశాడు. ప్లేన్ టేకాఫ్‌కి సిద్ధంగా వుంది. కాని వాళ్ళది పట్టించుకోవడం లేదు. ఏవి రావుగారు తన అద్భుతమైన వాక్చాతుర్యంతో దేవిడ్ సన్‌ని మాట్లాడించడం గురించి గొప్పి వొప్పించటానికి శతధా చెబుతున్నాడు. కొద్ది నిముషాల తర్వాత- మిస్టర్ ఈస్ట్‌వుడ్, టికెట్స్ కాన్సిల్ కోసం ఏరోడ్రోం అధికారులతో మాట్లాడ సాగేడు.

దేవిడ్ సన్‌ని ఇండియా తీసుకుపోవడానికి ముందు అంగీకరించక పోయినా -ఏవిరావు గారు తన వాక్పటిమతో వాళ్ళని వొప్పించాడు. అదిగాక తమలాంటి ఆధునిక దేశంలో సాధ్యం కానిది, ఇండియా లాంటి పాములున్న, సాములున్న దేశంలో ఎలా సాధ్యమో నన్న కుతూహలంతో దేవిడ్ సన్‌ని ఇండియాకి తీసుకపోయేందుకు అమెరికా ప్రభుత్వం అంగీకరించింది.

నిముషాల మీద ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. స్పృహతప్పడానికి దేవిడ్ సన్‌కి ఇంజక్షనిచ్చారు. మెరికల్లాంటి కమాండోలు

మామూలు దుస్తుల్లో సిద్ధమయ్యారు. భారత ప్రభుత్వానికీ, ప్రధానికీ కోడ్ లైన్లో పరిస్థితి క్లుప్తంగా కోడ్ మెసేజ్‌గా వార్త పంపబడింది.

హైదరాబాద్—

సాయంత్రం వేళ—

డేవిడ్ సన్‌కి ఇప్పుడే స్పృహ వస్తోంది. మిస్టర్ ఈస్ట్‌వుడ్ ఏవిరావ్, కమాండోలు ఇంకా ఇతర సిబ్బంది అక్కడే వున్నారు.

అతని వొంటి మీద చిన్న చెడ్డీ తప్ప ఏమీలేదు. అతను ఆత్మహత్య చేసుకోకుండా ఆ ఏర్పాటు. డేవిడ్ సన్ నెమ్మదిగా కూర్చో ప్రయత్నించాడు కొన్నాళ్ళుగా మామూలు కదలికలు అలవాటు లేకపోవడం వల్ల, వొళ్ళంతా పచ్చి పుండులా వుండటం వల్లా భరించలేని బాధ అందరూ సాయం పట్టి కూర్చుండబెట్టారు.

ఈ దయకు డేవిడ్ సన్ ఆశ్చర్యపోయేడు.

పెద్దగది రెండువైపులా తలుపులు మూసివున్నాయి. తను పారిపోకుండా లోపలా బయట సాయుధకాపలా వుందని చూపుతో గ్రహించాడు డేవిడ్ సన్.

మిస్టర్ ఈస్ట్ వుడ్ అన్నాడు "డేవిడ్! నడవగలవా?" అని.

డేవిడ్‌కి అంతా అయోమయింగా వుంది ఏవిరావు గారు అన్నాడు- "దయచేసి ఆ గదిలోకి వెళ్ళు" డేవిడ్ సన్ స్ట్రెచర్ దిగాడు. పక్కనే ఉన్న గది తలుపులు తెరుచుకున్నాయి, స్ట్రెచర్ పట్టుకు నిల్చున్నాడు. ఒక కమాండో దగ్గరికి వచ్చి భుజం పట్టుకుని-గదిలోకి విసురుగా ఒక నెట్టు నెట్టాడు.

తలుపులు మూసుకున్నాయి. ఆ గదికి ఉన్న తలుపులు అవే! గోడలు తప్ప మరోవేపు కిటికీగానీ, మరో చిన్న రంధ్రం కూడా లేదు. ఈ ఏర్పాట్లన్నీ మిస్టర్ ఈస్ట్ వుడ్ స్వయంగా పర్యవేక్షించాడు.

"తలుపుకు తాళం గడియా వెయ్యొద్దు. మనందరం ఇక్కడే వుందాం దయచేసి మన టేప్‌రికార్డర్స్‌తో, వీడియో కెమెరాతో సిద్ధంగా వుండండి" అన్నారు ఏవిరావుగారు. ఆయనలో ఆత్మ విశ్వాసం వెల్లు విరుస్తోంది.

అంతా ఊపిరి బిగపట్టి చూస్తున్నారు

పావుగంట తర్వాత- పెద్దకేక! నడపటం చేతగాని డేవిడ్ సన్ "హెల్ప్‌మి! ప్లీజ్....అంటూ ధామ్మని తలుపు తెరుచుకుని-బయటకొచ్చి టొక్క బోర్లా పడ్డాడు.

మిస్టర్ ఈస్ట్ వుడ్ నోట్లో పైపు జారిపోయింది. నెల్లాళ్ళుగా ఏ డి నోట చిన్న శబ్దం కూడా బయటికి రాలేదు. అటువంటిది—

"బాస్టర్డ్!- వీణ్ణి మళ్ళీ లోపలికి నెట్టండి" ఏవిరావు గారు అరిచారు.

మళ్ళీ లోపలికి నెట్టి తలుపులు దగ్గర వేసారు.

ఇంకో పది నిముషాలయినా గాక ముందే- అంతకన్నా గొప్ప ఆర్తనాదం చేస్తూ బయట పడ్డాడు. "దయచేసి నన్ను నరకం నుండి బయట పడయేండి. ప్లీజ్....

"చెప్పు, నీ కెవర్తో ఏయే సంబంధాలు ఉన్నాయో, ఎవరు నిన్ను ఈ పనులకు ప్రోత్సహిస్తున్నారో....

డేవిడ్ సన్ మాట్లాడలేదు.

మళ్ళీ లోపలికి నెట్టారు. రెండు నిముషాలకే రొప్పుతూ బయటపడి చెపుతాను ప్లీజ్ నాకీ నరకం వద్దు...

"చెప్పు"—మళ్ళీ నెట్ట బోయేరు.

డేవిడ్ సన్—ఏడుస్తూ అసిడిటి రోగికన్నా, కలరా సోకిన వాడికన్నా భయంకరంగా నిజాల్ని వాంతిచేసుకోసాగాడు. టేపులూ, వీడియో—కెమెరాలూ పని ప్రారంభించాయి.

మిస్టర్ ఈస్ట్ వుడ్‌కి అమెరికా ప్రెసిడెంట్ అయినందుకు ఆనందంగా వుంది. ఏవిరావు ఈ అద్భుతం ఎలా సాధించాడో అతనికి అర్థంగాకుండా వుంది. ఆ గదిలో—ఏమీలేదు పడడుగుల ఎత్తున—డేవిడ్ సన్ ఎగిరినా అందకుండా. ఒక చెక్క తాపడం చేసి దాని మీద ఏదో ఉంచారు. దాని మీద ఒక సిల్కు గుడ్డ కప్పివుంది.

అదేమిటి అని ఏవిరావును ఎంత అడిగినా చెప్పలేదు. "తరువాత చెప్తాను. డేవిడ్‌సన్ లోపలికి వెళ్ళగానే ఆ తెర జారి పోయి అది పనిచేసే స్విచ్ కంట్రోలు ఏర్పాటు చేశాను" అన్నాడు.

"ఇప్పుడయినా చెప్పండి మిస్టర్‌రావ్!" అన్నాడు మిస్టర్ ఈస్ట్‌వుడ్.

"అవును మిస్టర్ రావ్ చెప్పాల్సిందే" అందరూ అడిగేరు.

"చెప్పడం కన్నా చూడటం గొప్ప అనుభవం."

"వో ష్యూర్."

"ఎవరు ముందు?"

"నేనంటేనే నని అందరూ! చివరకు మిస్టర్ ఈస్ట్‌వుడ్‌కి మొదటి ఛాన్సిచ్చారు.

తలుపు తీసుకుని లోపలికెళ్ళాడతను.

అందరూ ఊపిరి బిగబట్టేరు మళ్ళీ. అయిదే నిముషాం తర్వాత "ఓ మైగాడ్! యిటీజ్ మోర్‌దేన్ హెల్," అన్న కేకతో బయటపడ్డాడు.

"ఏ. విరావుగారు అంటున్నారు "చూశారా ఫ్రెండ్స్! భాష తెలియని మీ చేత గూడా "మోర్‌దేన్ హెల్" అన్పించుకుని....

ఆ మాట పూర్తవకుండానే మిస్టర్ ఈస్ట్‌వుడ్ రొప్పుతూ "రావ్! ఇటీజ్ నతింగ్ బట్ ఎ టి. వి.... టి. వి...." అన్నాడు.

ఎ. వి. రావ్ సగర్వంగా అంటున్నారు. "యస్! ఇటీజ్ అవర్ టి. వి. వుయ్ కాల్ ఇట్ ఏజ్ హైద్రాబాద్ దూరదర్శన్" ఆఫ్‌కోర్స్ ఇటీజ్ ఏ ఘోరదర్శన్ ఆఫ్ హైద్రాబాద్....




క్యాడ్‌బరీస్
బోర్న్‌విటా
ఉరకలు-వేసేలా చేసే పానీయం!
"ఒక కప్పు పాలలో రెండు చెంచాల బోర్న్‌విటా,
అదే వేసు నా పిల్లలకి రోజుకు రెండుసార్లు, ప్రతి రోజూ
యిచ్చే పుష్టిగల, రుచికరమైన ఆహార పానీయం.
బోర్న్‌విటా, నా పిల్లలకు కోకో,
మాల్ట్, పాలు, పంచదార, వీటన్నిటిలో గల
పుష్టిని యిస్తుంది. పెరిగే ప్రాయం అంతట్లోనూ వారికి
అవసరమయ్యే, ఉరకలు వేసేలా చేసే, అధికమైన ఆ పుష్టినీ,
ఆ శక్తినీ యిచ్చేదది. దాంతో పిల్లలు పెరుగుతారు సరిగ్గా."
MILK
Bournvita
SUGAR
MALT
బోర్న్‌విటాతో పెరిగే ప్రాయం యిది యిక.
వాళ్ళు మిమ్మల్ని మెచ్చుకునే రోజొకటి వస్తుందిక
ఇప్పుడు 600 గ్రా రీఫిల్ ప్యాక్ పైన రూ 2 పొదుపు చెయ

"అబ్బా!... అమ్మా..."

లేబర్ రూంలో ఆపసోపాలు పడుతోంది లక్షాధికారి లక్ష్మీపతిరావు ఏకైక కోడలు లకుమాదేవి ఆ అర్ధరాత్రి పన్నెండు గంటలవేళ.

లక్ష్మీపతిరావు వంటి సంపన్నులయింటి కోడళ్ళకోసం, ఆడబడుచుల కోసం ఆ నర్సింగ్‌హోమ్ తలుపులు ఎప్పుడూ తెరిచేవుంటాయి.

పేషంటుని పరీక్ష చేయటానికి మేడమెట్లు దిగివచ్చిన డాక్టరు పరిమళాదేవికి ఎదురువచ్చింది లక్ష్మీపతిరావు భార్య లలితాదేవి.

"నమస్కారం డాక్టరుగారూ! మా కోడలు లకుమ! గతఏడాదిపెళ్ళయింది. మీకు తెలుసు కదూ! తొమ్మిదోమాసం వచ్చిందనే పురిటికి పుట్టింటికి వెడుతూ ఇక్కడగ నాలుగురోజులు వుండి వెళ్ళవచ్చని నిన్ననే వచ్చింది. అనుకోకుండా నెప్పి వస్తోందంటే, ఇక మిమ్మల్ని యిబ్బందిపెట్టక తప్పలేదు." నొచ్చుకుంది లలితాదేవి.

"పరవాలేదు లలితాదేవిగారూ! ఇలాంటి ఇబ్బందులకోసమే మేముఎదురు చూస్తూ వుంటాం. ఒక్క నిముషం కూర్చోండి. అమ్మాయిని పరీక్షచేసి వస్తాను" లేబరు రూంలోకి నడిచింది పరిమళాదేవి.

"ఏదమ్మా! సరిగా పడుకో. పరీక్ష చేస్తాను. మరేం భయంలేదు." అంటూ బొడ్డు క్రిందుగా నిలువుగా వున్న నాలుగైదు అంగుళాల ఆపరేషన్ స్కార్ చూస్తూనే కనుబొమలు ముడిచింది పరిమళాదేవి.

"ఇదివరలో ఏం ఆపరేషన్ చేయించుకున్నావమ్మా?" డాక్టరు ప్రశ్నకు లకుమ సమాధానం చెప్పకుండానే బాధతో మెలికలు తిరిగిపోతోంది.

ఇంకేమీ ప్రశ్నించకుండా లకుమను పరీక్షచేసి బైటకు వచ్చింది పరిమళ.

"అంతా నార్మల్‌గానే వుంది లలితా దేవిగారూ! కంగారు పడవలసిందేమీ లేదు. తెల్లవారేసరికి డెలివరీ కావచ్చు." డాక్టరు మాటలకు లలితాదేవి గుండెలు కుదుటపడ్డాయి,

"అయినా ఏడోమాసంలోనే పురిటికి పంపించమని బతిమాలారు వాళ్ళు. కానీ మావాడు వినిపించుకోలేదు." విసుగ్గా చూసింది ప్రక్కకుర్చీలో కూర్చున్న కొడుకు సుకుమార్‌ని.

"ఆఁ ఇంతకూ ఆ అమ్మాయికి ఇదివరలో ఏం ఆపరేషన్ అయిందో, ఎంత కాలం క్రితం అయిందో మీకేమయినా వివరాలు తెలుసా?"

"రెండేళ్ళ క్రితం అపెండిసెక్టమీ ఆపరేషన్ జరిగిందట. వచ్చిన ఇంత సేపటికి నోరు విప్పాడు సుకుమార్.

"అపెండిసెక్టమీయా!" తేలిగ్గా అంది పరిమళ. "మరేమీ కంగారు పడకండి. తెల్లవారేసరికి మీకు పండంటి మనుమడిని అందించే పూచీనాది. నర్సు దగ్గరే వుంటుంది. ఏమైనా అవసరమైతే కబురుచేయండి." నర్సుకి అవసరమైన సూచనలిచ్చి సెలవుతీసుకుంది పరిమళ.

ఫోన్ మ్రోగుతోంది.

నిద్రమత్తులో బద్ధకంగా రిసీవరు అందుకుంది పరిమళ. అవతల డ్యూటీ నర్సు గొంతు కంగారుగా వినిపిస్తోంది.

అవినీతీ నీ విలువెంత?



—అడ్డూరి రాజకుమారి

తన నాటకం ప్రదర్శించే రోజున బెర్నార్డ్‌షా చర్చిల్‌కి రెండు టిక్కెట్లు పంపించాడు. ఆ టిక్కెట్లతో పాటు ఓ చిన్న ఉత్తరం కూడా రాశాడు.

"నా నాటకం తిలకించేందుకుగాను మీకు రెండు టిక్కెట్లు పంపుతున్నాను. ఒకటి మీకూ, రెండోది మీ స్నేహితుడుకీ - మీకు స్నేహితుడంటూ ఒకడుంటే..."

చర్చిల్ వెంటనే జవాబు రాసి పంపించాడు:

"మీ నాటకానికి మొదటి రోజు రావడం సాధ్యంకాదు రెండో రోజు వస్తాను - రెండోరోజు అది ప్రదర్శింపబడేట్లయితే..."

"లకుమాదేవి కండిషన్ సీరియస్‌గా వుంది. ఒక్కసారి అర్జంటుగారండి"

పరిమళ నిద్రమత్తు ఒక్కసారిగా వదిలిపోయింది. గబగబా క్రిందకుదిగింది ఆ తెల్లవారుఝామున నాలుగు గంటల వేళ.

నర్స్ లూసీ కంగారు పడుతోంది.

"ఫీటల్ హెడ్ కనిపిస్తూంటే టేబుల్ మీదకు మార్చాను. పేషంటు రెస్ట్‌లెస్‌గా వుందని బి. పి. చూస్తే ఫాల్‌అయివుంది.

నిజమే పేషంటు షాక్‌లోనే వుంది. తల్లి గర్భంలోని బిడ్డ బైట ప్రపంచాన్ని చూడడానికి విశ్వప్రయత్నం చేస్తోంది. కొనవూపిరితో కొట్టుకుంటోంది. ఏం జరిగింది? అంతా నార్మల్ కండిషన్‌లో వుండగా పేషంటు షాక్‌లోకి వెళ్ళడానికి కారణమేమిటి? యూటిరైన్ రప్చరా? కానీ అన్ని కండిషన్స్ ఫేవరబుల్‌గా వుండగా మొదటికాన్పులో యూటిరస్‌రప్చర్ కావడానికి కారణమేమై వుంటుంది?

గబగబా సెలైన్ స్టార్ట్‌చేసి రోగి బంధువులకు రెండు బ్లడ్‌బాటిల్స్ తెచ్చుకోమని శాంపిల్స్ పంపించి, అర్జంటుగా రమ్మని ఇంకొక సీనియర్ డాక్టర్ శ్యామలాదేవికి ఫోను చేసింది పరిమళ.

లకుమాదేవి తల్లిదండ్రులు కూడా ఫోను అందుకుని అప్పటికప్పుడే వచ్చేశారు,

లకుమ తల్లి వెక్కి వెక్కి ఏడుస్తోంది. తండ్రి దిగాలుపడి కూర్చుండిపోయాడు.


శ్యామలాదేవి రావడమే హడావుడి ప్రారంభమైంది.

"యూటిరస్ రప్చర్ అయిన విషయం తెలుస్తూనే వుందిగా! వెంటనే లేపరాటమీకి రెడీచెయ్యండి."

"కానీ మొదటి కాన్పులోనే ఇంత నార్మల్‌కేసుకి యూటిరస్ రప్చర్ కావటం...." ఇంకా సందేహం వదలలేదు పరిమళాదేవికి.

"ఇదే మొదటికాన్పు అని నమ్మకమేమిటి? ముందు థియేటర్ రెడీచెయ్యి" గైనకాలజిస్టు శ్యామలాదేవి మాటలకు తెల్లబోయింది పరిమళ.

"రెండేళ్ళక్రితం అపెండిసెక్టమీ జరిగిందట" మెల్లిగా నసిగిన పరిమళ



మాటలను వినిపించుకోలేదు శ్యామలాదేవి

ఆపరేషను ప్రారంభమైంది.

"ఇదేనా నువ్వు చెప్పిన అపెండిసెక్టమీ?" ఎదురుగా, నార్మల్‌గా కనిపిస్తున్న ఎపెండిక్స్‌ని చూపిస్తున్న శ్యామలాదేవిని పిచ్చిచూపులు చూసింది పరిమళ.

"ఎందుకంత ఆశ్చర్యం? పేషంటు చెప్పింది నమ్మి వేయడమేనా? ముందే కండిషన్ వూహించివుంటే. పేషంటుని నిలదీసి అడిగివుంటే "సీజర్" చేసి తల్లీ బిడ్డలను రక్షించివుండే వాళ్ళం." మందలించింది శ్యామలాదేవి.

ఇంకా నమ్మబుద్ధి కావటం లేదు పరిమళకు.

పెళ్ళి కాకుండానే గర్భవతి అయి ఎక్కువ నెలలు గడిచేవరకూ రహస్యాన్ని దాచి ఇక, దాటలేని స్థితివచ్చిన తరువాత హిస్టరాటమీ చేయించుకుందన్నమాట. దానివల్ల తరువాత ప్రసవం ప్రమాదకరం కావచ్చునని ఆ చేసిన డాక్టరైనా చెప్పలేదా? చెప్పినా ఇక్కడ హఠాత్తుగా నెప్పులు ప్రారంభం కావటంతో ఈ కఠిన సత్యాన్ని ఎలా చెప్పాలో తెలియక మౌనం వహించి వుండవచ్చు. చేతులారా నిండు ప్రాణానికి ముప్పు తెచ్చుకుంది.

అయినా ఎంత దారుణం? పెళ్ళికాకుండానే గర్భవతి అయి, ఆ పాపాన్ని రహస్యంగా కడిగివేసుకుని, ఏ పాపమూ తెలియని సుకుమార్ జీవితంలోకి అడుగు పెట్టిందా? ఎంత మోసం? ఒకసారి ఒకరి వల్ల మోసపోయిన తను మరొకరిని మోసగించకుండా నిజాయితీగా చెప్పుకోలేక పోయిందా? కనీసం ఒంటరిగా బ్రతికే ధైర్యమైనా లేకపోయిందా?

"ఆలోచనలో పడిపోయావ్ పరిమళా! ముందు ఇటు చూడు" నిర్జీవ శిశువును తీస్తూ హెచ్చరించింది శ్యామలాదేవి.

"మేడం బి. పి. ఇంకా ఫాల్ అవుతోంది" లూసీమాటలకు ఈ లోకంలోకి వచ్చిన పరిమళాదేవిలో ఆరాటం పెరిగిపోతోంది. కనీసం తల్లినైనా బ్రతికించగలరా తాము? నిట్టూర్చింది.

"అవినీతీ! నీ వెలఎంత?"

"ఒక నిండు జీవితమా?"

●

యర్రంశెట్టి శాయి

సీరియల్

మోహన్‌రావ్ హాస్పిటల్ నుంచి బయట కొచ్చాడు. అతని వెనుకే కొంతమంది రాజకీయ నాయకులున్నారు.

"టాక్సీ తీసుకుని వద్దామా?"

అవును! తెల్లారేసరికల్లా భౌతిక కాయాన్ని ఇంటికి చేర్చాలి-"

"న్యూస్‌పేపర్స్‌కి ఎవరయినా ఫోన్ చేయండి. ఉదయానికల్లా పేపర్లలో వస్తే- చూడ్డానికి వచ్చేవాళ్ళు రావడానికి వీలుంటుంది."

"చీఫ్ మినిష్టర్ బ్రహ్మానందరెడ్డిగారికి ఇప్పుడేఫోన్‌చేసి ఈ వార్తచెప్దామా?"

"ఇంత రాత్రివేళ ఎందుకులే- పొద్దున్నే చెప్పవచ్చు-"

కొద్దినిముషాలు మాట్లాడుకున్నాక ఎవరిదారిన వారు వెళ్ళిపోయారు.





సిద్ధార్థ సైకిల్ స్టాండ్ తీసేసి వెనుక కారేజిమీద కూర్చుని మరో సిగరెట్ వెలిగించాడు. మరికొద్దిసేపట్లో పూర్తి నిశ్శబ్దం అలుముకుపోయిందా ప్రాంతమంతా. సిగరెట్ కాల్చడం పూర్తయ్యాక సైకిల్ నెమ్మదిగా తొక్కుకుంటూ రోడ్డుమీదకు వచ్చాడు.

రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. ఇంత రాత్రివేళ ఎప్పుడూ రోడ్ మీదకు రాలేదు. మరి ఒక్కరుకూడా లేకపోవటం చాలా కొత్తగా వింతగా కనబడుతుంది.

ఇంతవరకూ తండ్రి ఉండటంవల్ల "తను ఒక్కడే" అన్న ఫీలింగ్ ఎప్పుడూ కలుగలేదు. తనకు సంబంధించిన విషయాలుకూడా తండ్రే చూసుకుంటారు అన్న ఆలోచన ఉండేది. ఇప్పుడు మొదటిసారిగా ఓ విధమైన 'జంకు' ఏర్పడింది. తనను పెంచి పెద్దచేసిన పిన్ని శాంతాబాయి ఉంది తన మంచిచెడ్డలు అప్పుడప్పుడూ కనుక్కుంటూండే మోహన్రావ్‌బాబాయి ఉన్నాడు. అయినా.... తనిప్పుడు ఒంటరివాడు! అంతేకాదు! తనిప్పుడు స్వతంత్రుడు.

రాబందుల రెక్కల చప్పుడు...

రాజకీయాన్ని తన వృత్తిగా, ధ్యేయంగా, తన జీవితంగా ఎంచుకోవాలన్న తన నిర్ణయానికీ, తనను వాటికి వీలయినంత దూరంగా ఉంచాలన్న తండ్రి ఆలోచనకూ జరగబోయే ఘర్షణనను ఎలా నివారించాలాఅని తను అప్పుడప్పుడూ మదన పడుతూండేవాడు. ఇప్పుడిక ఆ ఘర్షణే లేదు.

ఇంటిముందు సైకిల్ స్టాండ్‌వేస్తూ ఇంటివేపు చూశాడు. లోపల లైట్లన్నీ వెలుగుతున్నాయి. హాల్లోకి అడుగుపెట్టగానే సోఫాలో ఖిన్నురాలుగ కూర్చున్న శాంతాదేవి కన్నీరు తుడుచుకుంటూ లేచి సిద్ధార్థను దగ్గరకు తీసుకుంది.

"మీ నాన్నగారుకూడా మీ అమ్మదగ్గర కెళ్ళిపోయ్యారా సిద్ధూ...." అంటూ రోదిస్తూ.

సిద్ధార్థకు ఏడుపు ముంచుకొచ్చింది ఆ మాటతో. తల్లిని ఫొటోలో చూడటమే! తను ముమ్మూర్తులా తల్లిని పోలి ఉన్నట్లు అందరూ అంటూండేవారు. తనకు తల్లీ, తండ్రీ అన్నీ శాంతాదేవి పిన్నే! ఆమె కన్నీరుపెట్టగా చూడటం ఇదే మొదటిసారి! అందుకే తనకూ ఏడుపు ఆగడంలేదు.

కొద్దిక్షణాల తర్వాత ఆమె చేతుల్నుంచి తప్పించుకుని తనగదిలోకి నడిచాడు. గోడలకు వేలాడుతోన్న తన అభిమాన రాజకీయ నాయకుల ఫొటోలన్నీ చూస్తూ నిలబడ్డాడు కాసేపు! వాటిపక్కనే తన తండ్రి ఫొటోకూడా వస్తుందిప్పుడు.

అవును! ఆయన తన అభిమాన రాజకీయనాయకుడు!

ఆయనలోని నిజాయితీ, నిస్వార్థత. దేశసేవానిరత, చిత్తశుద్ధి-ఇవేమీ తనకు నచ్చని అంశాలుకావు. తన ఆలోచనా విధానం, తన దృక్పథం, తన అభిరుచులు అన్నీ వేరు!

అయినా తన అభిమాన రాజకీయ నాయకుడాయన!

హాల్లోనుంచి గడియారం రెండు గంటలు కొట్టటం వినిపించింది. హాల్లో సందడి ఎక్కువయింది. సిద్దార్థ మంచంమీద పడుకున్నాడు. తండ్రిని గుర్తుతెచ్చే సంఘటనలు—ఎప్పటెప్పటివో తెరలుతెరల్లా ముందుకు చొచ్చుకు రాసాగినయ్.

o o o o

తన తండ్రితోపాటు గర్వంగా, ఠీవిగా ఎద్దులబండిదిగి నిలబడ్డాడు, స్కూలు పిల్లలందరూ ఆశ్చర్యం నిండిన మొఖాలతో, కళ్ళు పెద్దవి చేసుకుని తమవేపే చూస్తున్నారు. హెడ్మాస్టర్లు, మిగతా టీచర్లు అందరూ తన తండ్రికి వినయంగా నమస్కరించారు.

ఆయన తన చేతులోని చాక్‌లెట్ బాక్స్ హెడ్మాస్టర్‌కిచ్చేరు.

"పిల్లలందరికీ పంచండి—"

"అలాగేసార్—"

"ఇంకోవిషయం! మీరెవ్వరినీ 'సార్' అనకండి! అది పెద్దపెద్ద ఘన కార్యాలు చేసేవారికి ప్రధానంచేసే బిరుదు—"

జరిగిన కథ:— అది 1946వ సంవత్సరం. ఆంధ్రప్రదేశ్‌లో అతిముఖ్యమయిన జననాలు నాలుగు జరిగాయి: నిజాయితీగల స్వాతంత్రోద్యమ నాయకుడు ప్రకాశ్‌రావ్‌కి సిద్ధార్థ—

అవకాశవాది అయిన జమీందార్ మహేశ్వర్ రాజాకు గజపతిరాజా, నిజాయితీగల పత్రికాధిపతి సీతారామ్‌కు రామవర్మ, తెలంగాణా ఉద్యమ నాయకుడు కృష్ణారెడ్డికి జయలక్ష్మి-అనే పాపాయిలు జన్మించారు.

సిద్ధార్థ తండ్రి ప్రకాశరావ్ మరణశయ్య మీదున్నారు. ఆయనకు కొడుకు రాజకీయాల్లో చేరటం ఇష్టంలేదు. కానీ సిద్ధార్థకు అదే జీవితాశయం.

గజపతిరాజా స్కూలుతోనే చదువాపి రాజకీయాల్లో ప్రవేశించాలనే నిర్ణయాన్ని తండ్రికి తెలియ చేస్తాడు.

ఆంధ్రదేశం దినపత్రికను తండ్రి అనారోగ్య కారణంగా రామవర్మ నిర్వహిస్తూంటాడు. కోట్లు గడించాలనే కోరికతో ఓ రాజకీయపార్టీతో రహస్య ఒప్పందం చేసుకొంటాడు.

ఇక చదవండి.

"అలాగేనండీ!"

అందరూ క్లాస్ రూమ్‌లోకి నడిచారు.

పిల్లలంతా లేచి నిలబడ్డారు.

"వీరిని మీ చేతుల్లో పెడుతున్నాను హెడ్మాష్టరుగారూ! మీరే కనిపెట్టి ఉండాలి"

"తమరంతగా చెప్పాలా?"

"అలాఅని మిగతా పిల్లలకంటె గౌరవంగా ప్రత్యేకంగా చూడనక్కర్లేదు. నాకది ఇష్టం ఉండదుకూడా! ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే నా విషయం మీకు తెలుసుకదా! ఎప్పుడూ మద్రాస్ వెళ్ళటం, రావటం-రాజకీయాలన్నాక ఇంక ఇల్లూ వాకిలీ ఏముందీ?"

"చిత్తం! అవునండీ!"

ఆయన తనవేపు తిరిగారు.

"మీరు బాగా చదువుకోవాలండీ! మాష్టరుగారు చెప్పినట్లు వినాలి! తెలిసిందాండీ?"

తను కొత్తపలక, కొత్త రంగుల బలపంవంక చూసుకుంటూ తల ఊపాడు.

ఆ క్లాసు మాస్టరుగారు ముందుకొచ్చి తనను తీసుకెళ్ళి ముందు బెంచీలో ఓ సీటు ఖాళీచేయించి తనను అక్కడ కూర్చోబెట్టారు.

ఆరోజే తనకు అర్థమయింది.

అందరిలోను తనకు ప్రత్యేకత ఉంది. ఆ ప్రత్యేకతను తను ఏదో ఒక విధంగా నిలుపుకోవాలి.

o o o

తను ఏడో క్లాస్ చదువుతూండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎర్పడింది. ఎవరిని

చూసినా రాష్ట్రంగురించి చర్చలే! తనకు కుతూహలం ఎక్కువయింది,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంటే ఏమిటి? అది ఏర్పడితే ఏం జరుగుతుంది ఎందుకింత సంతోషం అందరికీ?

అన్నీ ప్రశ్నలే!

పిన్నినడిగాడు తన అనుమానాలన్నీ!

"పిన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంటే ఏమిటి?"

"అంటే మన తెలుగువాళ్ళందరికి కలిపి ఒక రాష్ట్రమన్న మాట!"

"అయితే లాభంఏమిటి?"

శాంతాదేవికికూడా తెలీలేదు ఏమి చెప్పాలో!

"మీ నాన్నగారు వచ్చాక అడుగు!"

తను రాత్రి పదకొండింటిదాకా తండ్రికోసం ఎదురుచూశాడు. ఆ రాత్రి అయన రానేలేదు.

ఉదయం లేచేసరికే హైద్రాబాద్ వెళ్ళిపోయారని తెలిసింది.

ఆయన తిరిగి వచ్చాక అదేప్రశ్న వేశాడు.

"మన తెలుగువారంతా ఒక రాజ్యంకిందకొస్తే మన రాష్ట్రం త్వరగా అభివృద్ధి చెందుతుందంటే! తెలుగువారిని తెలుగువారే పరిపాలిస్తారు."

ఆ మాట తనలో బాగా నాటుకుంది.

"అంటే పెద్దాడినయాక నేనుకూడా మన రాష్ట్రానికి పెద్ద అవ్వచ్చుకదా నాన్నగారూ?"

ఆయన నవ్వారు.

"వద్దండీ! మీరు ఈ రొచ్చులోకి దిగకూడదు. మీరు ప్రజలకు ఉపయోగించే మరో వృత్తి ఏదయినా చేద్దురుగాని...."


ఆయన సలహా తనకు సంతృప్తి కలిగించలేదు. ఆ రోజునుంచీ న్యూస్ పేపర్స్ చదవడం ప్రారంభించాడు తను.

రాష్ట్ర నాయకత్వం కోసం నీలం సంజీవరెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి పోటీ పడటం, చివరకు సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అవటం—అన్నీ తను న్యూస్ పేపర్లద్వారానే తెలుసుకున్నాడు,

o o o o

తొమ్మిదోక్లాస్ చదువుతూండగా డిబేటింగ్ కాంపిటేషన్ జరిగింది. కత్తి గొప్పదా, కలం గొప్పదా అనే అంశంగురించి మాటాడాలి. విద్యార్థులను రెండు గ్రూపులుగా చేసి ఒకో గ్రూపు ఒకో పక్షం మాట్లాడేట్లు నిర్ణయించారు

సిద్ధార్థ కలం గొప్పది అనే గ్రూప్‌లో ఉన్నాడు. రెండురోజులపాటు "కలం గొప్పది" అని చెప్పేందుకు అవసరమయిన పాయింట్స్ అన్నీ కాగితంమీద రాసుకో సాగాడతను. అక్కడితో సంతృప్తి చెందక శాంతాదేవిని కూడా అడిగాడు.



"పిన్నీ కలంగొప్పది అనడానికి ఇంకేమయినా పాయింట్స్ ఉంటే చెప్పవూ?"

ఆమె తను రాసిన కాగితం చూచి ఆశ్చర్యపడింది.

"ఇవన్నీ నీ అంతట నువ్వే రాశావా?"

"అవును పిన్నీ-"

ఆమె తనను దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకుంది. "నువ్ చాలా తెలివిగలా డివిరా సిద్ధూ"

"ఇంకేమయినా పాయింట్స్ ఉంటే చెప్పు పిన్నీ! బాగా మాట్లాడినవాళ్ళకు బహుమతికూడా ఇస్తారుట!"

"ఇవి చాలురా! ఇంకేమీ అక్కరలేదు.- ఈ మాత్రంకూడా ఎవరూ రాయ లేరులే!"

తనకు సంతృప్తి కలిగింది. ఆ రాత్రంతా తను రాసినవన్నీ బట్టీపట్టాడు'

మర్నాడు తొమ్మిదోక్లాస్‌కి చెందిన సెక్షన్‌లన్నీ అసెంబ్లీహాల్లో సమావేశ మయినాయి. ఒకరొకరే మైక్ దగ్గరకెళ్ళి చదవడం ప్రారంభించారు. ఎవరిగ్రూప్ వాళ్ళు మాట్లాడినప్పుడు ఆ గ్రూప్‌వాళ్ళు పెద్దఎత్తున చప్పట్లు కొట్టసాగారు. "కత్తి గొప్పది అనేవాళ్ళదే పైచేయి అయిపోయింది. "కలం గొప్పది" అనేవాళ్ళు ఎక్కు వగా తప్పులు చదవడం, చదివిందే చదవడంతో వారికి అపజయం తప్పదని తెలిసిపోయింది.

ఆఖర్లో సిద్ధార్థ పేరు చదివారు.

మైక్‌ముందు నిలబడి ఒక్కసారి ఎదురుగ్గా కూర్చున్న అంతమంది విద్యా ర్థులను చూసేసరికి సిద్ధార్థకు జంకు కలిగింది. ఆ కంగారులో మొదటిలైనే తప్పు చదివాడు. అవతలిపక్షంవారి హేళనలతో నవ్వులతో మోతెక్కిపోయింది హాలంతా!

సిద్ధార్థ మొహం ఎరుపెక్కిపోయింది. తనను వాళ్ళు దారుణంగా అవమాన పరిచినట్టు అనిపించింది. పూర్తిగా కాగితంమీద దృష్టి కేంద్రీకరించి చదవటం

ప్రారంభించాడు. రెండు నిముషాల్లోనే హాలంతా పూర్తి నిశ్శబ్దం అలుముకుంది. ఒక్కరుకూడా తల తిప్పటంలేదు. అతను చదివే తీరు, అతను సరికొత్తగా చెప్తున్న విషయాలు- అందరినీ నిశ్చేష్టులను చేసింది.

కత్తి చేయగలిగింది ఒక్కటే! రక్తపాతాన్ని సృష్టించటం! కాని కలం? అది చేయలేని అద్భుతం లేదు. అది చొరకూడని ప్రదేశం లేదు. అది సాధించని విజయం లేదు. అది కలిగించని స్పందన లేదు...."

చప్పట్లు మారోమ్రగిపోయినయ్ అతని గ్రూపు విద్యార్థులనుంచి, వాళ్ళతోపాటు హెడ్మాస్టరు, మిగతా టీచర్లుకూడా చప్పట్లు కొట్టటం సిద్దార్థ గమనించాడు. అప్పుడు తెలిసింది తనకి- తనకు బహుమతి తప్పదని!

మరికాసేపటి తర్వాత అదే ప్రకటనగా వెలువడింది, స్కూలు వార్షికోత్సవం సందర్భంలో బహుమతి ప్రధానానికి ప్రకాశరావునే ఆహ్వానించారు స్కూలువాళ్ళు.

నైన్త్‌క్లాస్ డిబేటింగ్ కాంపిటీషన్‌లో బహుమతి పొందిన విద్యార్థి "ఎమ్. సిద్ధార్థ" అన్నపేరు వినబడేసరికి ప్రకాశరావ్ ఆశ్చర్యంగా హెడ్మాస్టరు వేపు తిరిగి ఏదో అడగటం గమనించాడు సిద్ధార్థ.

తను ముందు వరుసలోనుంచి లేచి వేదిక ఎక్కుతూంటే మళ్ళీ చప్పట్లు మారోమ్రగిపోయినయ్.

అప్పుడు తండ్రి తనవంక చూసిన చూపు ఎప్పటికీ మర్చిపోలేదు తను.

ఆ చూపుల్లో ఆనందం, ఆశ్చర్యం అన్నీ మిళితమయినయ్.

బహుమతి తనకందజేస్తూ "గుడ్! కీపిటప్!" అన్నారాయన.

o o o o

1960వ సంవత్సరం నుంచీ తను రాజకీయాల్ని మరెంత ఆసక్తిగా, మరింత లోతుగా పరిశీలించడం ప్రారంభించాడు.

నీలం సంజీవరెడ్డి అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికవటంతో రాజకీయాల్లోని చిత్ర విచిత్రాలు, తగవులు, తగాదాలు, గ్రూపులు అన్నీ బయట పడ్డాయి. ముఖ్యమంత్రి పదవి తనకే కావాలని పట్టుపట్టారు అల్లూరి సత్యనారాయణ రాజు. కాని అంతవరకూ మంత్రిపదవే నిర్వహించని అల్లూరిని ముఖ్యమంత్రిని చేయడం అధిష్టాన వర్గానికి ఇష్టంలేకపోయింది. ఈ పరిస్థితుల్లో అల్లూరి గ్రూపుకి చెందిన సంజీవయ్య ముఖ్యమంత్రి అయ్యారు, దాంతో రాష్ట్రంలో మరికొన్ని గ్రూపులు ఏర్పడ్డాయి. ఉపముఖ్యమంత్రి కొండా వెంకటరెడ్డికీ, సంజీవయ్యకీ తగాదాలు తీవ్రస్థాయి చేరుకున్నాయి. మంత్రివర్గంలోనే 'యూనిట్ ఫ్రంట్' అనే ఓ ముఠాను తయారుచేశారు. ఏ.సి. సుబ్బారెడ్డి, బ్రహ్మానందరెడ్డి ఈ ముఠాలో చేరి పోయారు. సంజీవరెడ్డి ఈ ముఠాకు తన అభయ హస్తం ఇచ్చారు.

1962లో జనరల్ ఎలక్షన్లు జరిగాయి. తన తండ్రి ప్రకాశ్‌రావ్‌కి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చారు మామూలుగానే. రెండు గ్రూపులవాళ్ళూ తనతండ్రిని తమతమ

బెణుకుల బాధతో తన గొప్ప రోజు పాడవడం దేనికి?



నయం చేసే శక్తి మీ చేతుల్లోనే ఉంది.

మీ చేతుల వెచ్చని సౌమ్యమైన స్పర్శ, అయొడెక్స్‌లో గల నయం చేసే శక్తి — ఇవే తనకి కావలసినవి. అందుకే అయొడెక్స్‌ను అందుబాటులో ఉంచుకోండి. ఎందుకంటే అయొడెక్స్‌లో, గాయపడిన ధాతువులను నయం చేసే అయొడిన్, నొప్పిని తగ్గించే మిథైల్ శాలిసిలేట్ చేరి ఉన్నాయి.

అయొడెక్స్ రోజుకు రెండుసార్లు రెండింతలు గుణకారి.

నొప్పి తగ్గేవరకూ, ఆ తర్వాత రెండు రోజుల వరకూనూ రోజుకు రెండుసార్లు అయొడెక్స్ వాడమని సిఫారసు చేస్తున్నారు డాక్టర్లు. ఎందుకంటే, నొప్పి ఒక లక్షణం మాత్రమే కాగా అసలు సమస్య లోపలి ధాతువుకైన గాయం.

కనుక మీ ఆప్తులు ఎవరైనా బెణుకులు, కండరాల పట్లు, కీళ్ల పట్లు, ఒళ్లునొప్పులతో బాధ పడటం జరిగితే అయొడెక్స్ మర్దించండి. రోజుకు రెండుసార్లు. తమని రెండింతలు శీఘ్రంగా మళ్లీ చురుకుగా చేసినందుకు వారు మీకు ఋణపడి ఉంటారు.

అయొడెక్స్® — నయం చేసే శక్తి గల నమ్మకమైన బామ్.

SKF — ఎస్‌కేఎఫ్ ఉత్పాదన

ELL 1509

గ్రూపుల్లో చేర్చుకోవాలని ప్రయత్నాలు చేశారు.

అల్లూరి ముఠా, సంజీవరెడ్డి ముఠాలు బాహాటంగానే తమ కార్యకలాపాలు నిర్వహించారు.

తనతండ్రి వారిరువురినీ వ్యతిరేకించారు.

"నాకు పార్టీనుంచి డబ్బూ అవసరంలేదు, ప్రచారంకూడా అవసరంలేదు. నేనేమిటో ఈ పట్టణ ప్రజలకు తెలుసు నేను తమ ప్రతినిధిగా ఉండాలంటే వాళ్ళే ఓటువేస్తారు." అన్నారు చిరునవ్వుతో. ఎన్నికలయాయి. ఎన్నికల ఫలితాల రోజున పార్టీ కార్యకర్తలతోపాటు తనుకూడా ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళాడు.

రాత్రి ఎనిమిదిగంటలకు ఆ అవరణఅంతా జనంతో క్రిక్కిరిసిపోయింది. ఏనిమిదింబావుకి ప్రకటన వెలువడింది. కేవలం రెండువేల ఓట్ల తేడాతో తన తండ్రి గెలిచారు. ఆ రాత్రి రెండుగంటలవరకూ పట్టణంలో ఊరేగింపులు జరిగాయి, తండ్రితో పాటు తనూ ఆదేకార్లో ఆ ఊరేగింపులో పాల్గొన్నాడు. ప్రతిచోటా కారుఆపి అనేక మంది కరచాలనం చేయటం, పూలదండలు వేయటం స్త్రీలు ఆయనకు కుంకుమ పెట్టటం- తనకది చాలా థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఇంతగొప్ప ప్రేమాభిమానాలు, ఇంతగొప్ప ఆరాధన ఇంకే రంగంలో లభిస్తాయ్? సినిమాఫీల్డ్, బిజినెస్‌ఫీల్డ్ రౌడీయిజ ఫీల్డ్-సాహిత్యం-కళ-వీటన్నిటిలోనూ లేని గౌరవం, ఫాలోయింగ్, రాజకీయ రంగానికే ఉన్నాయి.


ముఠా తగాదావల్ల రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ షుమారు యాభయ్‌సీట్లు పోగొట్టుకుంది. ఏదేమయినా సంజీవరెడ్డి వర్గమే అధిక సంఖ్యలో గెలుపొందటంవల్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయారు. ప్రజలందరూ ప్రకాశరావ్‌ని మంత్రివర్గంలోనికి తీసుకుంటారని ఊహించారు. ఆ సమయంలో ఏమాత్రం ఆయన ప్రయత్నం ఉన్నా తప్పక మంత్రి అయేవారుకూడా! కానీ పదవికోసం పాకులాడటం ఆయనకు మొదటి నుంచీ ఇష్టంలేదు. అంచేత ఆయనపేరు మంత్రివర్గం లిస్ట్‌లో లేదు.

అన్నివర్గాలవారినీ కూడగట్టుకునే విధంగా మంత్రివర్గం ఏర్పాటయింది. అల్లూరి ముఠాను బలహీన పరచడానికి సంజీవయ్యకు మంత్రి వర్గంలో స్థానం ఇచ్చారు సంజీవరెడ్డి, కానీ సంజీవయ్య మంత్రివర్గంలో చేరడానికి నిరాకరించారు. ఈ తగాదాను ఢిల్లీ తీసుకువెళ్ళారు సంజీవయ్య.

అప్పటికే శ్రీమతి ఇందిరాగాంధీకి, ప్రధాని నెహ్రూకీ సంజీవరెడ్డిమీద పీకల వరకూ కోపం ఉంది.

"నేను కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు శ్రీమతి ఇందిరాగాంధీ నన్ను ఒక నౌకరుకన్నా అన్యాయంగా చూసేది" అంటూ సంజీవరెడ్డి స్టేట్‌మెంట్ ఇవ్వటమే వారికోపానికి కారణం. అంచేత ఆ కక్షకొద్దీ సంజీవయ్యను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించారు.

ఈ తగాదాలూ, ముఠాలూ, కక్షలూ, పదవులకోసం కుమ్ములాటలూ ఇవన్నీ



ప్రకాశరావ్‌కి రాజకీయాలమీద ఏహ్యభావం కలిగిస్తే సిద్ధార్థకు ఎంతో ఆసక్తి, ఉత్సాహం కలగించినయి. వాటినుంచి తను ఎంతో నేర్చుకున్నట్లు అనిపించింది. వాళ్ళ స్టేటుమెంట్లూ, దూషణలూ, ట్రాపులూ అన్నీ పేపర్ కటింగ్స్ తీసుకుని ఆల్బమ్ తయారుచేశాడు.

డిగ్రీ పూర్తయాక తను హైద్రాబాద్ వెళ్ళి తండ్రిని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలుసుకున్నాడు. ఆయనకు తనేం చదువుతున్నదీకూడా తెలీదంతవరకూ.

"మీరు డిగ్రీ పాసయేరా?" ఆశ్చర్యంగా అడిగారు తనను.

"అవునండీ! ఫస్ట్‌క్లాస్‌లో!"

"అలాగా! నాకు తెలీనేతెలీదండీ! పి.యు.సి.యో, ఇంటర్మీడియెట్లో చదువ తున్నారనుకున్నాను...."

తను నవ్వాడు.

"అలా కూర్చోండి! నుంచునే ఉన్నారేం?"

తను కుర్చీలో కూర్చున్నాడు.

"మరి ఏంచేద్దామనుకుంటున్నారు తరువాత?"

"ఎమ్.ఏ లో చేరదామనుకుంటున్నానండీ!"

అదేమంచిది! వైజాగ్‌లో చదవండి! అక్కడ మన కృష్ణారావ్‌గారున్నారు. మీకు సహాయం చేస్తారు..."

తను తలఊపాడు.

"ఎమ్.ఏలో ఏ సబ్జెక్ట్ తీసుకుంటారు?" అని ఆయన అడుగుతారేమోనని భయపడ్డాడు తను. ఎందుకంటే తను చదవపోయే పొలిటిక్స్ ఆయన కేమాత్రం ఇష్టం ఉండదు.

ఆవేడే ఎమ్.ఏలో చేరాడు తను. చేరిన కొద్ది రోజులకే తండ్రిని హాస్పిటల్లో చేర్పటం-తను ఇంటికి చేరుకోవటం-

గది తలుపులు తీసుకుని లోపలికొచ్చింది శాంతాదేవి.

"సిద్ధూ-బయటకుపద-నాన్నగారి కాయాన్ని తీసుకువచ్చారు-" అందామె.

సిద్ధార్థ లేచి బయటకు నడిచాడు.

ఇంచుమించుగా తెల్లారి పోతోందప్పటికి,

కృష్ణారెడ్డి గాయాలతో మంచం పడితే అతని భార్య శ్రీ లక్ష్మి మానసికంగా కృంగి పోయి మంచం పట్టింది. ఆమెలో హఠాత్తుగా ఎందుకంత మార్పు వచ్చిందో కృష్ణారెడ్డికి అర్థం కావటం లేదు. ఒకవేళ తను గాయాలవల్ల మంచంపట్టటం చూచి భయపడిందేమో ననిపించిం దతనికి. ఆ రోజు మధ్యాహ్నం తనకు భోజనం వడ్డిస్తున్నప్పుడు పరిశీలనగా చూచాడామె మొఖంలోకి. ఆ కళ్ళల్లో జీవం కనిపించ టంలేదు. మొఖంలో గూడుకట్టుకున్న బాధ స్పష్టంగా కనబడుతోంది.

"శ్రీ లక్ష్మి-" భోజనం చేయకుండానే పిలచాడతను.

"ఏమిటండీ?" చప్పున ఈ లోకంలో కొచ్చినట్లు ఉలిక్కిపడిందామె.

ఆమె చేయిపట్టుకుని దగ్గరకు లాక్కుని వళ్ళో కూర్చోబెట్టు కున్నాడతను.

"ఎందు కట్లాఉన్నావ్? వంట్లో బాగుండ లేదా?"

ఆమె బలవంతంగా నవ్వు తెచ్చుకుంది.

"అబ్బె- అదేం లేదండీ- మంచిగానే ఉన్నాను-"

కృష్ణారెడ్డి ఆమె తలను తన వేపుకి తిప్పుకున్నాడు.

"నా దగ్గర అబద్దాలా?"

శ్రీ లక్ష్మికి కళ్ళవెంబడి నీళ్ళు తిరిగినయ్. అతి కష్టంమీద పొంగు కొస్తున్న దుఃఖం ఆపుకుంది. అవును! కాపురాని కొచ్చిన తర్వాత మొట్టమొదటి సారిగా అతని దగ్గర ఓ భయం కరమయిన నిజాన్ని దాస్తోంది తను.

"మీ దగ్గర అబద్ధం చెప్తానా?"

"అయితే మరెందు కలా ఉన్నావ్? ఇంతకు ముందెప్పుడయినా ఇంత దిగు లుగా ఉంటివా?"

ఆమెకు ఏం మాట్లాడటం తెలీయటంలేదు. అ ప్రయత్నంగా కళ్ళ వెంబడి నీళ్ళు తిరిగినయ్.

"అదిగో- ఏడుస్తున్నావ్-నాగురించేనా నీ బుగులు?" ఆదుర్దాగా అడిగా డతను.

ఆమె జవాబివ్వకుండా చీర చెంగుతో కన్నీరు తుడిచేసుకుంది.

అతను ఆమె మెడ ముద్దు పెట్టుకున్నాడు.

"నా గురించి ఎందుకింకా బుగులు? ఇంకో వారం పది దినాల్లో అందరి లాగా లేచి తిరగనూ? ఆమె అతని తలను తన గుండెకు హత్తుకుని దుఃఖం దిగ మింగింది. ఉయ్యాలలో నిద్రపోతోన్న జయలక్ష్మి ఏడుపు వినిపించటంతో లేచి పక్క గదిలోకి నడిచిందామె. అప్పటికే ఆమె అత్త సక్కుబాయ్ పాపాయిని ఎత్తుకుంది.

తిరిగి భర్త దగ్గరకు వెళ్ళబోతూంటే సక్కుబాయ్ ఆమె దగ్గరకొచ్చింది త్వరగా.

"అబ్బాయి దగ్గర జర మంచిగ నవ్వుతాడంయ! లేకుంటే అనుమాన మొస్తది-"

తర్వాత బయటికొచ్చి మళ్ళీ అతనికి భోజనం వడ్డించ సాగింది.

కృష్ణారెడ్డి భోజనంచేసి శ్రీలక్ష్మి సాయంతో మంచం చేరుకుని కూర్చున్నాడు.

నెహ్రూ స్వీయ చరిత్ర, 'గ్లింప్సెస్ ఆఫ్ ది వరల్డ్ హిస్టరీ' రెండు పుస్తకాలూ టేబుల్ మీద ఉన్నాయి. అవి రెండూ చదవటం అంతకుముందే పూర్తయింది.

ఫాసిజానికి వ్యతిరేకంగా నెహ్రూ వెలిబుచ్చిన అభిప్రాయాలూ, సోషలిజం అవతరణపట్ల నెహ్రూవైఖరి- అతడిని చాలా ఉత్తేజితుడిగా చేసినయ్.

గాంధీజీపట్లా, కాంగ్రెస్‌వాదుల మీద అతనిలో అప్పటికే వ్యతిరేక భావాలు ఏర్పడి ఉన్నాయ్. 1931 లో కుదిరిన గాంధీ- ఇర్విన్ ఒడంబడిక అందుకు ముఖ్యకారణం. గాంధీజీ వైస్రాయ్‌తో సంప్రదింపులు జరిపినప్పుడు భగత్‌సింగ్‌కి విధించిన ఉరిశిక్షను రద్దు చేస్తేనేగాని తాను రౌండ్ టేబుల్ సమావేశానికి లండన్ రాలేనని ఆయన పట్టుబట్టి ఉన్నట్లయితే, భగత్‌సింగ్ విలువయిన జీవితం బ్రిటిష్ వారి దుర్మార్గానికి బలిఅయేదికాదని అతని ఉద్దేశ్యం. మరి కాసేపట్లో చంద్రయ్య లలిత వచ్చారు లోపలకు. లలిత చంద్రయ్య కూతురు.

"ఏం చేస్తున్నావ్ కృష్ణారెడ్డీ?" అడిగాడు చంద్రయ్య.


"ఏమీలేదు. ఇప్పుడే భోజనం చేసినా-"

"సాయంత్రం అయిదు గంటలకు సభఉన్నది. రావినారాయణరెడ్డిగారు వస్తున్నారు- నువ్వు రాగలవేమోనని..."


"ఎవరయినా సహాయముచేస్తే రావాలనే ఉన్నది-" అన్నాడు కృష్ణారెడ్డి ఉత్సాహంగా.

"అయితే మన నరసింహను పంపుతాను! అతనితోరా"

"సరే-"



“వస్తామని–సభ ఏర్పాట్లు చేసేదివున్నది–”
అతను వెళ్ళిపోయాడు.
“ఆ పుస్తకాలు చదివినారా?” అడిగింది లలిత.
“చదివాను లలితా! చాలా మంచిగున్నాయ్...”
“జనగామ తాలూకాలో జమీందారు అగడాలు మితిమీరుతున్నాయట!– జమీందారు కంటే అతని తల్లికడవెండి దొరసాని రెండాకులు ఎక్కువే చదివిందట! మొన్న జనగామనుంచి మన వాళ్ళొచ్చి చెప్పారు–”
“అవును– చంద్రయ్య నిన్నే చెప్పాడు–”
“ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు అక్కడ జమీందారుకి వ్యతిరేకంగా ఉద్యమం లేవదీస్తారట!”
కృష్ణారెడ్డి ఆశ్చర్యపోయాడు. “కానీ ఆ జమీందారు చేతిలో అధికారులు, పోలీసులు, గూండాలూకూడా ఉన్నారుకదా!”
“ఎంతమంది ఉంటేనేం? ప్రజలందరూ ఒక్కటయితే ఎదురేముంది?”
“అవును ఆ మాట కూడా నిజమే–” శ్రీలక్ష్మి టీ తీసుకొచ్చి ఇచ్చింది వారిద్దరికీ.
“శ్రీలక్ష్మి మా ఇంటికి రావటమే లేదు–” అంది లలిత ఆమె మొఖం వంక చూస్తూ.
“ఆమెకు నా ఆరోగ్యం గురించి దిగులయి పోయింది” నవ్వుతూ అన్నాడు కృష్ణారెడ్డి, లలిత 'టీ' తాగి శ్రీలక్ష్మితోపాటు లోపలిగదిలోకి నడిచింది.
“నువ్వింకా అదే ఆలోచిస్తున్నావు కదూ?” శ్రీలక్ష్మి భుజంమీద చేయి వేస్తూ ఆప్యాయంగా అడిగింది లలిత. శ్రీలక్ష్మి కళ్ళవెంబడి నీళ్ళు తిరిగినయ్. చప్పున కన్నీరు తుడిచేసుకుందామె.
“శ్రీలక్ష్మీ! నిన్నేమనాలో అర్థం కావటంలేదు నాకు. నిన్నేకాదు ఈ చుట్టుప్రక్కల ఊళ్ళల్లో ఎంతోమంది స్త్రీలను నిజాం తొత్తులు మానభంగం చేశారు. అందరూ నీలాగానే కుమిలిపోతున్నారా? ప్రతీకారం తీర్చుకోవటం కోసం కుతకుత ఉడుకుతున్న రక్తంతో ఎదురు చూస్తున్నారు. జరిగిందాన్ని గురించి ఎవరూ ఆలోచించటం లేదు. జరగాల్సిన దాన్ని గురించే అందరి ఆలోచనా!”
“ఏమో లలితా! నేనెందుకో సరిపెట్టుకోలేక పోతున్నా–శరీరం మలినమయిందన్న బాధ ఒకదిక్కు–ఈ విషయం ఆయనకు తెలీక పోయేనన్న బాధ మరో దిక్కు– ఎప్పటికప్పుడు జరిగిన విషయం చెప్దామనే అనుకుంటా గానీ చెప్పేదగ్గరకెళ్ళి ఆయనెంత బాధపడతారో నన్న గుబులు!”
లలిత చిరాకుగా చూసింది.
“శరీరం-మలినం-ఇలాంటి మాటలు ఇంకొకసారి మాట్లాడకు. పురాణకాలంలో ఎవరో బుద్ధిహీనులు స్త్రీలమీద రుద్దిన మాటలవి? మనసుకి మలినం


రీటా శోభను పెంచును
జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా. దానిలో అటువంటి శక్తి, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికీ, చల్లదనానికీ, దానికదే సాటి.
రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.
RITA
RITA
GROWS LOVELY HAIR
స్త్రీలూ పురుషులూ వాడవచ్చును
రీటా
నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును

అంటదు గానీ-ఇవాళుండి రేపు తగలడే శరీరానికి మలిన మెమిటికి?"

అంత వరకూ వంటింట్లో కూర్చున సక్కుబాయ్ ఆ గదిలోకి వచ్చింది.

"నేనూ అదే మొత్తుకుంటున్నా. ఈ అవమానం తనొక్కదానికే కాదుగాదా-ఊళ్ళో సగం మందికి జరిగె! ఆఖరికి నాలాంటి ముసల్దాన్ని గూడా వదల్లేవాళ్ళు! అదే మనసులో పెట్టుకుని ఆ పసిదాన్నిగూడ మంచిగా చూడటంలే-" లలితతో నిష్ఠూరంగా చెప్పిందామె!

లలితకు శ్రీ లక్ష్మిని చూస్తే జాలివేసింది మళ్ళీ.

"మిగతా వాళ్ళకంటె ఎంతోకంత ఎక్కువ చదువుకున్నావ్! నువ్కూడా ఇలాంటి మూఢనమ్మకాలూ! మూఢ సెంటిమెంట్సూ పెట్టుకుంటే ఎలా?"

"కానీ ఆయనతో చెప్పకుండా ఎంతకాలమిలా? విషం దాచుకున్నట్లుంది...!"

"చెప్తె మాత్రం జరిగేదేమిటి? ఆరోజు యాదమ్మను ఆమె భర్త కోమరయ్యే ఎదురుంగానే పాడుచేశారు. అతనేంచేశాడు? ఎవరు మాత్రంమేంజేస్తారు? జరిగినదానికి భార్యలను వదిలేస్తరా? ఛంపేస్తరా? అంతానీ భ్రమ! మనసులోకెళ్ళి ముందా జ్ఞాపకాలను చెరిపెయ్? అందరం కలసి ఆ నిజాంకు ఎట్ల గోరీ కట్టాలో ఆలోచించాలి. ఏం జెప్తున్నా?"


శ్రీ లక్ష్మి లలితవంక చూసింది దీనంగా. అతికష్టమ్మీద మరోసారి దుఃఖం ఆపుకుంది.

పదకొండవ ఆంధ్రమహాసభ నిజాం రాష్ట్ర ప్రజల్లో విపరీతమయిన చైతన్యం కలిగించింది. దారుణమయిన హత్యలూ, దుర్మార్గాలద్వారా ప్రజలను భయభ్రాంతులను చేస్తున్న జమీందార్లు విసునూరి రామచంద్రారెడ్డి, రాఘవరావు, జన్నారెడ్డి ప్రతాపరెడ్డి మొదలయిన వారిమీద ఆంధ్రమహాసభ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు ప్రారంభమయాయ్.

'కడవెండి' లో ఎర్రజెండాలతో ప్రజలు జరిపిన ఊరేగింపుమీద జమీందారు గడీలోపల్నుంచి తుపాకీ కాల్పులు జరిపేసరికి ఆ ఊరేగింపుకి నాయకత్వం వహిస్తున్న దొడ్డి కొమరయ్యే నేలకొరిగాడు. తెలంగాణా అంతటా విప్లవం నిప్పులా రగుల్కోటానికి ఆ హత్యే ముఖ్యకారణం.

తమ ఊరి వారందరూకూడా సంఘటితంగా పోరాడేందుకు కృష్ణారెడ్డి చాలా కృషి చేయాల్సివచ్చింది. అంతవరకూ ఊళ్ళో వివిధకులాలుగా, మతాలుగా వర్గీకరింపబడి ఒకరి కొకరు సంబంధాలు లేకుండా ఉన్నవారిని ఒక త్రాటిమీదకు తేవడం అంత సులువైన పనికాదు.

'మీజాన్' అనే దినపత్రిక ఈ ఉద్యమాలకు ఎంతో ప్రోత్సాహకారిగా ఉంటోంది. తెలుగులో ఈపత్రికకు సంపాదకులు 'అడివి బాపిరాజు!' ప్రతిరోజూ ఊరివారందరూ ఆంధ్రమహాసభ కార్యాలయంలో కలుసుకుని మీజాన్, గోలకొండ, ఇమ్రోజ్ పత్రికలను చదివి ఉద్యమం తీరుతెన్నులను చర్చించుకోవటం జరుగుతోంది.



ఆ రోజు కృష్ణారెడ్డి పక్క ఊరిలో జరగబోతున్న సభకు వెళ్ళడానికి సంసిద్ధ మవుతోంటే శ్రీలక్ష్మి వచ్చి గడపదగ్గర నిలబడింది.

"రాత్రికి నేను వచ్చేసరికి ఆలస్యమవుతుంది!" అన్నాడు కృష్ణారెడ్డి 'పడిసెల'కర్ర తీసుకుంటూ. శ్రీలక్ష్మి మాట్లాడలేదు. కృష్ణారెడ్డి ఉద్యమాల్లో తీరిక లేకుండా తిరగడంతో వారిద్దరిమధ్య దూరం మరింత ఎక్కువైంది. ఎప్పుడూ గల గలా నవ్వుతూండే శ్రీలక్ష్మి అలా ఎందుకు మారిపోయిందో అతనికి ఎంత ఆలోచించినా అర్ధమవలేదు. రాత్రానాను ఆమె గురించి ఆలోచించేంత తీరికకూడా ఉండటం లేదిప్పుడు.

ఆ గదిలోనే కిందకూర్చుని బొమ్మలతో ఆడుకుంటోన్న జయలక్ష్మిని ముద్దు పెట్టుకుని బయటకు నడవబోయాడతను.

"ఇదిగో..." అంది శ్రీలక్ష్మి చప్పున.

"ఏమిటి?" బయటి తలుపుదగ్గరఆగి అడిగాడతను.

"మీతో నేనుకూడా వస్తా"

కృష్ణారెడ్డి ఆశ్చర్యపోయాడు.

"నువ్వా వస్తావా?"

"ఊఁ!"

"కాని ఇప్పుడు... సరే- పద వెళ్దాం!" అన్నాడు ఓక్షణం ఆలోచించి. ఆ విధంగా నయినా ఆమె మళ్ళీ మామూలు ధోరణికొస్తుందేమోనన్న ఆశ కలిగిం దతనికి.

ఆమె లోపలికెళ్ళి బట్టలు మార్చుకుని వచ్చింది.

ఇద్దరూ ఆంధ్ర మహాసభ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే మిగతా వారంతా సిద్ధంగా ఉన్నారక్కడ.

లలిత శ్రీ లక్ష్మిని చూస్తేనే ఆశ్చర్యపోయింది.

"నువ్వూ వస్తున్నావా?" ఆనందంగా అడిగిందామె.

"అవును! ఇంట్లో ఉండాలంటే ప్రాణంమీదకొస్తోంది-"

"ప్రక్క ఊరికి చేరుకునేసరికి సాయింత్రం నాలుగయి పోయింది. మొట్ట మొదటి సారి శ్రీ లక్ష్మి అంతదూరం కాలినడకన ప్రయాణం చేయటం. కాళ్ళు నొప్పులు ఆ సభకోసం చేరిన జనసమూహాన్ని చూచేసరికి మాయమయి పోయినయ్‌! పదకొండు జతల ఎడ్లు కట్టిన బండిలో మహాసభ అధ్యక్షులు రావి నారాయణరెడ్డిని ఊరేగింపుగా తీసుకొచ్చారు! బండి ఎనుక బారులు తీర్చి జనం—పురుషులు, స్త్రీలు, పిల్లలు—

ఇందులో ఎంతమంది ఎన్ని రకాల హింసలు అనుభవించారో? హైద్రాబాద్ నుంచి వచ్చిన నాయకులు మాట్లాడుతూంటే చీమ చిటుక్కుమన్నా వినిపించేంత నిశ్శబ్దం! అందరి హృదయాల్లోనూ ఒకటే లయ!

ఉపన్యాసం తరువాత బుర్రకథలు, గొల్ల సుద్దులు, పదాలు-ఒకటేమిటి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు-నైజాం ప్రభుత్వం దుశ్చర్యలు! జమీందార్ల అక్రమాల వర్ణనలతో నిండి, ప్రతిఘట నోత్సాహాన్ని కలుగ జేసినయ్.

ప్రతి మాటకూ, ప్రతి పదానికీ, ప్రతి కదలికకూ హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. ఆ సభ శ్రీ లక్ష్మిలో పేరుకుపోయిన అశాంతినీ, దిగులునీ, బాధనూ చాలా వరకూ తొలగించి వేసింది. వాటి స్థానంలో పట్టుదల, ప్రతీకారం చోటు చేసుకున్నయ్! ఈ మహోజ్వల మయిన సమరంలో ప్రాణాలు సైతం బలి చేస్తున్నారు ఎంతోమంది. ఆ అమర వీరులకు జోహార్లర్పిస్తున్నా రందరూ. మరితనేందుకు తప్పు జరిగినట్లుగానూ? నేరం తన దయినట్లుగానూ భావిస్తుంది. నైజాం ప్రభుత్వాన్ని కూల్చే ఈ యజ్ఞంలో మరెందరో ప్రాణాలు కోల్పోవచ్చు. మరెందరో మానభంగాలకు గురి కావచ్చు. నైజాం జైళ్ళల్లో తిండికీ నీటికీ పరితపించి మరణించవచ్చు, ఆస్తులను పోగొట్టుకోవచ్చు. ఆ రాత్రి ఇంటికి చేరుకునే సరికి పదకొండు గంటలయి పోయింది.

"చాలాకాలం తర్వాత తనంత తానుగా భర్త మంచంమీదకొచ్చి పడుకుంది శ్రీ లక్ష్మి. ఏమండీ! ఇంత కాలంగా అవివేకంతో మీ మనసు నొప్పించినందుకు క్షమించరూ?"

కళ్ళనిండా నీరు చేరుకుంది మాట్లాడుతూంటే.

కృష్ణారెడ్డి శరీరం ఆనందంతో పులకరించింది.

"నీకు మతిపోయినాదేమో? నా మనసు నొప్పించడమేమిటి?" అంటూ ఆమెను కౌగలించుకుని శిరస్సుమీద చుంబించాడు.

o o o o o

మర్నాడు ఉదయం 'మీజాన్'లో వార్త చూస్తూనే అందరి మొఖాల్లోనూ కళ తగ్గి పోయింది. ఆకుసూరు, మాచిరెడ్డిపల్లి గ్రామాలమీద నిజాం పోలీసులు దాడి జరిపి



మారణ హోమం జరిపారు. లూఠీలు, కాల్పులు, మానభంగాలతో ఆ గ్రామాల
స్మశాన వాటికల్లా మారాయ్. ఎందరో ఉద్యమ నాయకులను అరెస్టుచేసి తీసుకు
పోయారు.

అందరూ కార్యాలయం దగ్గర సమావేశమయారు. అప్పటికప్పుడే కొంత
మంది వలంటీర్లతో 'గుత్పల' సంఘం ఏర్పడింది. చుట్టుపక్కలున్న గ్రామాలన్నీ
తిరిగి సంఘాల్ని ఏర్పరచటమే గుత్పల సంఘాల కార్యక్రమం! ఏ క్షణాన్నయినా
నిజాం పోలీసులను ఎదుర్కోడానికి స్త్రీలుకూడా కార్యక్రమాలు ప్రారంభించారు.
మగాళ్ళ వడిసెలకు రాళ్ళందించటం, పోలీసుల కళ్ళల్లో కారం కొట్టటానికి కారప్పు
ముంతలు సిద్ధం చేయడం వారిపని!

ఆ తరువాత కార్చిచ్చులా పాకినయ్ పోరాటాలు.

దేవరుప్పల, కామారెడ్డిగూడెం, పులుగిల్ల, ధర్మాపురం, బేతవోలు, మల్లారెడ్డి
గూడెం లలో ప్రజల సాయుధ మిలటరీతో పోరాటాలు జరిపారు. ఎంతోమంది
ఈ పోరాటాల్లో వీరమరణం పొందారు.

ఆ రోజు ఉదయం అయిదు గంటలకు తలుపు తట్టిన చప్పుడపటంలో
కృష్ణారెడ్డికి మెలకువవచ్చింది. అదే సమయంలో శ్రీలక్ష్మికూడా లేచికూర్చుంది.

అతను తలుపు తీయబోతూంటే తను చప్పున కారం ముంత తీసుకుని అతని
వెనుకే నిలబడింది సంసిద్ధంగా.

ఎదురుగ్గా చంద్రయ్య! లలిత నిలబడి ఉన్నారు.

"ఏమిటి?" అడిగాడు కృష్ణారెడ్డి కలవరపాటుతో.

అప్పటికే బయట కొంతమంది గుమికూడి ఉన్నారు.

"ఓసారి ఇలారా!" అన్నాడు చంద్రయ్య. కృష్ణారెడ్డితోపాటు, శ్రీలక్ష్మి
కూడా బయటకు నడిచింది. ఇంకా పూర్తిగా తెల్లారలేదప్పటికి. ఆ గ్రామం చుట్టూ
సన్నని మంచుపొర అలుముకుని ఉంది. ఆ మంచు పొరలోనే ఊరికిబయట తెల్లగా
ఎత్తుగా కనిపిస్తోంది శిబిరం! దాని బయట ఇద్దరు సిపాయిలు నల్లని నీడల్లా కనబడు
తున్నారు. వాళ్ళ చేతుల్లో తుపాకులు!

"సైనిక శిబిరం" అంది లలిత.

ఎవ్వరూ ఏమీమాట్లాడలేదు. అందరిలోనూ ఆలోచనలు ప్రారంభమయినయ్.

'తమ గ్రామానికి సంబంధించిన తమపంతు పోరాటం ప్రారంభమయింది'.

(ఇంకా ఉంది)

సెమిటిక్....

పి సత్యవతి



ఆవిడ అంతులేని ఆర్భాటం. హడావుడి ఎందుకో ఏమిటో అర్థం కాలేదు వసంతకి. చుట్టాలొస్తారు. వెడతారు. వున్నంతలో లోటు లేకుండా మర్యాద చేస్తాం. అంతేగానీ "ఈ అన్డ్యూ ప్రాముఖ్యం ఏమిటో మరి!" అని కొంచెం విసుక్కుంది ఆ అమ్మాయి.

"మరీ అలా మగపిల్లాడిలా వుండకపోతే కొంచెం జూకాలవీ పెట్టుకొని చీరెలు కట్టుకుంటే బావుంటుందిగా. మొహాన మొటిమలు లేచినా పట్టించుకోవు. మరీ ముక్కు మీద లేచి అసహ్యంగా వుంది." అని కూతురు మీద విసుక్కుంది ఆవిడ. ఆవిడ పేరు అరవింద. ఇరవై ఏళ్ళు నిండి రెండు నెలల్లో ఓటు హక్కు కోసం ఎదురుచూస్తూన్న వసంత తల్లి.

ఆవిడ విశాల నేత్రాలు చూసీ ఆవిడ గళమాధుర్యం విని ఆనందించీ. ఆవిడ శాంతం, సహృదయం మెచ్చి ఆవిడే కావాలని కట్టుకున్న ఆనందరావు భార్య.

వసంత కళ్ళు పెద్దవి చేసి తల్లికేసి ఆశ్చర్యంగా చూసింది. వసంతవి తల్లి కళ్ళే. వసంత చెల్లెలు జయంతి అటుకేసి వస్తూ "ముక్కు మీద మొటిమసీ మొహానికే అందం. నీ మగపిల్లా చందం ముందరికాళ్ళ బంధం" అని పాట అందుకుంది.

"నా మొటిమకీ ఈ రాబోయే చాలా గొప్ప చుట్టాలకీ ఏదో సంబంధం వున్నట్లుతోస్తోంది. అవునా!"

అని తల్లి మొహంలోకి గుచ్చి చూసి నవ్వింది వసంత.

"అవును." అంది ఖచ్చితంగా అరవింద.

"నా మొటిమ నా ఇష్టం," అని తల్లిని కవ్వించింది.

"చెప్పినట్లు వినడం మన కలవాటుందేగా ఆనందరావే పిల్లనిలా తయారు చేసేడు" అనుకుని,

"వంట ఇంట్లోకి రండి కొంచెం సాయం చెయ్యాలి."

అని పిలుచుకు వెళ్ళింది కూతుళ్ళిద్దర్నీ.

ఆ విషయంలో కూతుళ్ళు ఆవిడకి అభ్యంతరం చెప్పరు.

వేసవి సెలవులకి ఢిల్లీనుంచి వచ్చింది వసంత. వూళ్ళోనే చదువుతుంది జయంతి.

అసలింతకీ వస్తున్న చుట్టాలు ఎవరు?

అరవిందకి చాలామంచి స్నేహితురాలైన రాజ్యంగారి అక్కా, ఆమె అమెరికాలో వుండే కొడుకూను. రాజ్యం అక్క వరలక్ష్మీదేవికి అరవిందకి పెద్ద స్నేహం లేదేమరి! ఆవిడ హోటల్లో దిగకుండా ఇక్కడ దిగడం ఏమిటి! రెండు రోజులుండడం ఏమిటి!

అక్కడే వుంది అసలు రహస్యం. రాజ్యం ఆవిడని ఒప్పించి బతిమిలాడి అరవింద ఇంట్లో వుండేలా ఏర్పాటుచేసి, అరవిందకి వంద సలహాలతో పెద్ద ఉత్తరం వ్రాసింది.

ఆ ఉత్తరం చదివిన అరవింద ఇలా మారిపోయిందన్న మాట!

లక్ష్మీదేవి గారబ్బాయి ప్రకాశరావు స క ల సద్గుణ

సంపన్నుడట అజాను బాహుడట అమ్మాయిల కలల రాకుమారుడట అతని మేధా సంపత్తి అపారమట. అనితర సాధ్యమట "కనుక ఈ రెండు రోజుల్లో నీ తెలివితేటలు ప్రదర్శించి అతన్ని బయటికి వెళ్ళ నీయకుండా చూసుకో. నా ముఖ్య స్నేహితురాలివి కాబట్టి. ఆడపిల్లల తల్లివి కాబట్టి, అదర్శాలంటూ మీ అయన జీతం రాళ్ళ లోనే మడి కట్టుకొని కూర్చున్నాడు కాబట్టి నేను నీ కోసం యిలా చేస్తున్నాను." అని రాజ్యం వ్రాసింది.

అమ్మాయిలిద్దరూ కూరలు తరుగుతూ, పచ్చళ్ళు నూరుతూ, పప్పులో పోపులు పెడుతూ తల్లిదగ్గర అసలు విషయాన్ని రాబట్టేరు. రాబట్టినాక ఆశ్చర్యంతో ముక్కు మీద వేలు వేసుకుని, మొటిమ చేతికి తగలగా ఫక్కుమని నవ్వింది వసంత.

జయంతి తల్లిని పరిశీలనగా చూస్తూవుండి పోయింది.

"చుట్టాల ధర్మమా అని ఇల్లూ వాకిలీ అద్దంలావున్నాయి. వంటింట్లో నుంచి వాసనలు వీధి చివరిదాకా వస్తున్నాయి. ఇలాంటి చుట్టాలు వారానికోసారి వస్తే బావుణ్ణు. డబ్బులు ఖర్చయితే పోయింది." అన్నాడు ఆనందరావు.

"ఇవ్వాళ్ళికి నా మాటవిని చీరెకట్టుకుందూ !" అంది అరవింద వసంతని బ్రతిమి లాడినట్లు .

"అలాగే అమ్మా ఇంత చెప్పాలా ?" అని రాజీకి దిగింది వసంత. పిల్లలు మంచివాళ్ళే మరీమొండి వాళ్ళు కారు అనుకుని సంతోష పడింది అరవింద.

మధ్యాహ్నం పన్నెండున్నరకి ఖచ్చితంగా వరలక్ష్మీదేవి ఆవిడ కొడుకుతోనూ, రెండు సూట్ కేసుల్తోనూ టాక్సీదిగింది. సినిమాల్లో చూపించే జమీందారిణిలా.

రెండు చేతులనిండా రెండు డజన్ల బంగారం గాజులు వేసుకొని జానెడు వెడల్పు జరీ అంచులున్న కంచిపట్టు చీరెకట్టి. చెవులకి రవ్వలదుద్దులు పెట్టుకొని ఫెళ్ళుమంటూ టాక్సీది గింది. ఆవిడుండేది సరిగ్గా ముప్పైరెండు మైళ్ళ అవతల పల్లెటూర్లో. ఇంత కాస్త ప్రయాణానికి అంత అలంకారం ఏమిటో అర్థంకాని జయంతి అక్క కేసి చూసింది.

"అదంతేలే" అన్నట్లు నవ్వింది వసంత.

అరవింద కంగారు సరేసరి !

కాళ్ళు కడుక్కోండి, మొహం కడుక్కోండి, కూల్ డ్రింకు సేవించండి, కాసేపు విశ్రమించండి. అదుగో తువ్వాలు. ఇదిగో గ్లాసు అదుగో మీ గది. దానికి అతుక్కొని స్నానాలగది పైన పంకా.

ఆ పైన భోజనానికి రండి.

అబ్బాయి అరవిందని చేసుకున్నాడని అలిగి రెండేళ్ళు ఇండికిరాని అరవింద మామగారు ముసలి తనంలో ఆవిడ . చేత సేవలు చేయించుకుని యిచ్చిపోయిన వెండికంచాలు. కొత్తగా మెరుగులు వేయించినవి బయటికి వచ్చాయి. పెళ్ళిలో స్నేహితులు చదివించిన వెండిగ్లాసులు. వెండి ఊదొత్తుల స్టాండులు కూడా వచ్చాయి.



జి.రామ్మోహనరావు లక్ష్మీఫిలింస్

వియత్నాం వీడు సుందరం సత్యానంద్ చక్రవర్తి వి.యస్.ఆర్.స్వామి కోటగిరి గోపాలరావు

తోట హేమచందర్ సలీం జూడో రత్నం

ఎప్పుడూ వాడని పింగాణీ డిన్నర్ సెట్టుకూడా వచ్చింది.

"హాటల్లో వుంటే వావుండదకోయ్. అరవింద మనమనిషే. నీకు యింకో చెల్లెల్లాంటి దనుకో. అని రాజ్యం తెగబలవంత పెట్టింది. నా మూలంగా నీకు చాలా శ్రమ" అని నొచ్చుకుంది వరలక్ష్మిదేవి.

"ఫరవాలేదు ఇందులో నాకేం శ్రమలేదు" అని ఆవిడలా అన్నందుకు తను కూడా నొచ్చుకుంది అరవింద.

"నలభైయ్యో పడిలో పడ్డా మీ అమ్మాయిల ప్రక్కన కూర్చుంటే వాళ్ళల్లో కలిసిపోయావు. రాజ్యం అప్పుడే ముసలిదాన్లా అయిపోయింది. దానికంటే నేనేనయం, జుత్తుసగం నెరిసిపోయింది. అవునూ పిల్లలకి నీ పోలికే వచ్చింది. అయితే అతని రంగొచ్చింది. నీ కన్న అతనే కాస్తరంగను కుంటా."

అరవింద ఉబ్బి తబ్బిబ్బై పోయివుండాలి అనుకున్నాడు ఆనందరావు.

"భోజనం చేస్తూ అసలు విషయంచెప్పింది. ఆవిడ బుజ్జిగాడు రెండు నెలలు సెలవు తీసుకొని ఇండియా వచ్చేడు. ఈ రెండు నెలల్లో వాడికి పెళ్ళి చేసిపంపాలి. ఈ వూళ్లో మూడు సంబంధా లున్నాయి. అవన్నీ కూడా ఈ రెండురోజుల్లో చూడాలి, వాడికేం వెయ్యి సంబంధాలొచ్చాయి. అందర్నీ ఎక్కడ చూస్తాం. అందుకని వాళ్ళందరికీ ప్రాథమికార్హతలు కూడా లేవని చూడ్డానికి కూడా వెళ్ళలేదు. ఈ ముగ్గురు అమ్మాయిలకీ కావలసిన అర్హత లున్నాయి.

కనుక వాళ్ళ ముగ్గుర్లో ఎవరు చూడ్డానికి బాగుంటే, వాళ్ళని సెలక్టు చేసి పెళ్ళిచేసి పంపాలి. అందులో ఒకమ్మాఇది రాజమండ్రి. వరలక్ష్మిదేవి రాజమండ్రిరానందే వాళ్ళే ఆ అమ్మా యిని మేనమామగారింటికి తీసుకొస్తున్నారు. ఇంకోకమ్మాయిది వొంగోలు. వాళ్ళుకూడా అంతే. ఆ అమ్మాయి అన్నగారికిక్కడ ఉద్యోగం. అన్నగారింటికి వస్తోంది.

మూడో అమ్మాయిది ఈ వూరే అదీ సంగతి."

కట్నంకావాలా మరి మీకు ?

"ఊహూ అక్కర్లేదు మాకెందుకు కట్నం నీకు తెలుసుగా మా వూళ్ళో కావల్సినంత భూమి నా వంటి మీద బంగారం మా వూళ్లో ఇల్లు మా బుజ్జిగాడికి బంగారం లాంటి ఉద్యోగం మా కెందుకోయ్ వాళ్ళిచ్చే కట్నం."

మరేం కావాలి ?

అమ్మాయి డాక్టర్ కానీ ఇంజనీర్ కానీ కావాలి. పెళ్ళి ఘనంగా జరగాలి అమ్మాయిని అమెరికా పంపడానికయ్యే ఖర్చు వాళ్ళు పెట్టుకుంటే చాలు అమ్మాయికి నగానట్రా పెట్టుకోదలుచుకుంటే పెట్టుకోండి.

మీ "యిష్టం ఈరోజుల్లో నగలెవరిక్కావాలి నా దగ్గిరే తోలెడున్నాయి."

ఓహో! అయితే డాక్టర్లు ఇంజనీర్లు తప్పవనికి రారన్నమాట!

బుజ్జి ఏం మాట్లాడదేం !

బుజ్జి చూడ్డానికి బాగానే వున్నాడు సుమా! థాంక్స్‌లు

విపరీతంగా చెప్పేస్తున్నాడు. అక్కర్లేకపోయినా, కావల్సి వచ్చినా. భోజనం అయినాక బుజ్జి ఆనందరావుతో కబుర్లు చెబుతూంటే వరలక్ష్మిగారు విశ్రమించేరు.

"చూడు అరవిందా! మూడు గంటలకి రమణమూర్తి గారనీ ఒకాయనొస్తాడు. నన్ను ఖచ్చితంగా రెండున్నరకి లేపు నాలుగ్గంటలకి పెళ్ళి చూపులకి వెళ్ళాలి." అని చెప్పి, పట్టుచీరెలో నుంచీ జరీగళ్ళ వెంకటగిరి చీరెలోకి మారిపోయి "ఏమిటో ప్రాణం ఎయిర్ కండిషన్‌కి అలవాటై పోయింది." అని ముద్దుగా విసుక్కుని మంచం మీదకి వొరిగింది ఆవిడ. ఆపైన అరవింద చాలా హడావుడిగా వెళ్ళి తమ పడకగదిలోని ఎయిర్ కూలర్‌ని జయంతితో సాయంపట్టించుకుని పచ్చి ఆవిడ దగ్గర పెట్టించింది. అందుకావిడ పాపం చాలా సంతోషించింది.

రెండున్నర కల్లా టీ తయారుచేసి వరలక్ష్మిదేవిని నిద్ర లేపింది అరవింద. మూడింటికి రమణమూర్తిగారూవచ్చేరు. వరలక్ష్మిదేవి ముప్పావుగంటలో తయారైంది. ప్రకాశరావుని ఫలానా ఫలానా బట్టలు వేసుకోమని ఆవిడ సూచించడం. అతను గునుస్తూనే అవి వేసుకోడం వసంత, జయంతి చూసేరు.

"బుజ్జి ఈజే గుడ్‌బాయ్" అని వసంత ముక్కు పుచ్చుకొని లాగింది జయంతి

"సీ మోటుసరసం నువ్వూను. అసలే ముక్కుమీద."

అని మొటిమ తడుముకుంది వసంత.

వాళ్ళు పెళ్ళి చూపులకి వెళ్ళేరు.


రాత్రివంటకి తయారైంది అరవింద.

"చేసుకున్న వారికి చేసుకున్నంత" అని నవ్వుకుని వెళ్ళిపోయాడు ఆనందరావు.

ఆరు గంటలకి తల్లీకొడుకూ తిరిగి వచ్చేరు. ఆవిడ మొహంలో అసంతృప్తి కొట్టవచ్చినట్లు కనపడడంతో అరవిందకి అంత వరకూ వచ్చిన నీరసం మాయమై పోయింది.

"అమ్మాయి ఎలావుంది!" అని చాలా కుతూహలంగా అడిగింది.

"అమ్మాయి బాగానే వుందిగానీ ఇంట్లో అందరికి కళ్ళ



పోళ్ళే. పిల్లకి మరీ ఇంత మందం కళ్ళద్దాలు. ఇలా కంటిచూపు మందగించడం హెరిడిటరీ అంటారు కదా. మరి పిల్లకి కూడా చిన్నతనంలోనే కళ్ళజోళ్ళురావా అనేది ఒకప్రశ్న. రెండో సందేహం ఏమిటంటే.

ఆ పిల్లకి డిగ్రీ అయితే వుందిగానీ అదిడొనేషన్ కట్టిచదివిన డిగ్రీ, ఎంట్రెన్స్ రాసి తెచ్చుకున్న డిగ్రీకాదు. అంటే ఆ పిల్ల మనం అనుకున్నంత తెలివి గలది కాదన్నమాట. టెన్త్‌క్లాస్ మార్కులు అంతంత మాత్రంగా వున్నాయి. ఇక ఇంటర్‌లో బొటా బొటీగా ఫస్ట్‌క్లాసొచ్చింది.

లెక్కల్లో సరిగ్గా అరవై మార్కులు కనుక ఈ సంబంధం తనకేం అంతగా నచ్చలేదంది ఆవిడ.

"మరి అబ్బాయి ఏవన్నాడూ?" అంది అరవింద ఇంకొంచెం కుతూహలంగా.

"వాడి మొహం వాడికిలాంటివేం పట్టవు అరవింద. వాడి చదువేమో ఉద్యోగవేమో వాడేమో అన్నీ నేనే ఆలోచించాలి." అని కొడుకుని అభినందించింది ఆవిడ.

"స్నానం కానిచ్చిరండి తరువాత మాట్లాడుకుందాం. అలసిపోయారు." అని ఆవిడ్ని స్నానానికి పంపించింది.

"బుజ్జీ స్నానం చేసెయ్. వేన్నీళ్ళుపోసుకో, షవర్ క్రింద నిలబడకు. జలుబుచేస్తుంది. అసలే వాతావరణం మార్పు" అని కొడుకుని పంపింది ఆవిడ.

బుజ్జి స్నానంచేసి తెల్లని పైజమా, ఎంబ్రాయిడరీ చేసిన లక్నోలాల్చీ వేసుకొచ్చాడు.

ఆ సరికి వసంత ఆ మధ్య కొనుక్కున్న తెల్లని నీలపు చీరొకటి కట్టుకొని ముత్యాల జూకాలు పెట్టుకొని వచ్చింది.

జడ వేసింది. జయంతి జరీ అంచున్న పట్టులంగాకట్టి, దాని మీద అదే రంగు ఓణీ వేసుకొని వచ్చింది.

వాళ్ళిద్దరూ ప్రకాశరావుని అమెరికానిగురించిప్రశ్నలడిగారు.

"ఏంతోచడంలేదుగా మా వూరు చూద్దురుగాని రండిబుజ్జీ" అని పిలిచింది జయంతి.

"వాడి పేరు ప్రకాశ్, నేనొక్కదాన్నే బుజ్జీ అంటాను." అని కొంచెం కోప్పడింది వరలక్ష్మీదేవి.

"సారీ ఆంటీ" అని నొచ్చుకుంది జయంతి.

"ఇప్పటికే తెగ అలసిపోయావు కాసేపు పడుకుందూ అంకుల్ రాగానే భోజనం చేసి నిద్రపోదువుగాని-మళ్ళీ ఏం తిరుగుతావు." అంది వరలక్ష్మి.

"ఫరవాలేదు ఆంటీ మేం జాగ్రత్తగా తీసుకొస్తాం, కూల్ డ్రింక్స్ ఇప్పించం. ఏమీ తినిపించం, అలా కాసేపు షికారు అంతే, రండి ప్రకాశ్" అని గారపగా అతని చెయ్యిపట్టిలాగింది జయంతి.

"ఇప్పుడే వస్తాంలే అమ్మా చాలారోజులైంది ఇక్కడికొచ్చి" అని గబగబ బయటపడ్డాడు ప్రకాశ్.

వాళ్ళతన్ని నడిపించేరు, రిక్షా ఎక్కించేరు, ఆఖరికి సిటీబస్

కూడా ఎక్కించేరు .కూల్‌డ్రింక్ త్రాగించేరు, వేరు సెనగకాయలు తినిపించేరు. తొమ్మిదిన్నరదాకా ఇంటికి తీసుకురాలేదు. అప్పటికే ఆనందరావూ, అరవిందా వాళ్ళకోసం ఎదురుచూస్తున్నారు.

"సారీ ఆంటీ ప్రకాశ్‌కి ఊరుచూడ్డం చాలా సరదాగావుంది. అందుకని కొంచెం లేటయింది. అక్కడికీ మేం చెబుతూనే వున్నాం మీరు కోప్పడతారు అని అయినా వినలేదు." అంది గబగబా వసంత.

వరలక్ష్మీదేవి మౌనంగా వుండిపోయిందిగానీ ఆవిడకి కోపం వచ్చిందని గ్రహించారు వాళ్ళు.

వసంత నవ్వుకుని మళ్ళీబట్టలు మార్చుకొని వచ్చింది. ఈసారి మరో చీరకట్టింది. చెవుల జూకాలు తీసి, రింగులు పెట్టింది. భోజనాల దగ్గర కావాలని ప్రకాశ్ పక్కన కూర్చుంది.

"మరో పూరీ వేసుకోండి ప్రకాశ్. ఇంకొంచెం పెరుగువేసుకోండి. అమెరికాలో పెరుగుని యోగర్ట్ అంటారు కదా" అని ఇంకొంచెం సాంబారు వేసుకోండి. అమ్మ సాంబారు చేయడంలో స్పెషలిస్ట్. నేనుకూడా చేస్తాను. ఇవ్వాళ ఈ సాంబారు నేను చేసిందే ఎలావుందో చెప్పాలి." అని

"అమెరికాలో అరటిపళ్ళు దొరుకుతాయా! మీరు నాలా రోజూ అరటిపళ్ళు తింటారా! మా హాస్టల్‌లో నార్త్ ఇండియన్ భోజనం నాకు బావుండదు. నేనెప్పుడూ పళ్ళే తింటూంటాను. పళ్ళూ బిస్కెట్లూ వుంటేచాలు" అని కల్పించుకుని మాట్లాడడం మొదలు పెట్టింది.


వసంత మాటలు అరవిందకి సంతోషం కలిగించగా, వరలక్ష్మికి ఒళ్ళు మండిస్తున్నాయి.

"అన్నట్టు మీ పిల్లలిద్దరూ ఏం చదువుతున్నారు అడగనే లేదు"

నిజ వసంత వాక్ప్రవాహానికి అడ్డం వచ్చింది వరలక్ష్మి.

"పెద్దఅమ్మాయి జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎం.ఏ చదువుతోంది. చిన్నదిక్కడే బి.ఏ లిటరేచర్ చేస్తుంది. డాన్స్‌లో డిప్లోమా తీసుకుంది. వోకల్ కర్నాటక నేర్చుకుంటోంది" అంది అరవింద కొంచెం గర్వంగా.

"ఇంతోటి చదువులకా!" అన్నట్లు పెదవి విరిచి,



"ఈ ఏం.ఎలూ బి ఏల కే లే కాలక్షేపం చదువులు. మా బుజ్జి గాడికి న్నూరు సంబంధాలోచ్చేయి బి.ఏ లనీ ఎం లనీనూ. నేను చూడ్డానికి కూడా వెళ్ళ లేదు. తల్లి తండ్రుల తెలివి తేటలు పిల్లల కొస్తాయి గదా అందుకని తల్లి కూడా తండ్రి తో సమానంగా చదువుకుని వుంటే, చిన్నప్పటినించీ మంచి మార్కులు తెచ్చుకుంటూ వుంటే, ఆతెలివి పిల్లలకి వస్తుంది పైగా ఎం ఏలూ బి. ఏలూ అమెరికా వెళ్ళి ఏంచేస్తారు! డాక్టర్లూ ఇంజినీర్లూ అయితే ఉద్యోగం చేస్తారు డబ్బు సంపాదించుకుంటారు. ఈ రోజుల్లో వంట లెవరికి కావాలండీ! వంటలూ కుట్లూవచ్చా అని అడిగే రోజులు పోయాయి. డబ్బులు పారేస్తే అమెరికాలో అన్నీ దొరుకుతాయి. ఇంట్లో చాకిరీలుచేసి హతం అయిపోడానికి ఇది నా కాలమా! అందుకని పెళ్ళి కూతురికి ఐ.క్యూ ముఖ్యం ఏమంటారు?" అని తలఎత్తి అరవింద మొహంలోకి చూసింది వరలక్ష్మి.

తల్లీ కూతుళ్ళు తలలెత్తుకుని విరగబడి ప్రకాశ్ చుట్టూ తిరిగి భజనలు చెయ్యకుండా బాగాకాల్చి వాత పెట్టాను అని సంతోషపడిపోయి అరవింద ఓ చిరునవ్వు నవ్వింది. ప్రకాశ్ వసంతతో కబుర్లు చెప్పి పడీ పడీ నవ్వుతున్నాడు. వసంత ఓ కంట వరలక్ష్మి దేవినీ మరో కంట తల్లినీ గమనిస్తూనే ప్రకాశ్‌ని మాటల్లో దింపింది. అరవింద ఏం సమాధానం చెప్పకుండా వుండటం. ప్రకాశ్‌తో వసంత ఇంకా మట్లాడుతు వుండడంచూసి, కొట్టిన దెబ్బ చాల్లేదనుకుంది వరలక్ష్మి. అందుకని,

"పిల్లల్ని ఇలా చదివిస్తున్నా వేమిటి! సైన్సు గ్రూప్‌లో సీట్లు రాలేదా? టెన్త్‌లో మంచి మార్కులు రాలేదుగావును ఆర్ట్సు యిచ్చేరు" అంది,

"టెన్త్‌లో వసంత జిల్లా ఫస్ట్ వచ్చింది. సైన్స్ చదవనని ఆర్ట్స్ తీసుకుంది. మేం పిల్లల్ని ఏ విషయంలోనూ బలవంతం చెయ్యమండీ అంతా వాళ్ళిష్టమే" అన్నాడు ఆనందరావు కొంచెం అసహనంగా,

"వాళ్ళ మొహం వాళ్ళకిష్టాలేమిటి. అన్నీ పిల్ల చేష్టలు. ఎం ఏ చదివితే చేసేది పంతులమ్మ ఉద్యోగమేగా. ఈ డాన్సులూ మ్యూజిక్‌లు మాత్రం కాలక్షేపానికే. తరువాత ఎందుకు పనికొస్తాయి" అని పెదవి విరిచింది వరలక్ష్మి "సిగర్వం మండిపోనూ" అనుకుని తనకోపం తనలోనే అణచుకుని వూరుకుంది అరవింద.

"ఇవ్వాల్టికి ఈ కొరడా దెబ్బలు చాల్లే" అనుకుంది వరలక్ష్మి. ఇంతకీ రాజ్యం చేసింది ఇదంతా కావాలనే ఇలా చేసింది ఎంతైనా స్నేహితురాలు కదామరి!

భోజనాలయాక కొంచెం సేపు కూర్చుని పడుకోడానికి వెళ్ళింది ఆవిడ.

"నువ్వూ పడుకో బుజ్జీ" అంటూ.

"నువ్వు పడుకో అమ్మా నేను కొంచెం సేపు రికార్డ్స్ విని వస్తాను అన్నాడతను.

"ఏం రికార్డ్స్ వొద్దు ఎప్పుడూ వినేవేగా."

"నిద్ర రావడం లేదమ్మా నువ్వెళ్ళు."

ఎన్నడూ మొగవాడిని చూడనట్టు ఆ రాక్షుకుని తిరగడం ఏమిటో మరీనూ. ఇక్కడెక్కడా యూనివర్సిటీలు లేనట్లు బ్రహ్మాండంగా ఢిల్లీలో చదువుతోందట, ఇంతోటి ఎం. ఏ .వచ్చిన దగ్గర్నుంచీ వాడివి వదిలి తేగదా! ఆతల్లి సరేసరి కావాలని నాటకం నడిపిస్తోంది.

పదకొండు గంటల దాకా ప్రకాశ్‌ని పడుకోనివ్వలేదు వసంత. ఆ పైన "పడుకోండి ప్రకాశ్ మళ్ళీపాపం రేపు ఇద్దరమ్మాయిల్ని చుడాలి కదా" అని తను వెళ్ళిపోయింది.

జయంతి చాలా సీరియస్‌గా చదువుతోంది ఆర్థర్ హెయిలీనవలం.

"బెస్ట్ ఆఫ్ లక్" అంది అక్కని చూసి.

వసంత జయంతి ప్రక్కనవాలి "అయ్యో ఆంటీ మొహం. చూడక పోవితిగదా. రేపు చూడు ఇంకా తమాషా" అంది.

"ఆంటీ సంగతేమో గానీ అమ్మకి మాత్రం మహా సంతోషంగా వుంది సుమా. ఆసంతోషంతో నడుం విరిగేపని చేస్తున్నా పట్టించుకోడం లేదు. అమ్మ కూడా యింతేనని నేననుకోలేదే వసంతా!" అంది దిగాలుగా జయంతి.

"మనస్సు చంచలం అంటూ రండుకేనే వెర్రిపిల్లా. నాన్నగారికి మాత్రం అమ్మ మీద చాలా కోపంగా వుంది" అంది వసంత. తెల్లవారు తూనే వరలక్ష్మి దేవి కొడుకుని అమ్మాయిల నీడ పడనివ్వ కుండా వుండడం కోసం వెంట బెట్టుకొని షాపింగ్‌కి బయలు దేరింది.

అది చూసి "ఈ వూళ్ళో మీరేం షాపింగ్ చేస్తారు ఆంటీ నేనూ వస్తానువదండి. నాన్న నడిగి కారు తెస్తాను." అంది.

"ఓహో కారుందా మీకు." అంది వరలక్ష్మి దేవి కాస్త మెత్తబడి.

"వుంది ఆంటి నాన్నగారికి ఆఫీస్ వాళ్ళు కారు కొనుక్కోమని అప్పు యిచ్చేరు. నాన్నగారి జీతంలోంచి ఆ అప్పు తీర్చేశారు. క్రింగటి నెలకి అయిపోయింది ఇప్పుడు కారు మాదే."

"డ్రయివరున్నాడా?"

డ్రయివరెందుకు ఆంటీ మా ఇంట్లో అందరం డ్రయివ్ చేస్తాం. అమ్మ, నేనూ జయంతీ అందరం"

"ఓహో నీ డ్రయివింగ్ ప్రతాపం మావాడికి చూపించాలనా" అనుకుని "సరే అయితే పద" అంది ఆవిడ.

వసంత స్టీరింగ్ ముందు కూర్చోగానే తను వెళ్ళి ఆమె ప్రక్కన కూర్చుని ప్రకాశ్‌ని వెనక కూర్చోమంది.

"నువ్వే వెనక్కి రామ్మా నాకు వెనక అలవాట్లేదు." అని మొండికెక్కింది తను.

అయిష్టంగానే వెనక కూర్చుంది ఆవిడ "నేరకపోయి షాపింగ్ ఒకటి పెట్టుకున్నాను, బాబోయ్!" అనుకుంటూ. ముందు

సీట్లో ఇద్దరూ ఇంగ్లీష్‌లో తెగ మాట్లాడేసుకుంటున్నారు. వరలక్ష్మీకేవి పాత మెట్రిక్యు లేటు. ఆవిడకి ఇంగ్లిషొచ్చు కనుక వాళ్ళ మాటలు మరీ ప్రమాదకరంగా లేవని గుర్తించింది ఆవిడ. ఎలాగో ఈ రోజుగడిపేస్తే తెల్లవారి యిక్కడ నించీ బయట పడ వచ్చు అనుకుంది.

మధ్యాహ్నం భోజనం దగ్గర వసంత వాళ్ళు ప్రకాశ్ ప్రక్కన కూర్చుని, "మరో బజ్జీ తినండి." "ఇంకొంచెం కూర వేసుకోండి" అని మొదలెట్టింది.

"వాడికింతింత తినడం అలవాట్లేదమ్మాయ్. ఉక్కిబిక్కిలవంతం చెయ్యకు ఆరోగ్యం చెడుతుంది." అని కసిరింది వరలక్ష్మీదేవి.


"మీరూరుకోండి అంటీ హి ఈజ్ ఈటింగ్ విత్ రెలిష్" తనూ కసిరింది వసంత. రెండున్నరకి పెళ్ళి చూపుల కార్యక్రమం మొదలయింది.

"మేం పెళ్ళి చూపులయినాక అటునించే దేవాలయానికి వెళ్ళి ఆలస్యంగా వస్తాం అరవిందా తొమ్మిదవుతుంది "అని చెప్పి వెళ్ళింది వరలక్ష్మి.

"ఏమిటీ జాతరకి అర్థం?" అన్నాడు సాయంత్రం ఆనందరావు.

"మీరూరుకోండి నాన్నా అంతా మేంచూసు కుంటాంగా!"





అంది జయంతి.

"మీ అమ్మకి మతి పోయింది ఇన్నాళ్ళూ తననిగురించి నేననుకున్నదంతా అబద్ధం అన్నట్లు ప్రవర్తిస్తోంది ఆవిడకి కొంచెం పిచ్చెక్కింది." అన్నాడతను ఆవేదనగా.

'ఏం లేదులే నాన్నా! ఈ సరికి తనుచేసిన తప్పేమిటో అమ్మకి అర్థం అయివుండాలి ఏదోచిన్న టెంప్టేషన్ అంతే ఇంక దాన్ని గురించి అనకండి" అంది వసంత.

వరలక్ష్మి ప్రకాశ్ రాత్రి తొమ్మిదింటికి వచ్చేరు. ఆవిడ ఆకలి లేదని మజ్జిగ మాత్రం పుచ్చుకుంది. తనకోసం వసంత కని పెట్టుకుని కూర్చుందని ప్రకాశ్ భోజనానికి వచ్చాడు.

కొడుకుని గదిలోకి పిలిచి త్వరగా పడుకొమ్మని చెప్పింది వరలక్ష్మి.

"పడుకుంటాలే అమ్మ మరీచిన్న పిల్లాడిలా అన్నింటికీ పట్టించుకోకు" అనేసేడు ప్రకాశ్ కొంచెం అసహనంగా. ఓహో! పడిపోయిందన్న మాట ఆడపిల్ల ప్రభావం!

అవతల గదిలో జయంతికూని రాగం తీస్తోంది "ఎంత నేర్చినా ఎంత చూచినా ఎంత వారలైనా కానీ ఐంద్దం" ఇంత మాత్రానికే ఇలాంటి తాటాకు చప్పుళ్ళకి వరలక్ష్మి చెదరదు ఎంత గుండె ధైర్యం లేక పోతే పట్టుమని పాతికేళ్ళు నిండనప్పుడు భర్త చనిపోతే ఇద్దరు పిల్లల్ని పెంచుకుని అంతంత లేసి చదువులు చదివించుకుని, బంధువుల బారి నుంచీ ఆస్తి రక్షించుకుని ఇలా వుండగలుగుతూంది! అనుకుని తను నిద్ర పోయింది వరలక్ష్మి.

వసంతా ప్రకాశ్ డాబామీద కూర్చున్నారు. పైన వెన్నెల కురుస్తోంది. వడగాడ్పు చల్ల బడింది.

"అమ్మాయిలు ఎలావున్నారు? నచ్చారా?" అంది వసంత

"ఊహూ నాకునచ్చలేదు" అన్నాడు ప్రకాశ్.

"ఏం! ఒకమ్మాయి ఎం.డి ఇంకో అమ్మాయి ఎంటెక్ అను కుంటాగా"

"ఏమో నాకు వాళ్ళు నచ్చలేదు వాళ్ళు నీలాలేరు." అన్నాడు ప్రకాశ్.

"ఓహో ! నాదేం వుంది నేను చాలా మామూలు మనిషిని. నాఐక్యూ చాలా తక్కువ. ఆ ఫ్టరాల్" అంది వసంత.

ప్రకాశ్ ఏం అనలేదు. ఆ తరువాత వాళ్ళిద్దరూ కాసేపు ఇండియా గురించి కాసేపు అమెరికా గురించి మాట్లాడుకున్నారు.


వసంత ఆవులిస్తూ, "ఇంక పడుకోండి వెళ్ళి" అంది.

ప్రకాశ్ లేచి నిలబడి, "నేనొకమాట చెబితే కోపం తెచ్చుకోకుండా ఉంటావా ?" అనడిగేడు.

'చెప్పండి' అంది వసంత.

"నాకీ పెళ్ళి చూపుల పిల్లలెవరూ నచ్చలేదు. మా వూరువెళ్ళి అమ్మని వొప్పించే బాధ్యతనాది. మరి నేనంటే నీకిష్టమో కాదో చెబితే."

వసంత చాలా నిబ్బరంగా చిరునవ్వు నవ్వి, 'మీరు వెళ్ళేది


ఎన్నిసార్లు తిన్నా యింకా,యింకా
తినాలనిపిస్తుంది
CRANE
SPECIAL
TASTES COOL AND NICE
ENJOYED BY
MILLIONS OF PEOPLE
BETEL NUT POWDER
25P
క్రేన్
వక్కపొడి
దీనికి సాటి మరొకటి లేదు.

చెపు గదా. అప్పుడు చెబుతాను ఓ.కే' అంది.

'అలాగే' అన్నాడు అతను వెళ్ళిపోతూ.

'ఏమంటాడే బుజ్జి' అంది జయంతి.

"అంతా మామూలే" అంది వసంత.

అవతల వరలక్ష్మికి నిద్రమెలకువ వచ్చింది. చూస్తే బుజ్జి అప్పుడే కూనిరాగాలు తీస్తూ మంచం మీద పడుకుంటున్నాడు. ఇప్పటిదాకా అమ్మాయిల్తో కాకాళనీ వేళాడన్నమాట. అరవింద తెలివిగలదే. రెండురోజులు అతిథి సత్కారంలో పైన ఖర్చు లేకుండా బంగారంలాంటి పిల్లాడిని వలలో వేసుకోవాలనుకుంది.

"లక్ష్మీపతిగారమ్మాయిని సెటిల్ చేసుకుందాం బుజ్జీ" అంది వరలక్ష్మి, లేచి మంచం మధ్య కాసింపట్టు వేసుకుని కూర్చుని.

"ఎవర్నమ్మా ఆ డాక్టరమ్మాయినా !"

"అవున్రా అన్ని విధాలా ఆ సంబంధంబావుంది. ఆ పిల్లకి అన్నిక్లాసుల్లోనూ మంచి మార్కులే కళ్ళజోడు లేదు కొంచెం రంగు తక్కువైనా మూర్తానికి బావుంది వాళ్ళు కూడా కొంచెం ఉన్నవాళ్ళే పిల్లకేదో పెట్టకుండా ఉండరు

ఆ పిల్లకి అమెరికా వెళ్ళాలని ఉంది. వూరికే వెళ్ళాలంటే కుదరదు కదా అందుకని ఈ సంబంధం కుదిరితే సంతోషిస్తుంది అక్కడికొచ్చేక ఎక్కడో ఒకచోట డాక్టర్‌గా చేరవచ్చు ఏం అంటావ్ ?"

"రేపు చెబుతానమ్మా !"

"రేపు చెప్పడం ఎందుకూ ! ఇంతకన్నా మంచిపిల్ల మన కెక్కడ దొరుకుతుంది చెప్పు చదువు తెలివి రూపం అన్నీ ఉన్నాయి ఇంగ్లీషు ధారాళంగా మాట్లాడుతోంది.

మానర్స్ బావున్నాయి. ఎంతైనా చిన్నప్పటినించీ కాన్వెంటు చదువు. ఇదంతా ఎందుకూ జెనిటిక్స్ గురించి నీకు నేను చెప్పాలా? నా చదువెంత నీ చదువెంత ?" అందిమళ్ళీ.

ప్రకాశ్ మాట్లాడలేదు

"పెళ్ళి నూరేళ్ళపంట ఎన్నో ఆలోచించుకునిగానీ చేసుకో కూడదు తెలుసా ? అవేశాలకి పోయి ఎవర్నో ఒకర్ని కట్టుకుంటే వంశం అంతా బాధపడాలి."

ప్రకాశ్ ఇప్పుడు కూడ మాట్లాడలేదు అతను కళ్ళుమూసు కుంటే వసంత మొహం కనిపించింది కళ్ళుతెరిచి కిటికీ వైపు చూస్తే ఆకాశంలో చందమామ కనిపించింది. చందమామలో మళ్ళీ వసంత ముఖం కనిపించింది రేపు చెబుతుందట పెద్ద పెట్టు అడిగినవాళ్ళు అలుసైపోతారుగావును. అమెరికాలో కాపురం. ఇంత చదువుకుని అంత సంపాదించే భర్త వెనక ఆస్తి ఏ ఆడ పిల్ల కక్కర్లేదు రేపు చెబుతుంది ఏం చెబుతుంది "ఐలవ్యూ" అని కాబోలు ! ప్రకాశ్ గర్వంగా నవ్వుకున్నాడు

తెల్లవారి కాఫీలు తీసుకుంటూంటే

"పిల్లలు నచ్చారా? ఎలావున్నారు ?" అనడిగింది అరవింద

వరలక్ష్మిని.

"ఒకపిల్ల బాగా నచ్చిందమ్మా అరవింద! అపిల్ల ఎం. డి చేసింది. ఎం.బి.బి.ఎస్‌లో గోల్డ్ మెడలిస్ట్. పిల్ల బావుంది. మంచి మ్యానర్స్ ఉన్నాయి. కాస్త ఉన్నవాళ్ళే. పెళ్ళి మాకు తగ్గట్టు బాగా చేసేలా కనపడ్డారు. ఇవ్వాళ రమణమూర్తిగార్ని పిలిచి ఆ సంబంధం ఖాయం చెయ్యమని చెబుతాను." అంది వరలక్ష్మి. అని అరవింద మొహంలోకి చూసింది. అలా చూసేటప్పుడు అవిడకి కథల్లో చదివే ప్రేజులు కొన్ని "కత్తివాటుకి నెత్తురు చుక్కలేదు" 'దీపం ఆరిపోయిన ఇల్లు. మబ్బులు కమ్మిన ఆకాశం' లాంటివి గుర్తొచ్చాయి.

"శుభం మరి మా అందరికీ పార్టీ ఎప్పుడు?"

అంది అరవింద, చాలా సంతోషంగా.

ఈసారి వరలక్ష్మికి "ఏడవలేక నవ్వినట్లు."

అన్నమాట జ్ఞాపకం వచ్చింది.

"పార్టీ పెళ్ళిలోనే. మీరంతా, వసంతా, జయంతీ తప్పకుండా పెళ్ళికి రావాలి. వారం రోజులుండాలి తెలిసిందా!" అంది కవ్వించినట్లు.

"తప్పకుండా అంటే రమ్మంటే ఇప్పుడే రెడీ" అంది జయంతి.

రమణమూర్తిగారు వచ్చేరు సంబంధంఖాయం చెయ్యమంది వరలక్ష్మి. "ఇంటికి వెళ్ళి ఉత్తరం వ్రాస్తాం" అన్నాడు ప్రకాశ్.

"ఇంకా రాసేదేముంది. వాడి మొహం పిల్ల తండ్రిని మా వూరువచ్చి మంచి చెడ్డమాట్లాకో మనండి. మాకు పిల్లనచ్చింది" అని చెప్పింది అవిడ.

ఆయన వెళ్ళగానే స్వగ్రామం ప్రయాణం అయింది.

"మీ ఇంటికి వచ్చి ఉన్నందుకు మా వాడికి సంబంధం కుదిరింది. రెండురోజులు పాపం చాలా శ్రమపడ్డావు. శుభంజరిగింది గనుక నేనిచ్చే ఈ చిన్నకానుకని కాదనకు" అంటూ అరవిందకి ఓ చీరె పెట్టింది వరలక్ష్మి.

"రెండురోజులు అనవసరంగా ఇద్దర్ని కూర్చోపెట్టి మేపాను అని బాధపడుతుంది పాపం" అనుకుంటూ.

"మీరు రాకరాక మా ఇంటికొచ్చారు. క్షేమంగా వచ్చి లాభంగా వెడుతున్నారు గనుక నా కానుక కూడా కాదనకండి." అంటూ తను ఓచీరె అవిడకి పెట్టింది అరవింద.

"ఈవిడ దయాధర్మం నాకెందుకు" అనుకుని. టాక్సీ వచ్చినా వసంత దర్శనంకాలేదు రేపు చెబుతానన్న మనిషి ఓహో! ఇంత చదివినా సిగ్గేనన్నమాట! ఎక్కడికిపోతాయి అడ పిల్లల బుద్ధులు! చెప్పేమాటలు కొండలెక్కుతాయి. చేతలు మాత్రం మామూలే! నేలమీద ఉంటాయి. అనుకున్నాడు ప్రకాశ్.


వరలక్ష్మిదేవిని టాక్సీ ఎక్కనిచ్చి" నాకూలింగ్ గ్లాసెస్ లోపలుండిపోయాయి. అని ఇంట్లోకి వచ్చేడు ప్రకాశ్. అక్కడ నిలబడి ఉన్న వసంత అతనికో చిన్నకాగితం ఇచ్చి "కారులో

చదువుకోండి'' అని గిరుక్కున తిరిగి వెళ్ళిపోయింది. ప్రకాశ్ నవ్వుకున్నాడు. ఏం ఉంటుంది చదువుకోడానికి.

"నా అంత అదృష్టవంతురాల్ని నేనే 'అనో,' 'ఐలవ్యూ,' అనో అలాంటిదేదో ఒకమాట వ్రాసి ఉంటుంది. పోనీ కారులో నే చదువుదాం. తనంతట తను వలచివస్తే కాదంటుందా."

టాక్సీ కదిలి ఊరిపొలి మేరలు దాటాక అగండం గడిచినందుకు భగవంతుడికి ఓ నమస్కారం పడేసి సీటుకి చేరబడి హాయిగా కళ్ళుమూసుకొంది వరలక్ష్మి దేవి. హుషారుగా కాగితం మడత విప్పేడు ప్రకాశ్. అక్కడ, టాక్సీ వెళ్ళాక సోఫాలో కూర్చుని "నాకేమిటిలా అయింది. నాపిల్లల్ని అందంగా తయారై అతన్ని ఆకర్షించమని అడగడానికి నాకు సిగ్గెలా లేకపోయింది? నేనింత పతనం ఎందుకయ్యాను?" అని ఆ త్మ వి మ ర్శ చేసుకుంటోంది అరవింద. వసంతకి ముఖం. చూపడానికి సిగ్గుపడుతు ఇక్కడ. టాక్సీలో హుషారుగా ఈలవేస్తూన్న ప్రకాశ్‌కి కాగితంలో ఈ పంక్తులు కనిపించాయి.

"ఓ అమ్మాయి ఓ అబ్బాయితో కాస్తంత చనువుగా మాట్లాడడం పెళ్ళి చేసుకునే ఉద్దేశ్యంతో అయి వుంటుంది అని అమెరికాలో వుంటూ కూడానువ్వు అనుకోడం నాకేం నచ్చలేదు ప్రకాశ్ మీఅమ్మని కాస్త ఏడిపిద్దామనే ఉద్దేశ్యంతో భోజనాల దగ్గర కొంచెం చనువుగా ప్రవర్తించేనే గానీ ఆకర్షింపజేసుకొడానికి మాత్రం కాదు. అలాంటి చవక బారు పద్ధతులకి లొంగి పోయేలా



అమ్మా నాన్నా మమ్మల్ని పెంచలేదు. అమెరికాలో ఉద్యోగం చేసే అబ్బాయి ప్రపోజ్ చెయ్యగానే ముందూ వెనకా ఆలోచించకుండా ఎగిరిగంతేసి "నాకి అదృష్టం చాలు. అనుకోడానికి నేనేం అమాయకురాల్ని కాను. ఐ. యామ్ సారీ ప్రకాశ్. నిన్ను పెళ్ళి చేసుకోవాలనే ఉద్దేశ్యం నాకు లేదు. ఒక స్నేహితుడిగా మాత్రం యిష్టం అంతే. నేనింకా చదువుకోవాలి నాకూ జీవితం మీద కొన్నియిష్టాలు, అభిప్రాయాలున్నాయ్. అంచేత నువ్వు మీ అమ్మా ఎంపిక చేసిన మేధావంతురాల్ని వివాహమాడి. మేధావంతుల వంశానికి పునాది వెయ్యాలని నా ఆకాంక్ష. పెళ్ళికి పిలవడం మర్చిపోకేం. నీకు నాశుభాకాంక్షలు."

*

మేనంపాటి భాస్కర్

ఇన్‌స్పెక్టరు రెడ్డి విమానంలో నుంచి

కిందికి ఒరిగి పోయాడు.

పండవాసపడైన ఓవరుగా క్లాసుతో, వణికిపోతూ చేతి సిల్పుని చిటికెన వేలు చూపించే పిల్లవాడిలాగా చేయి నెత్తాడు ప్రొఫెసర్ సుందరం.

"మిస్టర్...మిస్టర్ హైజాకర్!" అన్నాడు మాటలకోసం తడుముకుంటూ. "నేను వెంటనే వెళ్ళిపోవాలి! నేను వెళ్ళకపోతే, నా లేబొరేటరీ పేలిపోయి, అమాయక ప్రజలు ఎంతోమంది చనిపోతారు. ప్లీజ్ లెట్ మీ గో! నా ప్రాణాలు రక్షించుకోవాలని నేను ఆరాటపడటంలేదు! సాటి మనుషుల ప్రాణాలు పోతాయే అని బాధపడుతున్నాను. నన్ను పోనివ్వు! ప్లీజ్!"



చిరాగ్గా మొహం పెట్టాడు శత్రుఘ్న.

కంగారుగా కాసేపు దిక్కులుచూసి, మళ్ళీ చెప్పడం మొదలెట్టాడు ప్రొఫెసరు. "ఒకవేళ నీకు నన్ను పూర్తిగా వదిలెయ్యడం ఇష్టం లేకపోతే, నేనువెళ్ళి, ఆ ఎక్స్‌పెరిమెంటుని ఆఫ్ చేసేసి, తిరిగి వచ్చి ఈ నిర్భాగ్యులతో చేరిపోతాను" అని మెల్లగా, "నీలాగే నాకుకూడా నా ప్రాణాలంటే లెఖ్ఖలేదు. హైజాకర్! సైన్సుకి జీవితం అంకితం చేసేసిన వాడినినేను. ఒకవేళ ఈ జీవితం ఇలా హఠాత్తుగా ముగిసి పోవలసి వచ్చినా, నా ఎక్స్‌పెరిమెంటు ఒకటి ఫ్లాప్‌అయి పోయిందను కుంటానేతప్ప బాధపడను!" అన్నాడు.

"ఆల్‌రైట్ ఆల్‌రైట్!" అన్నాడు అసహనంగా "చెవికోసిన మేకలా ఊరికే అరవకు! యూకెన్‌గో!"

జరిగిన కథ:-

బ్యాంకు కాషియర్ సుజాతకి ఢిల్లీలో పెళ్ళిచూపులు ఏర్పాటుచేస్తారు తన తల్లిదండ్రులు. ఆమె పని చేస్తున్న బ్యాంకుని దోచుకుంటారు శత్రుఘ్న, ఇక్బాల్, విక్టర్. ఆశించినంత డబ్బు దొరకదు వాళ్ళకి, అందుకని ఢిల్లీ వెళ్ళే ఒక విమానాన్ని హైజాక్ చెయ్యాలని ప్లాన్ వేస్తారు. ఆ ప్లేన్‌లోనే సుజాత కూడా ఉంటుంది. విమానం గాల్లోకి వెళ్ళాక పైలెట్లను బెదిరించ బోతాడు శత్రుఘ్న. అప్పటికే స్పృహ తప్పి పడిపోయి ఉంటారు వాళ్ళు. డ్రింక్స్‌లో కలిసిన విషం అందుకు కారణం అయి ఉంటుంది. అగమ్యంగా వెళ్ళి పోతున్న విమానాన్ని నడపడానికి రాజేందర్ అనే అమెచ్యూర్ పైలెటు ముందుకు వస్తాడు.

ఎయిర్‌పోర్టులో నుంచి మెహతా అనే పైలట్ అతన్ని గైడ్ చేస్తూ ఉంటాడు.

ఈలోగా, ఉక్కుమనిషిలాంటి పైలట్ సవ్యసాచి విషప్రభావంలో నుంచి కోలుకొని మళ్ళీ కంట్రోల్స్ అందుకుంటాడు.

ప్రభుత్వానికి తన డిమాండ్స్ తెలియజేస్తాడు శత్రుఘ్న. తనకి పదికోట్ల రూపాయలు ఇచ్చి, పాకిస్తాన్ పోనివ్వాలని అడుగుతాడు. ఆలోచించుకోవడానికి టైం కావాలని అడుగుతారు ప్రభుత్వాధికారులు. విమానంలో ఫ్యూయెల్ అయిపోతోందనీ, రీఫ్యూయెలింగ్ కోసం మద్రాస్‌లో దిగాలనీ చెబుతాడు సవ్యసాచి.

శత్రుఘ్న ఏమరుపాటుగా ఉన్న సమయం కనిపెట్టి అతని మీదకు దూకబోతాడు రాజేందర్. సుభాష్‌చంద్రబోస్ అనే వృద్ధుడి చావటంవల్ల ఆ అవకాశం తప్పిపోతుంది.

నిజాయితీ పరుడైన ఇన్స్పెక్టర్ రెడ్డి, ట్రాన్స్‌ఫర్ మీద అక్కడికి వచ్చి ఉంటాడు. వచ్చిన రోజునే ఒక దొమ్మి కేసులో దోషులని వెంటాడుతూ [illegible] ఎయిరోడ్రోమ్‌కి వస్తాడు.

రాజేందర్ తనని బంధించడానికి చేసిన ప్రయత్నం గ్రహించి, ప్లాను మార్చేస్తాడు శత్రుఘ్న. విమానాన్ని ఆ పాతకాలపు ఎయిర్‌పోర్టులో దింపిస్తాడు.

ప్లేన్‌ని హైజాక్ చేస్తున్నది తన క్లాస్‌మేట్ శత్రుఘ్న అని అర్థమవుతుంది రెడ్డికి.

మెడిసిన్లో తన క్లాస్‌మేట్ అయిన మోహన చెల్లెలే సుజాత అని తెలుస్తుంది శత్రుఘ్నకి.

ఇన్స్పెక్టర్ రెడ్డి విమానంలోకి ఎక్కి, తన ప్రాణమిత్రుడైన శత్రుఘ్నతో వాగ్వాదానికి దిగుతాడు. అనారోగ్యంతో ఉన్న పాసింజర్స్‌ని జీప్‌లో తీసుకెళ్ళమని ఆదేశిస్తాడు శత్రుఘ్న.

ఇంకా వుంది

"మే గాడ్ బ్లెస్ యూ! దేవుడు నీలో పరివర్తన తెచ్చినా ఈ తోటి ప్రయాణీకులని కూడా వదిలి పెట్టేలా చెయ్యాలని కోరుకుంటున్నాను!"

"సైంటిస్టునని చెప్పుకుంటావ్, దేవుడనే వాడు ఉన్నాడని మూఢనమ్మకం కూడా ఉందా నీకు?"

కొద్ది క్షణాలసేపు శతృఘ్న మొహంలోకి తదేకంగా చూశాడు ప్రొఫెసరు.

"సైన్సుని లోతుగా తరచి చూసినకొద్దీ ఏదో తెలియని అదృశ్యశక్తి ఈ విశాల విశ్వాన్ని కంట్రోల్‌చేసి, గైడ్ చేస్తోందనే నమ్మకం బలపడుతోంది నాకు. ఇంకో తమాషాచూశారా? సైన్సుని బాగా చదువుకున్న వాళ్ళెవరూ దేవుడు లేడని చెప్పడానికి త్వరగా సాహసించరు" అన్నాడు!

"వెళ్ళు! వెళ్ళు!" అన్నాడు శతృఘ్న విసుగ్గా.

ప్రొఫెసర్ సుందరం ఒంగారుగా వెనక్కి తిరిగి, పీతలాంటి వంకర నడకతో గబగబ పైలట్స్ కేబిన్ వైపు నడిచాడు!

"ఇదిగో మిస్టర్ అయోమయం! అటెక్కడికి? ఇటు! ఇటు!" అన్నాడు శతృఘ్న.

అప్పటికే పైలట్స్ కేబిన్‌లోకి వెళ్ళిపోయాడు ప్రొఫెసర్ సుందరం. లోపలికి అడుగుపెడుతూ వనామని తలుపుని తట్టుకొని, విసురుగా సవ్యసాచిమీద పడ్డాడు.

ఆయనవెనకే కాక్‌పిట్ తలుపు మూసుకుంది.

శతృఘ్న కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"ఇక్బాల్! నువ్వు వీళ్ళని కనిపెట్టి ఉండు! నేను ప్రొఫెసర్‌ని లాక్కొస్తాను." అంటూ కాక్‌పిట్ వైపు పరిగెత్తాడు శతృఘ్న, తలుపు నెట్టాడు.

దృఢంగా మూసుకుపోయిఉంది తలుపు.

దబదబ బాదాడు శతృఘ్న, "తెరు! తలుపు తెరు! ఆలస్యం అయిందంటే ఇక్కడ ఉన్న అందరినీ వరసపెట్టి కాల్చేస్తాను! తలుపు తెరు! ధిస్ ఇన్‌స్టెంటర్!"

లోపలనుంచి తలుపు తెరవడానికి ప్రయత్నిస్తున్న శబ్దాలు. కానీ అది జామ్ అయి పోయినట్లుఉంది. తెరుచుకోవడం లేదు.

చెమటలు ఏకధారగా కారిపోతున్నాయి శతృఘ్నకి, కాలుఎత్తి బలంగా డోర్‌ని తన్నాడు!

"డర్టీట్రిక్స్ ప్లే చెయ్యాలని చూడొద్దు! తలుపు తెరవండి!"

లోపలనుంచి అస్పష్టంగా మాటలు! శబ్దాలు!

బ్లడ్ ప్రెషరు పెరిగి పోతోంది శతృఘ్నకి!

అయిదారు నిమిషాల తర్వాత విసురుగా తెరుచుకున్నాయి తలుపులు. చెమటలు కక్కుతూ తలుపుదగ్గర కనబడ్డాడు సవ్యసాచి. ఆతని వెనకాతల కుందేలులా ఎర్రబడ్డ కళ్ళతో నిలబడి ఉన్నాడు ప్రొఫెసర్ సుందరం.

"సారీమాన్!" అన్నాడు సవ్యసాచి, ఇబ్బందిగా నవ్వుతూ. "ఆబ్సెంట్ మైండెడ్ ప్రొఫెసర్‌గారు తట్టుకుని నా మీదపడి, శాస్త్రగందరగోళం సృష్టించారు!"

"గాడ్డామిట్!" అన్నాడు శత్రుఘ్న తేరుకుంటూ.

కానీ అతను ప్రొఫెసర్ సుందరం మేధస్సును తక్కువగా అంచనా వేశాడు. పెద్దపెద్ద విషయాలనే తప్ప చిన్నచిన్న సంగతుల గురించీ వేషభాషల గురించీ అంతగా పట్టించుకోని మహా మేధావి సుందరం. అందుకే ఆయన అందరి కళ్ళకీ "అయోమయం మనిషిలా కనబడతారు.

కానీ

ఆయన నిజంగా ఏ విషయం మీదనైనా మనసులగ్నంచేస్తే, వెంటనే బుర్ర పాదరసంలా పని చెయ్యడం మొదలెడుతుంది.

జరుగుతున్న ఈ ఘోరాన్ని చూడగానే కుండలిని సుషుప్తావస్థలోనుంచి మేల్కొన్నట్లు, ఆయన మెదడులోని గ్రేసెల్స్ అన్నీ యాక్టివేట్ అయ్యాయి.


వెంటనే, మెరుపులా ఒక ఆలోచన దిద్దుకుంది.

పరధ్యానంగా కాక్‌పిట్‌లోకి వెళ్ళిపోయి, తట్టుకు పడ్డట్లు నటించి, తలుపు మూసేసి, సవ్యసాచి చెవిలో చెప్పాడు తనకు తట్టిన ఆలోచన.

ఈ కంగారు మనిషి దగ్గరనుంచి అంత బృహత్తర ప్రణాళిక వినడానికి తయారుగా లేని సవ్యసాచి దిమ్మెరపోయాడు.

కానీ అతని ప్రొఫెషనల్ మైండు, ఆ ప్లాను ఎంత పకడ్బందీగా ఉందో తక్షణం అర్థం చేసుకుంది.

రెండు పాదాలకీ రెండు రంగుల సాక్సు వేసుకుని ఉన్న ఆ మహామేధావి కాళ్ళు అంటి నమస్కరించాలని పించింది, అంతమంది ప్రాణాలు కాపాడే ఆ ప్లాను చెప్పినందుకు,



ఇంతలో బయటనుండి తలుపు బాదడం మొదలెట్టాడు శతృఘ్న.

అర్జెంటుగా రేడియోలో ఎయిర్‌పోర్టుని కాంటాక్ట్‌చేసి, ప్రొఫెసరు చెప్పిన ప్లాను వివరించాడు సవ్యసాచి.

అది వెంటనే ఢిల్లీకి తెలియబరచబడింది.

హోమ్ మినిష్టరుగారు అది వినగానే సంతోషంతో చేతులు రుద్దుకున్నారు. తన పీయేని పిలిచి, "మంచి టీ తెప్పించు! చూడు! ఆ ప్రొఫెసర్‌గారిపేరూ, పైలట్‌గారిపేరూ, నోట్‌చేసుకో! ఈ ప్లాన్ గనక సక్సెస్ అయిందంటే, వాళ్ళ పేర్లు నేషనల్ అవార్డ్ లిస్టులో చేరుద్దాం!"

"ఓకే సర్"! అన్నాడు పీయే ఉత్సాహంగా. అక్కడంతా ఆనందం అలముకుంది.

మంచిప్లాను తట్టింది. ఇంక తాము దాన్ని ఖచ్చితంగా అమలు పరచ గలగాలి. కానీ, తొందర పనికిరాదు! హైజాకర్స్‌కి ఏమాత్రం అనుమానం రాకూడదు!

ఈ లోగా ఎన్ని ప్రాణాలు పోతాయి. అదొక్కటే అపశృతి!

దేబె మొహం పెట్టుకుని బయటికి వచ్చాడు ప్రొఫెసరు.

"ఇక్బాల్! ఈయనగారు మళ్ళీ ఏ టాయిలెట్‌లోకో వెళ్ళి తలుపులు జామ్ చేస్తాడేమో! దగ్గరుండి విమానంలో నుంచి దించి, వేన్లో ఎక్కించు!— అన్నాడు శతృఘ్న.

ఇక్బాల్ విరగబడి నవ్వి, ప్రొఫెసర్ చెయ్యిపట్టుకున్నాడు.

శతృఘ్న సుజాతవైపు తిరిగాడు.

"నువ్వుకూడా వెళ్ళిపోవచ్చు! యూఆర్ ఫ్రీ నౌ!" అన్నాడు ముక్తసరిగా.

తీక్షణంగా అతనివైపు చూసింది సుజాత. "నో థాంక్స్!" అంది నిదానంగా. "నేను ఒక్కదాన్నీ ఇక్కడికి బయటపడితే బాగుండుననుకునే స్వార్థం లేదు వాలో! అందరితోబాటే నేనూనూ! వీళ్ళందరినీ వదిలేస్తేనే నేను వెళ్ళేది!"

"డోన్ట్ బీ పిగ్ హెడెడ్!" అన్నాడు శతృఘ్న పరుషంగా.

సుజాత మాట్లాడలేదు. శిలా విగ్రహంలా మెదలకుండా ఉండిపోయింది.

పేషెంట్లు అందరినీ ఒకళ్ళు తర్వాత ఒకళ్ళుగా వేన్లోకి ఎక్కించారు కానిస్టేబుల్ మెహబూబ్, ఇన్‌స్పెక్టర్ రెడ్డి.

చివరగా వినోద్ రవిని లేవదీశారు వేన్లో ఎక్కించడానికి, అతన్ని ఒకళ్ళు తలదగ్గరా ఒకళ్ళు కాళ్ళ దగ్గరా పట్టుకుని మోసుకెళు తున్నారు.

ఇక్బాల్, ప్రొఫెసర్ విమానం దిగాడు. ఆయన చేతిని పట్టుకుని, చిన్నపిల్లాడిని వాకింగ్‌కి తీసుకెళుతున్నట్లు నడిపించుకు వస్తున్నాడు ఇక్బాల్. అతని పెదిమల మీద ఇంకా నవ్వు మెదులుతోంది. మొదట్లో, టాయిలెట్లో దూరి గందరగోళం చేశాడు ఈయన! మళ్ళీ ఇందాక కాక్‌పిట్‌లో కథాకళి ఆడేశాడు.

ఈ మతిమరుపు ప్రొఫెసర్‌కి గుడ్‌బై చెప్పేసేముందు కాస్త ఆటపట్టించాలని


21వ శతాబ్ది వైపుగా ముందంజ
కలసికట్టుగా ముందుకు నడుస్తూ

పించింది.

"ఈజోక్ విన్నారా ప్రొఫెసర్‌గారూ?"

"జోకా? ఏం జోక్?" అన్నాడు ప్రొఫెసర్ కంగారుగా, ఎత్తెత్తి అడుగులు వేసి నడుస్తూ.

"మీలాంటి వాడే ఒక పరధ్యానం ప్రొఫెసరు టాయిలెట్లోకి వెళ్ళాడుట. కమ్మోడ్ ముందు నిలబడి, కోటు గుండీలు విప్పి, నెక్‌టై బయటికి తీసి పట్టుకు కాసేపు నిలబడి, మళ్ళీ టై లోపలికి తోసేసి, కోటుగుండీలు పెట్టేసుకుని చక్కా తిరిగి వచ్చేశాడుట!" అని ప్రొఫెసర్ భుజం మీద గట్టిగా చరిచి, విరగబడి నవ్వాడు ఇక్బాల్. ఆ నవ్వుకి అతని కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

ఇక్బాల్ తనని భుజం మీద కొట్టగానే బాలన్స్ తప్పింది ప్రొఫెసర్ సుందరానికి. ఒరిగిపోయి కానిస్టేబుల్ మెహబూబ్ మీద పడ్డాడు ఆయన.

వినోద్‌రవిని మోస్తున్న మెహబూబ్ పట్టుదప్పి, అతన్ని వదిలేశాడు.

కిందపడ్డాడు వినోద్‌రవి. అతని తల బలంగా నేలని తాకింది. ఆ దెబ్బకు వెంటనే తెలివి వచ్చింది అతనికి.

ఇక్బాల్ గొంతు వినబడుతోంది. అదృష్టవంతులు లెండి! ఈ విషప్రడింకు తాగిన పేషెంట్లు, మీరు తప్ప తక్కిన వాళ్ళంతా ఈ హైజాక్ చేసిన విమానంలో బందీలుగా ఉండాల్సిందేగా! ఈ డ్రామాకి కర్టెను పడేలోగా ఎంతమంది చస్తారో, ఎంతమంది మిగుల్తారో చెప్పలేం కదా!"

ఉలిక్కిపడ్డాడు వినోద్‌రవి. క్షణాల్లో అర్ధమైపోయింది పరిస్థితి అతనికి.

సో! వీళ్ళు ఈ ఎయిర్ బస్‌ని హైజాక్ చేశారన్నమాట! తను తాగిన డ్రింకులో విషం కలిసిందన్నమాట!

అతని కళ్ళు మళ్ళీ మూతలుపడ్డాయి. కానీ స్పృహతప్పలేదు ఇప్పుడు. మరి కొంత సేపు అలాగే కళ్ళు మూసుకుని పడుకుంటే, అతను తక్కిన పేషెంట్లతోబాటు వాన్ ఎక్కేసి, సురక్షిత ప్రాంతానికి వెళ్ళిపోయి, ప్రాణాలు దక్కించుకునేవాడే!

కానీ అలా చెయ్యలేదు అతను.

వెంటనే మోనికా గుర్తొచ్చింది. అతనికి మోనికా! మోనికా గన్‌సాల్వెజ్! తన గర్ల్‌ఫ్రెండు!

గర్ల్‌ఫ్రెండా? కాదుకాదు! అంతకంటే చాలా చాలా ఎక్కువ!

తనకి గర్ల్‌ఫ్రెండ్స్ చాలామంది ఉన్నారు. కాజువల్ షర్టులని మార్చినట్లు ఎంతోమంది గర్ల్‌ఫ్రెండ్స్‌ని మారుస్తుంటాడు తను.

కానీ, యూనిఫారంలా ఎప్పుడూ మార్చనిది మోనికానే!

సరదాగా హోటల్స్‌కీ, డాన్సులకీ, సినిమాలకీ, తనమీద ఉత్తుత్తి కోపాలు తెచ్చుకున్నా, తనవైపు చురచుర లాడుతూ చూసినా, ఆమెకు తనంటే ఎంత ప్రేమో తెలుసు రవికి. మోనికా తనకి తన ప్రాణం కంటే...ఒక్క ఉమ్మడిన,

లేచి నిల్చుని, "మోనికా!" అని ఎలుగెత్తి పిలిచాడు వినోద్ "మోనికా! మోనికా! మోనీ!"

అతని గొంతులో ధ్వనిస్తున్న నిశ్చలమైన ప్రేమకి చలించి పోయింది అక్కడి ప్రకృతి, ఆ గొంతులోని అభిమానానికి ప్రతి గడ్డిపరకా కెపకెప లాడి పోయింది. ఆ ఆప్యాయతకి ప్రతి గడ్డిపువ్వూ పులకరించి, వికసించింది.

అతని గొంతు వినగానే దీర్ఘంగా, అతిదీర్ఘంగా, శ్వాస తీసుకుంది మోనికా.

నిర్నిమేషంగా ఇదంతా చూస్తున్నాడు శత్రుఘ్న.

తర్వాత, అతని ప్రమేయం లేకుండానే అతని చూపులు సుజాత మీదకి వెళ్ళాయి.

పెదిమలు బిగించి, స్థిరంగా చూస్తూ ఉంది సుజాత. ఆమె కళ్ళలో భయం అనేది అసలు గోచరించడంలేదు.

శత్రుఘ్నకి ఆశ్చర్యం కలిగింది.


తను బ్యాంకుని దోచుకుంటున్నప్పుడు రివాల్వర్ చూపించగానే, భయంతో నిశ్చేష్టురాలయిపోయి, నోటెంబడి మాటరాకుండా ఉండిపోయిన ఆ అమ్మాయీ, స్వేచ్ఛనిచ్చి వెళ్ళి పొమ్మంటున్నా, అందరికీలేని స్వేచ్ఛ తనికి అఖ్ఖర్లేదని ఉండి పోయిన ఈ అమ్మాయీ ఒక్కరేనా?


ఎవరు ఎలాంటి పరిస్థితుల్లో ఎలా ప్రవర్తిస్తారో చెప్పడం ఎవరి తరం!

ఇన్‌స్పెక్టర్ రెడ్డి వారిస్తున్నా వినకుండా విమానం వైపు పరిగెత్తుకు వస్తున్నాడు వినోద్ రవి, తన ప్రాణానికి ప్రాణమైన మోనికాని వెదుక్కుంటూ, తనకి మృత్యు దేవతలాంటి శత్రుఘ్నకి దగ్గరవుతూ.

అసహనంగా అతని వైపు చూసి, వాన్‌తలుపు వేసుకున్నాడు రెడ్డి.

వెంటనే దఢేలుమని శబ్దం అయింది విమానంలో. (ఇంకా వుంది)





బహుమతి పొందిన ప్రశ్న:-

ఎస్. బడేజాని,

పిడుగురాళ్ళ

ప్ర. ఉన్నవాడు ధనబలంతో, లేనివాడు కండబలంతో బ్రతుకుతాడు. మరి మధ్య తరగతివాడు?

● జ? ...మనో (మద్య) బలంతో



వి. సురేంద్రయాదవ్,

సత్యవేడు.

ప్ర. నాకు ఈ మధ్య 1 సం॥గా పొట్ట (బొజ్జ) పెరుగుతోంది. మరీ వికారంగా ఉంది. దీన్ని పోగొట్టే మార్గం తెలుప గలరు...!

● జ. మెటర్నిటీ క్లినిక్‌లో సంప్రదించ వలెను.

వై. మురళి,

గుంటూరు.

ప్ర. మనిషి పులిని చంపితే శూరత్వ మంటారు. పులి మనిషిని చంపితే క్రూరత్వ మంటారు—ఎందుకని?

● జ. పులికి మన భాష తెలీదు కనుక

యస్. కళ్యాణచక్రవర్తి,

జగ్గంపేట.

ప్ర. దేశం బాగుపడాలంటే?

● జ. ఏ దేశమో వివరాలు రాయాలి.

ఎన్.వి. సుబ్బారావు,

పెద్దాపురం.

ప్ర. ఆంధ్ర ప్రదేశ్‌లో అంసెబ్లీ ఎన్నికల్లో ఇకముందు "ఇండిపెండెంట్లు" ఎక్కువ సంఖ్యలో గెల్చి, మెజారిటీతో ఒక ఫ్రంటుగా ఏర్పడి, ఓ పార్టీ పేరు రూపొందించి "ఇండిపెండెంట్ల ప్రభుత్వం" ఏర్పడింధే అనుకో..! అప్పుడు ఎలా ఉంటుంది రాజ్యం?

● జ. ఆంధ్ర ప్రదేశ్‌కి 'ఇండి పెండెన్స్' వస్తుంది.

ఎస్. ఎమ్. ఎమ్. రావ్,

విశాఖపట్నం.

ప్ర. నిన్ను ప్రధానమంత్రిని చేస్తే ఏమి చేయాలనుకుంటున్నావు?

● **జ. డిక్టేటర్ షిప్**

జి.జ్యోతిరాజ్,

జనగాం.

ప్ర. మీరు ఎన్నికల్లో నిలబడితే—మీ గుర్తేమిటో?

జ. 'ఆయిల్ కాన్'

మేడపాటి సతీష్,

పెనుగొండ.

ప్ర. ధనాకాంక్ష, కీర్తికాంక్ష, స్త్రీ కాంక్ష లేకుండా పరులకోసం బ్రతికే మహనీయుల్ని ఎవరైనా చూపించగలవా ఈ భూ ప్రపంచంలో?

● **జ. మేడపాటి సతీష్ మరియు మిగతా మానవ ప్రపంచం.**

పి. ఆదిలక్ష్మి,

టి. పి. గూడెం.

ప్ర. ప్రతి పత్రికలో—దేశంలో అత్యధికంగా చదవబడుతున్న—పత్రిక అని "సెల్ఫ్" రాస్తారెందుకు?

● **జ. చాలామంది పాఠకులు కొని చదవరు గనుక.**

జి. వెంకట శశాంకధర,

అనంతపురం.

ప్ర. ఎన్. టి. రామారావుకు రాజీవ్ గాంధీకి గల తేడా ఏమిటి?

● **జ. గాంధీ**

జి. వెంకటరెడ్డి,

అనకాపల్లి.

ప్ర. స్త్రీ మాతృమూర్తి. ఆదిశక్తి అని వెల్లడి చేస్తున్నాయి మన పురాణ గ్రంథాలు, మరి ఆధునిక గ్రంథాలు...?

● **జ. ఆధునిక గ్రంథాలు అంతా రచింప బడలేదు.**

జె. కళ్యాణి,

రేపల్లె.

ప్ర. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతి పేదరికంలో ఉన్న మన భారత దేశం ఇంతవరకూ సాధించిన ప్రగతి ఏమిటి?

● **జ. స్వాతంత్ర్యం నిలుపుకోవటం.**

వి.ఎస్. ప్రకాశరావ్
మల్కాపురం
ప్ర. జ్యోతిలో నీ బొమ్మలో సుంద్రంగా ఉన్న ఆ రెండు 'పార్ట్స్'ని ఏమంటారు?
* జ. సామాజిక స్పృహ

మండవ శ్రీనివాస్
మాచర్ల
ప్ర. అడిగేవాడికి చెప్పేవాడు లోకువ, చెప్పేవాడికి అడిగేవాడు...?
•. అణకువ.

రామశంకర్,
గోదావరిఖని.
ప్ర. విలువలు అంటే ఏమిటి?
* జ. వలువలవల్ల వచ్చేవి.

జె.ఎల్ ఎస్. రాధారావ్
జ్యోతినగర్
ప్ర. మీ జ్యోతిలో యండమూరి వీరేంద్రనాద్ రాక్షసుడు అని వేయడం ఏమన్నా బావుందా?
• జ, జ్యోతి ఎప్పుడూ నిజమే చెబుతుంది.

ఎస్.ఎన్. ప్రసాద్
వైజాగ్
ప్ర. కనబడగానే ప్రతి ఒక్కడికీ నమస్కారం పెట్టేవాడు ముష్టివాడా, రాజకీయ నాయకుడా?
• జ. ఆంజనేయుడు.

జి. రమేష్ బాబు
పత్తిపాడు,
ప్ర. నేటి రచయితలకు కావలసినవి...?
• జ, సెక్సీన్సు

ఎ.వి.ఆర్. ప్రసాద్,
నెల్లూరు.
ప్ర. నాది అనేదివెళ్ళి, మనది అనేది ఎప్పుడు వస్తుంది.
• జ. మెటర్నిటీహోమ్‌కి వెళ్ళినపుడు

యస్. శివానంద్,
బెల్లంపల్లి.
ప్ర. నల్లధనంలాగ. ఎర్రధనం, పచ్చ ధనం కూడా ఉంటే.....?
• జ. సంగులు బ్లాకులో అమ్ముతారు.

ఎన్నికైన ఉత్తమ ప్రశ్నకు బహుమతిగా ఈ క్రింది పుస్తకాలలో మీరు కోరుకున్నది ఇవ్వబడుతుంది. మీకు కావలసిన పుస్తకం పేరు కార్డువెనుక రాయడం మర్చిపోకండి

ఎడిటర్—

1. డబ్బు-డబ్బు— యండమూరి వీరేంద్రనాథ్.
2. యుగాంతం— " "
3. హ్యూమరాలజీ— యర్రంశెట్టి శాయి.
4. నవ్వా నవ్వించు— " "
(3 భాగాల్లో వద్దైనా)
5. రైల్వేజంక్షన్— " "


మాయ స్థంభాలు

సర్ క్రిస్టఫర్ రెన్ ఇంగ్లండు దేశంలో పేరు ప్రఖ్యాతి గాంచిన గొప్పశిల్పి. అతడు ఒక గొప్ప దేవాలయం బురుజు నిర్మించటానికి ఎన్నుకోబడ్డాడు. ఆ కలశం ఎంతో అద్వితీయమైనది. అటువంటి పనితనం మరెక్కడా కనుపించదు. అందుచేత అతని సహోద్యోగులు ఈర్ష్యచెంది అతని పనితనాన్ని విమర్శిస్తూ, అందులోని లోపాలను ఎంచుతూ అల్లరి చేస్తుండగా, అధికారులు కల్పించుకొని ఆ కలశం కూలిపోకుండా దానికి ఆధారంగా రెండు స్థంభాలను కూడా నిర్మించమని ఆ శిల్పికి ఆజ్ఞాపించారు. శిల్పి తన పరిజ్ఞానాన్ని, పనితనపు పటుత్వాన్ని వివరించి చెప్పి. ఆ బురుజుకు ఆధార స్థంభాలు అనవసరమని చెప్పి ఎంత వాదించినా అతనికి విరోధు లెక్కువగా వున్నందువల్ల ఆ స్థంభాలు నిర్మించక తప్పలేదు.

కాలవాహినిలో 50 సంవత్సరాలు గడిచిపోయాయి. బురుజుకు తిరిగి రంగులు వేయవలసిన అవసరం ఏర్పడింది. పనివారు పైకెక్కి చూచినప్పుడు ఆ ఆధార స్థంభాలకు బురుజుకు మధ్య రెండంగుళాల ఖాళీస్థలం వుంది. ఆ మాయ స్థంభాలు బురుజుకు ఏమాత్రం ఆధారంగా లేవు. కేవలం అలంకార ప్రాయంగా నిలిచి వున్నాయి. తన శిల్ప విద్యలో సంపూర్ణంగా విశ్వాసం కలిగిన ఆ శిల్పి అధికారుల సంతృప్తి కోసం ఆ స్థంభాలను నిర్మించాడేతప్ప అవి ఏమాత్రం ఆధారంగా లేవు. అధికారులు, చూపరులు ఇవి ఆధార స్థంభాలని తలచి మోసపోయారు.

దేవుని యెడల ధనవంతులు కాకుండ తన కోసమె తినుచు త్రాగుచు సంతోషించే వారితో క్రీస్తు ఇలాగన్నాడు. "వెర్రివాడ! ఈ రాత్రి నీ ప్రాణమును అడుగుచున్నారు. నీవు సిద్ధపరచినవి ఎవరివగును? యౌవనుడా నీవు ఈనాడు మరణిస్తే ఆ మరణాన్ని ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉన్నావా!"

అవసరాల రామకృష్ణారావు



సెరగని సెప్పుదెబ్బ

కాలికి సెప్పులేవని నన్నెప్పుడూ అడగ మా కండి, ఐతుకుమీన బెమ పూరాగా చచ్చిపోలేదు మరి!

౦

ఇంతకీ ఆ పొద్దు తెగిచిన యాలా యిసేసం. కనిగోడు నెత్తిన తంతుంటే యింకోసోటుకి కాలేల దారిలేసుద్ది? ఎల్లిన ఎవ్వారం నచ్చనంగ అయినాది గందా, కమీసన్ పైసలు మస్తుగ దొరికితాంకిలో జమకట్టేసినాను గందా, వొచేలుకు జేరుకుని రైలు టయాముదాక పల్లక తొంగోరాదా? సేసుకున్న కర్మ తప్పద్దా!

ఇంతకీ గడియకేటి జరుగుతాదో సెప్పగలవేటి, సెప్మీ!

మయాన ఏదాంతమేల, జరిగినకత యిదిగో యిదీ;

లచ్చింతల్లి సల్లగసూసి పేటి ఎల్లినపని నాబంగ అయిందని సెప్పినాను గంద, అప్పటికి రెండయినాది. రేతిరికి గాని తిరుగు బండి నేదు. కడుపుల కరకరలాడతాఉంటే మస్తుగ పలారంకానిచ్చి వొచేలునుంది అట్టట్టా పెద్ద బిడిజీ దుక్కాల నడిచిన ఆ దుక్కాల ఎక్కువ జనం బయలెల్లరు. గాలి సల్లంగ యిత్తాది. ఆద కూకుతుండి పయిపేనం పయినె లెగిసిపోతాది.

ఆ పొద్దూ అట్టనే కాల్లూపుతూ కూలబడినా, కాల్ల దుక్కాల సూత్తా ఉంటే సెప్పలమీద సూపు నిలిచినాది. సంటితల్లి ఎచ్చరికలు యాదస్తుకొచ్చినయ్.

"నీ దైరుజోడు సూడలేక సస్తాఉన్నాం అయ్యా! అదిని ఏసుకుని నువ్వు నడస్తాఉంటే మద్దిన సిగ్గుతో మాం సచ్చిపోతున్నాం. నా వొయసు ఉంటుంది అదికి! ఎన్నిసుట్లు కుట్టేయిందావో యా తలికి! ఇంకెన్నేల్లు సెమ ఎడతావయ్యా అదినిః ఏల్లతరబడి తొక్కుతాఉంటే బిక్కసచ్చి ఏంతిట్టుకుంటున్నయ్యో.... నామాటిని అదికి ఇడుదల సెసాదించు. ఇన్ని లచ్చలుండి యిదేం బిర్పుగాతి బుద్ధయ్యా!"

సంటితల్లి నా బొట్టి. సెంద్రలేకలో ఈరోయినంత సక్కని మొగం దాన్ది. అయితేట్నాబం. సిన్నప్పుడె పెద్దామ్మోరొచ్చినప్పుడు కుడికాలు లాగేసినాది. ఆ ఒక్కలోటూ లేకపోతే దాన్సుట్టూ చూర్యసెంద్రులు తిరక్కపోదురా! ఈ అల్లాటప్ప కిట్టప్పని సేర దీసి ఉండునా?

ఆరుమాతరం వొవడు? సాయాన సెల్లెమ్మ బొట్టైడు. ఇంత సేర్చి సదుం సెప్పించిన. అర్ధమైన గాడ్ది కొడుక్కల కొల్లట్టుకొని వుజ్జోగం ఏయించిన. మల్ల అసుమంటి వుజ్జోగమా! ఇన్సూరెన్సు కంపెనీల పని. పని సేతులోపడ్డాక నాలుక్కాంపలు తిరిగి ఇన్సూరెన్సు సేయించుతని కమీసన్ కొట్టుకురావాల్నా! కాటోయే పెల్లాం కోక ఒట్టుకోని సచ్చినోడు యిల్లు కదలడే! పోనీ మా యింటిదాయి సెప్పొద్దుటండి? ముండ నోరిప్పదే!

ఒకల్లని ఏల అనుకోవాల. మాయింటి ఆడంగులున్నారే అంతటి కరుసుదారి మడుసులు ఆపడరు. ఏలకి ఏలుతెచ్చి సేతులో ఎట్టుసాల్దనే గోల! అ మాలచిమి తల్లిని ఎంత గవురవంగ సూసుకోవాల, ఎన్ని సెమటసుక్కలు కార్చుకుంటె ఒక్కపైసా సేతుల

పడుద్ది ఆ మాతరం గేనం ఉండొద్దా? తే, తే అని లెయ్ లెయ్ మంటే తెచ్చే మొగాడు ఎందిల పడాల? ఈ ఆడముండలు సాలక బుద్ధి గడ్డితిని ఆ ఆడారి నా కొడుకుగోడ్ని యిల్లు సేర్సిన. ఓ పైసా సేతల నిలవాలంటే పేనం ఎంత కట కటలాడిపోతాదో కూకుని గుబుకూగుబుకూ బొక్కే యీ పందికొక్కు పీనుగలకి ఏటితెలుస్ది?

ఇంతకీ ఇంటిగుమ్మం దిగకపోతే పోయె కిట్టప్పగోడి కబురేటో ఎరికెనా? నానే బీమా సెయ్యాలంట? ఏటి సెప్పమంతరు, రెండు లచ్చలకి ఇన్సూరెన్సు సెయ్యమని, పీకలమీద కూకుడోని, నా సెవులోనే యిల్లు గట్టుకోని పోరె. అరి దొంగెదవా, నువు సెప్పినట్టే సేత్తే, నాకింకా యీ బూమ్మీద నూకలుంచుతారా మీరు? నాను సత్తే ఎంచక్కా బీమాపైసలు అందుకోని ఆయిగ కులుకుదామనా? ఎంత సదూకోకపోయినా ఇంత ఏపాతం ఒక్కసేతిన నడుపుతున్నా... మరీ అంత ఎర్రిపీరు అనుకోమాకండి మరి... అడు ఆసరా సూసుకోని తల్లీకూతుల్లు ఎలా నోరుపారేసుకునేవోరని!

"నువ్వు లచ్చలులెచ్చి మాకేటినాటం? మార్కెట్ల రోజుకో సరుకూ పూటక సీరా దిగి, కల్లు జిగేలుమంతున్నయ్! మనమీన తక్కువోల్లై దరిజా ఎలిగిస్తూంటే, డబ్బుండి యిట్ల పీనాసిబతుకు ఈడుస్తున్నాం మనం! ఎన్ని సుట్లడిగినా గీసి గీసి సేతులో ఎడతావ్! నీ లాంటోడు తెచ్చినా తేకున్నా ఒకటే!"

అనండే, అనండి! సచ్చినా బతికున్నా ఒకటే అన్నాఅనండి పైసా యిలవ తెలీనోల్లకి పైసా నిలవ ఎలా తెలుస్తాది!

పెద్ద బిడిజీ మీద కూకుడోని కాల్లూపుతూ సెప్పులు సూస్తా ఉంటే బుర్రలో ఎన్ని ఆలోసనలన్నా గిర్రున తిరిగినయ్.

"నీకేవేఁ సంటితల్లీ, సెప్తావు? నీలా మీయమ్మలా నానూ ఏడాదికి నాలుగేసి జోల్ల జతలు మారుస్తూ ఉంటే యింట యీపాటికి పస్తులే మిగిలి ఉండేవి. రొండుదుక్కులా కావ్వాత్తి ఎలిగిస్తే ఎంతల అయిపోవాల!"

అలా సూస్తా ఆలోసిస్తానే ఉన్నా.

సూపు ఏటో కనిపెట్టి సటుక్కున ఆలోసన ఆగిపోనాది.

ఊపుతున్న కాల్లని అపి సూత్తే సంగతి పట్టుబడిపోనాది.

ఓ కాలికే సెప్పున్నాది! వెడంకాలికి లేదు! ఏటయినాది?

తొంగుని సూసినాను... కమ్ముల మద్దిలగాడినుంచి జారిపోనాది పైకలా అపడతాడిగాని పెద్ద బిడిజీకింద ఎంత లోతు సొరంగం! ఊరంతటి |దెయినేజి మయిలనీరూ అడనే సేరుతాదంటారు. కల్లు సించుకుసూసిన మీనగాని ఆపడలేదు పడిపోయిన సెప్పు. ఓ రాయిగుట్టమీన మొలచిన ముల్లతుప్పల సిక్కుకున్నాది సెప్పు. తెగించి దిగగలిగితె మడిసిదూరే కన్నం ఓ దుక్కల నేకపోలేదు.నిలువునా అంతలోతూ గెంతాలేగాని పటుకోను ఆదారం నేదు! పేనాల మీన బెమ ఒగ్గేసి లోతట్టుకి సేరినా ముంగల నల్లని బురద. అది దాటందె సెప్పు అందదు.

పేనం మాకొట్టుకుపోనాది.

కల్ల గిర్రున నీలు తిరిగినయ్.

నానేడబోతే ఆడ వచ్చేవి. ఏ పదేళ్ళమట్టి నాతో సం ఉందమో! ఈటితో ఎన్ని ఎవ్వారాలు సక్కబెట్టిన! ఎన్నిదుక్కాల సుట్టబెట్టిన!

సంటితల్లి ఎక్కిరి పించినట్టు అయినాది.

"సూసినావా అయ్య ఏటి జరిగినాదో? ఆ సెప్పుల బాద సూసి బరాయించుకోనేక రొండు సుట్టు యీది కాలవలో యిసిరేస్తే నెలికి తెచ్చుకు కత్తుకుంతన్నవ్ గానిఒగ్గినేకపోనావ్. నీ కక్కురితి మండిపోను నువ్వుతినవ్ వొకరికి ఎట్టవ్....అందుకనే బగుమంతుడు యీ ఇదంగ బుద్ధి సెప్పినాడు.... ఇంటికి సేరగనె నిలత్త, ఆ తోలు ముక్కలు ఏక ఒగ్గేసి రావని ... ఒగ్గేసి ఎట్ట బతుకుతున్నా వని....సూదారి యీ పాలి ఏటి సెప్తావో, ఎట్ట సమర్దించుక్కుం టావో...."

ఎదుటపడి అడిగినాది కాదు. యీ తలికి సెల్లున ముప్పయి రొండూ రాలగొట్టేసి సేకల ఎట్టేసి ఉండును. ఇయాల సెప్పు యిసరేత్తావ్, రేపు అయ్యనే తగిలేత్తవ్... మీ తల్లీ కూతుల్లు సెప్పి నట్టు యినుకుంటే ఎప్పుడో సిప్ప సేతికొచ్చి ఉండునే....

"ఏటి బాబుగోరు తొంగి తొంగి సూస్తన్ను?"

తుల్లిపడి యిటు తిరిగి సూసిన. ఇద్దరు బికారి ఎదవలు. జెమినీ బయస్కోపు ముంగలి బాకాబాదుతరే, అట్ల గున్నరు. ఆల్లు బలిసిన దున్నపోతులు ఈల్లు బక్కసిక్కిన దిస్టి పిడతలు.

ఆ పెద్ద విడిజీ మీనకి ఎచ్చు జనం రారని మెడలో బంగా రం సెయను తీసుకుని పొట్లాం గట్టి లాల్చీ జేబీల ముందే ఏసు కున్న సేతల తడిమి సూసుకున్న.

నా నింక ఏటి సెప్పకుండనె. లోనికి తొంగి సూసి, నా ఒంటి సెప్పు సూసి ఇసయం గ్రెయిం చేసినారు, గట్టిదవలె!

"ఒరొరె ఎంకా, సర్రున లగెత్తి గమ్మన తాడు దీసుకురా" అని ఆల్లలో పెద్దోడు, ఆడికి మాతరం ఎన్ని, పదేల్లుంటాయి గావాల, పురమాయించినాడు సిన్నోడు లగెత్తినాడు.

ఇహ జూస్కో నాయ్నా ఆ పెద్దోడు జలగలా నన్ను పీడిం చేసినాడు. "బాబ్బాబు....సచ్చి తవ(రి కడుపున పుడతం....నాకూ తమ్ముడికీ సెరో రూపాయీ ఇప్పిగచండి. అందల పడిన సెప్పు బయటికి తీసి తవ(పాదాల దగ్గిర ఎట్నాకే. ఆ నొరంగంల దిగి మల్ల బూమ్మీద పడదం ఎంత పెమాదమో కూంత ఆలోచించండి బాబు..."

ఉంకో టయాము అయితే ఉన్న సెప్పు ఒట్టుకుని ఎదవగాడి సెంప అదరగొట్టి ఉందును. పావలా సెయ్యని పాత సరుగు సెప్పుకి రెండు రూపాయలు కూలా? ఈ పెపంచంల యింతకన్న అన్నేయం ఉందా?

"పాపం నీ పాత నేస్తాల్ని ఒగ్గేసి యింటికెలా ఒచ్చేవు అయ్యా?" అని గుమ్మంలోనే ఏలాకోలం సేస్తే, సంటి తల్లి, ఏటి సెప్పాల! గుండెల సేరిన అగ్గి నన్ను కూకోనిచ్చినాదికాదు. ఆ టయాంల ఆ ఎదవ అయిదు అడిగినా నోటు యిసిరేసే వోడినే. పేనం పోయినా ఆ సెప్పు అక్కడొగ్గేసి తిరుముకం పట్టుదలుసుకో లేదు. ఆ కిట్టపు గోడి దన్ను సూసుకోని ముందలు మా ఏలాకోలం

సేస్తున్నరు. అయ్య సంత నేరో అల్లందరికీ అసుబవం అవాల... సెప్పిచ్చి కొట్టినట్టుండాల గుండెపప కుదురుగ్గ ఆలోచించుకోనీడే, ఒకదే రొద!

"చెలవివ్వండి బాబు, దిగి సెప్పు ఏమంతర? రొండు రూపాయి లిప్పిస్తార?' తవరి పేరు సెప్పుకొని పొట్ట నింపుకుంటం. వణ్ణం దిని మూడు పొద్దులయింది బాబు.... పేనం కదగంటి పోతాంది బాబు....ఆకలౌతున్నాది . కాదనమాకండి, బాబ్బాబు.."

ఏటి యీడి అరికత? ఈడి కాకలయితె నాకేంగావాల, యీడి కుటమానం మలమల మాడితే నాకేంగావాల? ఈ పెపంచంల నువ్వ సేసుకున్నాది నీదీ, నాను సేసుకున్నాది నాదీ! వొవడి కరమ ఎటువంటిదొ ముంగలె రాసి ఉంటాది గంద!

నానేటి సెప్పనేలేదు. అట్టగని ఆడు సెప్పింది కొట్టెయ్యనూ లేదు. మరి ఏటి సూసుకుని నా అబిప్రాయం గెహించేసినావో, తమ్ముడు సేంతాడు ఒట్టుకు రాగానే ఇద్దరు పనికి తగులుకున్నరు. సేంతా ఓ సివర బిడిజీ కమ్మకి బిగించినారు. రెండోది పెద్ద గుంటడు తన మొలతాడుకి కట్టుకున్నడు.

"ఒరొరె అన్నగా, జాగత్తరో" అని ఎంకడు గొల్లు సేస్తానె ఉండె. పెద్దదవ కమ్మలల్ల దూరి తాడు ఒట్టుకొని సర్రున కిందకి జారె.


సెప్పకేం, సూస్తానికి నాకు సెమటలు పోసె.


కనుమూసి తెరిసే సందులగోరం జరిగిపోయె.... సెపితిని గంద. వొవరి కొవరు పూసీ అని.. వొవరు సేసుకున్నది ఆరిదే అని...పుటుక్కున తెగిపాయె.

సేంతాడు కాదు ఆ ఎదవ మొలతాడు!

మొలతాడు కాదు, ఆ ఏకారెదవ వొందితాడు!

ఏసేదండి. సావుకేక, వుప్పుడుకూడ సెవిలో గింగురు మంతది? గువిల్లున కూలిపోయె. ఏదనో ఎవరికెనా? సెప్పితిని గంద, బావిలోతు బురద పేరు కున్నదని.... సీదాగా అందల పడి పోయె... మడిసి అనవాలు కాపడకుండ ఆ బురదల కూరుకపోయె! ఆ పై వార్తమానం సెప్పడానికి నోర్రాదునాకు. ఎంకడు సేసిన





గోలకి మరుచణం ఊరు ఊరంతా పెద్ద బిడిజీ నిండిపోనారు. పెద్దోడి శవం పైకితీసినారు. పదిమందీ కలసి నన్ను ఒట్టుకున్నారు.

సంటి ముండ సిలక్కి సెప్పినట్లు సెబితే సెవిన బెట్టినాను గాను. శని ముండా సెప్పులు.. రొండు సుట్టు ఈసి కాలవల యిసి రేస్తే తెచ్చుకుని కడుక్కుని తొడుక్కున్నాను. శని ఒట్టుకుని పీడిస్తా ఉంటే మంచిబుద్ది లోస్తద, నువ్వే సెప్పి! ఇంతకీ ఓసెప్పు దానిమటుకది దారి సూసుకునే సూసుకుంది. పుట్టల్లో సీమల్లా పుట్టుకొస్తున్న ఆ పెజెల్ని సూసి పైపేనాలు పైనే ఎగిరి పోనాయి. దిగమని నాను సెప్పలేదనీ, పైసలు అస సూపి నానో టంట ఒక్కముక్క రాలేదనీ నేసెపితే జనం ఇనుకుంతరా! కుడి కాలికి మిగిలిన సెప్పు సాంబ్రికం ఉండనే ఉందె! ఆ బెజాన దాన్ని ఒదిలుంచుకుందామని ఓణుకుతున్న కాలితో పెయత్నం ఎంత, సేసినా పాదం నుంచి ఇడిపోయి అవతల పడదే! కాలిపల్లు పని సెయ్యవే! సేయని పాపానికి ఇంతోటి సిద్దా!

ఇసీ ఓల్లకి సరదా గుంటదేమోగాని ఆ తరవాత జరిగింది. పెద్ద మనుషుల ముందల సెప్పేది కాదు. తగిలినసోట నేదు తగల్ని సోటనేదు. దబీ దుబీ, దబుకూ దుబుకూ బొక్కలు ఇరగ బొడిసేసివారు. పోలీసోకడు టయము కొచ్చి రచ్చించినాడుగాని ఈ కత సెప్పడానికి ఈ శాల్తీ మిగిలుండేదికాదు. నా పిచ్చిమాట గాని పోలీసాడా రచ్చించేవోడు? పులిసున్నోడికి పోలీసోడిని మించిన సాలీదు ఉన్నాడా! "ఎల్లెల్లవయ్యా సావుకారు నాయల..పాత సెప్పు కోసం పిల్లోడి పేనం బలి ఎట్టావ్.. కూనీకేసు బనాయిస్తే అకరి మాట ఉరిసిచ్చే... నా లాంటి మంచోడి సేతల సిక్కావు గనక బతికి పోనావు" అనే కచ్చలో సెయెట్టి అది బాబుగోరి సొమ్ము దాసి నట్టు రెండు తులాల సెయను ఊదదీసుకుని, డెంకి జెల్లకొట్టి దేసను నుండి ఇడుదల సేసినాడు!

ఇసుకుంటె ఇసయాలు దాస్తే దాగుతాయా! ఇంటి ఎదవల కెప్పుడో సేరి ఉండాల. అడిగినావు గనక సిగ్గిడిచి సంగతంత యివరించిన. ఇంతకీ ఆ ఏల ఆ పెకారం రాసుంది తప్ప మనం సేసేది మన సేతుల ఏటినేదు.

అల్లదిగో ఆ ఏల కాడ్నుంచి సెప్పులే ఒగ్గేసిన! ఒక్క సెప్పేసొలు సగం సంపడానికి, రొండోది కూడా ఏసుకు తిరిగి బతకాలనే! ఇంతకీ పుట్నప్పుడు సెప్పులతో ఒచ్చినామా, ఎల్లే టప్పుడు అటితో తగలడదామా? ఏటో ఎర్రి బెమ! ●



చిరంజీవి - సుహాసిని - భారతీరాజాల కస్తూరి ఆర్ట్ క్రియేషన్స్ తొలిచిత్రం

కస్తూరి ఆర్ట్ క్రియేషన్స్ వారి తొలిచిత్రం షూటింగ్ జనవరి మొదటి వారంలో ప్రకృతి రామణీయతకు మారుపేరైన భీమిలిలో మొదలైంది.


ఇది ప్రముఖ దర్శకుడు భారతీరాజా తెలుగులో దర్శకత్వం వహిస్తున్న మూడవచిత్రం చిరంజీవి - సుహాసినీ నాయికా నాయకులుగా నటిస్తున్న వినూత్నమైన ఈ ప్రేమ కథాచిత్రం నిర్మాత భార్గవరామ్.

విలన్‌లు లేక పోవడం ఈ చిత్రం విలక్షణత! మొరటువాడైన చిరంజీవిని సంస్కారవంతుడిగా తీర్చిదిద్దుతుంది క్రైస్తవ టీచర్‌గా పనిచేసే సుహాసిని.

ఈ చిత్రం పూర్తిగా పల్లెవాతావరణంలో చిత్రీకరించబడుతోంది.

ఇంకా ఈ చిత్రంలో పి. ఎల్. నారాయణ, మిశ్రో, డాక్టర్ రాజశేఖర్ (పంచేమూతరం) నటిస్తున్నారు. ఫొటోగ్రఫీని కన్నన్, సంగీతం-ఇళయరాజా, పాటలు ఆత్రేయ, నిర్వహణ మోహన్‌రావు సమకూరుస్తున్నారు.

ఈ చిత్రం పంపిణీదారులు శ్రీలక్ష్మిపిక్చర్స్, విజయవాడనుండి పత్రికా ప్రతినిధులను శ్రీ గోపాల్ సారథ్యంలో షూటింగ్‌కి తీసుకువెళ్ళారు.





అతని అరుపులకి కొంతమంది ప్రయాణీకులకు మెలకువ వచ్చేసింది.

ఎవరైనా ొంగ కంపార్టుమెంటులోకి జొరబడ్డాడేమోనని కొందరు గాభరాపడ్తూ "ఏవయ్యింది?" అంటూ అడగసాగేరు.

శివప్రసాద్ ముహం అవమానంతో ఎర్రబడి పోయింది.

"ఈ కుర్రాడెవడో నేను బండెక్కిన దగ్గరనుండి నా వెంట పడ్డాడయ్యా! అదేమంటే నా ఆరోగ్యం ఎలా వుందంటాడు. కాస్త కడుపు నొప్పిగా వుండి ఇటొస్తే నా వెంటపడ్డాడు చూడబోతే చెయ్యి ఝాడింపు గుణం వుందో ఏంటో!" అన్నాడు ముసలాయన కోపంగా శివప్రసాద్ వైపు చూస్తూ.

శివప్రసాద్ కి తల కొట్టేసినట్లయింది.

అప్పుడప్పుడే మెలకువ వచ్చినవాళ్ళు అసలు సంగతేమిటో అని కుతూహలంగా చూస్తున్నారు.

శివప్రసాద్ బెర్త్ మీద వ్యక్తి లేచి జోక్యం కల్గజేసుకున్నాడు.

"మీరు పెద్దవారని అతను సహాయ పడబోతుంటే ముందూ వెనక లేకుండా అలా అవమాన కరంగా మాట్లాడతారా? ఆయన మీకు దొంగలా కన్పిస్తున్నాడా?"

నెవర్ మైండ్ స్ట్రేంజర్

అన్నాడతను ముసలాయనవైపు కోపంగా చూస్తూ.

"చాల్లేవయ్యా దా బాగా తీర్పు చెప్పేవు! నాకు హార్టెటాకంట! సింగినాద వంట! నేనెప్పుడు చెప్పేను! అసలితనెవరు!" అన్నాడు ముసిలతను అంతకంటే గట్టిగా గొంతుపెంచి.

అతను శివప్రసాద్‌వైపు చూసేడు.

ఇక నిజం చెప్పక తప్పలేదు శివప్రసాద్‌కి.

"ఈయన మనుమరాలు రాజమండ్రి స్టేషన్లో మా తాతగారికి హార్టు డిసీస్ వుంది కాస్త కనిపెట్టమని చెబితే.... ఆయనకి సహాయపడాలని కూడా వచ్చేను." అన్నాడు మెల్లిగా.

ముసలాయన ఇంకా స్త ఏగిరిపడి "ఎవిదేవిటి, నా మనుమరాలా! ఎవర్నాయనా ఆ పిల్ల!" అన్నాడు వెటకారంగా.

శివప్రసాద్‌కి దిక్కుతోచలేదు.

"రాజమండ్రి స్టేషన్లో మీ కోసం వచ్చి మిమ్మల్ని రైలెక్కించిందిగా!" అన్నాడు కాస్త ఉక్రోషంగా.

"అవును. మీతో ఒకమ్మాయి మాట్లాడటం మేమూ చూసేం!" అన్నారు ఒకరిద్దరూ ప్రయాణీకులు.

"ఆ పిల్లా!" అన్నాడు ముసలాయన ఫక్కున నవ్వుతూ.

అతని నవ్వుచూసి శివప్రసాద్‌కి మండిపోయింది.

"ఆ అమ్మాయే! మా తాతగారు హార్టుపేషెంటు! కాస్త జాగ్రత్తగా చూడమని ఆమె రిక్వెస్టుచేస్తే సహాయ పడబోయి నందుకు మీరిన్ని మాటలన్నారు!" అన్నాడు కోపంగా.

"ఆ పిల్ల నన్ను తాతగారందా! వినివుంటే చెవడా లెక్కడీసేవాణ్ణి!" అన్నాడాయన అసలు విషయం వదిలేస్తూ.

"అది సర్లేండి! ఇంతకూ ఆ అమ్మాయి మీ మనుమరాలు కాదా!" అని అడిగేడు శివప్రసాద్ బెర్త్‌మీదవ్యక్తి.


"అదిగో మళ్ళీ ఆ మాటంటే నా కొక్కపం వస్తుంది! ఆ పిల్ల నాకేంకాదు! అసలా పిల్లని ఇందాకేగా చూసేను!"

శివప్రసాద్‌తోపాటూ మిగతా ప్రయాణీకులుకూడ ఆశ్చర్యపోయేరామాటకి.

"మరి....మరి ఆ అమ్మాయి మీతో ఏం మాట్లాడింది?" అంటూ అడిగేరు.

ముసలాయన కాస్సేపు ఆలోచనగా తల గోక్కుని" ఆ! మామయ్యగారూ! మీరు ఎక్కడదాక వెళ్తారు, అని అడిగింది. ఖాజీపేట అన్నాను. అక్కడ ఈ ఉత్తరం కాస్త మీ బెర్తుక్రిందవున్న ఆయన కివ్వండి. అని ఓ కవరిచ్చింది! అంతే!" అన్నాడు.

"ఏదా కవరు?" శివప్రసాద్ బెర్తుమీద వ్యక్తి ఆత్రుతగా అడిగేడు.



ముసలాయన తన బెర్తు దగ్గరకెళ్ళి తలగడ క్రిందవున్న కవరుతీసి 'ఇందులో శివప్రసాద్ ఎవరు' అని అడిగేడు. యిద్దరివంక తేరపార చూస్తూ.

అతని ప్రశ్నకి ఆ యిద్దరూ ముఖముఖాలు చూసుకున్నారు.

"ఇటివ్వండి!" అన్నాడవతలి వ్యక్తి ముందుగా తేరుకొని.

ముసలాయన ఆ కవర్ని అతని చేతిలో పెట్టేడు.

అతను కవరు తెరచి చూసేడు.

మా అభిమాన రచయితకి అభివాదం.

హాండివ్వడం మీకేకాదు....మాకూ వచ్చని చెప్పడానికే ఈ చిన్న ప్రయత్నం. సీరియస్‌గా తీసుకోవద్దు. మా తాతగారితో మీకు ఈ రాత్రంతా చక్కటి కాలక్షేపమై వుంటుంది. ఈ చిన్ని అనుభవం మీ కెక్కడైనా అవసర పడితే ఉపయోగించుకోవచ్చు. హక్కులు మీ కిచ్చేస్తున్నాను.

పోతే అసలు విషయమేమిటంటే మేము నూటికి నూరుపాళ్ళూ మీ ఫాన్స్‌మే! మీకోసం ఎంతగానో అగచాట్లు పడి మిమ్మల్ని కలవాలని ఆశించే మమ్మల్ని నిరాశ పరచొద్దు. మీరీ విషయాన్ని సరదాగా తీసుకుంటారని తలుస్తూ తిరిగి మిమ్మల్ని మరోసారి కలవగలమనే ఆశతో—

—మీ అభిమాన బృందం.

ఉత్తరం చదవడం పూర్తిచేసి "మీద రచయిత కావడం వల్ల ఎడిషనల్‌గా వచ్చిన కష్టాలు! టేకిట్ ఈజీ!" అన్నాడతను శివప్రసాద్‌ని ఊరడిస్తున్నట్లుగా.

శివప్రసాద్ మాట్లాడలేదు.

తలవంచుకొని తన సీట్లోకెళ్ళి కూర్చున్నాడు.

▲

సద్దు మణిగి అందరూ తిరిగి నిద్రలోకి జారుకున్నారు.

అతనికి మాత్రం నిద్ర రావడం లేదు.

ఆ అమ్మాయి పుణ్యమా అని ముసలాయన చేసిన అవమానం అతన్ని గాయ పరచింది.

ఎన్నడూ లేందీ.... పదిమందిలో తను పడరాని మాటలు పడ్డాడు. ఆడ పిల్లల్లో ఇంత తెగించిన పిల్లలుంటారా' అని అతను ఆశ్చర్య పోతున్నారు.

అతని పక్క శివప్రసాద్. కూడ నిద్రలోకి జారుకున్నాడు.

రైలు వరంగల్ స్టేషన్ దాటుతుండగా పై బెర్తుమీద ముసలాయన 'బాబూ!' అంటూ పిలిచేడు.

శివప్రసాద్ అయిష్టంగా పైకి చూసేడు.

"బాబూ కాసిని మంచి నీళ్ళిస్తావా? నా బుట్టలో సీసావుంది!" అన్నాడు జాలిగా.

శివప్రసాద్ కి అతన్ని చూస్తే మండి పోతోంది.

"మీరు యువకులేగా! దిగి తాగండి!" అన్నాడు కసిగా.

అతనా మాట వినిపించుకోలేదు.

కడుపు నొప్పితో లుంగ చుట్టుకుని మూలుగుతున్నాడు.

శివప్రసాద్ చప్పున లేచి నిలబడి "ఏం జరిగింది?" అన్నాడు కంగారుగా.

"కడుపునొప్పి! చచ్చిపోతానేమో!" అన్నాడు బాధతా మెలితిరిగిపోతూ

శివప్రసాద్ తన బెర్తుమీద శివప్రసాద్‌ని తట్టిలేపి "ప్లీజ్ హెల్ప్‌మీ!" అంటూ అమాంతం ముసలాయన్ని ఎత్తుకొని తన బెర్తుమీదకి దింపి పడుకోబెట్టేడు.

లైట్లు వెలగడంతో చాలమంది లేచి ఆత్రుతగా చూడసాగేరు.

ట్రెయిన్‌లో ఎవరైనా డాక్టరున్నారేమోనని చాలమంది ఎంక్వయిరీ చేసేరు కాని ప్రయోజనం లేక పోయింది.

శివప్రసాద్ అతని పొట్టవత్తి చూసేడు. పొట్టబిగిసి వుంది.

అతను వెంటనే ఓ క్షణం ఆలోచించి ఏవన్నా ఎక్కువగా తిన్నారా!" అన్నాడు.

అతను మూలుగుతూ "పె....ద్ద ఎక్కువేం లేదు. ప్రయాణమని తగ్గించే.... తిన్నాను. ఒక డజను ఆపడలు, పులిహోర కాస్త బూరెలు .."

చాల్చాలు! మీరేం చచ్చిపోరు! "అంటూ తన మెడికల్ బాగ్ తీసి ఒక మాత్ర తీసి అతనిచేత మింగించేడు.

"ఏంటది? అతనికేం ఫర్వాలేదుగా!" అంటూ అడిగేడు శివప్రసాద్ బెర్తు మీద మరో శివప్రసాద్.

"ప్రమాదమేమీ లేదు. ఏంటీ స్పేస్ మోడిక్ టేబ్లెట్ యిచ్చేను. కాస్సేపటికి రిలీఫ్ యిస్తుంది!" అన్నాడు.

మరో పావుగంటకి అతని నొప్పి సర్దుకుంది.

అతను లేచి కూర్చుని శివప్రసాద్ చేతులు పట్టుకున్నాడు.

శివప్రసాద్ నవ్వుతూ "మరేం ఫర్వాలేదు కాస్త తిండి తగ్గించాలిమీరు. యువకుణ్ణని తినేస్తే యిలాగే వుంటుంది!" అన్నాడు.

ముసలాయన తల దించుకొని "క్షమించుబాబూ! తొందరపడి మాట్లాడేను కదూ!" అన్నాడు.

"ఫర్వాలేదు!" అంటూ నవ్వేడు శివప్రసాద్. అతనన్ని మాటలన్నా పట్టించుకోకుండా తిరిగి సహాయపడ్డ శివప్రసాదంటే క్షణాల్లో అందరికీ గౌరవం పెరిగి పోయింది. అందరూ ఆరాధనగా అతన్ని చూస్తుంటే శివప్రసాద్ కొద్దిగా సిగ్గు పడ్డాడు.

ఖాజీపేటలో ముసలాయన దిగి పోవడంతో శివప్రసాద్ ఆ బెర్త్ ఎక్కి పడుకున్నాడు.

"శివా! శివా!" అనసూయమ్మ శివప్రసాద్‌ని తట్టి లేపింది.

నాంపల్లి స్టేషనొచ్చేస్తుందిరా శివా! లే!" ఆవిడ అతను కప్పుకున్న బెడ్‌షీట్ లాగేసింది.

శివప్రసాద్ కళ్ళు నలుపుకుంటూ లేచి "నేను నిజంగానే నిద్రపోయేనా!"

అన్నాడు ఆశ్చర్యంగా తల్లివైపు చూస్తూ.

"అబద్ధంగా కూడ నిద్రపోతారేంటి పిచ్చి సన్నాసి! పెళ్ళింట్లో నిద్రలేక నేనుకూడ బాగానే నిద్రపోయేను. నయం! పెట్టి ఎవరూ ఒంపుకోలేదు!" అంది అనసూయమ్మ శివప్రసాద్ కప్పుకొన్న బెడ్‌షీట్ మడతపెడ్తూ.

శివప్రసాద్‌కి తన బెర్త్‌మీద వ్యక్తి గుర్తొచ్చి "ఇతను.... ఇతను.... దిగిపోయేడా?" అన్నాడు చుట్టూ చూస్తూ.

"ఎవరూ?" అంది అనసూయమ్మ అర్థంకాక.

శివప్రసాద్ మాట్లాడలేదు.

అతను బెడ్‌షీట్ బాగ్‌లోపెట్టి జిప్ వేయబోతుంటే "ఇదికూడపెట్టు!" అంటూ తల్లి అందించిన పుస్తకం చూసి తెల్లబోయేడు శివప్రసాద్.

"ఇది....పాపం అతనిదే! మరచి పోయినట్లున్నాడు!" అన్నాడా నవల అందుకొని.

"పోనీ లోపలపెట్టు! ఎప్పుడేనా అతను కన్పిస్తే అప్పచెబుదాంలే!" అంది అనసూయమ్మ.

శివప్రసాద్ అట్టమీద బొమ్మవైపు చూసేడు ఆసక్తిగా.

గడ్డంక్రింద చెయ్యి పెట్టుకొని, కొంటెగా చూస్తూన్నట్టున్న ఆ బొమ్మని చూడగానే అలేఖ్య గుర్తొచ్చిం దతనికి. చెవులకి చిన్నచిన్న జూంకాలతో. వత్తయిన జుట్టుతో-అచ్చం అలేఖ్యే! కొంపదీసి ఆ రచయిత కావాలనే ఆ నవలకి అలేఖ్య చిత్రం వేయించేడేమో!

తాటికాయంత అక్షరాలతో నవల పేరుని డామినేట్ చేస్తూ మెరుస్తూ కన్పిస్తున్న రచయిత పేరుని చూస్తే ఉసూరుమని పించిందతనికి.

ఆ రచయిత ఎవరో కాని....ఎందరి మనసుల్లో తిష్ట వేసుకున్నాడు! నిజంగా కొన్ని జీవితాలకి ఎంతో గుర్తింపు లభిస్తుంది! శివప్రసాద్‌కి అతన్ని అర్జెంటుగా చూడాలనే కోరిక కల్గింది.

యాధృచ్ఛికంగానో, మరే కారణాల వలనో-తను అతనికి సన్నిహితుడ య్యేడు. అతనికి-తనకి ఒక విచిత్రమైన అనుబంధం ఏర్పడింది.

యాంత్రికంగా నవల పేజీలు తిప్పేడతను. అందులోంచి విజిటింగ్ కార్డొకటి జారి పడింది. దానిలో రచయిత శివప్రసాద్ ఎడ్రస్ వుండటం అతనికి విస్మయాన్ని కల్గించింది.

అతను విజిటింగ్ కార్డుని జేబులో పెట్టుకొని మరో పేజీ తిప్పేడు.

అందులో మరో కాగితం కన్పించింది. అక్కడ తనపేరు కన్పించగానే ఆసక్తిగా చదివేడు శివప్రసాద్.

డియర్ ఫ్రెండ్.

రాత్రి ట్రెయిన్‌లో తమాషాగా కలిసేరు మీరు. మీ పేరు, నా పేరు (ఇంటి

పేరుతో సహా) కలవడం వలనేమో మీపట్ల ఒక విచిత్రమైన ఆసక్తి కల్గింది నాకు. మనుషుల్ని చదవడం, ప్రమాదం లేని చిన్నచిన్న తమాషాలు చేయడం నాకుహాబీ. నేను రచయితను. సమాజంగా ఇలాంటి ప్రయాణాల్లో ఆ సంగతి నేను బయట పెట్టను. అందువలన ఇతరుల్ని నేను పరిశీలనా దృష్టితో చూసే అవకాశంపోతుంద సరికదా. ఇతరులు నన్ను ఆసక్తిగా గమనించటం నాకు యిబ్బందిని కల్గిస్తుంది. అందుకే నేను ప్రతికలకి ఫోటో యివ్వడానికి నిరాకరిస్తుంటాను.

రాత్రి నేను కావాలనే రాజమండ్రిలో నన్ను కలవాలని వచ్చిన అమ్మాయిలకి మీరే రచయిత శివప్రసాద్ అని చెప్పేను. మీరు కూడ తమాషాగా మీరు కాదని చెప్పకుండా ఆటోగ్రాఫ్స్ యివ్వడంతో నా జోక్ రక్తి కట్టింది. ఆ తర్వాత-మీరు పడుతూన్న అవస్థ నాకు కాస్త నవ్వు. జాలిని కల్గించేయి.

ఈ హాపీ మోమెంట్‌లో ముసలాయన చేసిన హడావుడి కాస్త బిట్టర్‌గా వున్నా... చివరికి మీరాయనకి సహాయపడటం కథని సుఖాంతమే చేసింది కదూ!

మిమ్మల్నిలా ఆవస్థ పెట్టినందుకు క్షమించండి. జీవితంలో ఇలాంటి చిన్న చెణుకులు మనకు మనం సృష్టించుకోక పోతే ఈ జీవితం మలుపులేని రోడ్డు ప్రయాణంలా నిస్సారంగా వుంటుందని నా ఉద్దేశ్యం.

నిజంగా ఈ విషయాన్ని మీరు సీరియస్‌గా తీసుకోరు కదూ! మీకా బ్రాడ్ ఆవుట్‌లుక్ వుందని నమ్ముతూ.


-ఫ్రెండ్లీ యువర్స్

శివప్రసాద్

ఆ ఉత్తరాన్ని చదవడం పూర్తి చేయగానే శివప్రసాద్ మంచుముక్కలా బిగుసుకు పోయేడు.

అందుక్కారణం అతనెదుటే తను రచయిత శివప్రసాద్‌గా అమోఘంగా నటించడం కాదు!

ఆ వ్యక్తి ప్రేమించిన వ్యక్తిని వంచించి ఆతన్ని నిలువునా దగా చేసినందుకు.



"ఏంట్రా ఆలోచన! స్టేషన్ వచ్చేస్తేను!" అంది అనసూయమ్మ కొడుకుని కుదిపి.

తల్లి పిలుపుకి ఈ లోకంలో కొచ్చిన శివప్రసాద్ సూట్‌కేసు తీసుకుని రైలు దిగేడు.

రాత్రి పదకొండు గంటలు దాటింది.

శివప్రసాద్ నిద్రపట్టక పక్కమీద అటూయిటూ పొర్లేడు. పగలంతా తను అనుకొన్న టార్గెట్‌ని సాధించడం కోసం నిర్విరామంగా కష్టపడటం-రాత్రి కాగానే ఆవలించ కుండానే నిద్రపోవడం అతని దినచర్య.

కాని దానికిప్పుడు గండి పడింది.

అలేఖ్యతో పరిచయమయ్యాక అతనికి తరచు నిద్రరాని రాత్రులు ఎదురవుతూనే వున్నాయి.

దానికితోడు నాల్గురోజులక్రితం తను రచయిత శివప్రసాద్‌తో కలిసి ఒకే బెర్తుమీద ప్రయాణం చెయ్యడం, అతని ఎదుటే తను ఘోరంగా అతనిలా నటించడం-తలచుకొనే కొలది సిగ్గుతో కుంచించుకు పోతున్నాడు. ఆ విషయాన్ని అతనెంత స్పోర్టివ్‌గా తీసుకున్నప్పటికి-తనుమాత్రం తేలిగ్గా భావించలేక పోతున్నాడు!

ఇదే పూర్లోవున్న అతనెప్పుడయినా ఎదురయితే అతని మొహం ఎలా చూడగలడు!

శివప్రసాద్ ఆ అవమానాన్ని భరించలేనట్టుగా కళ్ళు రెండు యింకా గట్టిగా మూసుకున్నాడు

ఆ రెండు కళ్ళలో యిప్పుడు రెండు రూపాలు! ఒకరు అలేఖ్యయితే మరొకరు రచయిత శివప్రసాద్.

శివప్రసాద్ చప్పున లేచి కూర్చున్నాడు.

అతని ఆలోచనల్లో తిమింగలాల్లా జొరబడి అతని అస్థిమితం చేస్తున్న వారిద్దర్నీ తప్పించుకోడానికన్నట్టుగా అతను లైట్ ఆన్‌చేసి కుర్చీలో కూర్చున్నాడు.

ఎప్పుడో ఒకరోజు తను ఆడిన నాటకం బట్టబయలవుతుంది! ఆ రోజు తనకి జరగబోయే అవమానం అతనికి భూతద్దంలో కన్పించి భయపెడ్తున్నది!

అలేఖ్యని తను కావాలని మోసగించలేదు!

కొన్ని క్షణాల ప్రభావం అంతే!

మనిషి తను నిర్మించుకొన్న అభేద్యమైన కోటలాంటి వ్యక్తిత్వం ఒక చిన్న తూటాకి చిల్లు పడినట్టుగా...కొన్ని సంఘటనలను కాల ప్రభావానికి లోనై కాదేస్తే తను జీవితాంతమూ దుర్మార్గుడైపోయినట్లేనా?

శివప్రసాద్ తననో దుర్మార్గుడిగా ఊహించుకో డానికే విలవిల లాడి పోయేడు.

ఒక చిన్న నిజందాచి తాను అలేఖ్యని మోసగించేడు. ఆ నిజాన్ని తాను నిజాయితిగా ఒప్పుకుంటాడు. కాని...ఒక పథకం ప్రకారం ఆమెను వలపన్ని తాను

గోతిలోకి దించలేడు!

అంతా యాధృచ్ఛికం! ఆమె అందం, చొరవ, మాటకారితనం తనని బల హీనుణ్ణి చేసేయి! అంతే!

నిజానికి ఆ క్షణంనుండి తను ఆమెను ప్రేమిస్తున్నాడు! ఆమెను ఒక్క క్షణం కూడా మరచి పోలేని స్థితిలోకి వచ్చేసేడు! ఆమెకోసం ఏం చేయమన్నా చేయడానికి సిద్ధంకూడా!

కాని ప్రసాద్ చాలసేపు అలాగే ఆలోచిస్తూ కూర్చున్నాడు ఏం చేయడానికీ తోచనట్టు కాస్సేపు టేబుల్ మీదనున్న మెడికల్ జర్నల్స్ తిరగేసేడు. మనసు వాటిమీద లగ్నం కాలేదు.

అప్పుడు పడింది అతనిదృష్టి రచయిత శివప్రసాద్ నవలమీద.

ఓస్టోయిస్‌లో అతనొపలేసిన పుస్తం అది.

యాంత్రికంగా పుస్తకాన్ని చేతిలోకి తీసుకొని పేజీలు తిరగేసేడు. మూడొందల పేజీల నవల అది!

"నాలుగు పేజీలు చదవాలంటేనే తనకు తగని బద్ధకం. అతనంత ఓపిగ్గా అన్ని పేజీలు ఎలా వ్రాయగల్గేడో!" శివప్రసాద్‌కి చాల ఆశ్చర్యం మనిపించింది.

మొదటి పేజీ చదవడం అతనికి చాల కష్టమైంది. అలవాటు లేని పని! పక్కకు పడేద్దా మనుకున్నాడు.

కాని ఆ పుస్తకాయి చదివే అలేఖ్యా అతన్నంత గాఢంగా అభిమానిస్తున్నదనే విషయం అతనికి గుర్తొచ్చింది.

చాల ప్రయాసమీద పది పేజీలు చదివేడు.

మరో అరగంటలో అతనికి తెలియకుండానే పూర్తిగా నవలా పఠనంలో నిమగ్నమయిపోయేడు శివప్రసాద్.

అప్పుడర్థమయింది జనం ఎందుకంత వెర్రిగా అతన్నభిమా నిస్తున్నారో!

జాము ఎంతయిందో తెలియదుగాని ఎక్కడో కోడి కూసింది.

చీకటయితే వెలిసిపోలేదు కాని కార్తీక మాసం కావడాన జనం తిరుగుతున్న చిరు సందడులు! ఇంటికి దగ్గరగావున్న శివాలయంలో గంటల మ్రోత!

శివప్రసాద్ అలసటగా వళ్ళు విరుచుకుని కిటికీలోంచి బయటకి చూసేడు. ఎర్రబడి వెనక్కి వాలుతున్నాడు.

పుస్తకంమూసి తల్లి పడుకొన్న గదిలో కొచ్చేడు.

ఆమె గాఢ నిద్రలో వున్నట్టుగా చిన్న గురక వినిపిస్తోంది. చలికాలం ఆమె ఆరోగ్యం బాగుండదు. లేకపోతే కార్తీక మాసపు తెల్లవారుఝాము స్నానాలు, శివాలయంలో పూజలు-ఆమె ఒక పట్టాన వదిలేదికాదు. రెండేళ్ళ క్రితం ఆమె బ్రతకదన్నంత సుస్తీ చేసింది. తను పోతే కొడుకు ఈ ప్రపంచంలో మరింత ఒంటరి అయిపోతాడన్న విషయం ఆమెకూ బాగా అర్థమయ్యింది. ఆమె మనసు

విలవిల లాడిపోయింది. బాధతో.

అంతే!

ఆమె కోల్పోయిన్నాకి తనలోని ఆస్తికత్వానికి మూఢనమ్మకాలు, ఆచారాలతో మెరుగులు పెడ్డడం మానుకొంది.

అప్పట్నుంచీ ఆమె తనలోని భక్తిని అంతరంగం వరకే పరిమితం చేసుకుంది.

చదువుకోనప్పటికి తల్లి తనకు తానుగా తెలుసుకొని చాదస్తానికి పోకపోవడం శివప్రసాద్‌కి ఎంతగానో సంతోషాన్ని కల్గించింది.

అతను గడియారంపైపు చూసేడు.

నాలుగుకి పది నిముషాలు తక్కువ.

'ఇక పడుకున్నా నిద్రపట్టదు!' అనుకున్నాడు శివప్రసాద్

అతను తిరిగి తన గదిలోకి వెళ్ళబోతుంటే 'ఒకసారి గుడికి వెళ్తే....' అనిపించింది.

చాల చిత్రమైన కోరిక!

తన కోరికకి తనకే నవ్వొచ్చింది.

అతను నాస్తికుడుకాదు! అలాఅని అతనెన్నడూ దేవాలయాలచుట్టూ ప్రదక్షిణలు చేసి పూజలూ పునస్కారాలుచేసి ఎరుగడు. దేవుడు వున్నాడని ఎవరితోనూ వాదనలుచేసి ఎరుగడు!

తల్లి పూజలు చేసేటప్పుడు అలవాటుగా ఒక దణ్ణం పెట్టేవాడు. అదీ ప్రసాదం కోసం! పెద్దయ్యే కొలది అదొక తప్పనిసరి అలవాటుగా పరిణమించింది.

కాని...ఈ రోజు యింకా చీకటి విడిపోకముందే గుడిదాక వెళ్ళి రావాలనిపించడానికి కారణం రచయిత శివప్రసాద్ నవల!

కార్తీక మాసపు తెల్లవారు ఝామును అతనంత గొప్పగా వర్ణించాడు.

శివప్రసాద్ గబగబా స్నానం ముగించి చప్పుడు కాకుండా తలుపు గడియ వేసి వీధిలోకి నడిచాడు.

చలిగాలి ఒక్కసారిగా అతని శరీరంపై దాడి చేసింది. అతని వంట్లో నరాలన్నీ జివ్వు మన్నాయి.

"అబ్బా! ఈ చలి రచయిత రాసినంత అందంగా లేదు" అనుకున్నాడు కొంచెం విసుగ్గా.

ఇంకొంచెం ముందు కొచ్చేసరికి వృద్ధాప్యం ముంచుకొచ్చిన ముగ్గురు స్త్రీలు తెలార స్నానం చేసి పూలసజ్జలతో వణుకుతూ నడుస్తున్నారు. చలిని పోగొట్టుకునేందుకు ఒకామె గట్టిగా శివస్తోత్రం చేస్తోంది.

వాళ్ళ ఉత్సాహానికి ఆశ్చర్య పోయేడు శివప్రసాద్.

'భారతీయ సాంప్రదాయం, ఆచార వ్యవహారాలు సరికి నాటిన కొమ్మలు కాదు. దాని వ్రేళ్ళు పాతాళానికి ఊని వున్నాయి. ప్రతి ఆచారానికి వెనుక బలమైన కారణాలున్నాయి అవి మనిషిని ఆరోగ్య క్రమశిక్షణల వైపు నడిపించే సోపానాలు' అని రచయిత శివప్రసాద్ తన నవలలో వ్రాసిన వాక్యాలు గుర్తొచ్చేయి.

అతను మరికొంత ముందుకి నడుస్తుంటే ఆ చీకట్లోనే దీపపు కాంతిలో పరికించి చూస్తూ ముగ్గులేస్తున్న పదహారేళ్ళ అమ్మాయి కనిపించింది.

అక్కడే వీధి దీపం దగ్గర సైకిలు పెట్టుకొన్న యిద్దరు కుర్రాళ్ళు వెకిలి పాటలు పాడుతూ ఆ అమ్మాయి మొహంలో కొట్టొచ్చినట్టు కనబడుతున్న అసహ్యాన్ని చిరాకుని చూసి ఆనందం పొందుతున్నారు.

శివప్రసాద్ అడుగుల చప్పుడు విని ఆమె లేచి నిలబడింది.

అతను ముగ్గుకేసి చూసేడు. పువ్వులతో, ఆకులతో నల్లని చీకటిలో స్వచ్ఛమైన ధవళ కాంతితో మెరుస్తోంది. ఆ అమ్మాయి నేర్పరితనానికి ముచ్చటేసింది కూడ.

ఆమె సైకిలుమీద రౌడీలని ఛీత్కరిస్తున్నట్టు చూసి ధడాలున లోనికెళ్ళి తలుపులు మూసుకుంది.

శివప్రసాద్ మరో పది అడుగులు ముందుకేసి వెనక్కి తిరిగి చూసేడు.

ఆమె చీకటికి, చలికి తట్టుకొని తీర్చిదిద్దిన ముగ్గు వాళ్ళ కాళ్ళతో మోటుగా తుడిచేయటం కనిపించిందతనికి.

'ఎంత శాడిజం!' అనుకున్నాడతను బాధగా.

స్త్రీలని బాధించడం, అకారణంగా ఏడిపించటం శివప్రసాద్ భరించలేని సంగతులు.

తల్లి ఒడిలో, తల్లి లాలనలో, అక్కాచెల్లెళ్ళ అనురాగంలో పెరిగిన ఏ మగవాడూ పరస్త్రీ పట్ల నీచంగా వ్యవహరించలేడు, అనుకుంటాడతను.

స్త్రీ లాలిత్యం గురించి, సౌకుమార్యం గురించి, ఆమె హృదయంలో వెల్లివిరిసే ప్రేమానురాగాల గురించి రచయిత శివప్రసాద్ ఎంత బాగా చెప్పేడు!

'పదిమంది మగవాళ్ళు తమ మేధస్సుతో ఒక ఆటంబాంబు తయారు చేసి ఈ సృష్టినంతా తుడిచిపెట్టగలరు! కాని ఒక స్త్రీ తన హృదయంలో జనించిన ప్రేమతో మోడైన ఈ లోకాన్ని తిరిగి చిగురింపచేయగలదు. ప్రపంచాన్నంతా జయించిన నియంతకైనా ఏదో ఒక క్షణం స్త్రీ వడి, లాలన కావాలి! ఆమె తల్లి కావొచ్చు! ప్రియురాలు కావొచ్చు!'

'ఏ మగవాడయినా పరస్త్రీని చులకనగా అవహేళనగా మాట్లాడగల్గుతున్నాడంటే అతడు స్త్రీ ప్రేమ రాహిత్యానికి గురయిన దురదృష్టవంతుడే!'

శివప్రసాద్‌కి పదేపదే ఇందాక తను చదివిన నవలలోని వాక్యాలే గుర్తొస్తున్నాయి!

'తనకి ఆడవాళ్ళంటే గౌరవమే! కాని...అలా స్పష్టంగా వ్యక్తీకరించలేడు' అలా చెప్పగల్గితే తనూ ఒక రచయిత కాగల్గేవాడు! అలేఖ్య తనని ప్రేమించేది!! అనుకున్నాడు నిరాశగా.

అప్పుడు గుర్తొచ్చిందతనికి రచయిత ముందు మాటలో సగర్వంగా వ్రాసుకొన్న గేయం!

నా హృదయం విశాలాకాశం—
స్రవించి ప్రవహించి సహారా ఎడారిని సైతం
స్పర్శించి సస్యశ్యామలం చేస్తుంది.
నా భావం ఎలకోయిల గానం—
శిశిర శాఖలపై కూర్చుని జీర్ణ పత్రాలకి సైతం
జీవంపోసి వసంతాన్ని పిలిపించగలదు.
నా కలం ఒక జల—
బీటలు వారిన భూముల దాహం తీర్చి
ఎండిన గుండెల చిగుళ్ళు తొడిగించగలదు.'

అలా చెప్పుకోవడంలో అతిశయం కనిపించి నవ్వనిపించ వచ్చునేమో కాని నిజానికి కళాకారులు ధన్యజీవులు! వారు తమలోని ప్రతిభతో ఈ జగతికి జో లు పాడి నిద్రపుచ్చనూ గలరు! జాగృతి గీతం పాడి తమ గమ్యంవైపు పరుగు తీయించగలరు!

అందుకే అంత ఫాలోయింగ్!

'ఓ శివప్రసాద్! నువ్వు నిజంగా ధన్యజీవివి! పైకి ఎంతో సాదాగా కనిపించే నీలో అణువణువునా అక్షరాల గనులు! భావాల జలలు! సరస్వతీదేవి మీద విపరీతమైన అనురాగం కల్గినప్పుడు నిన్ను తయారుచేసి వుంటాడు బ్రహ్మ!' అనుకున్నాడు శివప్రసాద్ ఆవేశంగా.

ఇదేమిటి, ఎన్నడూలేంది తనకుకూడ కవిత్వం పుట్టుకొస్తోంది అతని నవలలో కొంత భాగం చదివితేనే ఇంత అలజడి కల్గుతోంది. తనకు! అన్నీ చదివితే అతన్ని మించిపోయే పాండిత్యం అబ్బుతుందేమో! అనుకున్నాడు చిన్నగా తనలో తనే నవ్వుకుంటూ

అతను గుడినుండి తిరిగి యింటికొస్తుంటే సూర్యోదయ మవుతోంది!

ఉషోదయంలోని ఒక తొలి సూర్యకిరణం ఏటవాలుగా భూమిపై వాలినప్పుడు రాత్రి కురిసిన మంచు తాలూకు బిందువులు గడ్డిపరకలపై ముత్యాల్లా మెరుస్తున్నాయి!

తనలో కల్గిన భావోద్వేగానికి కారణం అప్పుడర్థమయిందతనికి!

(—సశేషం)

నీ 'నేను'

నా మెలంకలీని మొదలంటా కాల్చేసి
గుండెగోడలమీద అనురాగాల శిల్పాల్ని చెక్కుతూ
ఆ మూలనుంచి ఈ మూలకి తిరుగుతున్న నీకు
మనసు దోసిలినిండా
ప్రేమ పుష్పాల్ని తెచ్చాను
నా హృదయ వీధిలో
నీ పాదాల ముద్రల్ని పొందించి
నా కనురెప్పలమీద మృత్యువు నిలిచేవరకు
బ్రతుకు బ్రతుకంతా
ఒక్క క్షణంగా
నీ రెప్పలక్రింద జీవిస్తా!

—పావని

కర్తవ్యం

దేవతలను కొలవకు
మానవులను మరువకు
మానవత్వం కోల్పోకు
యజ్ఞ యాగాలు చేయకు
శ్రీశ్రీ యజ్ఞానికి
సమిధనువేయి
పురాణాలు చదవకు
వితరణ మానకు
మూఢపూజలు చేయకు
మూఢులకు విద్యనేర్పు
కనిపించని దైవంకన్న
కనిపించే మానవుడేమిన్న
వరగండ్ల స్నానాలకన్న
కలగండ్లను తీర్చడం మిన్న
అసలు వేదంకన్నా
నిప్పున్నవేదం వినుపెద్దన్నా

—గురజాడ సత్యకుమారి

ఈ నెల

స్వాతి

నవలానుబంధం

లో....

సంధి - వివినమూర్తి

ప్రేమవిజయం-కాశీభట్లభానుమూర్తి-౫[illegible]

—౩౭

గ్రంథి

వివిన మూర్తి



బిమల్ కోసం ఎదురు చూస్తోంది రామ్‌ప్యారి,

ఆమె తనబంగ్లా పక్కగాపోతూన్న రోడ్డుకు అటూ ఇటూ నిద్రగన్నేరుచెట్లు నిద్రోతున్నట్టు అనుపించే ఆ రోడ్డుమీద ఎప్పుడయినా ఓ లారీ- అప్పుడప్పుడు ఎర్లబట్ట కొద్దిపాటి మనుష్యులు. బంగ్లానూ, రోడ్డునూ విడదీస్తున్న వెదురుఫెన్సింగ్ మీద డిసెంబర్ పూలు- రోడ్డవతల కొంచెం దూరంలో ఏటిఒడ్డు- ఎటు చూసినా కొండలు!

ఎక్కడి ఉత్తరప్రదేశ్! ఎక్కడి ఆంధ్రప్రదేశ్!!

ఎక్కడి నైనిటాల్! ఎక్కడి తూర్పుగోదావరి!!

ఇంతదూరం ఎందుకు వచ్చింది తను? బిమల్.... బిమల్ కోసం!

బిమల్ భర్త అయినందుకా? కానేకాదు. బిమల్ బిమల్ అయినందువల్లే. పెండ్లాడింది- అందుకే వచ్చింది. పచ్చని పసిమి పొడుగు గుండ్రని మొహం. చిన్నికళ్ళు అయితే ఏం? వాటిలో ఎంతబలం! ఎంతనవ్వు! లోకమంతా నాదే నాదే అనే ఎంతనమ్మకం! చూసేవాళ్ళలోనూ ఆ నమ్మకమే కలిగించే ఎంతగమ్మత్తు!

రామ్‌ప్యారీకి ఈ ఊరుకూడా బాగా నచ్చింది.

"రాత్రి చెమ్మను పీల్చుకుని పగళ్ళు చల్లగా ఉండే నైనిటాల్ ఎక్కడ? పగటివేడిని నింపుకుని రాత్రిళ్ళుకూడా వేడిగా ఉంటుందని వినే దక్షిణ భారతం ఎక్కడ? బిమల్! నేను నీ కోసం ఏదయినా భరిస్తాను-" అనే ప్యారీ మొదట్లో అనుకుంది.

కానీ-ఎదురుగా ఏటిఒడ్డు పురాతన దేవాలయం! దానిమీద పావురాలు! చెట్ల మీద చిలకలు! చెక్కిన బొమ్మల్లాంటి మనుష్యుల శరీరాలూ! కొండలమీద సభ తీర్చే మేఘాలూ! - అన్నీ రామ్‌ప్యారీకి ముచ్చటగానే ఉన్నాయి.

అదిగో! ఆ విజిల్! ఆ హమ్మింగ్!

చట్టునలేచి గేటుదాకా పరుగెత్తింది.

గేటుముందు ఆడుకుంటున్న పిల్లలు మనిషి అలికిడిసోకిన పక్షుల్లా ఎగిరి పోయారు. కొంతదూరం పోయి నించున్నారు! వాళ్ళకు ఆమె దుస్తులూ, ఆమె తెలుపూ, జుట్టుపద్ధతి గమ్మత్తుగా ఉన్నాయి.

"ఏం- యింతాలస్యం-?" భర్త భుజం పట్టుకుంది.

"ఫాక్టరీలో చిన్న బ్రేక్‌డవున్ వచ్చింది- ప్యారీ!"

వాళ్ళిద్దరూ లోపలకు నడపగానే పిల్లలు అడుగూ అడుగూ వేసుకుంటూ వచ్చారు వెదురు ఫెన్సింగ్ కంతల్లో కళ్ళుపెట్టి చూస్తున్నారు.

చేతిలోని "రూట్స్" పుస్తకం అందించాడు బిమల్.

తిరగేస్తూ కుర్చీలో కూర్చుంది ప్యారీ.

స్నానం పూర్తిచేసుకవచ్చేసరికి ఆమె యిరవయ్యో పేజీలో ఉంది బిమల్ పెద్ద గొంతుతో- టూటీ ఫలవే ఖావేం- అంటూ అరుస్తూనే ఉన్నాడు.

బిమల్‌తో ఫలానీలా ఉంటుందని ఆమె అనుకోలేదు. అదో సుడిగాలి. అదో మహాప్రవాహం! సెలవులకి నైనిటాల్ వచ్చాడతను. తమ తండ్రులిద్దరూ బాల్య స్నేహితులట. అలా పరిచయమయాడు బిమల్ అప్పటికే రామప్యారీ ఫిలాసఫీ ఎమ్మే చేసింది. బిమల్ షుగర్ టెక్నాలజీలో డిగ్రీ తీసుకున్నాడు అతని గొంతు స్నేహంగా ఉంటుంది. విషయాలు చెబుతున్నపుడు అతని కళ్ళు గొప్పసత్యాలు ఆవిరిస్తున్నట్టు గర్వంగా ఉంటాయి.

"అంతదూరంలో ఉద్యోగం చేస్తున్నావేం-?"

"మరెక్కడా దొరకక-"- అంటాడనే భావించింది

"దేశమంతా చూడాలి. దేశాన్ని చదవాలి

డబ్బు సంపాదన ఒక్కటే ఆనందమిచ్చేటంత పేదమనుష్యులుంటారని ఆమె తన తండ్రినిచూసి గ్రహించింది.

మూడురోజులూ బిమల్ అలా మాట్లాడుతూనే వున్నాడు.

రామ్‌ప్యారీ విభ్రమంతో వింటూనే ఉంది

అతనికి అనేకం తెలుసు!

మనుషుల స్వభావాలగురించి బిమల్ చెపుతూంటాడు అతని పరిశీలనకు లోతున్నట్టు ఆమెకు అనిపించలేదు. వైశాల్యం ఉన్నట్టుగా ఆమెకు తోచింది.

అభిప్రాయాలు గలవాళ్ళు హృదయంగలవాళ్ళుగా రామ్‌ప్యారీ అనుకుంది.

"నిన్ను పెళ్ళాడే అవకాశం- నాకు దొరుకుతుందంటావా?"

"నాకు వివాహంమీద నమ్మకం లేదు-"

"వ్యక్తుల నమ్మకాలమీద వివాహం ఆధారపడి వుండదు రామ్‌ప్యారీ!"

"మరి... ?"

"అది సాంఘికపరమైన ఏర్పాటు."

"దాని రూపాన్ని మనం మార్చలేమంటావా?"

"అవసరమయినపుడల్లా అది మారుతూనే వచ్చిందిగదా..."

బిమల్‌తో వివాహానికి పెద్దలు అనుమతించారు. పోస్ట్‌గ్రాడ్యుయేట్‌ని చేసుకోవాలి- అంది తల్లి రామ్‌ప్యారీ నవ్వేసింది...

బిమల్ భోంచేస్తున్నాడు. గబగబా ఓ చపాతీ తిని-

"నీకు తోచుతోందా...."

గెడ్డంకింద చెయ్యి పెట్టుకుని టేబిల్ మీద మోచేతిని ఆన్చి ప్యారీ తదేకంగా చూస్తోంది.

"ఏంటలా చూస్తున్నావ్....?"

ఫక్కున నవ్వింది.

"ఎందుకానవ్వు....!"

ప్యారీ ఎక్కువ మాట్లాడదు. వింటుంది. బిమల్ ఎక్కువ మాట్లాడతాడు. వినడు. ఇంతలో-

నౌకరు రంగయ్య వచ్చి సలాంచేసి తెలుగులో ఏదో అన్నాడు. పదేళ్ళుగా బిమల్ అక్కడ ఉంటున్నాడు. అతను తెలుగు మాటాడుతుంటే తనమైనా తనకు అర్థంకాని తీయని పదాలేవో అంటున్నట్టుంటుంది.

రంగయ్య మళ్లీ ఏదో అన్నాడు.

బిమల్ ఒక్కమారుగా లేచాడు. పెద్దగా అరుస్తూ రంగయ్యమీదకు వెళ్ళాడు. రంగయ్య ఓ అడుగు వెనక్కి వేసాడు. గబగబా ఏదో అన్నాడు. చేతిలోని చపాతీ ముక్కను నోట్లో వేసుకుని ఓ చేయి బిగించి రెండో అరచేతిలో గుద్దుకుంటూ విన్నాడు. రంగయ్య మాటలయిపోయాక కొంచెంసేపు అటూ ఇటూ తిరిగాడు బిమల్ గబగబా వెళ్ళి తన పర్సు తీసాడు. అందులోంచి రెండు వందనోట్లు తీసి రంగయ్యమీదకు విసిరాడు.

అవి అందుకుని సలాంచేసి వెళ్ళిపోయాడు రంగయ్య.

కొన్ని సెకన్లలోనే మామూలుగా మారిపోయి- టూదే హంవే ఖాబేం- అంటూ రఫీకి అన్యాయం చేయటం మొదలుపెట్టాడు.

ఇదంతా ఓ సినిమాలా అనిపించింది రామ్‌ప్యారీకి, తనే అడిగి తెల్సుకుందా మన్న కుతూహలాన్ని ఆమె కొద్దిశ్రమతో అణుచుకుంది. ఎందుకో ఆమె నిగ్రహ పరచుకోలేకపోయినా ఈ అయిదునిమిషాల బిమల్ ఆమెకు నచ్చలేదు.

బిమల్ ఏదో సర్దార్జీ జోకు చెప్పాడు.

అవివేకం చాలా బాధాకరమైనదే! అయితే అది నవ్వుతూనే చెప్పింది.... రామ్‌ప్యారీ చాలా హాయిగా నవ్వేసింది. "తేరే సవాల్ కా జవాబ్ [illegible] హై-" అంటున్నప్పుడు బిమల్ పంజాబీ యాసతో చాలా సహజంగా అన్నాడు.

ఎదుటివాడిది అవివేకమని గుర్తించగలిగిన వివేకం- దానిపట్ల [illegible] తప్ప నవ్వకూడదనే వివేకం ఎందుకు యివ్వదూ? అంటూ ఆ తర్వాత చాలా [illegible] ధించింది రామ్‌ప్యారీ!

మరుసటిరోజు మధ్యాహ్నం రెండుగంటలు.

బిమల్ భోంచేసి అప్పుడే వెళ్ళిపోయాడు. గేటువరకూ సాగనంపి అక్కడే

నిలబడింది ప్యారీ! మనసునిండా బిమల్ కబుర్లూ- రూట్స్‌లో నీగ్రోల శిక్షణా పద్ధతీ- ఓదానితో ఒకటి సంబంధం లేకుండా దాగుడుమూతలు ఆడుతున్నాయి.

ఓ కుర్రాడు వచ్చి ఆమెకు కొంచెం దూరంలో నించున్నాడు.

ప్యారీ చూపు వాడిమీద నిలిచింది.

వాడు తదేకంగా చూస్తున్నాడు. ఆమె కదిలేచాలు- తుర్రుమని పారిపోటానికి తయారుగా ఉన్నాడు. ఒళ్ళంతా మట్టిగొట్టుకుని వుంది. చాలామంది పిల్లలకి లా అంటకత్తెరగానీ గుండుగానీ లేవు వాడికి. ఉంగరాల జుత్తూ తెల్లని శరీరఛాయతో వాడు భిన్నంగా అవుపిస్తున్నాడు.

రెండురోజులుగా వాడినే చూస్తోంది ప్యారీ.

రమ్మని చెయ్యి ఊపుతుంది. రాడు. అక్కడనించిపోడు. ఓ అడుగు వాడి వేపు వేస్తేచాలు- నాలుగు అడుగులు పరిగెత్తిపోయి చూస్తూ నిలబడతాడు.

పట్టుదలగా వాడివేపు చూస్తున్న ప్యారీ గబుక్కున లోపలకు పరుగెత్తింది.

తిరిగివచ్చి చేతిలో జిలేబీని చూపిస్తూ స్నేహపూర్వకంగా నవ్వింది.

వాడినుంచి జవాబులేదు.

గేటు వెదురుకర్రకు దాన్ని తగిలించి వెనక్కినడిచింది. వాడు ఓ అడుగు ముందుకు వేసాడు. ఆమెమరింత వెనక్కిపోయి వరండాలో నిలబడింది. వేగంగా వచ్చి జిలేబీని పట్టుకు పరుగెత్తపోయాడు. ఎటునించో ఓ కాకి రివ్వునవచ్చి ఆ చేతిలోని జిలేబీని తన్నుకుపోయింది. దాని ముక్కు గుచ్చుకుంది. కిల్లు పెట్టాడువాడు.

ప్యారీ ఆమెవెనకే చౌకీదారూ పరుగెత్తారు.

కొద్దిగా రక్తంకారుతోంది. ముగ్గువేసి కట్టుకట్టాడు చౌకీదారు.

జిలేబీలతో ప్లేటు తీసుకువచ్చింది. వాడికి అందించింది. ఆబగా తింటున్నాడు.

ఇంతలో బిమల్ గేటుదగ్గరకు వచ్చాడు వరండాలో ఆ కుర్రాడిని చూస్తూనే పిచ్చెత్తినట్టుగా ఓ వెదురుకర్ర ఊడబెరికి పరుగెత్తాడు. ఎవరూ అడిగమనించలేదు. చేతిలోకర్రతో రెండు దెబ్బలు వేసేసరికి కుర్రాడు ఏడుస్తూ అటూ యిటూ పరుగెత్తాడు.

షాక్‌నించి తేరుకున్న ప్యారీ- అతనిచేతిలో కర్రను లాక్కుని విసిరేసింది. చౌకీదారు ఆ కుర్రాడిని ఎత్తుకుని గేటువేపు నడుస్తుంటే బిమల్ తెలుగులో ఏదో అరుస్తున్నాడు.

ప్యారీవేపు చూడకుండా లోపలకువెళ్ళి మరిచిపోయిన కాగితాలను తీసుకున్నాడు, ఒక్కమాట మాట్లాడకుండా వేగంగా బయటకు వెళ్ళి పోయాడు బిమల్.

వరండాలో కుర్చీలో కూర్చుంది ప్యారీ-

అరగంట తర్వాత చౌకీదారు తిరిగివచ్చాడు. పుస్తకం లోంచి ప్యారీ బయటకు రాలేదు. అయిదయాక బిమల్ వచ్చాడు. చాలా సంతోషంగా ఉన్నాడు. ఫ్యాక్టరీలో చిన్న ఏక్సిడెంట్ జరిగిందిట. కాంపెన్సేషన్ విషయంలో పెద్ద మొత్తం నష్టం రాకుండా సర్దేశాడుట

ప్యారీకి అతను సమర్థుడనిపించింది

అయిదున్నర గంటల ప్రాంతంలో కొంతమంది మనుషులు చిన్న గుంపుగా వచ్చారు. వాళ్ళ చేతుల్లో కర్రలున్నాయి. ముఖంలో కోపాలున్నాయి. బిమల్ కన్నముందు రంగియ్యా, చౌకీదారూ వాళ్ళ దగ్గరకు వెళ్ళారు. వాళ్ళు తిరిగివచ్చి ఏదో చెప్పాక బిమల్. కదిలాడు.

కిటికీలోంచి చూస్తోంది ప్యారీ.

ఓ ముసలి మనిషి బిమల్‌ని ఏదో అంటున్నాడు. బిమల్ ఉన్నట్టుండి అంత కన్న కోపంగా అరిచాడు. ఓ లావుపాటి మనిషి, కలుగ జేసుకుని ఏదో అంటు న్నాడు. రంగయ్య బిమల్‌నీ అతన్నీ దూరంగా తీసుకువెళ్ళాడు. 'కాదు కాదు' అంటున్నట్టుగా ఆ లావుపాటిమనిషి బుర్ర ఊగుతుంది. చివరకి బుర్ర ఊగడం ఆగింది. జేబులోంచి కొన్ని పదినోట్లుతీసి అతనికి యిచ్చాడు బిమల్.

వాళ్ళు వెళ్ళిపోయారు.

ఆ సాయంత్రం బిమల్ కోరికమీద ఏటి ఒడ్డుకు వెళ్ళింది.

ఆరబెట్టిన బట్టలు చుట్టబెడుతున్నారు. చాకళ్ళు. చెలమలలోని నీరు కావిళ్ళతో మోస్తుకుపోతున్నారు. ఒడ్డుఎక్కలేని బండిని కొందరు చక్రం పడుతున్నారు. గేదె లను గడ్డితోతోమి కడుగుతున్నారు.

అన్నీ చూస్తోంది ప్యారీ.

వదలకుండా మాట్లాడుతూనే వున్నాడు బిమల్.

సాయంకాలపు సూర్యుడి ఎర్రదనాన్ని విసురుతోంది ఆకాశం.

అతని చెణుకులకి ఆకస్మాత్తుగా అసందర్భంగా నవ్వేసాగింది ప్యారీ. గమ నించనట్టుగా అతను నైనిటాల్‌నూ ప్రథమ పరిచయాన్నీ గుర్తుచేస్తున్నాడు బిమల్

ఆ రాత్రి మంచం దగ్గరకి బిమల్ వచ్చేసరికి నిద్రపోతూన్నట్లుగా పడుకుని వుంది ప్యారీ. రెండు మూడు పిలుపులకి జవాబులేదు. తిరిగివెళ్ళి తన మంచం మీద పడుకుని తలగడ కొంచెం పైకిలాగి సిగరెట్ ముట్టించాడు.

పెట్టిఖాళీ అయాక అతను నిద్రపోయాడు.

ప్యారీకి కిటికీ అవతల ఆకాశంలో చుక్కల లెక్క తేలలేదు.

ఆ మరుసటి రోజంతా కుర్రాడి జాడలేదు.

తర్వాత ఉదయం ఎనిమిదికి బిమల్ వెళ్ళిపోయాడు. ఉదయం ఫలహారం పూర్తి చేసుకుని శుభ్రమయిన బట్టలు వేసుకుంది. ఎర్రటి ఊలు కండువా భుజాల మీంచి కప్పుకుంది.

చౌకీదారుని పిలచింది.

ఆమె హిందీ అర్థంకానట్టు కాసేపు నటించాడు. 'సాబ్' కోప్పడతారని కొంతసేపు నసిగాడు చివరకి ప్యారీ ఆజ్ఞ పాలించాడు

ఊరు మొత్తం జనాభా అయిదువేలు,

ముఖ్యమయిన వీధులు మూడు. మిగిలినవన్నీ సందగొందులే!

చౌకీదారు వెనకే నడుస్తూన్న ఆమెను చాలామంది వింతగా చూస్తున్నారు ఉత్తరప్రదేశ్‌లోని గ్రామాలతోనయినా ఆమెకు అంతగా పరిచయం లేదు అయినా ఆమె ఆ జనం చూపులని అర్థం చేసుకోగలిగింది. పెద్దవాళ్ళకు చిన్నవాళ్ళపట్ల కలిగే జాలి ఆమెకు వాళ్ళపట్ల ఏర్పడింది.

అది ఓ పూరిగుడిసె, చుట్టూ పవిత్రంగా ఉంది. పచ్చమన్నుతో మెత్తిడిన్న చిన్న అరుగుమీద ఓ ముసలతను కూర్చుని ఉన్నాడు. అతన్ని ఆమె గుర్తుపట్టింది వాళ్ళని చూడగానే అతను లేచి నించున్నాడు. చేతిలో చుట్టను పక్కన పెట్టేసాడు. వినయంగా చేతులు జోడించాడు.

గుప్పున వాసన.

ఆమె ఇబ్బందిని గ్రహించి కాస్త వెనక్కి అడుగువేసాడు

గుడిసెలోపల అంతగా వెలుతురు లేదు. గోనెగుడ్డలమీద పాతబట్టల పక్క మీద ఆ కుర్రాడు పడుకుని ఉన్నాడు. కొంచెందూరంలో మట్టిపొయ్యిమీద ఏదో ఉడకబెడుతున్న ఆ కుర్రాడితల్లి కంగారుగా వచ్చి ప్యారీకి నమస్కరించింది.

దాదాపు రెండుగంటలసేపు అక్కడే ఉంది ప్యారీ.

కుర్రాడికి బాగా జ్వరంగా వుంది. వూళ్లోఉన్న ఓ పి ఎమ్ పి డాక్టరుని తెచ్చాడు చౌకీదారు. ఇంజక్షన్‌చేసి కొన్ని బిళ్ళలు యిచ్చాడు ప్యారీ డబ్బుయిచ్చింది వచ్చీరాని యింగ్లీషులో ఆ కుర్రాడికేం ఫరవాలేదన్నాడు డాక్టరు అతను ప్రాణరక్షకుడిలా మాటలాడటం గమనించింది ప్యారీ. ఆ కుర్రాడి ఒళ్ళంతా వేడినీటిగుడ్డతో తుడిపించింది. ఆ కుర్రాడితల్లి ఆమెకు ఓ చెక్కపెట్టెను ఆసనంగా అమర్చింది

ఆ ఆడమనిషి తనకన్న వయసున్నదానిలాకనిపిస్తోంది ప్యారీకి. ఆమె రవిక వేసుకుంది. అది ఆమెకు అలవాటు లేనిదన్నట్టూ అమరనట్టూ ప్యారీకి తోచింది.

తిరిగి రామ్‌ప్యారీ వచ్చేసరికి బిమల్ బంగ్లాలో ఉన్నాడు.

ఇద్దరూ కలిసి పూరీ సబ్జీ తిన్నారు.

కొంతసేపు ఎప్పుడూ లేనంత మౌనంగా ఉన్న బిమల్ ఏదో గుర్తు వచ్చినట్టు మాటాడటం మొదలుపెట్టాడు.

మానవజాతికి అపకారంచేసే స్వభావాలలో దొంగతనంఒకటి కలిసి జీవించే మనుషులమధ్య హద్దులుంటాయి. వాటిని గుర్తించటం, దాటకపోవడం అవసరం. దాటే ప్రయత్నమే- ఎదుటవ్యక్తి సొమ్మునీ హక్కులనీ తీసుకోటం అదే దొంగతనం- ఇలా మాట్లాడుతూనే అతను ఓ సర్దార్జీ జోకు చెప్పాడు అందులో సర్దార్జీకి స్వపరభేదంలేదు. అది ఎందుకు మంచిదికాదూ- అన్పించింది ప్యారీకి

ఓ ముక్క అర్థమవలేదు ఓ నవ్వు నవ్వలేదు. ఓ మాట పలకలేదు ప్యారీ

ఎందుకూ- అని బిమల్ అడగలేదు.

ఆ సాయంకాలం [illegible] చెప్పాడు చెరుకుతొక్క తీయ

టంలో పెదిమలు కలిసేచోట తెగింది. పళ్ళు నొప్పి పెట్టాయి.

ఆ రాత్రి ఆమె ఆహారం సరిగా తినలేకపోయింది.

డైనింగ్ టేబిల్‌నుంచి సరాసరి వెళ్ళి పుస్తకంలో మునిగిపోయింది.

పదకొండవుతోంది. బిమల్ వచ్చి మృదువుగా ఆమె భుజంమీద చేయి వేసాడు "ఇంక పడుకోవా-?" ప్యారీ అతనివైపు చూసి- చాల ఇంట్రస్టింగ్‌గా ఉంది "

ఒంటిగంట ప్రాంతంలో మళ్ళీ పలకరించాడు,

"రూత్ నిన్ను బాగా మూవ్ చేస్తుందనుకుంటాను..."

జవాబుగా నవ్వింది ప్యారీ-

ఒంటిగంటా యిరవైకి సిగరెట్లకోసం వెదికాడు బిమల్ లేపు.

లేచివచ్చి ఓ కుర్చీ లాక్కుని ఆమెముందు కూర్చున్నాడు

"నీతో కొద్దిగా మాట్లాడాలి ప్యారీ...."

పుస్తకం మూయకుండానే "చెప్పు" అన్నట్టు చూసింది

"పుస్తకం నీకు బాగున్నట్టుంది- నిన్ను డిస్టర్బ్ చేస్తున్నానా?"

"ఉదయం మాట్లాడుకోవచ్చేమో....?"

"మనసు విప్పుకోటానికి- రాత్రి సమయం బావుంటుంది...."

పుస్తకం మధ్య ఓ పేకముక్కను ఉంచింది. దాన్ని మూసి షెల్ఫ్‌లో ఉంచి వచ్చింది వరండాలో కుర్చీలు వేసాడు బిమల్. వాతావరణం చల్లగా ఉంది.

"నువ్వు ఉదయం చూసిన స్త్రీతో నాకు శారీరక సంబంధం ఉండేది. ఆమె తండ్రి ఇక్కడ చౌకీదారుగా ఉండేవాడు. వాళ్ళిద్దరూ ఔట్‌హౌస్‌లో ఉండేవాళ్ళు. ఒంటరితనం చిన్నవయసు... అమాయకత్వం.... నీకూ తెలుసుగదా- వాళ్ళు బీదవాళ్ళు ఆ ముసిలాడు తాగుబోతు నాకు ఆమెతో ఉన్నది కేవలం శారీరక సంబంధం- నీవూ వూహించగలవనుకుంటాను- ఇందులో 'తప్పు' కన్నా అనిర్వా-ర్యత ఎక్కువ నీవూ అర్థంచేసుకోగలవు-"

ప్యారీ మొహంలోకి తలతిప్పి చూసాడు బిమల్.

అందులో మార్పు అతను ఊహించినట్లుగాలేదు. లేని వాళ్ళా ఉన్నాడు బిమల్.

"ఏమయినా అడుగూ-"

"చెపుతున్నాక్‌గదా...."

"మనమధ్య నున్నది అలౌకికమనీ అభౌతికమనీ నేను అనటంలేదు. మన మధ్య బంధం ఏ రకమైనదో యీ సంబంధం ఆ రకమయినది కాదని చెప్పగలను. ఈ రెంటిమధ్యా పోలిక చేయటం కుదరదు. సబబుకాదు. ఇందులో ఏది బలమయినదో ఏది శాశ్వతంగా ఉండే అవకాశం వుందో- నువ్వూ గ్రహించగలవు-"

" ....."

"నా పరిస్థితి నీకు అర్థమయిందనుకుంటాను-"

"ప్రయత్నిస్తున్నాను"

వారం రోజుల తర్వాత ఆ రాత్రి కొద్దిగా వానపడుతోంది

విమల్ నిద్రపోతున్నాడు. ప్యారీ అతని మొహంలోకి [illegible] చాలా ప్రశాంతంగా ఉంది. నుదురు పచ్చగా ఉంది. దట్టంగా [illegible] వంగి అతని మొహంలో వెదుక్కుంటున్నట్లుగా చూసింది. మరికొద్దిగా [illegible] పెదాలు సన్నగా కంపిస్తున్నాయి. మరికొద్దిగా.... యింకొద్దిగా ....

తాకీ తాకనట్లుగా.... ఓ చిరుచుంబనం....

పెదాలు భగ్గున మండినట్లు.... వీపున కొరడాతో ఛెళ్ళున కొట్టినట్లు.... పరుగెత్తింది

బుక్ షెల్ఫ్‌లో చేతికి దొరికిన పుస్తకం అందుకుంది. మామ్ కథలు!

స్విచ్ ఆఫ్ చేసింది. నీలం కాంతి పరుచుకుంది.

వెనక వరండాలో పడకకుర్చీలో వాలింది లైట్ ఆన్‌చేసింది. రీడింగ్ బల్బ్‌కాంతి ఆమెమీద వర్షిస్తోంది. చేతిలో పుస్తకం గుండెలమీద ఉంచుకుని బయటకు చూసింది

మెరుపులేదు! ఉరుములేదు! సన్నగా వాన!- మెత్తని చప్పుడు! పెరట్లోని ఆకాశమల్లిచెట్టు రాకాశిలా ఉంది. బంగ్లా ముందువేపు రోడ్డుమీద యిరుసుకు నారలేని ఏదోబండిచక్రాల చప్పుడు వికృతమైన రోదనలా వినిపిస్తోంది. చిన్నదిగా మొదలై క్రమంగా పెద్దదై చివరకి నిశ్శబ్దంలో పూర్తిగా కలిసిపోయింది ఆ ధ్వని. అంసకల్పితంగా ఆ శబ్దం కోసమే యత్నిస్తున్న చెవులకు అది యింకా వినిపిస్తున్న భ్రమ అలాగేవుంది. క్రమంగా ఆ భ్రమ చెదిరిపోయింది.

మామ్ కథల్లో ఒకటి చదవటం మొదలు పెట్టింది ప్యారీ.

మూడు పేజీలు గడిచేసరికి మామ్ ఆమెను తనలో యిమిడ్చేసుకున్నాడు. అందులో కథ తనదే! ఆ హీరోయిన్‌ది దాదాపు తన పరిస్థితే! చివరకి ఆమె భర్తను విడిచిపెడుతుంది. ఆమె "చర్య" రామ్‌ప్యారీకి మింగుడుపడలేదు.

పెన్నూ కాగితాలూ తీసుకుంది.

"రాతి నిశ్శబ్దం" ఆమె అంతరంగాన్ని అక్షరాలుగా చెక్కుతోంది మధూ బెహన్!

ఒక్క ముక్కలో చెప్పాలంటే- విమల్‌కు యింతకుముందు ఓ స్త్రీతో సంబంధం ఉంది ఫలితంగా ఓ కొడుకున్నాడు ఆమె ధనికురాలుకాదు సంస్కార వతికాదు- అందువల్ల ఆమెతో సంబంధం శారీరకమయినదీ- అంటాడు విమల్ అందువల్లే అది శాశ్వతమయినది కాగూ- అని అంటాడు

ఇదంతా అతనుచెప్పి వారమయింది

అది వింటునప్పడు నాస్థితి ఏమిటీఅంటే- నా మెదడు దాదాపు పనిచెయ్య లేదు ఏఆలోచనాలేదు అలాంటి మూర్ఛలో యింతకు ముందు ఎప్పుడూ ఉన్న

గుర్తులేదు మూడుగంటలకు మించే ఉందా స్థితి ఆ తర్వాత నా శరీరాన్ని నేనే దూరంనుంచి చూస్తున్నట్టు అనిపించింది. రంగురంగు దుస్తుల్లో ఒక్కోసారి.... ఊత్తు విడిపోయి ఓ మారు.... దేదీప్యమానమయిన కాంతులు లోపల్నుంచి విర జిమ్ముతూ వున్నట్టు ఒక్కోమారు.... గాల్లోకి ఎగురుతున్న నన్ను నేనే పట్టుకోటానికి పరుగెత్తుతూన్నట్లు.... క్రమంగా ఆ స్థితిలోంచి నేను నిద్రలోకి జారుకున్నాను. ఈ స్థితి ఎంతసేపో నేను చెప్పలేను.

ఈ వారంలో నాకు చాలా ఆలోచనలు వచ్చాయి.

అందులో చాలాభాగం- నేనిప్పుడేం చెయ్యాలి-?- అన్నదానిమీదే వచ్చాయి. బిమల్ అనే ఓ ప్రాణి ఈ యింట్లో నాతోబాటు నివసిస్తున్న విషయం అయిదురోజుల దాకా నేను పట్టించుకోలేకపోయాను. రెండురోజులుగా అతన్ని నేను బాగా గమనిస్తున్నానని పిస్తోంది. అతను ఎలా ప్రవర్తిస్తున్నాడు-? ఏ మనుకొంటున్నాడూ-? ఈ కుతూహలం నాలో ప్రవేశించిందను కుంటాను అతను నన్ను డిస్టర్బ్ చెయ్యాలనుకోవటం లేదు. "తప్పు" చేసానన్న భావన కనపడటం లేదు. "నష్టం" జరగబోతూందన్న భయమే- కాబోలు- కనపడుతోంది పూర్వంలా ఉత్సాహంగా లేడు- ఇలా నేను గమనించాను. "తప్పు" చేసానని ఎందుకనుకోడు? నన్ను డిస్టర్బ్ చేయకుండా మర్యాదగా ప్రవర్తిస్తే- నేను మన్నిస్తాననుకుంటున్నాడా? నేను మన్నించేస్తే అతని "తప్పు" మాసిపోతుందా-? తప్పంటూ అతను చేసాక అతనికి 'నష్టం' జరగరాదా-? అతని "తప్పు" నాకు తెలియకపోతే ఉషారుగా యీలలువేస్తూ పాటలు పాడుతూ ఉంటాడా? తెలిసాక నోరు మూసేసుకుంటాడా-? ఇలాంటి ప్రశ్నలు అతన్ని గమనిస్తూంటే కలుగుతున్నాయి.

"నేనేం చెయ్యాలి-?" అన్నప్రశ్న, "నేనేం చేయగలనుగా-" మారిపోయింది. ఎప్పుడు అలా మారిందో స్పష్టంగా నేను గుర్తించలేకపోయాను. ఇలా మారాకనే నేను బిమల్‌ని గమనించడం మొదలుపెట్టాననిపిస్తోంది. ఇలాంటిప్రశ్నలు ఓ పక్కన వేసుకుంటూనే మరోవైపు నేను బిమల్ పట్ల మెత్తబడుతున్నానా-? నా గమనింపూ నా ప్రశ్నలూ అందులోని మెట్లా-? కాని పర్యవసానమేనా ఇందాకటి నా వివశత్వం-?

మధూ! ఇలాంటిస్థితిలో నేను మామ్‌కథ ఒకటి చదివాను. ఆమె ప్రాశ్చాత్య వనిత. ఆమె భర్తకూడా బిమల్ చేసినపనే చేస్తాడు. ఎంతోనేర్పరితనంగా రచయిత ఆమె భర్త ఎలాంటి పరిస్థితుల్లో కొన్నేళ్ళు ఓ ఆడమనిషితో కాపురం చెయ్యాల్సి వచ్చిందో చేపుతాడు. చివరకి ఆమె వేరవుతుంది. అతను పాతమనిషిని తిరిగి పిలుస్తాడు.

ఇప్పుడే యీ కథ పూర్తిచేసాను.

అచ్చులో మనుషులు- జీవితంలో మనుషులకు ఎదురయినే సమస్య- తమ జీవితాల్లో వాస్తవంగా లేనపుడే- వాస్తవమైన మనుషుఌ ఆ సమస్యను తమజీవాల్లో

ఎదుర్కొని ఆ పరిష్కారాన్ని- పస్తారని- యిప్పుడు నాకు తోస్తోంది

"నేనేం చెయ్యాలి?" అన్నదానికి రెడీమేడ్ సమాధానమూ, పరిష్కారమూ నాకాకథలో ఉంది. అయితే- "నేనేం చెయ్యగలను?" అన్న ప్రశ్న ఒకటి ముందుగా మొదలై నాలో నలుగుతూందని- యిప్పుడే నాకు స్పష్టం అయింది. ఇంతవరకూ యిది నాకు స్పష్టం కాకపోవటానిక్కారణం ఏమిటి? బహుశా నన్ను నేనంత అసహాయురాలిగా చూడటానికి నా మనసు యిచ్చగించలేదనుకుంటాను.

ఈ క్షణంలో అన్నికోణాలనుంచీ ఆలోచించేశక్తి ఏదో నాకు కొత్తగా లభించిందనిపిస్తోంది. నా విజన్ పెరిగిందని తోస్తోంది. దీన్ని నేను ఎవరితోనయినా పంచుకోవాలనిపించింది.

దీన్ని కష్టమనటానికీ- నాకు తీవ్రమయిన నష్టమనటానికీ- మనసు నేరుగా ఒప్పుకోటం లేదు. కష్టాలను యితరులతో పంచుకోటం అసహాయుల పని అనే తక్కువచూపూ ఉంది. 'ఆలోచనలు' పంచుకోవాల్సిన అవసరంతో యిదంతా రాయాలనుకున్నపుడు- నువ్వు నా ముందున్నావు-

అందుకే రాస్తున్నాను-

"నేనేం చెయ్యగలను-?" అన్న ప్రశ్నలో "నేను" అన్నచోట- "భారతీయ స్త్రీ" "చదువులేని స్త్రీ" "చదువుకున్న స్త్రీ" "ఆస్తిలేని స్త్రీ" "ఆస్తిఉన్న స్త్రీ" "ఉద్యోగం ఉన్న స్త్రీ" "ఉద్యోగావకాశమున్న స్త్రీ" "ఆడపిల్లల నిర్ణయాలను గౌరవించే తల్లిదండ్రులున్న స్త్రీ-" "అలా గౌరవించక వాళ్ళను పరాయిగా భావించే తల్లిదండ్రులున్న స్త్రీ" "పట్నం స్త్రీ" "గ్రామం స్త్రీ" "-ఒక్కొక్కకులం స్త్రీ" "ఒక్కొక్క మతం స్త్రీ" "ఒక్కొక్క వయసు స్త్రీ" ని గురించి ఆలోచించు!

ఎవరి అసహాయత ఎలాంటిదో తెలుస్తుంది- స్త్రీ బ్రతుకులోని ఈ అసహాయత భావనపోతేతప్ప- ఆమె క్షమ క్షమాకాదూ! ఆమె ప్రేమ ప్రేమాకాదు! ఆమె వివేచన వివేచనా కాదు!

కథలనీ పాత్రలనీ సృష్టించేవాళ్ళు ఏ పరిష్కారమైనా చాలా సులువుగా యిచ్చెయ్యవచ్చు కాని మనం యివ్వగలమా?

అందుకే-

"నేనేం చెయ్యగలను-!" అన్నది "నేనేదయినా చెయ్యగలను-" గా మారిపోయింది

నువ్వేమంటావ్ మధూ?

నీ

రామ్‌ప్యారీ,

ఆ ఉత్తరం పూర్తిచేసాక రామ్‌ప్యారీ- అలాగే కూర్చుండిపోయింది

కవరులోఉంచి అంటించి అడ్రెసురాసి డైనింగ్ టేబిల్ మీద ఉంచి వెళ్ళి పడుకుంది గంటపోయాకవచ్చి దాన్ని డైనింగ్ టేబిల్ మీంచి తీసి ఓ పుస్తకంలో ఉంచి

షెల్ఫ్‌లో ఉంచింది.

ఆ తర్వాత- ఆమె నిద్రపోయింది.

మర్నాడు పనిగట్టుకుని లేచి ఆ కవరుని పోస్ట్ చేయమని అతనికి యిచ్చింది.

పదిగంటల ప్రాంతంలో చౌకీదారుని వెంటబెట్టుకుని ఆ గుడిసెకు వెళ్ళింది. ఈమారు ముసిలాడినించి ఆవాసన లేదు. అంత వంగిలేదు.

ఆమె యింట్లోలేదు.

బయట పంచలో వేసిన చాపమీద కూర్చుంది ప్యారీ. దగ్గరదగ్గరగా ఉన్న యిళ్ళు. పచ్చమన్ను మెత్తిన గోడలమీదా నేలమీదా కొన్ని యిళ్ళకు ముగ్గులున్నాయి. కొన్ని యిళ్ళు అపరిశుభ్రంగా ఉన్నాయి. పందులున్న యిళ్ళముందు మధ్యలో దొలచబడిన తాటిదుంగలున్నాయి వాటి నుంచి దుర్భరమైన వాసన వస్తోంది అదే మిటో ఆమె చౌకీదారునించి గ్రహించింది. బెల్లం రసంలోని తేప! చాలామంది పిల్లలకు బట్టలులేవు. కొన్ని గుర్ర్రు వింతజంతువులా ఆమెను చూస్తున్నారు. ఓ కుర్రాడిని- ఆమె పిలిచింది. వాడినడక ఆమెకు నచ్చింది. వచ్చి ఆమెవళ్ళో కూర్చున్నాడు.

పావుగంటలో ఆమె వాళ్ళతో గోళీలు ఆడబోయింది.

ఈలోగా ముసిలాడు కూతుర్ని తెచ్చాడు.

ఓ పావుగంట ఆమె రాకను పట్టించుకోనట్టు అటుమాదలేదు.

ఆ తర్వాత ఆమె సమీపంగా వెళ్ళి- భుజంమీద చెయ్యివేసి- నవ్వింది."

"రేపట్నుంచి బంగ్లాకిరా! పని చేసుకొందువుగాని-" అంది.

ఆమెకు కొంచెం అర్థమయింది చౌకీదారు అనువదించాడు

ఆమె జవాబిచ్చేలోగానే ముసిలాడు వచ్చి దణ్ణాలుపెడుతూ- "నెంకి వంద యివ్వాలి. తిండీ బట్టా పెట్టాలి దానికి-" అన్నాడు

ప్యారీ తలూపింది. ఆ తర్వాత బంగ్లాకు వచ్చేసింది.

బంగ్లాలో వచ్చిన మార్పు గురించి రెండురోజులవరకూ విమల్ ప్రస్తావించ లేదు.

ఆ ఉదయం బ్రేక్‌ఫాస్ట్ దగ్గర అన్నాడు—

"ప్యారీ! మోడీదంపతులు వస్తున్నారు-"

"ఎప్పుడూ...? రామ్‌ప్యారీ.

పార్వతికి నాల్గురోజులు సెలవు యిచ్చి పంపుదామా?"

"ప్యారీ అతని మొహంలోకి విచిత్రంగా చూసింది.

"మా విషయం మోడీకి తెల్సు!"

"తెలిస్తే ?" ఆమెగొంతులో దాచుకుందామనుకున్న కాఠిన్యం ఉంది పార్వతి లోపల్నుంచి పాలగ్లాసులు తెచ్చింది. యిద్దరిముందూ చెరొకటి పెట్టింది.

"పార్వతీ " పిలిచింది ప్యారీ.

వెళ్ళిపోతున్న ఆమె ఆగింది.

"రేపట్నుంచి నాలుగురోజులు నీకు సెలవు-" అంటూ లెక్కపెట్టి "బుధ

వారం రా-" అంది. పార్వతికి ఆమెభాష బోధపడలేదు. ప్యారీ - "నువ్వు వెళ్ళు-" అన్నట్టు సౌంజ్ఞ చేసింది. ఆమె కదిలింది ఇంతలో ఆమె కొడుకు పరుగెత్తుకుంటూ వచ్చాడు. వాడి చెయ్యి తగిలి పాలగ్లాసు కింద పడిపోయింది. ఆ ముక్కలమీద కాలువేసి పరుగెత్తబోయాడు. పెద్దగా ఏడుపు మొదలెట్టాడు.

బిమల్ చక్కమంటూ ఆ కుర్రాడిని ఎత్తుకున్నాడు.

దూదీ, టించర్ అయిడిన్‌తో ప్యారీ వచ్చేసరికి- బిమల్ ఆ కుర్రాడిని కుర్చీలో కూర్చోబెట్టాడు అతను నీళ్ళుపోస్తుంటే పార్వతి కడుగుతోంది. అతని మొహంలో ఆదుర్దా గమనించిన ప్యారీ- ఆ ఆదుర్దా తనని యిబ్బంది పెడుతూందని గ్రహించింది.

కొడుకుని ఎత్తుకుని పార్వతి వెళ్ళిపోయింది.

ఈల్లలు పూర్చుకున్నాడు బిమల్.

"మోదీదంపతులను ఆహ్వానించేముందు నీకు చెబుతాను-" అని... "ఈ రాత్రి పైడిపాలలో తీర్థానికి వెళ్దామా? కాగడాలతో కొండజనం కొండలమీంచి దిగి రావటం చూట్టానికి చాలా బావుంటుంది-"

"కొంచెం దూరం సర్దాగా నడవొచ్చు-" అన్నాడు.

సాయంత్రం అతను తిరిగి వచ్చేసరికి ప్యారీ తయారుగా ఉంది.

పదిమైళ్ళవరకూ జీపు వెళ్ళింది. అక్కడనుంచి రెండుమైళ్ళనడక. రంగయ్య ముందునడుస్తున్నాడు. తీర్థం ప్యారీకి నచ్చింది. ఖర్జూరం తింది వ్యాపారస్తులంతా వాళ్ళకు చాలా మర్యాద చేసారు. గిరిజనులు వింతగా చూసారు ఆ హడావుడి, నడక అలసట, గాలి ఆమె మనస్థితిని సడలించాయి.

రంగయ్యను వదిలి జీపు ఇంటిమొహం పట్టింది

చలిగాలి తెలుస్తోంది. నడిచిపోతూన్న జనం రోడ్డుమీద అపుపిస్తూనేఉన్నారు. ప్యారీ సీటుమీద తలవాల్చింది. అయిదుమైళ్ళు దాటాక రోడ్డుమీద జనంలేకపోటాన్ని గమనించాడు బిమల్.

ప్యారీ!"

జవాబురాలేదు.

జీప్‌ని ఆపాడు. ప్యారీ బుగ్గమీద వేళ్ళు ఉంచాడు. ఆమెనుంచి ప్రతిస్పందన లేదు.

నక్షత్రాలు, చీకటి, చుట్టూ అడివి. జీప్ అయిడిలింగ్ శబ్దం తప్ప మరేమీ లేదు. బిమల్ మరికాస్త ముందుకెళ్ళి రెండు బుగ్గలమీదా చేతులుంచాడు తన చేతి కింద ఆమెలో కదలికలు అతనికి అర్థమవుతున్నాయి. ఆమె శరీరం అతనికి ఆహ్వాన పత్రంలా అవుపిస్తోంది. ఆ శరీరం లోపలి హృదయం గురించి అతనికి బెంగఉంది. శరీరం హృదయాన్ని జయించే అదను ఉంటుందనే అతని నమ్మకం. స్త్రీ శరీరం భౌతికంగా యిచ్చే ఆనందం అతనికి బాగానే తెల్సు, అది మానసికంగా యిచ్చే

ఆనందం పట్ల అతనివన్నీ యింతవరకూ ఊహలే!

అయిదు నిమిషాల తర్వాత ప్యారీ మృదువుగా అంది.

"నీకు యింతధైర్యం ఉంటుందని నేను అనుకోలేదు ..."

ఆ మాట బిమల్‌కి అర్థంకాలేదు. అతను ఊహించిన మాటల లిస్టులో ఆ వాక్యం లేదు. ఆగొంతు మృదువుగా వినిపించినా అతనికి కఠినంగా తాకింది.

పెదాలను బిగించి జీప్ కదిలించాడు.

బంగ్లాకు వాళ్ళు చేరేసరికి పార్వతి కనిపెట్టుకునిఉంది.

రెండురోజ్లైటుతిని. వెనకవేపు వరండాలో ఓ పుస్తంతో కూర్చుంది. ఆమె సర్వాంగాలూ చెవులుగా మారి పార్వతి గాజుల చప్పుడు మీదే ఉన్నాయి. అన్నీ సర్దేసింది కాబోలు. కొంతసేపటికి ఆ చప్పుడు ఆగిపోయింది. బిమల్ అలికిడి కూడా లేదు.

లేచివెళ్ళి బిమల్‌ను గమనించాలన్న ఆలోచన ఆమెలో ఆడుతోంది. సంస్కారమని ఆమె భావించే దేదో ఆమెను కదలనీయటం లేదు

చివరకు ఆమె లేచింది ఓ అడుగు అటు వేసింది.

బిమల్ ద్వారంలోంచి ఎదుటపడ్డాడు.

తప్పుచేసినదాన్లా కంగారుగా వెళ్ళి తన కుర్చీలో జారబడింది.

బిమల్ ఆమె దగ్గరగా నిలబడ్డాడు.

"—ప్యారీ! నన్ను మన్నించు—"

దాదాపు ఓ గంటదాకా ఆమె ఒక్క వాక్యం దాటలేదు గట్టిగానే ప్రయత్నించింది. చివరకి పుస్తకం పక్కనపెట్టి కాగితాలు అందుకుంది.

మధూ!

పార్వతిని నేను యింటికి తెచ్చాను.

వయసులో నాకన్నా ఆమె చిన్నదే అయుంటుంది నేను యింకా పోస్టు గ్రాడ్యుయేట్ చేస్తూండగా ఈమె యిక్కడ పురుషుడిని చదివేసి ఉందనుకుంటాను. స్త్రీ శరీరంలో పురుషుణ్ణి ఆకట్టుకునే దేమిటి? మగ దృష్టిని అర్థం చేసుకోడం స్త్రీగా నాకు అసాధ్యం కావచ్చు 'మగదృష్టి' గా పత్రికలూ సాహిత్యమూ అందిస్తున్న సమాచారాన్ని బట్టి 'స్తనాలు' ఆకట్టుకుంటాయనుకుంటాను. ఆ విషయకంగా నాకన్నా ఎక్కువగా మగవాడిని ఆకర్షించగలదని పిస్తోంది

నన్ను ఆమెపక్కన నించోబెట్టుకోడం నాకు తక్కువతనంగా ఉంది. అయినా బిమల్‌ని పరీక్ష పెట్టడానికి నా హృదయం మొగ్గు చూపించింది.

అది ఏ పరీక్ష?

ఈ పరీక్షయొక్క స్వరూపాన్ని నేను ఆదిలో చర్చించలేదు. ఏమిటాపరీక్ష? అంటూ చర్చించదలచుకుంటే— అది నాకా- బిమల్‌కా- అన్న ప్రశ్నగా మారిపోతోంది.

నాకే అయితే-? ఊహల్లో ఆమెనూ అతన్నీ సమీపంగా చిత్రించి దాన్ని

సహించలేక పోయాను గదా- వాస్తవంలో భరించగలనా? వాస్తవంలో భరించగలగేట్టు నా సంస్కారం నన్ను అదుపులో పెట్టిందనుకో- ఊహల్లోని దుఃఖాన్ని అధిగమించగలను గదా-" అందువలన భరించగలనా లేదా అన్న పరీక్ష నాకు నేను చేసుకుంటున్నానా?

విమల్ కే అయితే-? మా యిద్దరిలో అతను ఎవరికి ఎక్కువ ప్రాముఖ్యతను యిస్తున్నాడూ?" ఇది తేల్చుకోటానికే ఈ ప్రశ్న అన్పిస్తోంది.

ఆమెకు అతను ప్రాధాన్యతనీయగలడని నాకు ఎలా అన్పిస్తోందో నాకేతెలీటంలేదు. ఎన్నివిధాలుగా ఆలోచించానో చెప్పలేను. ఆమె నాకన్నా శారీరకోద్రేకం కలిగించవచ్చు. అయినా నాకన్నా ప్రాముఖ్యతను ఆమెకు యీయగలడా? ఇవ్వలేడనే నా వివేచన చెప్తోంది. నేను పోగొట్టుకున్నదీ- తిరిగి ఏ ప్రయత్నం చేసి పొందలేనిదీ- ఏదో అమూల్యవస్తువుకోసం తెలిసి తెలిసి పూర్తిగా వ్యర్థప్రయత్నాలు చేస్తున్నానన్న భావన- నా శరీరాంగాలను చచ్చుబరుస్తోంది. నా మెదడుకు పక్షవాతం సోకినట్లు అనిపించజేస్తోంది.

ఏమిటా అమూల్యవస్తువు? ఎందుకంత అమూల్యవస్తువయింది?

ప్రశ్నలు వేసుకోటంద్వారా జవాబులు పోగేసుకోటంద్వారా ఆ అమూల్యవస్తువుకు ఓ ఆకారంకల్పించాలనీ ఓ మూల్యం సృష్టించాలనీ- ప్రయత్నం. తద్వారా [illegible]ంగాలన్న స్పృహ! స్పృహతో చేసేదాటికీ- స్పృహకు అందకుండా జరిగేదాటికీ- పొంతన ఎక్కడుంది?

విమల్ కి యిలాంటి పరీక్షను ఒకదాన్ని నేను పెట్టాక- ఆ పరీక్షలో ఏ జవాబిస్తే అతను నెగ్గుతాడో- ముందుగానే నేను నిర్ణయించుకోవాలి గదా- అందుకు నేను చాలా ప్రయత్నించాను. ఆమె వెనక వెనకే తిరగకపోతే నెగ్గినట్టా-? ఎదురుగా ఉన్నా ఆమెవేపు అతనిచూపులు కదలకపోతే నెగ్గినట్టా-? కదిలినా వాటిలో 'వాసన' లేకపోతే నెగ్గినట్టా-? 'వాసన' ఉన్నా దానినతను చర్యగా మారకుండా అదుపులో ఉంచుకుంటే నెగ్గినట్టా-?

-ఏంచేసినా అతను నెగ్గడు.

అతని గెలుపుకీ యీపరీక్షకూ సంబంధమేలేదు. అతను నెగ్గాలీ అంటే- నా మనసు అతను నెగ్గాలని బలంగా కోరుకోవాలి. ఆ కోరికద్వారా- బలవత్తరమైన ఆ కోరికద్వారా అతను నెగ్గాడన్న భావనా సౌధాన్ని నా మనసే నిర్మించుకోవాలి. అది గాలిమేడో- నీటిమేడో- వాస్తవమయిన పునాదులమీద ఏర్పడిన మేడో- ఏదయినా సరే! అది నా మనసు స్వతంత్ర నిర్మాణమే కావాలి.

స్పృహలో ఉండే మనసు పేర్చే ఆలోచనలకు- స్పృహలో లేని మనసు పొందే అనుభూతులే పునాది. స్పృహలో లేని మనసు ఆడించే, ఆడే నాటకాన్ని నేను ఎలా గమనించగలను? గమనించటానికి మనస్తత్వంమీదనే చదువుతున్న పుస్తకాలు ఎంతవరకూ ఉపయోగపడతాయి-? గమనించినా ఆ నాటకాన్ని మార్చే శక్తి నాకు ఎలా వస్తుంది-?"

అక్కడిదాకా రాసింది ప్యారీ.

గొప్ప నిస్సత్తువుగా అనిపించిందామెకు. మంచినీళ్ళకోసం లేచి హాల్లోకి వచ్చింది. హాలంతా నిద్రపోతున్నట్టుగా ఉంది. అన్నివస్తువులూ వాటిల్లోకి అవి ముడుచుకుని ముసుగదీసుకుని పడుకుని ఉన్నట్టున్నాయి. బిమల్ గదిలోంచి నీలి కాంతి. అటు నడిచింది.

వింతజబ్బుతో పుట్టిన బిడ్డను శాస్త్రీయంగా పరిశీలించాలని నిశ్చయించుకున్న తండ్రి మనసులా ఉంది ప్యారీ హృదయం.

బిమల్‌ను చూస్తూ నిలబడింది.

కొంతసేపటికి ప్యారీకి తాను బిమల్‌ను చూస్తున్నదో- తనని తానే చూసుకుంటున్నదో అర్థంకాలేదు. ఇద్దర్నీ కలిపి చూడటంతో- ఆరోజే కొన్ని గంటలక్రితం చలిగాలిలో జీప్‌లో అదిమలే తనకు దగ్గరగా వెచ్చగా ఉండటం గుర్తువచ్చింది.

అలా ఉండే ముందు- ఆమె అతన్ని ఉద్రేకపరుస్తున్నాననే అనుకుంది. అలా అతను ఉద్రేకపడ్డాక- అతనికి శారీరకావసరం పెరుగుతుందనే అనుకుంది. అలా పెరిగాక- అతన్ని తను నివారించగలననీ నివారించాలనీ అనుకుంది. అలా వారించాక- తీరనికోరికతో ఉన్న అతను బంగ్లాకు వచ్చేసరికి పార్వతిమీద కోరికను దాచుకోలేక పోతాడనీ దాంతో అతని వాస్తవరూపం తెల్సిపోతుందనీ అనుకుంది.

అయితే- ఆమె అనుకున్నట్టు జరగలేదు.

అతన్ని ఉద్రేకపరచటంలో తానూ ఉద్రేకపడిందని గ్రహించటానికి- అయిదు నిమిషాలు పట్టింది. ఈలోగా అతనూ ఉద్రేకపడటం ఆమెకు 'ధైర్యం'గా 'తెగువ'గా అనిపించింది. అప్రయత్నంగా అనేసింది.

"నీకు యింతధైర్యం ఉంటుందని నేను అనుకోలేదు-"

అయితే- అలాంటి ధైర్యాన్ని ఆమె కోరుకుంటున్నదని బిమల్ అనుకోలేదు. ఆ ధైర్యాన్ని ఆమె మృదువుగా ప్రశ్నిస్తున్నదనీ- తన సంస్కార లోపాన్ని ఎత్తి చూపుతున్నదనీ- అతను అనుకున్నాడు. దాంతో అతను చల్లారిపోయాడు. అతను చల్లారాకనే తాను ఉద్రేకపడ్డానన్న వాస్తవం మరింతగా ప్యారీకి అర్థమయింది.

తనకు సంబంధించిన ఆ చేదువాస్తవం- ఆమెను యిబ్బందిపెట్టినా- ఆమె ఉద్రేకాన్ని పూర్తిగా చంపేయలేకపోయింది. అతని ప్రవర్తనలోని సంస్కారాన్ని ఆమె గుర్తించింది. ఆ సంస్కారానికి కారణం తనంటే ఉన్న భయమేనా? తనలోని అయిష్టం పెరిగి తాను దూరమవుతానన్న భయమే -అని తోచింది. ఆ భయానికి కారణం అతనికి తనమీదున్న ప్రేమ- అనీ తోచింది. అలా అతనికి అనుకూలంగా భావించటం వల్ల- తనలో ఆమెకు చాలా లోపాలు కనిపించాయి. ఆ లోపాలు సరిదిద్దు కుందుకూ సంస్కారయుతంగా ప్రవర్తించేందుకూ భర్తనీ పార్వతినీ డైనింగ్ హాల్లో వదిలేసి వరండాలోకిపోయింది. తిరిగి వాళ్ళదగ్గరకు పోతుంగా ఉండేటందుకు ఆమె చాలా ప్రయత్నించవలసివచ్చింది చివరకు ఓడిపోయింది. ఆ ఓటమి ఆమెకు

బాలా దుఃఖం యిచ్చింది. అలాంటి దుఃఖంలో వచ్చి బిమల్ 'సారీ' చెప్పాడు. గాయంమీద ఉప్పుపూసినట్టయింది. అప్పుడు ఆ ఉత్తరాన్ని రాసింది ప్యారీ.

తద్వారా తనని తను సమర్థించుకోవాలని ఆమె యత్నించింది. కాని ఫలించలేదు.

అంతేకాని-

తనలో కలిగిన ఉద్రేకమే- అది యింకా జీవించి ఉండటమే- తన మనస్థితిని అతనికి అనుకూలమైన భావనల్లోకి నెడుతున్నదనీ- అందుకోసమే తప్పుతనదే అనిపింప జేస్తున్నదనీ— ప్యారీ గ్రహించలేదు.

నీలిరంగు కాంతిలో— వాతావరణంలోని- తడిని పీల్చుకుని విశాలమయిన ఆ మెత్తని పరుపు చల్లగా మారిపోగా— ఒంటరిగా ఉన్న ఆ మగశరీరం వెచ్చదనం కోసం దుప్పటి కింద బిగుసుకుని పడుకుని ఉండగా- పసితనాల నిష్కల్మషాలూ యవ్వనపు నిషాలూ ఆ ముహంలో పడుగుపేకల్లా అల్లుకుపోయి కనిపిస్తూండగా —అవన్నీ ప్యారీని 'రారా' అని పిలుస్తున్నట్టూ, నీ తప్పుల్ని మేం భరిస్తాంలే అని హామీ యిస్తున్నట్టూ- స్నేహంతో చూస్తున్నట్టూ, తమ ఋజు భావాలకి విలువీయకుండా ఆమె ఋజుభావాలకోసమే వాటికి అనుకరణగానే ఊపిరి పీలుస్తున్నట్టూ-

ఆ వాతావరణమూ... ఆ బిమల్....

ఆమెను తమలోకి లాక్కున్నారు....

ఉద్రేకాల జలపాతంలో ప్యారీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. శరీరంలో నవనాడులూ ఆవేశాలకు జవజవలాడు తున్నాయి.

అయినా- ఆమె నిగ్రహం పూర్తిగా సడలలేదు ఆమె కరిగి ప్రవహించి ఉరకలెత్తి ముంచెత్తాలంటే ముందుగా ఆమె హృదయం తృప్తి చెందాలి పురుషుడు ఆమె అహాన్ని తృప్తి పరచాలి.

స్త్రీ! నీది పవిత్రమయిన ఉద్రేకం!- నీ ఉద్రేకానికి పశువుల్లో కలిగే ఉద్రేకానికి పోలికేలేదు-! నీవు పాపాలను కడిగే గంగాభవానివి! నీవు ఉద్రేకాల ప్రవాహాలలో స్వర్గానికి దారి చూపేందుకు తేలియాడే కార్తీకదీపానివి! ఉద్రేకపు వేడితో కరిగి సమస్త ప్రపంచానికీ దాహం తీర్చటానికి అనురాగపు నదిగామారే హిమవత్పర్వతానివి! నీ వెక్కడ? నే నెక్కడ-?- అంటూ ఆమె చుట్టూ కట్టుకున్న ఒక్కొక్క పొరనీ వలిచి, ఆమెను సంపూర్తిగా నగ్నం చేసి, ఆమెనో దేవాలయంగా మార్చి, శారీరకమైన మానసికమైన మలినామలినాలను మర్చి ఆమెలో తపస్సుచేయాలి! అది అప్పటి ప్యారీ అవసరం!

ఆ అవసరాన్ని గుర్తించలేదు బిమల్!

వేదన పొరలలో ఏ ఒక్కదాన్నీ వలవకుండానే— కనీసం వాటి ఉనికినైనా గుర్తించకుండానే- సరాసరిగా- ఆమె ఉద్రేకపు అగ్నినే తాకాడు బిమల్! కుదిపాడు బిమల్! ఆమెది ఓటమి కానే కాదు- గెలుపే అని నమ్మించలేకపోయాడు బిమల్! పదిరోజుల ఆకలిలో ఉన్న బిమల్- ఆమెను శారీరకంగానైనా జయించలేకపోయాడు.

ఆ తర్వాత అతను దాదాపు నగ్నంగా తన మంచం మీద గుర్రుకొట్టడం మొదలు పెట్టాడు.

బెడ్‌రూమ్ లైట్‌కూడా ఆర్పేసింది ప్యారీ.

బట్టలు కట్టుకుని వెళ్ళి వరండాలో పడకకుర్చీలో కూర్చుంది.

బయటకు చూసింది.

వెదురు ఫెన్సింగ్‌మీద ఆకాశం నల్లగా భయంకరంగా ఉంది. నిద్రగన్నేరు చెట్లమీద నిశ్శబ్దపుశబ్దం నిద్దట్లోంచి లేచినట్టుంది. చుక్కలు చిన్నవైపోయి లయమైపోతున్నట్టున్నాయి. దూరంగా లాకులమీంచి నీరుపడుతున్న చప్పుడు ఓ మారు గాలివాటుకు వినిపిస్తోంది మాయమైపోతోంది.

ఏ ఆలోచనలూ లేనిస్థితిలో ఉన్నానన్న విషయం గమనించటానికి ప్యారీకి నలభై నిమిషాలకుపైగా పట్టింది. ఎంతో బేలగా దీనంగా యీ నికృష్ట శరీరం కోసం తాను ప్రవర్తించినట్లు ఆమెకు అనిపించుతోంది. ఆ భావనకు ఆమె పేరు వెదుక్కోడంతో ఆమె ఆలోచను మొదలయాయి 'జుగుప్స' అన్న పేరు తట్టింది.

శరీరాన్ని స్వయంగా తగలెట్టేసుకుంటూంటే-

యీ శరీరమే సాధనంగా పొందిన సుఖాలన్నింటిపట్లా ఒక్కమారుగా కోరిక విజృంభించి- 'అయ్యో! అయ్యో!' అంటూ వెర్రిగా గెంతులేస్తున్నట్టై-

ప్యారీ నిశ్శబ్దంగా ఏడవటం మొదలు పెట్టింది.

మానవ ప్రాణికి ఆకలి ఆలివంటిది. నిద్ర తల్లి వంటిది.

రెండురోజుల తర్వాత మోడీ దంపతులు వచ్చారు.

బిమల్ ఉషారుగా ఉన్నాడు. తమ యిద్దరికీ రెండ్రోజులక్రితం కుదిరినది సంధి కాదనీ, ప్యారీ మారలేదనీ గమనించినట్టే లేడు.

మిస్టర్ మోడీ అన్నాడు-

"దారాలమ్మ లోవలకు వెళ్దాం-"

అంటూనే భార్యవయిపుచూస్తూ-

"ఈమెకు అలాంటివంటే గొప్పపిచ్చి. పదిహేనేళ్ళయి పెళ్ళయి నేను చెయ్యలేనిపని ఏ దేవుడయినా చేస్తాడనే ఈవిడ నమ్మకం-"

ఆమాటల్లో జోకు మొరటుగా తోచింది ప్యారీకి.

బిమల్ అతని కాలుగట్టిగా తొక్కాడు.

అతను బిగ్గరగా నవ్వుతూ-

"ప్యారీ కాలనుకున్నావా నెమ్మదిగా తొక్కుతున్నావ్? నువ్వు పిచ్చోడి లాగున్నావే- ఉన్నమాటంటే ఆడాళ్ళు ఉడుక్కుంటార్లే- అందుకోసం మనం నోరుకట్టేసుకుంటామా-?"

మిసెస్ మోడీ అంత చదువుకోలేదు

ప్యారీ చీరలగురించీ పుట్టింటి సంపదలగురించీ అదేపనిగా అడిగింది ప్యారీకి

అలాంటివి నచ్చవు. అయినా జవాబులు యిచ్చింది.

మిస్టర్ మోడీమీద ప్యారీకి అసహ్యం కలిగింది.

అతను కాకినాడలో ఉంటున్నాడు. బిమల్‌తో ఎప్పట్నించి పరిచయమో ఎలాంటి పరిచయమో ప్యారీకి తెలీదు. ఏమయినా అది ఎక్కువేనని ఆమె గ్రహించింది. మిస్టర్ మోడీ లాంటి మనుష్యులవల్లనే బిమల్‌లాంటి మనుషులు- మనుషులు కాలేక పోతుంటారని పించింది ప్యారీకి.

మర్నాటి ఉదయం జీపులో నలుగురూ బయల్దేరేసరికి పార్వతి తండ్రివచ్చాడు.

మిస్టర్ మోడీని చూస్తూనే దణ్ణం పెట్టాడు.

బిమల్‌వేపు చూస్తూ అదోలా నవ్వుతూ- అయిదురూపాయలనోటు తీసాడు. దాన్ని గొట్టంలా చుట్టి సన్నగాచేసి చెవిలోదూర్చి గుబిలి తీసాడు. దాన్ని అతనికి దూరంగా వేసాడు. హిస్టీరియస్‌గా నవ్వటం మొదలు పెట్టాడు. ముసిలి అతను నేల మీంచి తీసిదాన్ని పంచెలో నడుం దగ్గర దాచాడు.

"ఎందుకలా నవ్వుతారూ-?" పార్వతిగొంతు సర్కాస్టిక్‌గా ఉంది. నవ్వుతూనే అన్నాడు మోడీ!

"వీడోకుక్క! వీడికోపిల్ల ఉంది- పార్వతని! అదో కుక్కపిల్ల! బలే వుండే దిలే-! ఏపనిచెపితే అదల్లా చేసేది! బలే మంచిది!"

బిమల్ భయం భయంగా ప్యారీవైపు చూసాడు!

ప్యారీ దృష్టి మార్చాలని ఏదో అనబోయాడు బిమల్!

"ఎలావుంది ప్యారీ?" అడిగాడు మోడీ అతన్ని.

అతను చేతులు నలుపుకుంటూ అదోలా నవ్వుతూ-" యిక్కడే పనిచేసుకుంటోంది-"

మోడీ మరింత బిగ్గరగా నవ్వుతూ- "మరేదీ-? కనిపించలేదూ-" అంటూ అటూ యిటూ చూసాడు.

అతని ధోరణి చూస్తుంటే- పార్వతి కనిపిస్తేచాలు మీదపడిపోతాడేమో- అనిపించింది.

ఆ ఊహ ఆమెకు చాలా అసహ్యం కలిగించింది.

తను అంత చవకగా భావించగలనన్న దుఃఖం! అంతటి చవకబారు స్త్రీతో తనభర్త ఉన్నాడన్న దుఃఖం! అలాంటి చవకబారు వ్యక్తి కోసం తను అలాంటి చవకబారు స్త్రీతో పోటీపడ్డానన్నదుఃఖం! అంత చవకబారుగా ప్రవర్తించలేని తను ఆ పోటీలో ఏ విధంగానూ నెగ్గే అవకాశం లేదన్న దుఃఖం!

ఎంత నిగ్రహించు కుందామన్నా ఆమె దాచుకోలేకపోతోంది-

చవకబారు స్త్రీకోసం చవకబారుగా ప్రవర్తించేబిమల్ తనకోసం సంస్కారాన్ని ప్రదర్శించేదంతే!

"ఓ....!" అంటూ అర్థమయినట్టు బిగ్గరగా నవ్వాడు మోడీ! మిసెస్‌మోడీ భుజం చుట్టూ చెయ్యివేసి చెవిలోకివంగి ఏదో అన్నాడు. మిసెస్‌మోడీ కళ్ళలో ప్యారీ

భరించలేనిజాలి.

జీపు కదిలింది.

దారాలమ్మదోవ రెండు కొండలమధ్య ఉంది. అక్కడదాకా జీపు వెళ్ళదు.

దారలూరులో గ్రామాధికారి యింటిముందు ఆగింది జీపు. షోడవాటి కంచు గ్లాసులో నష్టగలుయిచ్చి గౌరవించాడాయన. ఓమనిషిని తోడుగా పంపాడు.

మిసెస్ మోడీకి ఆతోవగురించి చెపుతున్నాడు బిమల్.

అక్కడ పాండవులు ఉండేవారట. అక్కడ ఓ రాతిలో ధర్మరాజువాడిన కత్తి ఉందిట. అది చాలా మహిమ గలదిట. ధర్మరాజు న్యాయనిర్ణయానికి ఆ కత్తి ఉపయోగించేవాడట. దాని అంచును చేపట్టి పట్టుకుని ఎవరయినా అబద్ధం ఆడితే చేతులు తెగిపోయేవిట. లేకపోతే విష్ణు గాటుహావా పడేవి కాదుట. అశ్వత్థామ చనిపోయినట్టుగా అబద్ధం చెప్పిన ధర్మరాజు ఆ కత్తిని ముట్టుకోటానికి భయపడి పోయాట్ట. కృష్ణుడి సంహోషీంచ భీముడు దాన్ని ఆ రాతిలో దింపేసి వెళ్ళిపోయాట్ట. అయినా యిప్పటికీ ఆ కత్తిలో శక్తి ఉందని ఆ చుట్టుపక్కల వారుకలో ఉన్న నమ్మకంట. దానిని ముట్టుకుని ఎవరయినా ఏదయినా కోరుకుందే– అది న్యాయ మయిన కోరిక అయితే ఓ ఏడాదిలో నెరవేరుతుందిట. అది అన్యాయమయిన కోరిక అయితే కోరినవాళ్ళు ఏడాది తిరక్కుండా రక్తం కక్కుకుని చనిపోతారుట.

అంత ఆసక్తి చూపకుండానే అంతావింది ప్యారీ.

తోవలో ప్రకృతి సౌందర్యం చాలా బాగుంది.

తోడొచ్చిన మనిషిద్వారా చెట్టుమీంచి కల్లు దింపించాడు మోడీ. అది అయ్యాక మగవాళ్ళిద్దరూ చెరువులో యీతకు దిగారు.

సాయం వచ్చిన మనిషితో ఆడవాళ్ళు దారాలమ్మ విగ్రహం దగ్గరకువెళ్ళారు.

వాస్తవానికి అది విగ్రహంలా లేదు. పెద్ద రాయిలా ఉంది. చూడగా చూడగా అది మనిషి ముహంలా అవుపిస్తోంది. దాని పైభాగంలో కుంకం మెత్తిఉంది. రెండు పక్కలా పసుపు ముద్దలు ఉన్నాయి. ముందున్న బండరాళ్ళమీద కోడియీకలూ రక్తం వారికలూ కనబడుతున్నాయి.

మిసెస్ మోడీ మతంలో అగ్నే దేవుడు.

అయినా ఆమె హిందూ దేవుళ్ళందరికీ దండాలు పెడుతుంది. ప్రార్థిస్తుంది. తిరపతీ, పుట్టపర్తి రెగ్యులర్‌గా వెళ్తుంది.

ప్యారీకి దేవుడిగురించి చాలా ఆలోచనలున్నాయి.

దేవుడిని నమ్మేవాళ్ళంటే అమెకు చిరాకుఉంది. బొమ్మలకు మొక్కేవాళ్ళంటే చిన్నచూపు ఉంది. ఊగిపోతూ భజనలు చేసేవాళ్ళంటే ఆమెకు కంపరం. అయితే ఆమె దేవుడు ఉన్నాడనుకోటాన్ని ఖండించే స్థితిలోనే వుందిగాని లేదని విశ్వసించే స్థితిలోలేదు. ఆ స్థితికి చేరటానికి కావల్సినంత బలంగా ఆలోచించే పరిస్థితి ఆమెకు యింతవరకూ ఎదురవలేదు. నచ్చని మనుషులుచేసే పనులు నచ్చని స్థితిలోనేవుంది.

మిసెస్ మోడీ దారాలమ్మకు దండం పెడుతుంటే ప్యారీ కూడా పెట్టింది

ఆ తర్వాత వాళ్ళకు భీముడి పాదాలూ ద్రౌపది చీరా చూపించాడామనిషి

మిసెస్ మోడీకి తెలుగుకొంత అర్థమవుతుంది

ధర్మరాజు కత్తిదగ్గరకు తీసుకెళ్ళాడతను అది కత్తిలా చెక్కబడినరాయి దాని చుట్టూ ముమ్మారు తిరిగి దణ్ణంపెట్టి దాన్ని పట్టుకోమన్నాడు అతను

ముందుమోడీ పట్టుకుంది

తర్వాతదాన్ని ప్యారీ పట్టుకుంది

అప్పటికే ఆమె విపరీతంగా వణికి పోతోంది శరీరమంతా ఓ పెనుకోరికలో మాంపోయివుంది ముమ్మారు తిరిగి తనచేతినిసాచి ఆ రాతిమీద ఉంచింది

చల్లని ఆ రాయి జివ్వున లాగుతోంది

వణికిపోతూవున్న చేతుల్తో మనసుతో బాధతో ఆ రాతికత్తిని బలంగా నొక్కుతూ అనుకుంది ప్యారీ!

"నాది చాలా న్యాయమయిన కోరిక! బిమల్ సంస్కారాన్నే కాదు- బిమల్ని కూడా చంపెయ్

హలో! ఒక్క క్షణం....

మిమ్మల్ని అనుక్షణం గిలిగింతలు

పెట్టేందుకు

వచ్చే సంచిక నవలానుబంధంగా

ప్రముఖ హాస్యరచయితల—

శ్రీ ఆదివిష్ణు

—మహిళామటాష్ లోషన్

*

శ్రీ రావికొండలరావు

—మా ఇల్లు అద్దెకిస్తాం.

రెండు హాస్యనాటికలు అందిస్తోంది!!!

—ఎదురు చూడండి!

LEPAKSHI—


ప్రేమ విజయం
కాశీభట్ల భానుమూర్తి

"రాణీరుద్రమ దేవి తన చేతిలోని కత్తిని చక చకా తిప్పుతూ శత్రుసైన్యం మీదకి ఉరికినప్పుడు శత్రు సైన్యం యుద్ధం చేయటం మానేసి ఎత్తిన ఆమె చేతిలో కత్తిని చూసి" అని తక్కున పాఠం చెప్పటం ఆపేసాడు పతంజలి. విద్యార్థులకు పాఠం చెబుతూ యథాలాపంగా పక్క క్లాసువైపు చూసాడు పతంజలి. పక్కన క్లాసులో విమల పిల్లలకి పాఠం చెబుతూ వాళ్ళకివి వర్ణించటానికి బోర్డుమీద చాక్‌పీసుతో బొమ్మలు గీయసాగింది. రుద్రమదేవి కత్తిపట్టుకొని చేతిని ఎత్తింది" అని పతంజలి చెప్పినప్పుడు సరిగ్గా అదే సమయంలో విమల చాక్‌పీసు పట్టుకొని చేతిని ఎత్తింది. ఆమె పెట్టిన భంగిమకి మురిసిపోయి పాఠం చెప్పటం ఆపేసాడు పతంజలి.

చెబుతున్న పాఠం మాష్టారు తక్కున ఆపేసి స్టన్‌అయిపోయి స్టోన్‌లా నిలబడటంచూసి హెడ్‌మాష్టారు వస్తున్నారనుకుని పిల్లలందరూ లేచి నిలబడ్డారు పతంజలి క్లాసులోని పిల్లలు లేచి నిలబడటం చూసి విమల క్లాసులోని పిల్లలు హెడ్‌మాష్టారు వస్తున్నారనుకొని లేచి నిలబడ్డారు. దాంతో ఆ వెనకాల క్లాసులోని పిల్లలులేచి నిలబడ్డారు. తాము లేచి నిల బడకపోతే బాగోదని ముందుక్లాసు పిల్లలు లేచి నిలబడ్డారు. ఆఖరికి మొత్తం స్కూలుపిల్లలందరూ లేచి నిలబడ్డారు. దాంతో ఇక తప్పదని టీచర్లుకూడా నిల బడ్డారు భయం భయంగా.

ఆఫీసురూంలో కూర్చుని పేపర్ చదువుకొంటున్న చలపతికి అనుమానం వేసి పేపర్ పక్కన పడేసి లేచి కిటికీ లోనుంచి చూసాడు. పిల్లలందరూ లేచి నిలబడ్డారు అని తెలిసింది.

ఈ స్కూలు హెడ్‌మాష్టార్‌నయిన నేను రాకుండా పిల్లలు ఎలా లేచినిలబడ్డారు అని మనసులో గొణుక్కుని లేచి రౌండ్స్‌కి బయలుదేరాడు నీరసంగా.

ఒక్కొక్క క్లాసుదగ్గరకి వస్తుంటే పిల్లలు నమస్కరించి కూర్చోసాగారు. అలా మొత్తం స్కూల్ అంతా తిరిగి ఆఖరికి పతంజలి క్లాసుదగ్గరకి వచ్చాడు చలపతి.

పతంజలి క్లాసులోని పిల్లలు చలపతికి వినయంగా నమస్కరించి కూర్చున్నారు. కాని పతంజలిమాత్రం ఇంకా అలా రాయిలా నిలబడే ఉన్నాడు.

"మిష్టర్ పతంజలి." కటువుగా పిలిచాడు చలపతి.

అయితే పతంజలి ఈలోకంలో లేడు. ఊహాలోకంలో విమలతో కలిసి డ్యూయెట్ పాడసాగాడు. అందుకని చలపతి పిలుపుకి, అరుపుకి రిప్లయి ఇవ్వలేదు.

"పతంజలి నిన్నే." అని మళ్ళీ అసహనంగా పిలిచాడు చలపతి.

సాధారణంగా తెలివైన మాష్టార్లు చురుకైన లీడర్లని పెట్టుకుంటారు. ఆ లీడర్ చదువు వచ్చినా రాకపోయినా, ఆపద సమయాలలో మాష్టార్లని కాపాడటానికి పనికివస్తారు.

పతంజలికూడా తెలివైన మాష్టారే అని నిరూపించటానికి, ఆ క్లాసుకి చురుకైన లీడర్ రాజారావు చటుక్కున పతంజలి కాలుని గట్టిగా తొక్కాడు.

దాంతో విమలతో పాడేపాటని సగంలో

ఆపేసి ఊహాలోకంలోంచి అర్జంటుగావచ్చి కాలుతొక్కిన దాశారావుని తిట్టబోయి, ఆ పక్కనేఉన్న చలపతినిచూసి ఖంగుతిని, కాలర్‌సర్దుకుని ఒకవెర్రినవ్వు నవ్వాడు పతంజలి. కాని చలపతి బదులుగా నవ్వలేదు.

"మిస్టర్ పతంజలి. నీ ప్రవర్తన వాకేం నచ్చలేదు. మనసుని ఎక్కడో పెట్టుకుని పాఠం చెబుతున్నట్టున్నావు. పాఠం చెబుతూ ఆలోచనలు ఏమిటి?" కసిరాడు చలపతి.

"అదికాదు సార్. రాణిరుద్రమదేవి పాఠం చెబుతున్నానండి. యుద్ధం జరిగే సీన్ వర్ణించాలంటే కొద్దిగా ఆలో చించాలికదండి." నసిగాడు పతంజలి.

"వాక్యం వాక్యానికి మధ్య ఇలాఆలో చిస్తూ కూర్చుంటే ఈ సంవత్సరంకోర్సు పూర్తి అవ్వటానికి పాతిక సంవత్సరాలు పడుతుంది." అన్నాడుచలపతి తీవ్రంగా.

అంతెందుకు అవుతుంది సార్. ఏదో యుద్ధంసీన్ కనుక కాస్త ఆలస్యం అయింది. ఈ సీన్ ఆయిపోయిన తరువాత బండి ముందుకి లాగించేయనూ. అన్నాడు పతంజలి ధీమాగా.

సరే. సరే. ఈ సంజాయిషీలతో ఒక సంవత్సరం గడిపేసేటట్టున్నావు. పాఠం మొదలుపెట్టు ముందు. అని పతంజలిని దీవించి ఆఫీసు రూమ్‌కి బయలుదేరాడు చలపతి.

పక్కకి చూసాడు పతంజలి. విమల తనలో తానే నవ్వుకుంటోంది. ఆ నవ్వు తననిగురించే అని పతంజలికి అనుమానం వేసింది. ఆ తరువాత చలపతిమీద కోపం వచ్చింది.

అందమైన ఆడపిల్లముందు తననితిట్టి నందుకు చలపతిమీద మహాకోపంవచ్చింది చలపతి పీక నులిమేస్తే ఎలా ఉంటుంది. అని ఆలోచించాడు పతంజలి. అయితే జైలులో ఖైదీలకి పాఠాలు చెప్పుకోవలసి వస్తుందని భయపడి ఆగాడు పతంజలి.

ఇంతలో గంట గణగణలాడింది. పాఠం చెబుదామని మొదలు పెట్టబోయిన పతంజలి గంట మ్రోగడంతో ఆ ప్రయ త్నాన్ని విరమించుకొనిపుస్తకాన్ని లీడర్‌కి ఇచ్చేడు.

పతంజలి పాఠం చెప్పటం మానేసి నప్పటినుండి చుక్కాట ఆడుకొంటున్న పిల్లలు లేచి నిలబడ్డారు ఆనందంగా. ఇంతలో చలపతి వచ్చి పిల్లలచేత జన గణమన గీతాన్ని పాడించాడు. పిల్లలం దరూ భక్తిగా ఆ గీతాన్ని పాడారు. ఆ తరువాత మళ్ళీ గంట గణగణలాడింది. పిల్లలు బిలబిలమంటూ ఇళ్ళకు బయలు దేరారు. చలపతి రూమ్‌కి వెళ్ళిపోయాడు.

పతంజలి నీరసంగా స్టాఫ్‌రూమ్‌కి బయలుదేరాడు. అప్పటికే అక్కడికి శశి కాంత్, ఎడ్విన్‌రాజు, సుబ్రమణ్యం, ప్రసాదరావు వచ్చి చేరారు. అందరూ కలసి టీచింగ్‌నోట్సు వ్రాయసాగారు. ఆడవాళ్ళకి వేరే రూమ్ ఉండటం వలన వాళ్ళు వీళ్ళతో కలవరు.

ఆదేమిటి పతంజలి అలా ఉన్నావు? అని ప్రశ్నించాడు ఎడ్విన్‌రాజు.

ఏముంది ఇందాక గురుడు తిట్టాడు. దాంతో మన పతంజలి గాలితీసిన బెలూన్‌లా అయిపోయాడు. అయినా పాఠం మధ్యలో ఆలోచన ఏంట్రా పతంజలీ. అన్నాడు శశికాంత్.

ఆ ఆలోచన పాఠంగురించి కాదురా. విమల గురించి. ఆ అమ్మాయి గురించి పీడు తిట్లు తినని రోజు లేదు. కాని ఆ అమ్మాయిని ప్రేమించక మానడు. అన్నాడు సుబ్రమహ్మణ్యం.

ఒరే ప్రేమగురించి మీకేం తెలుసురా. అది అనుభవించిన వాళ్ళకే తెలుస్తుంది దానివిలువ. విమలని మొదటిచూపులోనే ప్రేమించాను. నా హృదయాన్ని ఆమెకే అర్పించాను. ఆమె "నో" అంటే నా తనువు చాలిస్తాను. అన్నాడు పతంజలి బాధగా మొహంపెట్టి.

ఇంతకీ ఆమె నో అందా? ఆతృతగా అడిగాడు ప్రసాదరావు.

నేను తనువు చాలించలేదుగా. గంభీరంగా అన్నాడు పతంజలి.

అయితే ఆమె ఒప్పుకుందా? ఆనందంగా అడిగాడు ఎడ్విన్‌రాజు.

ఇంకా నేను అడగలేదుగా. నీరసంగా బదులిచ్చాడు పతంజలి.

ఛి.ఛీ.ఈ పతంజలిగాడు ఒక వేనసగాడురా. విమలని అడిగేసి ఏదో ఒకటి తేల్చుకోవాలిగాని ఇలా నీళ్ళు కారిపోతాడేమిటిరా అసహ్యంగా అన్నాడు సుబ్రహ్మణ్యం.

ఒరే నా పరిస్థితి మీకు అర్థంకాదు. ఆ అమ్మాయిని అడుగుదామని ఇంటిదగ్గర అనుకుంటాను. క్లాసుకి వచ్చేదాకా ఆ ధైర్యం ఉంటుంది. తీరా ఆ అమ్మాయి పలకరించాక ఏ చాక్‌పీసో, డస్టరో అడిగి తీసుకుని వచ్చేస్తాను. అన్నాడు పతంజలి.

మరి ఆ చాక్‌పీస్‌నో, డస్టర్ నో. ప్రేమించక పోయావా? పీడాపోను, అయినా అంత ధైర్యం లేనివాడివి నీకు ప్రేమ ఎందుకురా అన్నాడు సుబ్రహ్మణ్యం నవ్వుతూ.

పతంజలి ఏమీ సమాధానం చెప్పలేక తలదించుకున్నాడు బాధగా.

ఒరే మనం ఒకపనిచేస్తే మంచిదని నా అభిప్రాయం. మనఅందరికీలేనిధైర్యం పతంజలికి ఉంది. చక్కగా, నీట్‌గా, మన స్కూల్‌లోనే పనిచేసే ఒకటీచర్‌ని ప్రేమించాడు. అది మనమందరం గర్వించదగ్గ విషయం. దానికి మనమందరం సపోర్టు ఇద్దాం? వాడి ప్రేమవిజయానికి మనందరం తోడ్పడదాం. అన్నాడు ఎడ్విన్ రాజు.

ఎడ్విన్‌రాజువైపు ఆనందంగా చూసాడు పతంజలి.

అయితే ఏం చేద్దామనీ నీ ఉద్దేశం. అన్నాడు శశికాంత్ అనుమానంగా.

ఏముంది, ముందుగా విమలారాణితో మాట్లాడుదాం. అన్నాడు ఎడ్విన్‌రాజు నవ్వుతూ.

నాయనా బతకలేక బడి పంతులు అన్నారు. దొరక్క దొరక్క ఈ ఉద్యోగం దొరికింది. ఇప్పుడు ఆ చండశాసనుడితో మాట్లాడి ఆ ఉద్యోగం ఊడగొట్టుకోమంటావా? అన్నాడు శశికాంత్ భయంగా. పతంజలి, శశికాంత్‌వైపు చూసి నిర్లిప్తంగా నవ్వాడు.

డియర్ ఫ్రెండ్స్ పతంజలి మన ఫ్రెండు, ఇదివరకు బలిసిన దున్నలా ఉండే మన పతంజలి నేడు బక్కచిక్కిన బల్లిలా తయారయ్యాడు. దీనికి కారణం ఆ విమల. ఆమెను మన పతంజలి అతిగాఢంగా ప్రేమించటమే. ఇలాగే మరికొద్దిరోజులు పతంజలి బాధని మనం

పట్టించుకోకపోతే నలకంత నల్లిలా తయారయి ఆ తరువాత "ఇల"లో మిగలకుండా పోతాడు. మన ఫ్రెండ్ మంచి చెడ్డలు చూడటం మన కర్తవ్యం. మన మందరమూ కలిస్తే హెడ్‌గాడిని ఒక ఊపు ఊపవచ్చు. కనుక దీనికి సమ్మతించేవాళ్ళు చేతులెత్తండి. అన్నాడు ఎడ్విన్‌రాజు.

ఎడ్విన్‌రాజు ఉపన్యాస ప్రవాహం హోరులో కొట్టుకునిపోతున్న అక్కడున్న అందరూ ఆఖరికి పతంజలితోసహా ఎడ్విన్ రాజు ఉపన్యాసం అవగానే తమకున్న రెండేసి చేతులనీ ఎత్తారు సంతోషంగా పతంజలి మొహం ఆనందంతో ఆసియా మ్యాప్ అంత అయింది.

అయితే ఫ్రెండ్స్! విమల ఈపాటికి టీచింగ్‌నోట్సు వ్రాసి ఇంటికి బయలుదేరి ఉంటుంది. మనం ఇప్పుడు ఆమెను ఫాలో అయి ఆమె అభిప్రాయం తెలుసుకొందాం. "ఆలస్యం అమృతం విషం" అని మా తాత సదాశివమూర్తి చెప్పాడు. కనుక ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా విమలని అడిగి, ఆమె అభిప్రాయం తెలుసుకోవాలి. అన్నారు శశీకాంత్ లేచి.

టీచింగ్ నోట్సులు అక్కడ పెట్టి అందరూ బయలుదేరారు సంతోషంగా.

ఆ! ఏమిటి వెళ్ళిపోతున్నారా? అని అడిగాడు చలపతి ప్రేమగా.

అయిపోయిందికదండి. వెళ్ళిపోతున్నాం. అని బదులిచ్చాడు ప్రసాదరావు.

ఆ హెడ్‌గాడికి నమస్కారాలపిచ్చి. వెళ్లేటప్పుడు మనం విష్ చేయలేదని అది జ్ఞాపకం చేయటానికి పలకరించాడు ప్రేమగా అయితే మనం ఆ ప్రేమ మాటలని పట్టించుకోనంత కుర్రటలో ఉన్నామని వాడికేం తెలుసు. అన్నాడు ప్రసాదరావు నవ్వుతూ.

ఐదుగురూ చకచక నడిచి, విమలారాణిని చేరుకున్నారు. ఐదుగురు తనని చుట్టుముట్టేసరికి విమలారాణి ఆగిపోయింది అయోమయంగా.

ఏమిటి కట్టకట్టుకుని అందరూ అడ్డు తగిలారు. అంది విమలారాణి.

చూడండి విమలగారూ. మీకు పతంజలి తెలుసుకదా. అనిఅడిగాడు శశికాంత్

ఆ, తెలియక పోవటమేమిటండి. పది రోజులబట్టీ హెడ్మాస్టర్‌గారి చేతితో, నోటితో తిట్లు తింటున్నారుకదా. అంది విమలారాణి వస్తున్న నవ్వుని ఆపుకుంటూ

అఫ్‌కోర్స్. ఆయనకి తిట్టేటప్పుడు చేయి కదిలించటం అలవాటు అనుకోండి ఆ సంగతి వదిలేయండి. ఈ పతంజలి, మన పతంజలి పవిత్రమైన భారతదేశంలో పుట్టాడు. అందునా చల్లని ఆంధ్రప్రదేశ్ నీడలో చక్కగా అందంగా పెరిగాడు తల్లితండ్రులకి ఒక్కడే కొడుకు. ఆస్తికి లోటులేదు. ఉద్యోగం ఉంది. అని చెప్పటం ఆపాడు ప్రసాదరావు.

ఇవన్నీ నాకు ఎందుకు చెబుతున్నారు అని అడిగింది విమలారాణి.

ఎందుకంటే పతంజలి మిమ్మల్ని గాఢంగా ప్రేమిస్తున్నాడు. అని పాఠం అప్పచెప్పినట్టు చెప్పి పతంజలి వెనక నక్కాడు సుబ్రహ్మణ్యం.

విమలారాణి ఆ మాటకి ఉలిక్కిపడి ఆ తరువాత సిగ్గుపడింది

మీరు ఏం చెప్పక్కరలేదు ప్రేమ వార్త వినగానే మీ బుగ్గలమీద వ్రాసిన

మందారాలే మీకు, పతంజలి అంటే ఇష్టమని చెప్పకనే చెబుతున్నాయి అన్నాడు శశికాంత్.

పంతజలి గారంటే నాకు ఇష్టమే. ఆయన నన్ను ప్రేమిస్తున్నారని నాకు ఎప్పుడోతెలుసు. అయితే ఇక్కడ ఒక చిక్కువచ్చి పడింది. చదువు అయిపోయాక, ఖాళీగా ఉండటం ఇష్టంలేక ఇక్కడ వర్కు చేస్తున్నాను. మాది హైదరాబాదు. మా వాళ్ళందరూ అక్కడే ఉన్నారు. మీకుతెలుసో, తెలియదో హెడ్ మాష్టారుగారు మాపెదనాన్నగారు. ఆయ నింట్లోనే ఉంటూ నేను ఈ ఉద్యోగం చేస్తున్నాను. అంది విమలారాణి చిరునవ్వుతో

అమ్మపుట్టిల్లు మేనమామకి తెలియదా, హెడ్‌మాష్టార్ల ప్రవేట్‌లైఫ్ టీచర్లకి తెలియదా. మాకు అన్ని విషయాలుతెలుసు. ముందుగా మీ పర్మిషన్ తీసుకుని, మీరు పచ్చజెండా ఊపుతే అప్పుడు ఆచంద శాసనుడుగారిని అడుగుదామని నిశ్చయించుకొన్నాం. అయితే ఇందులో మా స్వార్థం ఏమీ లేదండోయ్. అంటే పతంజలి మిమ్మల్ని వివాహం చేసుకొని, తద్వారా హెడ్‌మాష్టారుగారికి చుట్టం అయితే, అతని ద్వారా మేం ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు పొందటానికి ఈప్లాను వేశామని మీరనుకొంటే అదిపొరపాటే. అన్నాడు ఎడ్విన్‌రాజు.

"అలా అని ఇప్పుడు ఎవరన్నారు?" ఆశ్చర్యంగా అడిగింది విమలారాణి

అబ్బే, అనుకొంటారేమోనని చెప్పాను నసిగాడు ఎడ్విన్‌రాజు

డియర్ ఫ్రెండ్స్ మనం సమయాన్ని వృధా చేయటం మంచిది కాదు. కాలం అమూల్యమైనది, గతించినకాలం తిరిగి రాదని మామామయ్య మురళీ కృష్ణ చెప్పాడు. కనుక ఇక్కడ టైము వేస్టు చేయటం అనవసరం. పిల్లకి పిల్లాడు నచ్చాడు. పిల్లాడికి పిల్ల నచ్చింది. ఇక పెద్దవాళ్ళ అనుమతి కావాలి. అసలు పెద్దవాళ్ళు హైదరాబాదులో ఉన్నందున నకిలీ పెద్దఅయిన విమలపెదనాన్న దగ్గరికి, అదే మన హెడ్‌మాష్టార్‌ని అడిగి ఈ ప్రేమపక్షులగోల ఆపి, వివాహతంతు జరిపించమని చెబుదాం. అన్నాడు శశికాంత్.

ఏమిటి ఈవిషయంలో పతజంలిగారి కంటే నాకంటే మీరే ఎక్కువ ఖంగారు పడుతున్నట్టుంది. ఏమిటి సంగతి. అని అడిగింది విమలారాణి అనుమానంగా.

అబ్బే. ఏముంది. ఈ ప్రేమ వివాహం సక్సెస్ అయి మన స్కూల్‌లో ఒక ప్రేమ వివాహం జరుగుతే. రేపుమేం ఎవరినైనా ప్రేమించినప్పుడు ఉపయోగపడుతుందికదా అని మాఆరాటం. మీ వివాహంకై పోరాటం. అంతే అన్నాడు శశికాంత్ తడబడుతూ.

నడవండి. ఇప్పుడేవెళ్ళి మిగిలిన సంగతులు చూసేద్దాం అన్నాడు ఎడ్విన్ రాజు.

లేడికి లేచిందే పరుగు. ఈ రోజుకి మనం సాధించింది తక్కువేమికాదు. పతంజలి మనసులోని ప్రేమ సంగతి కనిపెట్టాం. అందరం కలసి కృషిచేసి ప్రేమ వివాహం జరిపించాలని నిశ్చయించుకొన్నాం విమలారాణిగారి అనుమతిని సంపాదించాం చాలు ఇంక మాటలు చాలు ఇంక ప్రయత్నాలు.

మరల రేపు ఉదయం మనము కలుసుకొందము. హెడ్‌మాష్టర్‌తో మాటలు రేపు చూసుకొందము. అని పాటలా పాడాడు సుబ్రహ్మణ్యం.

అయితే నేను వెడతాను. చీకటిపడుతోంది అని చెప్పి, పతంజలికేసి చూసి కొంటెగానవ్వి, ఇంటికి బయలుదేరింది విమలారాణి హుందాగా.

ఆ నవ్వుకి మనవాడు స్పృహతప్పి పడిపోయాడేమో చూడండిరా. అన్నాడు శశికాంత్. అప్పటికే పతంజలి స్పృహతప్పి పడిపోయి ఉన్నాడు.

పెళ్ళి మాటలకి వీడిని తీసుకొని రావటం అనవసరం. మాట్లాడిందీలేదు. ఏమీలేదు. దర్జాగా స్పృహ మాత్రం తప్పాడు. అని విసుక్కొన్నాడు ప్రసాదరావు.

ఏమనుకొని ఏం లాభం. వీడినిరిక్షాలో వేసుకొని వీడి ఇంటిదగ్గర దించి మనం మన ఇళ్ళకి చేరుకొందాం రేపు మిగిలిన విషయాలు చూసుకొందాం. అన్నాడు ఎడ్విన్‌రాజు. నలుగురూకలసి పతంజలిని రిక్షాలోవేసుకొని బయలుదేరారు.

పతంజలి స్పృహతప్పిపడిపోగానే ఒక షోడాబండివాడు ఆశగా రాబోయాడు కాని నలుగురూకలసి పతంజలిని రిక్షాలో తీసుకొనిపోగానే వాడు స్పృహతప్పి పడిపోయాడు.

o o o

ఏమిటి అందరూకట్టకట్టుకుని వచ్చారు క్లాసులు ఏమైపోతాయి. పిల్లలు ఏమైపోతారు. వెళ్ళండి. వెళ్ళి పనిచూసుకోండి. అన్నాడు చలపతి ఆయాసపడిపోతూ.

ఒకమాట మీకు చెప్పిపోదామని. నసిగాడు ఎడ్విన్‌రాజు భయంగా

ఒక్కమాట చెప్పటానికి ఇంతమందా. అయినా చెప్పేదేదో సాయంత్రంస్కూలు విడిచిపెట్టాక చెప్పవచ్చుకదా. సరే వచ్చేసారుగా చెప్పండి. అన్నాడు చలపతి చిరాగ్గా.

ఏమీ లేదండి మీకు పతంజలి తెలుసుకదా. అన్నాడు ప్రసాదరావు.

ఏ పతంజలి అసహనంగా అడిగాడు చలపతి.

నాల్గవతరగతి ఏ సెక్షన్ పతంజలి. అని వివరించాడు శశికాంత్.

తెలియకపోవడమేమిటి. మీ వెనకాలే ఉన్నాడుగా. అన్నాడు చలపతి.

మీకు విమలారాణి తెలుస్నుదా. అని మళ్ళీ అడిగాడు ప్రసాదరావు.

మీ ఉద్దేశ్యం ఏమిటి. ఒక్కొక్కళ్ళ పేర్లుచెప్పి, వాళ్ళు తెలుసా, వీళ్ళుతెలుసా అని అడుగుతున్నారు. నా జ్ఞాపకశక్తి పరీక్షిద్దామనా, పని ఎగగొడదామనా. కసిరాడు చలపతి.

అడిగినదానికి చెప్పండి. విమలారాణి తెలుసా. అసహనంగాఅడిగాడు శశికాంత్

తెలుసు నాలుగవతరగతి 'బి సెక్షన్.' అన్నాడు చలపతి చురచుర చూస్తూ.

ఈ పతంజలి ఆ విమలారాణిని ప్రేమించాడు. అన్నాడు ఎడ్విన్‌రాజు.

వాట్ గట్టిగా అరిచాడు చలపతి. ఆ అరుపుకి స్కూలు దదదదలాడింది.

అలాగే విమలకూడా పతంజలిని ప్రేమించింది. అని మరోబాంబు పేల్చాడు ఎడ్విన్‌రాజు. పతంజలి వాళ్ళు మాట్లాడేది తనసంగతి కానట్లు గోడలవంక చూడసాగాడు.

ఇది పవిత్రమైన స్కూలు అనుకుం టున్నారా? పబ్లిగ్‌పార్క్ అనుకుంటు న్నారా? పతంజలిని ఈ క్షణంనుంచే తీసేస్తున్నాను. అన్నాడుచలపతివిసురుగా

నో ఇది అన్యాయం. నా ప్రశ్నకి సమాధానం చెప్పండి. ఎవరైనా వచ్చి మీ రెండుచెంపలనీ టపటపా వాయించి పడేస్తే ఒక చెంపకి కాపడం పెట్టుకుం టారా? అని అడిగాడు శశికాంత్.

ఇప్పుడు అది ఎందుకు. అయినా నన్నుకొట్టేదెవరు? అనిఅడిగాడు చలపతి.

ముందు నేను అడిగినదానికి చెప్పండి. అసహనంగా అడిగాడు చలపతిని, శశి కాంత్. పతంజలికి కాస్త ధైర్యం వచ్చి చలపతికేసి చూడసాగాడు.

రెండుచెంపలకీ కాపడం పెట్టుకుం టాను. అన్నాడు చలపతి.

అలాగే పతంజలి ని విమల, విమలని పతంజలి పరస్పరం ప్రేమించుకున్నారు. ఇప్పుడు మొత్తం తప్పు అంతా పతంజలి మీదవేసి, ఆమెని ఈ స్కూలునుంచి తీసేస్తానని బెదిరిస్తున్నారు. విమలని ఏమీ చేయలేరు. ఎందుకంటే విమల మీ తమ్ముడి కూతురు. అందుకని స్వార్థ బుద్ధితో ఆలోచించి ఈ చర్యకి పాల్పడు తున్నారు. అన్నాడు తీవ్రంగా.

విమల నాతమ్ముడి కూతురని మీకెలా తెలుసు. ఖంగారుగా అడిగాడు చలపతి.

ఆకాశవాణి చెప్పింది. పతంజలిని తీసేయటం అన్యాయం. అలా అతనిని తీసేస్తే పరిస్థితి తీవ్రంగా ఉంటుంది. ఆలోచించుకోండి. అని బెదిరించాడు ప్రసాదరావు.

ఏమిటయ్యా బెదిరిస్తారు. ఇదిస్కూలు ఇక్కడ ప్రేమలు పనికిరావు. బుద్ధిగా పాఠాలు చెప్పుకుంటే చెప్పుకోమనండి. లేదా పొమ్మనండి. అన్నాడు చలపతి విసుగ్గా.

విమలగారి పెద్దలు ఇక్కడ లేరు కాబట్టి మీతో మాట్లాడవలసి వస్తోంది చిరాగ్గా. వాళ్ళు వాళ్ళు ఉంటే వాళ్ళతోనే డైరెక్టుగా మాట్లాడేద్దుము. అన్నాడు సుబ్రహ్మణ్యం.

ఇక్కడ విమలకి ఉన్న ఏకైక పెద్ద దిక్కుని నేనే. ఇప్పుడప్పుడే మా విమ లకి పెళ్ళి చేయదలచుకోలేదు. చేసినా పతంజలిలాంటి వాడికి చస్తే చేయం. అన్నాడు చలపతి.

పతంజలికి ఏం తక్కువ సార్. కన్ను వంకరా? కాలువంకరా? అడిగాడు శశి కాంత్.

మొత్తం మనిషే వంకరయ్యా. ఆడ పిల్లల వెనకపడుతూ, ఇలా అల్లరిచిల్లరిగా తిరిగేవాడు ప్రేమకిఅర్హుడేమోకాని, పెళ్లికి అనర్హుడు అన్నాడు చలపతి.

తప్పుసార్ ఆడపిల్లల వెనుక పడ లేదు. ఒకేఒక ఆడపిల్ల వెనుక పడ్డాడు.

అదీ మీ విమల. ఇతనికి ఏంతక్కువ సార్. ఆస్తిఉంది. అందంఉంది. చదువు ఉంది. ఆస్తి ఉంది. ఓహో ఇది చెప్పే సేనుకదూ. ఇన్ని ఉన్న పతంజలికి ఏం తక్కువసార్. మరేఆడపిల్ల తండ్రి అయినా అయితే గభాలున ముందుకి ఉరికి మరి ఒప్పుకుంటాడు. అన్నాడు ఎడ్విన్‌రాజు.

"అలా గభాలున ఉరికే వాడిని పట్టు కోండి." అన్నాడు చలపతి వేళాకోళంగా

"అలాపట్టుకోవాలంటే ఈ ఊరిలో

ఉన్న వందమంది ఆడపిల్లల తండ్రులని పట్టుకోవాలి. కాని వాడు ప్రేమించింది మాత్రం విమలని" అన్నాడు ప్రసాదరావు ముందుకివచ్చి.

"ఆస్థి ఏమాత్రం ఉంది?" వ్యంగ్యంగా ప్రశ్నించాడు చలపతి.

"బోల్డంత. మీకు కాకి తెలుసా?" అని అడిగాడు సుబ్రహ్మణ్యం.

"ఏ కాకి." ఆశ్చర్యంగా అడిగాడు చలపతి.

"ఏకాకి" కాదు. కావు కావుమనే కాకి. అని బదులిచ్చాడు సుబ్రహ్మణ్యం.

"తెలుసు." అన్నాడు చలపతి అయోమయంగా.

"ఆ కాకిని ఎంగిలి చేత్తో కూడా కొట్టకుండా సంపాదించాడు పతంజలి వాళ్ళనాన్న. కాకినాడలో ఉన్న వాళ్ళ పొలం అమ్మేస్తే బొంబాయి కొనేయవచ్చు." అన్నాడు సుబ్రహ్మణ్యం.

"అంత ఆస్థి ఉంటే విమలకన్నా అందగత్తెనే చేసుకోవచ్చు కదా." అన్నాడు చలపతి.

"విమల అందం గురించి మీకేం తెలుసు. నాకళ్ళతో చూడండి అన్నాడు పతంజలి.

"ఈ వాదనలన్నీ అనవసరం. విమలని పతంజలి కిచ్చి వివాహం చేయటమనే ప్రశ్నేలేదు. మీరు వెళ్ళి క్లాసుల్లో కూర్చోండి. టైము వేస్టు చేయకండి." అన్నాడు చలపతి.

"సార్. మీరు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. విమలది, పతంజలిది ఈ నాటి బంధం కాదు. ఏడేళ్ళ నలభై తొమ్మిది జన్మలఅనుబంధం. ఏడడుగులు కలసి నడుస్తే వారు ఏరవుతారంటారు. స్టాఫ్‌రూమ్ నుంచి క్లాసుకి, క్లాసు నుంచీ స్టాఫ్‌రూమ్‌కి ఇప్పటికి ఏడువందల సార్లు కలసి నడచారు. అంటే నాలుగువేల ఎనిమిది వందల సార్లు కలసి నడిచారు." అన్నాడు ప్రసాదరావు.

"నువ్వు లెక్కలలో పూర్ అని నాకు ఇప్పుడు తెలిసింది. రేపు నీ లెక్కల క్లాసులో ఒకసారి గుర్తుచేయి వెరిఫికేషన్ చేయాలి." అన్నాడు చలపతి కోపంగా.

"సార్. సమస్యని పక్కదారి పట్టించకండి." అన్నాడు సుబ్రహ్మణ్యం కోపంగా.

"ఏమిటయ్యా బెదిరిస్తున్నారు. ఈ పెళ్ళి జరగదు. మీరు మీ మీ క్లాసులలోకి వెళ్ళికూర్చుంటే కూర్చోండి. లేదా బయటకి పొండి." అని కసిరాడు చలపతి.

"సార్. పుండుమీద కారం చల్లుతున్నారు. ఈ సమస్య తేలకపోతే ఈ క్షణంనుంచే సమ్మెమొదలు పెడతాం. అప్పుడు దిగివస్తారు." అని అరిచాడు ప్రసాదరావు.

"ఏమిటయ్యా బెదిరిస్తున్నారు. ఇది గవర్నమెంట్ స్కూలు కాదు. ప్రయివేటుస్కూలు. ఒకటైపు అవ్ కాన్వెంట్ మీరు సమ్మెచేస్తే మీఐదుగురినీ పీకిపడేసి వేరేవాళ్ళని పెట్టుకొంటాను. ఈ సారి ప్రేమా, పెళ్ళి అనని ముసలివాళ్ళని పెట్టుకొంటాను." అన్నాడు చలపతి సీరియస్‌గా.

"ముసలి వాళ్ళకోసనే ప్రేమలు ఎక్కువసార్. మన ఆడముసలి టీచర్లనీ క్షేమంగా [illegible]చుకోలేదా సార్. వాళ్ళు ఏం పాపం చేసారుసార్."

అన్నాడు ఎడ్విన్‌రాజా.

"ఒరే ఎడ్విన్‌రాజా. ఆయన అంత సీరియస్‌గా మాట్లాడుతుంటే నీ వేళాకోళాలు ఏమిటి. బెదిరించటం ఆయనకే మేమిటివచ్చు. మనల్ని తీసేస్తే మనంత బాగా చెప్పగల టీచర్లు ఎవరు వస్తారో చూద్దాం. అప్పుడే తేలుద్దాం." అన్నాడు ప్రసాదరావు తీవ్రంగా.

"ఒరే. నాకోసం మీ జీవితాలని బలి చేసుకోవద్దు. నాది పాపపుజన్మ. ఈ జన్మకి విముక్తి నాకుదక్కదు. సైంధవుడు అడ్డుపడితే ప్రేమికుడి పొట్లు చెప్ప తరమా? మీ ఉద్యోగాలు పోవటం నాకు ఇష్టం లేదు. ఏ ఊరి బయటో కూర్చుని విరహాగీతాలు పాడుకొంటాను. చిరిగిపోయిన శాలువలు ఉంటే ఇవ్వండి బుజాన వేసుకొంటాను." అన్నాడు పతంజలి.

"ఈయన పెత్తనం ఏమిటిరా? మనం డైరెక్టుగా అసలు వాళ్ళని కన్విన్స్ చేద్దాం. వాళ్ళు ఈ ప్రేమ వివాహానికి ఒప్పుకొని తీరతారు." అన్నాడు శశికాంత్ ధీమాగా.

"ఇతని మీద చెడుగా నేను చెబుతాను. అప్పుడు వాళ్ళు ఎలా ఒప్పుకొంటారో చూస్తాను. నామాటకాదని వాళ్ళు ఏ నిర్ణయమూ తీసుకోరు." అన్నాడు చలపతి హుందాగా.

"అలా మీరు ఇతని మీద చెడుగా చెబితే, మేంమీగురించి చెడుగా కరస్పాండెంట్ గారితో చెబుతాం. అప్పుడు మీ పని కుడితిలో పడ్డ ఎలుకలా అవుతుంది." అన్నాడు ప్రసాదరావు.

'అంటే సైమలుగారితో చెబుతారా?' కోపంగా అడిగాడు చలపతి.

"అనేకదా దాని అర్థం." అన్నాడు శశికాంత్ నవ్వుతూ.

"అయితే నేను ఆలోచించుకోవాలి." అన్నాడు చలపతి.

"పెళ్ళిగురించేనా, ఇంకా ఆలోచన ఎందుకు" అన్నాడు శశికాంత్.

"పెళ్ళి గురించికాదు మిమ్మల్ని [illegible] గురించి ఎందుకు తీసేయ[illegible] [illegible] మీ ప్రవర్తన నాకునచ్చలేదు. [illegible] మిమ్మల్ని తీసేసినట్టు నోటీసు వస్తుంది సంతకం పెట్టిపంపించండి. మీ [illegible] నేను వదలేను. దట్సాల్." అన్నాడు చలపతి ఒక నిర్ణయానికివచ్చి.

"ఈ" భగీరథ భార్గవపురం"లో మీది ఒక్కటే స్కూలు కాదు. చెప్పుకొనే వాడికి అరవైనాలుగు స్కూల్స్. తీసేస్తేమాకేం భయమా వేరేస్కూల్‌కి పోతాం." అన్నాడు ప్రసాదరావు.

"ఒరే. నాగురించి మీరందరూ వర్రీ కాకండి. నాది దురదృష్ట జాతకం. మీరు ఇప్పటివరకు సహకరించారు. నాకు అదేచాలు. నడవండి క్లాసులలోకి" అని తనమిత్రులకి చెప్పి. "సార్! నాగురించి వీళ్ళని తీసేయకండి, అలాగే ప్రేమ గురించి నన్ను తీసేయకండి. ఇకమీద ప్రేమా, దోమా అనకుండా బుద్ధిగా పాఠాలు చెప్పుకొంటాను." అనిచలపతికి క్షమాపణ చెప్పి బయటకి నడిచాడు పతంజలి. చలపతి మొహంలోకి సంతోషం ప్రవేశించింది.

అసలైనవాడే జారుకొనేసరికి, చేసేది లేక మిగిలిన నలుగురూ బయటకి నడిచారు. చలపతి గర్వంగా మీసాలు ఎగదువ్వి. పేపరులో తలదూర్చాడు హుషా

రుగా.

"ఛి. ఛీ. వీడంత బుద్ధితక్కువవాడు ప్రపంచంలో మరొకడు ఉండడు. మరొక్క నాలుగు డైలాగులు ఘాటుగా ఉంటే ఆ చలపతి దిగివచ్చేవాడే ఇంతలో వీడు నీరుకారిపోబట్టి వాడు పైమెట్టుకి ఎక్కాడు. వీడిని తన్నినా బుద్ధిరాదు. వీడి గురించి మాట్లాడి అనవసరంగా మనం హెడ్మాష్టారిదృష్టిలో వెధవలంగా మిగిలాం." అన్నాడు శశికాంత్ ఘమఘమలాడుతూ.

'తప్పు వీడిదికాదు. మనది. వీడు ప్రేమిస్తే మనం పట్టించుకోవటం మన తప్పు. వాడి ఖర్మానికి వాడిని వదిలేయవలసింది. ఇప్పుడు వీడుబాగానే ఉంటాడు ఆ చలపతి బాగానే ఉంటాడు. ఆ అమ్మాయి బాగానే ఉంటుంది. మధ్యలో మనం ఇరుక్కున్నాం." అన్నాడు ప్రసాదరావు.

"ఒరే. మిత్ర ద్రోహులూ. నాలో ఎన్ని అగ్నిపర్వతాలు పేలబట్టి ఆమాట అన్నానో. ఎన్ని సముద్రాలు పొంగబట్టి ఆ క్షమాపణ అడిగానో మీకు తెలియదు. నామూలంగా మీఉద్యోగాలు ఊడతాయని ఫలితంగా మీరు ఈ "భగీరధభార్గవపురంలో" నిరుద్యోగులుగా మిగులుతారని భయపడి మనసుని చంపుకొని మమతతెంచుకొని, ప్రేమదాచుకొని పెళ్ళి ఆలోచన మానుకొని ఆ క్షమాపణ అడిగాను. తప్పయితే క్షమించండి." అన్నాడు పతంజలి దీనంగా.

"సరే జరిగినదేదో జరిగింది. ఇక ఆరూట్లో మనం విజయం సాధించలేం. అసలు పెద్దలని కలుసుకున్నా, ఈ చలపతి చెడగొట్టేస్తాడు. కనుక చలపతి ద్వారానే మనం ఈ పెళ్ళి జరిపించాలి. దానికి మార్గం ఆలోచించాలి." అన్నాడు శశికాంత్.

"అది సరేగాని ఒరే సుబ్రహ్మణ్యం. ఈ పతంజలిగాడికి బొంబాయిని కొనేసేటంత ఆస్థి ఎక్కడిదిరా? నాకు తెలియక అడుగుతాను." అన్నాడు ప్రసాదరావు నవ్వుతూ.

"బొంబాయి కొనటానికి పెద్ద ఆస్థి కావాలేంట్రా. రూపాయో రెండు రూపాయలో ఉంటుంది. ఆమాత్రం డబ్బులు లేవావీడిదగ్గర." అన్నాడు సుబ్రహ్మణ్యం విసుగ్గా.

"ఏమిటి బొంబాయి అంత చవక అయిపోయిందా. నాకు తెలియనే తెలియదు. నేను ఈమధ్య పేపరు చూడటం లేదు." అన్నాడు ప్రసాదరావు.

"వాడు అడగటానికి, నువ్వు చెప్పటానికి సరిపోయింది. వాడనేది వంటింట్లో కిరసనాయిల్ కొట్టు కొనే బొంబాయి. అర్థంఅయిందా. అని అడిగాడు శశికాంత్ చిరాగ్గా.

"అయితే ఇక్కడ ఎందుకు. ఎవరి క్లాసులలోకి వాళ్ళుపోదాం. అసలైనవాడే వద్దంటుంటే మనం పట్టుకొని వేలాడటం ఎందుకు. అన్నాడు ఎడ్విన్ రాజు.

"నాకు ఒకప్లాను తట్టిందిరా. అన్నాడు శశికాంత్ సంతోషంగా.

"వద్దురా. బాబువద్దు. ఏ ప్లానులూ భరించే ఓపికలేదు. అయినా పాఠాలు చెప్పుకొనే వాళ్ళం మనకి ప్రేమలెందుకురా, దండగ్గా" అన్నాడు సుబ్రహ్మణ్యం భయపడుతూ.

"ఒరే మనలది అందరిలాంటి ప్లానులు కాదు. మనం అందరిలాంటి టీచర్లమూ కాము. మన "దేహాంతకుడు" కాన్వెంటుకి "భగీరధ భార్గవపురం"లో మంచి పేరు ఉంది. ఇప్పుడు ఈ ప్రేమ వివాహం కూడా సక్సెస్ అయితే మన కాన్వెంట్ కి తిరుగు ఉండదు. కనుక మనం నేను చెప్పేప్లానుని అనుసరిస్తే విజయం సాధిస్తాం. అన్నాడు శశికాంత్ ధీమాగా.

"వద్దన్నా మానేటట్టులేవు. సరే చెప్పేదువు." అన్నాడు ఎడ్విన్‌రాజు.

"మీ చెవులిలాపడేయండి." అన్నాడు శశికాంత్. అందరూ తమ తమ చెవులని శశికాంత్ దగ్గరపడేసారు. ఆ చెవులలో ఏదో చెప్పాడు శశికాంత్. ఆ ప్లాను విన్న నలుగురి మొహాలలోకి ఆనందం ప్రవేశించింది. ఆ ప్లానులోని లోటు, పాట్లు చర్చించి దానికి ఒక రూపం ఏర్పరచి ఐదుగురూ ఆనందగా క్లాసులలోకి బయలుదేరారు.

ం ం ం

"ఏమిటయ్యా ఇది. మీరు చేసేది ఏమన్నా బాగుందా. అసలు మన కాన్వెంట్ కి మంచిపేరు రావటం మీకు నచ్చదేమిటయ్యా." అని అడిగాడు చలపతి కోపంగా.

ఐదుగురూ చేతులు కట్టుకొని వినయంగా నిలబడి ఉన్నారు.

"ఏమిటి మాట్లాడరేం. మిమ్మల్నే అడిగేది." అన్నాడు చలపతి చిరాగ్గా.

"మేం ఏం చేసామండి." అమాయకంగా అడిగాడు శశికాంత్.

తెలియనట్టు అడిగి నాకు కోపం తెప్పించకండి. మిష్టర్ శశికాంత్. నువ్వు నిన్న సినిమాహాలులో సిగరెట్లుతాగావా?" అని అడిగాడు చలపతి కోపంగా.

"సిగరెట్లు కాదండి. ఒకటే తాగలేదండి. పీల్చాను." అన్నాడు శశికాంత్.

"నువ్వు ఎన్నితాగితే నాకు ఎందుకు, ఎన్ని పీలిస్తే నాకు ఎందుకు. నిన్న హాలులో పొగత్రాగుతుండగా పోలీసులు పట్టుకొంటే ఏమనిచెప్పావు." అని అడిగాడు చలపతి.

"ఏమని చెబుతానండి. ఈ కాన్వెంట్ లో పనిచేస్తున్నాననిచెప్పి మీ పేరు చెప్పానండి. దెబ్బకి వదిలేసారు పోలీసులు." ఆనందంగాచెప్పాడు శశికాంత్.

"మిష్టర్ ఎడ్విన్‌రాజూ నిన్న లైటు లేకుండా సైకిలు తొక్కుతుంటే పోలీసు నిన్ను పట్టుకొన్నప్పుడు ఏమనిచెప్పావు" అని అడిగాడు చలపతి అసహనంగా.

"ఏమని చెబుతానండి. ఈ కాన్వెంట్ లో పని చేస్తున్నాననిచెప్పి, మీ పేరు చెప్పానండి. దెబ్బకి వదిలేసారు పోలీలు" ఆనందంగా చెప్పాడు ఎడ్విన్‌రాజు.

"మిష్టర్ ప్రసాదరావు నిన్న నువ్వు రాంగ్ సైడులో సైకిలు తొక్కుతుంటే, పోలీసులు పట్టుకొన్నప్పుడు ఏమని చెప్పావు." అని అడిగాడు చలపతి పళ్ళు కొరుకుతూ.

"ఏమని చెబుతానండి. ఈ కాన్వెంట్ లో పనిచేస్తున్నాననిచెప్పి మీ పేరు చెప్పానండి. దెబ్బకివదిలేసారుపోలీసులు" నవ్వుతూ చెప్పాడు ప్రసాదరావు.

"మిష్టర్ సుబ్రహ్మణ్యం అండ్ మిష్టర్ పతంజలి. నిన్న మీ రిద్దరు సైకిల్ మీద వస్తుంటే, డబుల్స్ ఎక్కారని పోలీసులు పట్టుకొంటే ఏమని చెప్పారు." అని అడిగాడు చలపతి.

"ఏమని చెబుతామండి. ఈ కాన్వెంట్‌లో పనిచేస్తున్నామని చెప్పి. మీ పేరు చెప్పామండి. చెప్పాకి వదిలేసారు పోలీసులు." ముక్తకంఠంతో చెప్పారు ఇద్దరూ.

చలపతి కోపంగా పళ్ళు కొరుక్కొని, బిల్లిగుద్దారు.

"మిమ్మల్ని ఐదుగురినీ తీసేస్తాను అప్పుడు." అన్నాడు చలపతి కోపంగా.

"అప్పుడు ఈ కాన్వెంట్‌కి మాజీ దీక్షగా ఇంకా అభ్యాది చేస్తాం." అన్నాడు ప్రసాదరావు.

"ఇది బ్లాకు మెయిల్." అన్నాడు చలపతి చేసేది లేక.

"మీరు ఏమనుకొన్నా నాకు అభ్యంతరం లేదు. అయినా ఏమిటి సార్, ప్రేమించుకొన్న ఒక జంటకి పెళ్ళి చేయమని అడిగారంతే కదా పెళ్ళి చేసి చిలక గోరింకల్లా ఆ దంపతులు ఇద్దరూ హాయిగా జీవిస్తుంటే చూడటానికి ఎంతో బాగుంటుంది. మీరు ఏ మాత్రం సందేహించకుండా ఈ పెళ్ళికి ఒప్పుకోండి సార్." అన్నాడు శశికాంత్ ప్రాధేయపడుతూ.

"అది కాదయ్యా బాబూ. నా పరిస్థితి అర్థం చేసుకోండి. అవిమల కంటే వయసులో పెద్దదయిన కూతురు నాకు ఉంది. దాని పెళ్ళికాకుండా:" అని నసిగాడు చలపతి దీనంగా.

"అదా సార్. మీకెందుకు సార్ దానికి చింత. ఈ శశికాంత్ ఉన్నాడు మీ వెంట. నాకు ఉద్యోగం వచ్చినా పెళ్ళి గురించి పట్టించుకోవడం లేదు ఇంట్లో వాళ్ళు. మీ అమ్మాయినే చేసుకొంటాను. అన్ని విధాలా లాభం నాకు." అన్నాడు శశికాంత్ ముందుకి వచ్చి.

"నీకు ఆస్తి ఎంత ఉంది." అనుమానంగా అడిగాడు చలపతి.

"ఈరోజుల్లో ఆస్తి ఏమిటి సార్. ఒక్క భాగ్యలక్ష్మి లాటరీ టిక్కెట్టు కొంటే రేపే పెండ్లికి లక్షాధికారిని. అయినా మీ ఆస్తి నా ఆస్తి కాదా సార్." అన్నాడు శశికాంత్.

"సార్. పనిలోపని మీకు మరో ముగ్గురు కూతుళ్ళుంటే చెప్పండి సార్ పెళ్ళికి మేం ముగ్గురం కూడా రెడీగానే ఉన్నాం." అన్నారు ప్రసాదరావు ముందుకి వచ్చి.


"ఈ పెళ్ళికి ఒప్పుకున్నాక కూడా ఇక్కడే నిలబడతారేం. క్లాసులకి వెళ్ళండి. పిల్లలందరు చూస్తూ ఉంటారు. మిగిలిన విషయాలు తరువాత మాట్లాడుకొందాం." అన్నాడు చలపతి. ఐదుగురు చలపతి కాళ్ళమీదపడి దీవెనలు పొందారు.

"ప్రేమకే విజయం. దానికి లేదు అపజయం" అని నినాదాలిచ్చి అక్కడ నుంచి బయలుదేరారు ఐదుగురూ. చలపతి ఆనందంగా పేపర్లో తలదూర్చాడు.

విషయాలని తలచుకుంటూ పతంజలి. చలపతి కూతుర్ని తలచుకొంటూ శశికాంత్. తమకి కాబోయేవాళ్ళు ఎవరా అని ఆలోచించుకుంటూ ఎడ్విన్‌రాజా, ప్రసాదరావు, సుబ్రహ్మణ్యం ఎవరి క్లాసులకి వాళ్ళు బయలుదేరారు ఆనందంగా. O

"హాస్య బ్రహ్మ" శ్రీ యర్రంశెట్టి సాయిగారికి ఈ చిరుకానుక అంకితం.

— రచయిత



వి. సుబ్బారెడ్డి

నీజన్మధన్యం

'ఏమ్మా మల్లీ ! ఏమిటే అంత విచారంగా ఉన్నావ్ ?"

మల్లి దగ్గరనుండి జవాబురాలేదు. దిగులుగా తల్లి-ముఖంలోకి చూసింది.

"ఏమిటి తల్లీ నీ బాధ ? నాతోకాక ఎవరికి చెప్పుకుంటావమ్మా ? నీ మనసులో ఏముందో చెప్పినీ బాధను నన్ను కూడ పంచుకో నియ్యమ్మా !"

"నాకు భయమేస్తుందమ్మ" మెల్లిగా అంది మల్లి.

"భయమా ? ఎందుకు ?"

"మన ప్రక్క రోజీలేదూ ? అది ఏమిటేమిటో వాగిందమ్మా. దానిమాటలు విన్నప్పటినుండి నా ఆనందమంతా నీళ్ళుకారిపోయి నా మనసంతా వికలమయి పోయిందమ్మా !"

"ఈ వయసులో నువ్వుహాయిగా, ఆనందంగా, ఈ ప్రపంచంలోని అందాలన్నీ నీకోసమేనన్నట్లు నిర్లక్ష్యంగా గడపాలి. ఎవరో ఏదో అన్నారని విచారించవలసిన అవసరమేలేదు. అసలింతకీ ఆ రోజీ ఏమన్నదేమిటి ?"

"అది నాకంటే పెద్దది కదా అదీకాక నా కంటే అందంగా ఉంటుందన్న గర్వం కూడాదానికి. నేను నిన్నకాక మొన్నకళ్ళు తెరిచానట గబగబ ఎదిగి కూర్చున్నానట. ఈ లోకం గురించి, ఈ మనుషుల గురించి అంతా తనకే తెలిసినట్లు మాట్లాడుతుంటెప్పుడూ. ఇంతకు ముందు నన్ను చూసి 'ఏమే మల్లి అంతలావున తుళ్ళి పడుతున్నావ్ మహా

అందగత్తెననుకొని మిడిసిపోతున్నావేమో ఈ మిడిసిపాటెంత కాలంలే ఎవరో వచ్చి నిన్ను బలవంతంగా లాక్కుపోయి నలిపి నాశనం చేస్తారు. అప్పుడు మీ అమ్మ కాదు గదా, నిన్ను పుట్టించిన దేవుడు కూడ నిన్ను రక్షించలేడు' అంటూ ఇంకా ఏమేమిటో వాగింది. అది చెబుతుందేమిటో నాకు సరిగా అర్థంకాలేదు. వివరంగా చెప్పమంటే చెప్పదు. అప్పటి నుంచి నాకే అర్థంకాని దిగులు పట్టుకుంది. ఈ ప్రపంచంలోని అందాలన్నీ నావే అనుకున్నా. ఈ ప్రకృతిలోని సౌందర్యాన్ని, ఈ చల్లని వాతావరణాన్ని చూస్తూ నిజంగానే మురిసిపోతున్న నాకు దాని మాటలు గొడ్డలి పెట్టే అయాయి. నువ్వైనా వివరంగా చెప్పమ్మా దాని మాటల కర్థమేమిటో."

కళ్ళనీళ్ళతో అడుగుతున్న మల్లిని చూసి వాళ్ళమ్మకు కూడ దుఃఖమాగలేదు. కాని తల్లిగా తనకు తెలుసు, తాను దుఃఖపడి ప్రయోజనంలేదని. మల్లికి ఉపశమనం కావాలి. పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనే మనో నిబ్బరంకావాలి. తన బిడ్డ బ్రతుకుమూన్నాళ్ళ ముచ్చట అని తనకూ తెలుసు. కాని తానేంచేయగలదు? తన అసహాయత్వానికి తానే జాలిపడి గుండెరాయి చేసుకుంది. కనుగుడ్లలోంచి బయటకు రాబోతున్న కన్నీళ్ళను బలవంతంగా ఆపుకుంది.

"ఓసి పిచ్చి తల్లీ ఇందుకా ఇంతగా బాధపడిపోతున్నావ్ ఏదో గురువింద సామెతలా ఉన్నాయి ఆ రోజీ మాటలు. అదేం ఎల్లకాలం బ్రతక బోతుందా దే నిన్నెక్కిరించడానికి ? ఆ మాటకొస్తే ఎవరు మాత్రం శాశ్వతం ? అంతా ఒకప్పుడు తనువులు చాలించేవాళ్ళేనమ్మా పోతే కాస్తముందు వెనుకలుతేడా"

"అంటే.... రోజీ చెప్పింది నిజమే నన్నమాట నా బ్రతుకు త్వరలోనే ముగియబో తుందన్నమాట"

మల్లి ముఖంలో కనిపించిన నిరాశ, నిస్పృహను చూసి ఆమె మనసు ముక్కలయి పోయింది. అయినా బలవంతంగా ముఖంలోకి చిరునవ్వు తెచ్చుకుంది.

"నువ్వు అంతగా బాధపడవలసిన అవసరమే లేదమ్మా అసలు ఇదిచాల ఆనందించవలసిన విషయంనే చెప్పేది పూర్తిగా విను, నీకే అర్థమౌతుంది.

"చెప్పాను కదమ్మా తనువులెప్పుడూ శాశ్వతంకావని. మనం బ్రతికిన ఈ మూన్నాళ్ళలో నిస్వార్థంతో ఇతరులకు సంతోషం కలిగించే పనులు చేయాలి. అలా బయట ప్రపంచంలోకి చూడు. మనకు దేవుడు వెలుగునిచ్చాడు, గాలి నిచ్చాడు, మనం పుట్టి, పెరిగి బ్రతకడానికి కావలసిన సదుపాయాలన్నీ ఇచ్చాడు. ఈ వెలుగు, ఈ గాలి, ఆ ఆకాశం ఎంత నిర్మలంగా ఉన్నాయో చూడు. అంత నిర్మలత్వం మనలోలేక పోవచ్చు. కానివాటిల్లో ఉన్న సహస్రాంశం నిర్మలత్వం మనలో ఉంటే, ఈ ప్రకృతి మాత మనకు చేస్తున్న నిస్వార్థ సేవల్లో శత సహస్రాంశం సేవ మనం ఈ లోకంలోని ప్రాణులకు చేస్తే మన జన్మధన్యమయినట్లే తల్లీ ! మనల్ని దేవుడు సృష్టించింది అందుకే నమ్మా ! నీ అందంతో నలుగుర్ని రంజింపజేయాలి. నీగుబాళింపును నాలుగు మూలలకు విరజిమ్మి నీకు ఆ దేవుడిచ్చినవ

రాన్ని ఇతరుల ఆనందంకోసం విని యోగించాలి. ఇదే నమ్మానీ కర్తవ్యం!"

మల్లి మౌనంగా తల్లిమాటలు వింది. అయినా శంకలన్నీ తీరినట్టులేదు.

"మరి ఆరోజీ ఎందుకలా మాట్లాడిం దమ్మా? నన్ను ఎవరో నలిపినాశనం చేసారని చెప్పింది"

ఆమె ఓ వేడినిట్టూర్పు వదిలింది మనసులోనే. తన బిడ్డకు పూర్తిగా విడమరిచి చెవితేగాని అది తాను నిర్వహించవలసిన కార్యం స్వార్థరహితంగా, హృదయ పూర్వకంగా చేయలేదు అనుకుంది.

"ఆ రోజీ చాల వికృతంగా మాట్లాడింది. నీలాంటి నిస్వార్థ సేవచేసే అవకాశం దానికి చాలతక్కువ. అందువల్లే దానికి నువ్వంటే అసూయ. దాని మాటలు నువ్వసలు పట్టించుకోవద్దు.

"నీ జీవితం నాలుగు ఘడియలు కావచ్చు, నాలుగు రోజులుకావచ్చు. నీ పరిధిలో నిన్ను నీవు మానవ సేవకోసం అంకితం చేసుకుంటే నీ జన్మసాఫల్యమౌతుంది. కాకి కలకాలం బ్రతికి ప్రయోజనం ఏముంది? పెరిగి, చివరకు నిష్ప్రయోజనంగా రాలిపోయే ఆ జన్మకు సార్థక్యం ఏముంది?

"నీ జన్మను నువ్వుచాల తక్కువగా అంచనా వేసుకున్నావమ్మా! నీ సాన్నిహిత్యంలో ప్రేమికుల మనసులురంజింపబడి ప్రేమగీతాలు ఆలాపిస్తారు. కవులు మహాకావ్యాలు సృష్టిస్తారు. మనల్ని సృష్టించిన దేవుని పాదపీఠం అలంకరించగలిగిన మహోన్నతావకాశం నీకొక్కదానికే దక్కగలదమ్మా! నువ్వు కారణ జన్మరాలవు తల్లీ! అందువల్ల నీ మనసులోని అనుమానాలు, ఆశంకలు అన్నీ పక్కకునెట్టి, నిన్ను సృష్టించిన ఆ విధాతకు జోహార్లర్పించు!"

ఇలా మల్లికి వాళ్ళమ్మ ఎన్నో ధైర్య వచనాలు చెప్పింది. ఎన్నో ఉదాహరణలు చూపుతూ తన కర్తవ్యాన్ని బోధించింది.

మల్లి మనసులోని అనుమానాలు, భయాలు పూర్తిగా దూది పింజల్లా విడిపోయాయి. తను కారణ జన్మురాలనని తల్లి చెప్పిన మాటలు మనసులో గట్టిగా నాటుకున్నాయి. పరవసించి పోతూ ప్రపంచాన్ని గర్వంగా చూసింది. నిర్మలాకాశాన్ని ఆరాధనగా గమనించింది.

ఆ రోజంతా మల్లి మనసునెవరూ పట్టలేక పోయారు. పూలబాలలతో ఆడింది, పాడింది. అడ్డువచ్చిన రోజీని వెక్కిరించింది. పట్టరాని కోపంతో, అసూయతో ఎర్రబడ్డదాని ముఖాన్ని చూసి హాయిగా నవ్వుకుంది అలిసిపోయి ప్రకృతి మాతవడిలో పవ్వళించింది.

కొన్ని, తల్లి మనసులో అగ్నిపర్వతాలు బ్రద్దలౌ తున్నాయని మాత్రం తెలుసుకోలేక పోయింది.

సాయంత్రమయింది. సూర్య భగవానుడు తన దినచర్యచాలించి పడమటి కొండల్లోకి జారబడే సమయమయింది.

అప్పుడు వచ్చాడతను. అతన్ని చూడ్డంతోనే అర్థమైంది తనకోసమే వచ్చాడని. ఎక్కడలేని భయంతో వళ్ళంతా గగుర్పొడిచింది. తల్లిచాటు మొగ్గే అయింది.

అయినా తల్లినుండి బలవంతంగా తనను వేరుచేశాడు. అతని మోటు చేష్టలకు తన శరీరమంతా నరకయాతన పడి

పోయింది. బాధ భరించలేక 'అమ్మా' అని పెద్దగా అరిచింది, కాని అమ్మ ఏమీ చేయలేక, నిస్సహాయంగా నిలుచున్న చోటునుండే కళ్ళనీళ్ళు కుక్కుకుంటూ మౌనంగా రోదించింది.

"అమ్మా! వీడు నన్ను నలిపివేస్తున్నాడమ్మా! నన్నెక్కడికో బలవంతంగా లాక్కెళుతున్నాడమ్మా!" మల్లి చేస్తున్న ఆర్తనాదాలు కలిసిపోతున్నాయి.

"అమ్మా మల్లీ! ఉదయం నేను చెప్పినమాటలు అప్పుడే మర్చిపోయావా? నువ్వు కారణ జన్మురాలవని చెప్పలేదూ? నువ్వు ఆత్మార్పణ చేసుకొని నిస్వార్థంతో మానవసేవ చేసే తరుణం ఇప్పుడే లభించిందమ్మా, నీ కర్తవ్యాన్ని మరిచిపోవద్దు..." తల్లిమాటలు లీలగా వినిపించాయి.

మల్లి మళ్లీ ధైర్యాన్ని పుంజుకుంది. అవును! తను కారణ జన్మురాలు. వీళ్లెన్ని బాధలు పెట్టినా సంతోషంతో భరించి వీళ్ళకు నిస్వార్థ సేవ చేస్తుంది. తన అనుమానాలన్ని పక్కకు నెట్టి చిరునవ్వుతో బయలుదేరింది ఆయమదూతతో

"క్షేమంగా వెళ్ళిరా మల్లి తల్లీ!" వెళ్ళడమేగాని మళ్ళీ తిరిగిరాదని తెలిసిన ఆ తల్లి దైన్యంగా పలికింది.

తనలాటి అభాగినులు తనతో చాల మంది ఉన్నారు. అందర్నీ బోరీలో సామాన్లువేసి కుక్కినట్లు కుక్కి తీసుకెళుతున్నాడతను. పడుతూ, లేచి మళ్ళీ నిలదొక్కుకుంటూ తమ ప్రయాణం సాగించారు. తన సహచరులు ఆ సహాయంగా రోదిస్తుంటే మల్లి వాళ్ళకు ఉపశమనపు మాటలు చెప్పడానికి ప్రయత్నించింది. కాని వాళ్ళకా మాటలు రుచించలేదు. తల్లి తనకు చెప్పినంత విపులంగా తాను వాళ్ళకు చెప్పలేకపోయింది. చెప్పినా వినేస్థితిలోలేరు వాళ్ళు.

మల్లి ఎన్నో చేతులు మారింది. తన ముందే బేరాలు జరుగుతున్నాయి. కొంటున్నారు. మళ్లీ మరోచోట అమ్ముతున్నారు. చివరకు తను బజారు సరుకై పోయింది. అయినా, అడుగడుగునా తల్లి మాటలు జ్ఞాపకం చేసుకొంటూ తన ధైర్యాన్ని కోల్పోకుండా జరుగుతున్న కార్యక్రమమంతా మౌనంగా భరించింది.

తాను పుట్టింది, పెరిగింది నిర్మలమైన, ప్రశాంతమైన వాతావరణం. కాని, ఎప్పుడూ కనీవినీ ఎరుగని ఈ జన సందోహం, కర్ణకఠోరమైన ఈ శబ్దాలు కల్మషంతో నిండిన ఈ పరిసరాలు. వీటి నన్నిటిని చీదరించుకుంటూ అయిష్టంగా భరిస్తూనే, విస్మయంగా తిలకించత సాగింది.

రాత్రయి పోయింది అయినా, ఎటు చూసినా వెలుగుతున్న దీపాలతో రాత్రి పగలులాగేవుంది.

ఆ సమయంలో ఒక యువతి ఒక యువకుడు మల్లి ప్రస్తుత యజమాని వద్దకు వచ్చారు. వాళ్ళను చూసిన మల్లి, ఆహా! ఇద్దరూ ఎంత చక్కగా, చూడ ముచ్చటగా ఉన్నారు అనుకుంది. వాళ్ళు తన యజమానితో ఏదో మాట్లాడితననూ తన సహచరులను కొందరిని కొనేశారు. మళ్ళీ ఉచ్చుల్లో బిగించబడి మల్లి ప్రయాణాన్ని సాగించింది. బజారు రణగొణ ధ్వనులకు దూరమైపోయారు.

ఆ యువతి యువకులు ఒకచిన్న ఇంటిలోనికి వాళ్ళను తీసుకెళ్ళారు. బిగించబడ్డ ఉచ్చులు విప్పబడ్డాయి.

స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్న మల్లి కెందుకో అనిపించింది, ఇదే తన ఆఖరి ప్రయాణమని.

అప్పుడాయింటిని పరిశీలనగా గమనించింది. తన ఇంటివాతావరణానికి పూర్తిగా విభిన్నంగా ఉంది. అయినప్పటికీ ఇక్కడ కూడ చాలప్రశాంతంగా ఉంది. ఇల్లు చిన్నదైనా పరిశుభ్రంగా, పొందికగా అమర్చబడి ఉంది. చూడ చక్కటి ఆ జంట, వాళ్ళ ప్రణయ సంభాషణలు, ఒకరి పై ఒకరు చూపుకొనే ఆరాధన దృక్కులు- ఈ దృశ్యాలన్నీ గమనిస్తున్న మల్లికి చాల ముచ్చటేసింది.

ఆ యువతి తీరిగ్గా కూర్చుని, అతనితో కబుర్లు చెప్పుకుంటూ తనను, తన వాళ్ళను దారాలతో బంధిస్తుంటే బాధగా ఉన్నా సన్నగా, తెల్లగా తనలాగే సుకుమారంగా ఉన్న ఆవిడ చేతివ్రేళ్లను గమనిస్తూ తన బాధను మరిచిపోవడానికి ప్రయత్నించి సఫలీకృతురాలైంది.

మల్లి, మిగతా పూల బాలలు ఆ యువతి చేతుల్లో పూలమాలలయ్యాయి. మధ్యమధ్య పూల బాలలను ఆమె తన నాసికాపుటాలకు చేర్చి, వాటి సువాసనలకు తన్మయమైపోతుంటే ఆమె సంతోషానికి కారకురాలైనందుకు సంబరపడింది.

ఆ మాలను పూజా మందిరంలోని దేవుని పాదాల ముందుంచి ఆమెభక్తితో చేతులు జోడించి దేవుణ్ని ప్రార్థించింది.

"ఆహా ! అమ్మ చెప్పింది అక్షరాలా నిజమైంది ఇన్ని కష్టాలుపడ్డా చివరకు నేను దేవుడ పాదాల వద్దకు చేరాను. నా జన్మ సార్థకమైంది." మల్లి ఆనందంతో పులకించిపోయింది.

అతను కూడ ఒకసారి దేవుడికి దణ్ణం పెట్టుకుని, ఆ పూలమాలను తీసి ఒకసారి తనివితీరావాసన చూసి, ఆమె తలలో తురిమాడు. ఏవేవో చిలిపి మాటలు మాట్లాడుతూ, మళ్ళీ ఆమె తలలోని పువ్వులను గట్టిగా వాసన చూసి, ఆమె బుగ్గలను ముద్దు పెట్టుకున్నాడు. ముందున్న అద్దంలోనుంచి కెంపులయిన ఆమె బుగ్గలను, తన్మయత్వంలో వెలిగిన ఆమె కళ్ళను మల్లి చూడగలిగింది.

"వాళ్ళ అంత ఆనందానికి నేను గదా కారకురాల్ని. నా జన్మ ఇప్పటికి ధన్యమైంది. నేను నిజంగానే కారణ జన్మురాలను" మల్లి పరవశం వర్ణనాతీతమే అయింది.

అప్పుడే ఎక్కడ నుండో జంధ్యాల వారి పుష్పవిలాపం పద్యాలు ఘంటశాల వారి శ్రావ్య కంఠంలోంచి విషాదంగా వినిపిస్తున్నాయి.

"నాలాంటి పువ్వులిచ్చిన ప్రేరణ శక్తివల్లే మీరు అంతగొప్ప కవిత్వాన్ని రాయగలిగారు స్వామీ ! కాని ఈ మానవులు నా స్వేచ్ఛా జీవనానికి ఎంత అడ్డు వచ్చినా. దారాలతో నాకు ఉరి బిగించినా నేను బాధపడటంలేదు. పైగా నేను చేస్తున్న ఈ చిన్నిపాటి సేవకు నేనెంతో గర్వపడుతున్నాను" అనుకుంది మల్లి, మర్నాటి ఉదయానికి వాడిపోయిన తమను చీపురుతోవూడ్చి, చెత్తలో పారవేస్తారని తెలిసినా.

మల్లెల సౌరభంతో ఆ యిల్లంతా గుభాళించింది. ●

Filmotsav 86

అనుబంధం.

మన(సం)చలన చిత్రోత్సవం



ప్రస్తుతం భారతీయ చలన చిత్రోత్సవం ఫిలిం ఫెస్టివల్ లా, ఫిల్మోత్సవ్‌లా రెండు రకాలుగా జరుగుతోంది. ఫిలిం ఫెస్టివల్‌లో పోటీ విభాగం వుంటుంది. వివిధ దేశాల చిత్రాలనుంచి వచ్చిన చలన చిత్రాలని తిలకించి ప్రత్యేక జ్యూరీ ఎన్నికచేసిన చిత్రాలకి స్వర్ణ, రజిత, కాంస్య మయూరి బహుమతుల్ని అంద చేస్తున్నారు. ఈ ఫిలిమ్ ఫెస్టివల్ ఎప్పుడూ ఢిల్లీ నగరంలోనే జరుగుతుంది. ఫిలిం ఫెస్టివల్ జరిగిన ప్రతి మరుసటి సంవత్సరం ఫిల్మోత్సవ్ మనదేశపు ప్రధాన నగరాలైన బొంబాయి, కలకత్తా, మద్రాసు, బెంగుళూరు నగరాలలో వరసగా జరుగుతూ వస్తోంది. ఫిల్మోత్సవ్‌ల పరంపరలో ఏడవది యీసారి తొలిసారిగా హైద్రాబాద్ నగరంలో జరిగింది.



మనదేశపు తొలి అంతర్జాతీయ చలనచిత్రోత్సవం 1952లో బొంబాయిలో జరిగింది. వారం రోజులు జరిగిన యీ ఉత్సవంలో కేవలం 21 చిత్రాలు మాత్రమే ప్రదర్శించారు. అలా ఆరంభమైన మన అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు ఎన్నో ఆటంకాలని యిబ్బందుల్ని ఎదుర్కొని యీనాడు ప్రపంచ ప్రఖ్యాత చలనచిత్రోత్సవాలైన కాన్స్, కార్లొవరీ, బెర్లిన్. మాస్కోలాంటి ప్రపంచ చలన చిత్రోత్సవాలతో సమాన స్థాయిలో గుర్తింపు సంపాదించింది. ప్రత్యేకంగా థర్డ్ వరల్డ్ దేశాల చిత్రోత్సవాల ప్రధాన కేంద్రంగా మారింది.

ప్రతిసంవత్సరం పదిహేనురోజులపాటు జనవరినెలలో సాగే మన చిత్రోత్సవాలలో అయిదారు వివిధ విభాగాలలో ప్రస్తుతం లఘు కథాచిత్రాలు మూడొందలు వరకూ ప్రదర్శిస్తున్నారు. ఏ ఏటి కా ఏడు జనాదరణని పరిశ్రమలోని సాంకేతికుల అభిమానాన్ని మరింతగా చూరగొంటున్న యీ చిత్రోత్సవాలు సకల కళా సమ్మేళన మైన సినిమా మాధ్యమపు విజయ ప్రతీకలు.

కన్నుల విందుగా... తెలుగువారి కళాదీప్తిగా అన్నిరకాలుగా నిండుగా ప్రారంభమైన యీ ఏడవ ఫిల్మోత్సవ్‌లో విభాగాలు.

1. సమాచార విభాగం (వివిధదేశాలకి చెందిన విదేశీ చిత్రాల విభాగం)
2. ఇండియన్ పనోరమా (మన దేశపు వివిధభాషల 21 చిత్రాలు)
3. డాక్యుమెంటరీ (లఘు చిత్రాల విభాగం)
4. ఫారిన్ రెట్రాస్పెక్టివ్ (ప్రఖ్యాత దర్శకులు ఫాస్ బైండర్. జర్మనీ). (ఇష్ట్వాన్ జాబో) హంగెరీ (చిత్రాలు).
5. ఇండియన్ రెట్రాస్పెక్టివ్ (శ్రీ ఎస్. వి. ఆర్. శ్రీ ఎ. ఎన్. ఆర్. శ్రీ అశోక్ కుమార్ నటించిన చిత్రాలతో పాటుగా న్యూ థియేటర్ సంస్థ నిర్మించిన చిత్రాల విభాగం).
6. థర్డ్ వరల్డ్ వుమెన్ డైరెక్టర్స్ ఫిలిమ్స్ (థర్డ్ వరల్డ్‌కి చెందిన మహిళా దర్శకుల చిత్రాలు)



ఈ ఆరు విభాగాంలోనూ కలిపి సుమారుగా 800 చిత్రాలవరకూ ప్రదర్శన జరిగింది

రాష్ట్రప్రభుత్వ సహకారం, శ్రద్ధ యీ చిత్రోత్సవంలో వున్నంతగా గత ఏ చలన చిత్రోత్సవంలోనూ ఏ రాష్ట్రంలోనూ లేదు.

ఎప్పట్నించో చలన చిత్రోత్సవాల నిర్వహణకి కొమ్ము కాస్తున్న ఎన్. ఎఫ్. డి. సి. డైరక్టర్ ఆఫ్ ఫిలిం ఫెస్టివల్స్, పి. ఐ. బి. వారి నిర్వహణ ప్రతిభ యీసారి ఆంధ్రప్రదేశ్ ఫిలిం చేంబర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం వారి సహకారం వెనక మరుగుపడిపోయింది.

గత చిత్రోత్సవాలకంటే విదేశీ చిత్రాలస్థాయి తక్కువగా వుండటమేగాక... ఇంచుమించు చాలాచిత్రాలు ఒకే-ధోరణి ఒకే విధానపు చిత్రీకరణకి పరిమితం అవటంవల్ల అంతగా సమాచార విభాగం రక్తికట్టలేదు. వందచిత్రాలలో ఎంచిచూస్తే పది పదిహేను చిత్రాలే గణనీయంగా వున్నాయి.

విందులు, వినోదాలు—ఎక్కువ సంఖ్యలో సామాన్య ప్రజలు యీ చలన చిత్రోత్సవంలో పాల్గొనటం యీ చిత్రోత్సవానికి కొంతవరకూ ప్రతిష్టని కాపాడాయి.

ఈ చిత్రోత్సవంలోని ముఖ్యమైన వివిధ చిత్రాల కథలని జ్యోతి మాసపత్రిక వరసగా ప్రతినెలా మీకు అందిస్తుంది.





ఆస్ట్రేలియన్ దర్శకుడు 'పాల్ కాక్స్'



ఫిల్మోత్సవ్ 86ను జ్యోతి వెలిగించి ప్రారంభించిన
కె అశోక్ కుమార్, ఎన్ టి రామారావు, వీరేన్, యాకర్


ఉత్సవ గీతం

ఉత్సవం ఇది
ఎంతో విశిష్టమైంది
ఎంతో విభిన్నమైంది
తమను తామే ఆహ్వానించుకుని
సూర్యుడు, భూమి తామే అయి
తమ చుట్టు తామే తిరుగుతూ
ఎన్నుకున్న కేంద్రం చుట్టూ కూడా తిరుగుతూ
ఎవరికి వారు తమలో
ఒక పూర్తి సౌరకుటుంబాన్ని ఇముడ్చుకున్న
ఉత్సవం ఇది
ఎంతో విభిన్నమైంది!
ఇంత రద్దీలో
తమకు తాము స్వాగత గీతాలు
పాడుకోవడం ఎలా? అయినా సరే...
70 ఎం. ఎం ప్రముఖులు,
రెక్కలు కట్టుకునివచ్చే వాలే 8 ఎం ఎం. పక్షులు...
అందరూ ఠీవిగానే మునివేళ్ళమీద నడుస్తారు
పెరిగిన కొన్ని "ఇంచ్"ల ఎత్తుకే
ఎంతో ఎత్తు ఎదిగినట్టు మురుస్తారు
రంగు రంగుల వెలుగులు కళ్ళలో నింపుకుని
ఒక్కొక్కరు ఒక్కో చిత్రం వైపు మొగ్గుతారు
సోడాగ్లాసు కళ్ళద్దాలేసుకుని,
వెలుగు నీడల్ని ఏరుకుంటూ కూర్చుంటారు—
ఒక భూమిక విరిగిన చప్పుడో,
ఒక రక్తం చుక్క జారిన చప్పుడో - విని,
ఉద్వేగంతో ఆనందోత్సాహాలు వెల్లడిస్తారు.
దర్జీ వాడి కత్తెర్లు రెండూ
దగ్గరుంచుకుని పత్రికలవాళ్ళు
వాళ్ళ శీర్షికం దిద్దినవి
అందంగా 'ట్రిమ్' చేసుకుంటారు.

కాఫీ హౌస్‌లో కప్పులన్నీ
చిత్రాల చర్చలో గొప్ప గందరగోళం చేస్తాయి.
పండగలో రోజులూ, వారాలే కాదు
పండగలో పండగలే గడిచిపోతాయి
అప్పుడు అందరూ మేల్కొని
కళ్ళు నలుపుకుంటారు
ఏముందీ ఏమైందీ తెలకుండానే
ఉత్సవం అయిపోతుంది
ఫిల్మోత్సవం ఇది
ఎంతో విభిన్నమైంది
ఎంతో విశిష్టమైంది

మూలం: గుల్జార్

తెలుగు: డా. దేవరాజు మహారాజు






ఫిలింగోయర్!

ఫిలింస్‌ను చూసే వాణ్ని ఫిలింగోయర్ అంటాం. ఫిలింస్ చూడనివాడే ఫిలిం డెలిగేట్. ఫిలింగోయర్ అన్ని రకాల ఫిలింస్‌ను చూస్తాడు. ఫిలింస్ నచ్చినా నచ్చక పోయినా పెద్దగా పట్టించుకోడు. ముఖ్యంగా డైరెక్టర్లనీ, యాక్టర్లనీ, ఫిలిం టెక్నిక్స్‌నీ విమర్శించడు. అంతకన్నా ముఖ్యంగా తోటి ఫిలిం గోయర్‌తో డిస్కషన్ పెట్టుకోడు! ఫిలిం డెలిగేట్ దీనికి ఆపోజిట్!!

ఫిలిం డెలిగేట్ మామూలుగా ఫిలిం ఎడ్యుకేషన్ గురించి అర్థంకాని భాషలో మాట్లాడుతుంటాడు. అతడిభాష అర్థం చేసుకోడానికి సబ్‌టైటిల్సు మనవే రాసుకుని చదివి భరించాలి. ఇలా హై టెక్నాలజీ భాషలో మాట్లాడే ఫిలిం డెలిగేట్‌నే ఫిలిం స్కాలర్ అనికూడా అంటారు. ఒకట్రెండు ఫిలిం డెలిగేట్లు తప్పించి తక్కిన వాళ్ళంతా ఫిలిం స్కాలర్లే!

ఫిలిం స్కాలరు ఫిలిమ్స్‌ను చూడడు! చదవడు!! ఫిలింసు గురించిన బోల్డు విషయాలు అంటే కథా సంగ్రహాలూ, డైరెక్టర్ల జీవిత విశేషాలు, అవార్డులు వగైరా ఫిలిం స్కాలరుకు ఫ్రీగా యిస్తారు. వీటిని చదూకుని దాన్నే మాట పొల్లు పోకుండా తన ఒరిజినల్ హాండ్‌రైటింగ్‌లో పత్రికలకి రాసి పంపుతుంటాడు.

కొందరు ఫిలిం స్కాలర్సు ఏమీరాయరు. వీళ్ళకి రాయల్సిన పనిలేదు. వీళ్ళే ఫిలిం ఇండస్ట్రీవాళ్ళు. వీళ్ళల్లో డైరెక్టర్లూ, యాక్టర్లూ, ప్రొడ్యూసర్లూ, కేమేరా మాన్‌లూ, వాళ్ళ బంధువులూ! భార్యలూ వుంటారు. రోజూ చక్కగా ముస్తాబై బ్యాడ్జీలు తగిలించుకుని ఫిలింకి ఫిలింకీ మధ్య టీలూ కాఫీలూ స్టైల్‌గా తాగుతుంటారు, సిగరెట్లు కాలుస్తుంటారు. టీలూ కాఫీలూ అమ్మేవాళ్ళకి లాభాలొచ్చేది వీళ్ళ మూలంగానే. ఫిలిమోత్సవాలకీ ఫిలిం ఫెస్టివల్సుకీ



వచ్చే యాక్టర్లు మామూలుగా ఫిలిం కాల్‌షీట్లు బొత్తిగాలేని వాళ్ళ పాపం. ఏదైనా ఛాన్సులు తగుల్తాయేమోనని గంపెడాశతో కనబడ్తుంటారు! రోజురోజుకీ డ్రస్సు మార్చి గ్లామర్ నిలుపుకోడానికి సేవింగ్సు బ్యాంకునుంచి డబ్బు డ్రా చేస్తుంటారు. చాలామంది ప్రొడ్యూసర్లూ డైరెక్టర్లూ వీళ్ళనుండి తప్పించుకుని లాడ్జీల్లో మందుపార్టీలు పెట్టుకుని కథలు డిస్కస్ చేసుకుంటూండడం పరిపాటి! కొంతమంది డైరెక్టరు స్కాలర్లు గెడ్డాలతో కనిపిస్తారు. గెడ్డం ఎంత పెంచితే అంతగొప్ప స్కాలరన్నమాట!! తను డైరెక్టుచేసిన ఫిలిం స్క్రీనింగుకు ఫ్రెండ్సును పోగుజేయడానికి నానా తంటాలూ పడ్తుంటాడు!

పోతే పత్రికలకి రాసే ఫిలిం స్కాలర్లు రెండు రకాలు. వీళ్ళల్లో ఫిలిం జర్నలిస్టులు ఒక కేటగిరి. వీళ్ళ ఉద్యోగమే ఫిలిం జర్నలిజం గనక వీళ్ళ గురించి మన కనవసరం. చాలా మంది ఫ్రీలాన్స్ ఫిలిం జర్నలిస్టులు!! ఫిలింస్ గురించి ఒరిజినల్ హాండ్‌రైటింగ్‌లో రాసేదివీళ్ళే! ఈ ఫిలిం స్కాలర్‌కి ఏదో ఒక పత్రికతో ఏదో ఒక సంబంధం వుంటుంది. ఆ పత్రిక పుణ్యమా అని ఢిల్లీకిరాసి పరీక్షప్యాసై బ్యాడ్జి సంపాదిస్తాడు! బ్యాడ్జి చొక్కాకి తగిలించుకోగానే స్కాలరై పోయినట్లు లెఖ్ఖ!!

ఫిలిం ఫెస్టివల్స్, ఫిలిమోత్సవాలూ దేశానికి ఫారిన్ ఫిలింసునూ జనానికి తెరమీద చూపిస్తాయి. మనదేశం సినిమాలకి సెన్సార్ యిబ్బందులున్నాయి. ఫారిన్ సినిమాలకి లేవు. కనుక మనకి మామూలుగా ఊహకందని సహజమైన సన్నివేశాలు ఫారిన్ ఫిలింస్‌లో కనిపిస్తుంటాయి. ఉదాహరణకి సెక్సు సన్నివేశాలు తీసుకుందాం. ఫారిన్ సినిమాల్లో సెక్సు చాలా సహజంగా వుంటుంది.


సెక్సు సన్నివేశాలమీద ఫిలిం గోయర్లకన్నా ఫిలిం స్కాలర్లకి బోల్డంత ఇంట్రస్టు. తెరమీద సెక్సు కనిపించినప్పుడు ఫిలింగోయర్ ఎంతో సంబరపడి హాయిగా రియాక్టవుతాడు. చక్కగా నవ్వుకుంటాడు. పక్కనున్నవాడితో కబుర్లు చెప్పుకుంటాడు. సన్నివేశం మరొక దానిగురించి మర్చిపోయి కథలోకి వెళ్ళిపోతాడు. ఫిలిం స్కాలర్ అలాకాదు. సినిమా పొడుగూత కదలకుండా మెదలకుండా కూర్చోడానికి నానా ప్రయత్నాలూ చేస్తాడు. సెక్సుసన్నివేశం కనిపించినప్పుడు

ఊపిరి బిగపట్టాడు. ఐపోయాక తన రియాక్షన్ పక్కన కూచున్నవాడు ఫీల్ గాకుండా ఎంతో జాగ్రత్త తీసుకుంటాడు. అంచేతనే అతణ్ని ఫిలిం స్కాలర్ అంటారు!

ఫిలిం స్కాలర్ ఎప్పుడూ బిజీగా కనిపించాలి. ప్రెస్ కాన్ఫరెన్సులూ ఇంటర్వ్యూలూ, సెమినారమూలు, రిట్రోస్పెక్టివ్‌లూ ఎటెండవుతున్నట్లు యితర్లకి మంచి ఇంప్రెషన్ కలగజెయ్యాలి. నడిచేప్పుడు ఫాస్టుగా నడవాలి. ఎప్పుడూ చేతులో పేపర్లూ, భుజానికో సంచీ, చెరిగిన జుట్టూ, వగైరాలతో అమెరికన్ ఇంగ్లీషు మాట్లాడాలి. మన ఫిలింస్కాలర్స్‌కు యీ హంగులన్నీ తెలుసు. ఇవి తెలియని ఫారిన్ ఫిలిం డెలిగేట్లు మనకి కొట్టొచ్చినట్లు కనిపిస్తారు! వాళ్ళెందుకు పాపం అంతదూరంనించి మన దేశానికొస్తారో అర్థం కాదు!

—జయదేవ్

""ఫిలింస్కాలర్""





చిదంబరం దర్శకుడు అరవిందన్



ఫిల్మ్ హెరిటేజ్ ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎ. పి. ఎఫ్. డి. సి. ఛైర్మన్ శ్రీ డి. వి. యస్. రాజు.



60 ఏళ్ళ తెలుగు సినిమా ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎన్. ఎఫ్. డి. సి. ఛైర్మన్ శ్రీ హృషికేష్ ముఖర్జీ.



గో ఎండ్ సీ 'రష్యా'



వేల్ రైడర్ 'అమెరికా'



జాన్స్టన్ 'మలేషియా'



కేవిడ్ క్లానమ్స్ 'ఛంప్వన్స్'

—ఫిల్మోత్సవ్ లోని 'జపాన్' చిత్రం...

యుమే-చియో

యుమే-చియో గెయిషా గృహయజమాని. గెయిషాలంటే నృత్యగాయకులతో అతిథులని సంతృప్తి పరిచే మన గానాబజానా లాంటి స్త్రీలు. ఆ గృహంలో వ్యభిచారం కూడా జరుగుతోంటుంది. ఈ వ్యభిచార జీవితంలోని శారీరిక, మానసిక సంఘర్షణలని చిత్రించిన యీ చిత్రం కథలో అనూహ్యమైన మలుపులున్నాయి.

లిల్లీపువ్వులాంటి యుమేచియో స్వయంగా గెయిషాయేకాక, ఆ వృత్తిలో పేరుపొంది వో గెయిషా గృహానికి యజమాని అయింది. వో తరానికి చెందిన జపాన్‌వాసులు అటంబాంబు బాధితులు శారీరికంగా, మానసికంగా ఆ అణుప్రళయం చాలా జీవితాలమీద బలమైన ముద్ర వేసింది. యుమేచియోకి బాల్యంలో చూసిన ఆ ప్రళయం గుర్తుంది. అంతేకాక చిన్నతనం నుంచీ యుమేచియోని పెంచిన వృద్ధురాలు అప్పటి దృశ్యాలకి ప్రత్యక్ష సాక్షిలా యింకా బతికేవుంది.

అందమైన యుమేచియోని కొబే నగరంలోని హాస్పిటల్‌లో వైద్యనిపుణులు పరిశీలించటంతో యీ చిత్రం ఆరంభం అయింది. ఆనాటి అణుబాంబు ఫలితంగా ఏర్పడ్డ అనారోగ్యం యుమేచియోలో పెరిగి యిప్పటికి లుకేమియా (కేన్సర్)గా మారిందని చెపుతారు. ఆరునెలలకన్నా ఎక్కువకాలం యుమేచియో బతికే అవకాశం లేదని వైద్యులు ఆమెకూడా వున్న వృద్ధురాలికి రహస్యంగా చెపుతుండగా పక్కనుంచే యుమేచియో వింటుంది. మనసుని విచలితంచేసే ఆ వార్తనివిన్న, కొద్ది క్షణాలలోనే వో నిర్ణయానికి వస్తుంది.

వెంటనే హాస్పిటల్‌లో చేరి నిరంతర వైద్య పర్యవేక్షణలో వుంటే మరి కొంతకాలం బతికే అవకాశంవున్నా యుమేచియో నిరాకరిస్తుంది. బతుకులో మిగిలిన కొద్దికాలం స్వేచ్ఛగా తనతోటి గెయిషాలమధ్య గడపాలని నిర్ణయించుకుంటుంది. మిగిలున్న ఆ కాస్త జీవితం ఎవరి మేలుకైనా వుపయోగపడేలా గడపాలన్నదే ఆమె ఆకాంక్ష. మరణం అతిదగ్గరలో వుందన్న వార్త విన్న వెంటనే వ్యక్తిలో కలిగే

భయం, నిరాశా. చెప్పిపెట్టుకున్న ఆశలు...నిర్లిప్తత...యీ భావాలన్నింటినీ ప్రతిబింబించేలా...వొక్క మాటైనా లేకుండా మౌనంగా నటించిన కథానాయిక నటనా చాతుర్యత ఎంతో బావుంది.

కోబే నగరంనుంచి రైల్లో తిరిగి తమవూరు వస్తుంటారు యుమేచియో, ఆమెకూడా వున్న వృద్ధురాలు. జీవితంలో మళ్ళీ తిరిగిచూసే అవకాశం వుంటుందో లేదో అని అన్నింటినీ ఆసక్తిగా చూస్తుంటుంది యుమేచియో...చుట్టుపక్కల పరిసరాలు...కూడావున్న ప్రయాణీకులు....యివన్నీ యింక యీ జీవితం తాలూకు చివరి ఛాయలు...మనసుతో పట్టుకోవాలి. చూపుల్లో దాచుకోవాలి అన్నంత ఆవేశంతో పరికిస్తున్న యుమేచియో అనుకోని దృశ్యం తారస పడింది.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హమరుదే బ్రిడ్జిమీంది రైలు వెడుతోంది. బ్రిడ్జికి యిరువేపులా లోతైన నది. యుమేచియో చూస్తుండగానే రైలు గమ్యందగ్గర నిలబడివున్న వో స్త్రీ వో క్షణం రెండు చేతులు జోడించి భగవత్ ప్రార్థనచేసి నదిలోకి దూకేసింది. అసలే మరణభయంతోవున్న యుమేచియోని యీ దృశ్యం మరింత కలవర పెట్టింది. ఆ కలవరంలోనే రైలుపెట్టినంతా కలయచూసిన యుమేచియోకి తనతోపాటు ఆ స్త్రీ అలా దూకటాన్ని చూసిన యువకుడూ కళ్ళబడ్డాడు. ఇద్దరిచూపులు ఒక్కక్షణం కలిశాయి. ఆ క్షణంలోనే వారికి తెలుసు వారిద్దరే ఆ దృశ్యాన్ని చూశారని. యుమేచియో ఈ విషయం గ్రహించిందని తెలియగానే ఆక్కడ్నించి లేచి మరోరైలుపెట్టెలోకి పారిపోయాడు అతను. అతను అలా చెయ్యటం మరీ విచిత్రంగా వుంటుంది యుమేచియోకి. యుమేచియో



నివసించేది ఆ ప్రాంతమే.

పోలీసులు వో వ్యక్తిని రైల్లోంచి తోసిన స్త్రీ హత్యానేరంకింద అరెస్టు చేశారని ఆ మరుసటిరోజు యుమేచియోకి తెలుస్తుంది. దైవప్రార్థన చేసిన తరవాతే ఆ స్త్రీ రైల్లోంచి పడిపోటంవల్ల అది ఆత్మహత్యేఅని హత్యకాదని యుమేచియో విశ్వాసం. ఎవరో అమాయకుడు వురి శిక్ష పొందుతాడేమోనని ఆవేదన. అత్రుతగా పోలీసుల దగ్గరికివెళ్ళి తనకి తెలిసిందంతా చెపుతుంది. అయినా ఆ కేసుని పరిశోధిస్తున్న పోలీసు అధికారి అంగీకరించడు. చనిపోయిన స్త్రీతో శారీరక సంబంధం వుండటంవల్ల, ఆమెపై మోజు తీరిపోటంవల్ల, తిరిగి తన భార్యా పిల్లలతో సుఖ సంసారానికి అడ్డుగావుందని ఆ స్త్రీని రైల్లోంచి ఆ వ్యక్తి తోసి చంపేశాడని పోలీసు అధికారి వాదన. అసలే అనారోగ్యంగా మరణ భయంతో మనసు చెదిరివున్న యుమేచియో చూశాననుకుంటున్నదంతా భ్రమఅని పోలీసు అధికారి వాదన. అప్పుడు యుమేచియో ఆ దృశ్యాన్ని తనతోపాటు చూసిన మరోవ్యక్తికూడా వున్నాడని చెపుతుంది. అతన్నికూడా తీసుకొచ్చి సాక్ష్యం యిప్పించమంటాడు పోలీసు అధికారి.

వో అమాయకుడి జీవితాన్ని రక్షించాలని అప్పట్నించీ మనిషికోసం వెతకటం మొదలెడుతుంది యుమేచియో. ఇంతవరకూ జరిగింది అసలుకథకి నాంది మాత్రమే.

వ్యక్తిగతమైన తన జీవితమేకాక గెయిషా గృహయజమానిగా తన బాధ్యతల్ని మరణించేలోపల పూర్తిగా నిర్వర్తించాలన్నది యుమేచియో మరో తాపత్రయం. వ్యభిచార జీవితంలో ఏరోజుకి ఆ రోజు గడిచిపోతుంది. వాళ్ళని కామించి వచ్చేవిటుల కోర్కెలు తీరుతుంటాయి. కానీ ఆ వ్యభిచారులకి వున్న కోర్కెలు ఒక్కోసారి జీవితాంతంతీరవు. అనురాగం, సంసారం, పిల్లాపాపలు లాంటివి వాళ్ళ బతుకులకి పెద్దకోరికలు.

కానీ వో కారు కొనుక్కుని దాంట్లో తిరగాలని వో గెయిషా కోరిక...అంగ వైకల్యంవున్నా ఎంతో అందగత్తె అయిన మరో గెయిషా నృత్యానికి పనికిరాక జీవితంలో ఏదోరకం పని చేయగలిగితే చాలునన్న కోరిక. వయసుమళ్ళిన మరో గెయిషా తనని ఏ మగాడూ కాంక్షించడనీ, తనెందుకూ పనికిరానని ప్రతిరోజు వినోదస్థలాలకివెళ్ళి వొళ్ళు తెలియకుండా తాగి మత్తులోపడి నిద్రపోవటం జీవితం. యిలా రకరకాల యీ స్త్రీలందరికీ యుమేచియో అంటే ప్రాణం.

వ్యభిచార గృహయజమానులు కరకుగా వుంటారు. కానీ జీవితంలో ఎన్నో



గర్ల్ ఇన్ ది రెడ్ 'చైనా'



టెండర్ ఈజ్ దట్ 'ఫ్రాన్స్'

రకాల కష్టసుఖాలని చూసిన యుమేచియో మనసు వెన్నలాంటిది. తోటి గేయిషాలందరితో ఎంతో ప్రేమగా వుండటమేగాక...అంతటి అనారోగ్యంలోనూ వాళ్ళతో కలిసి సమానంగా నృత్యం చెయ్యటం...వాళ్ళ మంచిచెడ్డలన్నింటినీ స్వయంగా చూడటం ఆమె ప్రవృత్తి.

ఆ వూరికి నాటకాలవాళ్ళు రావటం అందరికీ ఎంతో కుతూహలమైనవిషయం. ఆ నాటకాల గ్రూప్‌లో వో పదేళ్ళ కుర్రాడు రకరకాల స్త్రీ పాత్రలు ధరించి అద్భుతంగా నటిస్తుంటాడు. ఆ కుర్రాడి నృత్యగానాలు చూసి తీరాల్సిందేనని యుమేచియోని అక్కడికి తీసికెడుతుంది తాంపపోతు గేయిషా. ఆ నాటకంలోనే మరోపాత్రధారి మునకటా. అతని కోసమే వెతుకుతున్న యుమేచియోకి ప్రాణం లేచొస్తుంది. నాటకం అవగానే అతన్ని కలిసి పరిస్థితి వివరిస్తుంది. అతనుకనక వచ్చి పోలీసులదగ్గర సాక్ష్యం యివ్వకపోతే ఓ అమాయకుడి ప్రాణాలు పోతాయని చెపుతుంది.

మునకటా తనకేం తెలియదనీ, అసలు రైల్లో తనేం మాట్లాడలేదని అనటం యుమేచియోకి ఆశ్చర్యాన్నీ నిరాశనీ కలిగిస్తాయి. మనసు వుండబట్టలేక ఆ మర్నాడు మళ్ళీ ప్రయత్నిస్తుంది. మునకటా అప్పుడూ అదే సమాధానం చెపుతాడు. మునకటా ఆ ప్రవర్తనవెనక ఏదో రహస్యం వుందని యుమేచియో గ్రహించినా...వో నిరపరాధి చెయ్యని నేరానికి బలై పోతున్నాడేఅని బాధగా వుంటుంది. అసలే క్షీణిస్తున్న ఆరోగ్యం దానికితోడు యీ మానసిక సంఘర్షణ...మునకటా దగ్గరనుంచి తిరిగి వస్తూ ఆ ప్రాంతంలోనే స్పృహ తప్పి పడిపోతుంది. అలా పడిపోయిన యుమేచియోని వీపుమీద మోసుకొస్తాడు మునకటా.

అప్పటికే మునకట విపరీతమైన జ్వరంతో బాధపడుతుంటాడు. అతను వీపుమీదకి ఎత్తుకుంటుండగా యుమేచియోకి స్పృహ వస్తుంది. ఎంతో భయంగా చలిగావున్న యుమేచియోకి వెచ్చటి కొలిమిలావున్న అతనివీపు ఎంతో వుపశమనంగా వుంటుంది. అతని ఆ చేరువ ఎంతో ధైర్యంగా వుంటుంది.

అనారోగ్యంగావున్న యీ యిద్దరి చేరువ...పరస్పర వుపశమనం ఆ తర్వాత యిద్దర్నీ చాలాదగ్గిర చేస్తాయి. క్రమేపీ మునకటా పరిస్థితి ఏమిటో తెలుస్తుంది యుమేచియోకి. అతని ప్రవర్తనకి, అతని గతానికీవున్న సంబంధం తెలుస్తుంది.

పసితనంలోనే తల్లిని కోల్పోయిన మునకటా, వో దీవిలో తండ్రితో కలిసి బతుకుతుంటాడు. తండ్రికి పొలం...పాడి తప్ప మరోగొడవ లేదు...భార్యలేని ఒంటితనాన్ని అతను పనిమీదకి మళ్ళించి బతుకుతుంటాడు. అతని ఆ మానసిక అవస్థలో కొంతవరకూ మునకటాని అలక్ష్యం చేస్తాడు. పొద్దస్తమానం పనిలో నలిగిపోయే మునకటాకి వున్న ఒకేఒకతోడు సరదా...వేణువు...ఆ వేణు వాదనలో అతను తననితాను మరచిపోతుంటాడు. తండ్రి వోరోజు మొరటుగా ఆ వేణువుని



ఓరి యాంగే 'వెనిలా'





పైంటే 'ట్రిటన్'

విరక్తావేశంలో...ఆవేశంతో తండ్రిని హొ చంపు తాన్నాడు...ఆ లోపుం పడిన యువ అతన్ని తండ్రి పుర్యవించటం ముసకసామీద హాత్యానేరం మోపుతారు. మరణశిక్ష విధిస్తారు. బయటకు ప్రకోక్షితా ఏ మచ్చటా తీరని ముసక చావుని తప్పించుకుని పారిపోయిన్చాళ్ళిద్ద [illegible] తిరుగుతుంటాడు. ఇద్దరి జీవితాలు...మరణ భయంతో నిండిన యిద్దరి ప్రస్తుత పరిస్థితి...యింకా బతకాలి...జీవితంలో అనేక అనుభవాన్ని అనుభవించాలిఅన్న యిద్దరి ఏకోన్ముఖ ఆకాంక్ష వీరిద్దర్ని శారీ [illegible] కంగా వారిని దగ్గరకి చేరుస్తుంది.

[illegible] సులయానికి అక్కాడిస్తుంచకూడా పారిపోయిన ముసకని వెతు క్కుంటూ అరకి చిన్న ప్రాయ ఆ దీవకి వస్తుంది యుమేచియో. అక్కడ అతను పంటంటం గొప్ప ఆ లంపం యుమేచియోకి. అతనికీ అలాగే వుంటుంది.

ముసకట్టా అసలుపేరు కిజో...తనగురించి అంతా యుమేచియోకి చెపు తాడు.. యుమేచియోకూడా తన అంతరంగంలోని అనేకానేక భావనల్ని అతనితో పంచుకుంటుంది.

[illegible] లో ఆ దీవిలో...ఏకాంతంలో ఆ యిద్దరి అనురాగం మిగిల్చిన [illegible] జీవితానికి సరైన అర్ధంలా వుంటుంది. శరీరం, మనసు కలగలి [illegible] అనురాగం [illegible] యుమేచియో జీవిత చరమదశలో అనుభ [illegible] మరణభయాన్ని అతివగ్గరైన అనురాగం ఎలా అధిగమించి [illegible] సరగా యాదస్తుందో నిరూపించిన చిత్రమయిది.

[illegible] పాత్రలికి లయికి ఏం విభిన్నం. అస్పష్టమైనప్పుడల్లా, అతిచిగ్గరగా మెలిగిన యుమేచియో, కిజో ఎంతో దగ్గరి శారీరక కలయికలు కథలో మూలభాగం అయినా ఎంతో [illegible] కథ నిండుగా సాగింది.

యుమేచియోకి ఆరోగ్యం క్షీణించటంతో ఆమె పద్దన్నాటి వసుంధా ఆమెని తిరిగి ఆమె వూరికి తీసుకొస్తాడు కిజో. అంతకుముందే తనచుట్టు వందరా తన గెయిషాలకి యిచ్చేసిన యుమేచియో వారంపరి మధ్య, కిజో ప్రేమలో తనువు చాలిస్తుంది. తన జీవిత పరమావధి ముగిసినట్టు కిజో పోలీసులకి లొంగిపోతాడు.

విచిత్రమైన జీవితాల్లో ఎంత పరిస్థితుల్లో...జీవిత పరమార్ధాన్ని వెలిగించిన అనురాగం, మానవత్వం వ్యథ...విషాదం వెనుక ముందుయి కూడా సజీవ జీవితం వుంది అన్న భావనకి ప్రతీకగా...యీ చిత్రంలో ప్రతి విషాద సంఘటనకి వెనక ప్రమోదభరితమైన నేపథ్య సంగీతాన్ని వాడి అద్భుత ప్రయో గాన్ని చేశాడు దర్శకుడు. ○


మళయాళ చిత్రం చిదంబరం లో 'స్మితాపాటిల్'


తెలుగు చిత్రం 'ఒక ఊరి కథ'



మలయాళ చిత్రం 'తింకళ్ అష్చ నల్ల దివసం'



మలయాళ చిత్రం 'సూక్కేటి దూరత్తు కప్పుం వాత్తు'